

'మహిళల ముఖాలు కళకళలాడుతూ ఉంటేనే కుటుంబమూ, సమాజమూ బాగుంటాయి'

సత్యమేవ జయతే

సాక్షి

WWW.SAKSHI.COM

పేజీలు: 14 వెల: ₹ 5.50

సంపుటి: 16 సంచిక: 323

మంగళవారం 13-2-2024

SIMULTANEOUSLY PRINTED AT KARIMNAGAR | HYDERABAD | BANGALORE | CHENNAI | DELHI | MUMBAI | ANANTAPUR | GUNTUR | KADAPA | KHAMMAM | KURNOOL | MAHABOOBNAGAR | MANGALAGIRI | NALGONDA | NELLORE | NIZAMABAD | ONGOLE | RAJAMAHENDRAVARAM | SRIKAKULAM | TADEPALLI GUDEM | TIRUPATHI | VIJAYAWADA | VISAKHAPATNAM | WARANGAL



అశోక్ చవాన్ రాజీనామా

కాంగ్రెస్ సీనియర్ నేత అశోక్ చవాన్ ఆ పార్టీకి రాజీనామా చేశారు. - 6లో



ఐదేళ్ల తర్వాత...

టాప్-100లో భారత ప్లేయర్. కెరీర్ బెస్ట్ 98వ ర్యాంక్‌కు సుమిత్ నగాల్. - 12లో



గరిష్ట వయోపరిమితి 46 ఏళ్లకు..

ప్రత్యక్ష నియామకాల పద్ధతిలో కొలువుల భర్తీకి గరిష్ట వయోపరిమితిని 46 ఏళ్లకు పెంచుతూ రాష్ట్ర ప్రభుత్వం ఉత్తర్వులిచ్చింది.

- వివరాలు 14లో



దౌత్యంలో ఘన విజయం..

గూఢచర్యం ఆరోపణలపై ఖతార్ కోర్టు మరణశిక్ష విధించిన 8 మంది మాజీ నౌకాధికారులను అక్కడి ప్రభుత్వం విడుదల చేసింది.

- వివరాలు 6లో



నేడే రైతుల 'చలో ఢిల్లీ'

తమ డిమాండ్ల సాధనకు పోరుబాట పట్టిన అన్నదాతలు నేడు దేశ రాజధానిలో నిరసనలు చేపట్టేందుకు సిద్ధమవుతున్నారు.

- వివరాలు 6లో



బలపరీక్ష నెగ్గిన నితీశ్ సర్కారు

బిహార్ సీఎం నితీశ్ కుమార్ సారథ్యంలోని ఎన్డీఏ ప్రభుత్వం సోమవారం అసెంబ్లీలో జరిగిన బలపరీక్షలో నెగ్గింది.

- వివరాలు 6లో

కొలువుల పట్టిక తారుమారు!

- హారిజాంటల్ పద్ధతిలో మహిళా రిజర్వేషన్ల అమలు ఫలితం
- ఉద్యోగ నోటిఫికేషన్లలో పేర్కొన్న పోస్టుల క్రమంలో మహిళా రిజర్వేషన్ ఇక మాయం
- ప్రభుత్వ శాఖల నుంచి సవరణ ప్రతిపాదనలు కోరిన నియామక సంస్థలు
- కొత్త ప్రతిపాదనల తర్వాతే కొలువుల భర్తీ

- వివరాలు 10లో

నలుగురు ఐఏఎస్, 12 మంది ఐపీఎస్‌ల బదిలీ

- నిజామాబాద్, ఆదిలాబాద్ అదనపు కలెక్టర్లకు స్థానచలనం
- రాచకొండ సీపీగా తరుణ్‌జోషి.. ఇప్పటివరకు ఆ బాధ్యతలు నిర్వర్తిస్తున్న సుధీర్‌బాబు మల్టీజోన్-2 ఐజీగా నియామకం

- వివరాలు 14లో

స్వరాష్ట్రంలోనే అన్యాయం!

కృష్ణా జలాల్లో రాష్ట్ర హక్కులను బీఆర్ఎస్ సర్కారు పట్టించుకోలేదు

శాసనసభలో నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి ఫైర్

ఏపీ నీళ్లు తరలించుకుపోతున్నా కేసీఆర్, హరీశ్‌రావు అభ్యంతరం చెప్పలేదు

కేంద్రం తెలంగాణకు 299 టీఎంసీలు, ఏపీకి 512 టీఎంసీలు ఇస్తే ఒప్పుకున్నారు

కొత్త ప్రాజెక్టులకు నీటి కేటాయింపుల గురించి పట్టించుకోలేదు

జగన్ సీఎం అయ్యాక పోతిరెడ్డిపాడు సామర్థ్యాన్ని 92,500 క్యూసెక్కులకు పెంచుకున్నారు

గత ప్రభుత్వ తీరుతో సాగర్ ఎండుతోంది

ఈ అన్యాయంపైనే మేం పోరాడుతున్నాం

కృష్ణా జలాల వాటాపై అసెంబ్లీలో పవర్‌పాయింట్ ప్రజెంటేషన్

కేసీఆర్ సభకొస్తే తేలుస్తాం: సీఎం రేవంత్




సాక్షి, హైదరాబాద్: నదీ జలాల విషయంలో ఉమ్మడి రాష్ట్రంలో కంటే ప్రత్యేక రాష్ట్రంగా ఏర్పాటయ్యాకే తెలంగాణకు ఎక్కువ అన్యాయం జరిగిందని నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి ఆరోపించారు. జలాల్లో ఏపీకి ఎక్కువ వాటా ఇచ్చినా, ఆ రాష్ట్రం భారీగా తరలించుకుపోతున్నా బీఆర్ఎస్ ప్రభుత్వం పట్టించుకోలేదని మండిపడ్డారు. ఏపీ ప్రభుత్వంతో కేసీఆర్ సర్కారు కుమ్మక్కైందని ఆరోపించారు. కృష్ణా ప్రాజెక్టులను బోర్డుకు

మిగతా 2వ పేజీలో ▶

కృష్ణా జలాల పంపిణీ, శ్రీశైలం, నాగార్జునసాగర్ ప్రాజెక్టులపై మంత్రి ఉత్తమ్ ప్రజెంటేషన్.. దానిపై బీఆర్ఎస్, కాంగ్రెస్ పక్షాల మధ్య తీవ్ర వాగ్వాదంతో సోమవారం అసెంబ్లీ దద్దరిల్లింది. ఆరోపణలు, ప్రత్యారోపణలతో వేడెక్కింది. కృష్ణా నీటిని ఏపీ సీఎం జగన్ ఆ రాష్ట్రానికి తరలించుకుపోతుంటే కేసీఆర్ సహకరించారని అంటూ అధికారపక్షం విమర్శలు గుప్పించగా.. ప్రాజెక్టులను కేంద్రానికి అప్పగించేందుకు కాంగ్రెస్ సర్కారు ప్రయత్నిస్తోందని, ఈ అంశాన్ని పక్కదారి పట్టించేందుకు తమపై ఆరోపణలు చేస్తోందని బీఆర్ఎస్ దీటుగా ఎదురుదాడికి దిగింది. కాంగ్రెస్ సర్కారు తీరును వివరించేందుకు తాము నల్లగొండలో బహిరంగ సభ చేపడితే.. దృష్టి మళ్లించేందుకు సభలో తీర్మానం పెట్టారని మండిపడింది. మరోవైపు మాజీ సీఎం కేసీఆర్‌ను ఉద్దేశించి పాపాల భైరవుడు అంటూ సీఎం రేవంత్‌రెడ్డి, రాష్ట్రాన్ని మోసం చేసిన కేసీఆర్‌ను కొడతారంటూ మంత్రి కోమటిరెడ్డి చేసిన వ్యాఖ్యలు దుమారం రేపాయి. బీఆర్ఎస్ తీవ్ర అభ్యంతరం తెలపడంతో కోమటిరెడ్డి వ్యాఖ్యలను రికార్డుల నుంచి తొలగిస్తామని స్పీకర్ ప్రకటించారు.

కడలిలో కలిసేవే ఇచ్చాం



సాక్షి, హైదరాబాద్: ఏటా రెండు వేల టీఎంసీల గోదావరి జలాలు వృథాగా సముద్రంలో కలుస్తాయని, అలా కలిసే జలాలనే వాడుకొమ్మని తమ ప్రభుత్వ హయాంలో ఏపీకి అవకాశం ఇచ్చామని బీఆర్ఎస్ ఎమ్మెల్యే, మాజీ మంత్రి హరీశ్‌రావు చెప్పారు. దీనివల్ల కృష్ణా జలాలను ఎక్కువగా వాడుకోవడానికి తెలంగాణకు అవకాశం దొరుకుతుందన్నది తమ ఉద్దేశమని తెలిపారు. కృష్ణా ప్రాజెక్టులను కేంద్రానికి అప్పగించబోమని అసెంబ్లీలో

మిగతా 2వ పేజీలో ▶

సముద్రంలో కలిసే గోదావరి జలాలనే వాడుకునేందుకు ఏపీకి అవకాశమిచ్చాం

కాంగ్రెస్ ఆరోపణలన్నీ అవాస్తవం.. అసెంబ్లీలో హరీశ్‌రావు వెల్లడి

కృష్ణా జలాలపై మంత్రి ఉత్తమ్ మాటలన్నీ ఉత్తవే..

మేం ప్రాజెక్టులను అప్పగించలేదు.. నీటి వాటాలకు ఒప్పుకోలేదు

బోర్డుకు అప్పగించేందుకు సిద్ధమైనది కాంగ్రెస్ సర్కారే..

నేను ప్రెస్‌మీట్ పెట్టి నిలదీశాక మాట మార్చారు

నీళ్ల కోసం మీరు పోరాడండి.. మేం సహకరిస్తాం

ప్రాజెక్టులను అప్పగించబోమన్న తీర్మానం.. తెలంగాణ ప్రజల విజయమని వ్యాఖ్య



నేడు సర్కారు మేడిగడ్డ పర్యటన!

- సీఎం రేవంత్, మంత్రులు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, ఎంపీల టూర్.. హైదరాబాద్ నుంచి ప్రత్యేక బస్సుల్లో వెళ్లనున్న ప్రజాప్రతినిధులు
- ఉదయం 10:15 గంటలకు బయలుదేరి మధ్యాహ్నం 3:30 గంటలకు బ్యారేజీ వద్దకు చేరుకోనున్న బృందం - 3లో

తీర్మానానికి ఏకగ్రీవ ఆమోదం

రాష్ట్ర ప్రభుత్వం విధించే షరతులకు అంగీకరిస్తేనే కృష్ణానదిపై ఉన్న ఉమ్మడి ప్రాజెక్టులు శ్రీశైలం, నాగార్జునసాగర్‌లను 'కృష్ణా నదీ యాజమాన్య బోర్డు'కు అప్పగిస్తామంటూ కాంగ్రెస్ సర్కారు ప్రవేశపెట్టిన తీర్మానాన్ని శాసనసభ ఏకగ్రీవంగా ఆమోదించింది. దీనికి అధికార కాంగ్రెస్, సీపీఐతోపాటు బీఆర్ఎస్, బీజేపీ, ఎంఐఎం సభ్యులంతా మద్దతు తెలిపారు.

నేడు నల్లగొండలో కేసీఆర్ బహిరంగ సభ..

- అసెంబ్లీ ఎన్నికల ఫలితాల తర్వాత తొలి సభకు హాజరు కానున్న బీఆర్ఎస్ అధినేత
- కృష్ణానది ప్రాజెక్టుల అప్పగింతపై సమరభేరి
- ఆరు నెలల్లోగా నీటివాటా తేల్చాలని కేంద్ర, రాష్ట్రాలకు అల్టిమేటం జారీ చేసే అవకాశం - 3లో

'కృష్ణా'పై కాంగ్రెస్ అబద్ధాలు చెబుతోంది

- వాస్తవాల పేరిట బీఆర్ఎస్ పవర్ పాయింట్ ప్రజెంటేషన్
- కృష్ణా జలాల్లో 50% నీటి వాటాకు కేసీఆర్ హయాంలో చేసిన డిమాండ్ ప్రస్తావన

- వివరాలు 2లో



షరతులు మరియు నిబంధనలు: *₹1లక్ష రూపాయల కనీస బ్యాలెన్స్ . ^ఒక ఖాతా ని తెరవాలి అంటే వినియోగదారుడు ఒక ఆమోదించ దగ్గ ఐ డి ప్రూఫ్ తో పాటు మంచి నెట్వర్క్ లభ్యత తో పాటు, సెర్వర్ ప్రతిస్పందన సమయం, కస్టమర్ యొక్క అవసరమైన వివరాలను పొందుపరచడానికి బ్యాంకింగ్ పాయింట్ తీసుకున్న సమయం. మరింత సమాచారం కోసం www.airtel.in/bank ని సందర్శించండి.

క్లుప్తంగా...

464 కోట్ల అదనపు బడ్జెట్

• ప్రస్తుత ఆర్థిక సంవత్సరంకోసం ప్రతిపాదించిన డిప్యూటీ సీఎం భట్టి



సాక్షి, హైదరాబాద్: 2023-24 ఆర్థిక సంవత్సరానికి అనుబంధ బడ్జెట్ ప్రతిపాదనలను రాష్ట్ర ప్రభుత్వం అసెంబ్లీ ముందుంచింది. అసెంబ్లీ ఆమోదం పొందిన మొత్తానికి అదనంగా మరో రూ.464 కోట్ల మేర నిధులను పలు ప్రభుత్వ శాఖల ద్వారా వెచ్చించేందుకు సభ అనుమతి కోరుతూ డిప్యూటీ సీఎం మల్లు భట్టివిక్రమార్క సోమవారం అసెంబ్లీలో ప్రతిపాదనలను ప్రవేశపెట్టారు. ఇందులో అత్యధికంగా నీటిపారుదల శాఖకు రూ.166 కోట్లు, వ్యవసాయానికి రూ.98.55 కోట్లు ప్రతిపాదించారు. మరో 37 శాఖలకు సంబంధించిన ప్రతిపాదనలు కూడా ప్రతిపాదనల్లో ఉన్నాయి.

'ఓటాన్ అకౌంట్'పై 14న చర్చ?

సాక్షి, హైదరాబాద్: రాష్ట్ర శాసనసభ సమావేశాల్లో భాగంగా సోమవారం 2024-25 సంవత్సరానికిగాను వార్షిక ఆదాయవ్యయ పట్టిక(ఓటాన్ అకౌంట్)పై సాధారణ చర్చ జరుగుతుందని తొలుత బీఏసీలో నిర్ణయించారు. అయితే పవర్‌పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా కేఆర్ఎంబీకి ప్రాజెక్టుల అప్పగింత అంశంపై 'ప్రభుత్వ తీర్మానం'ప్రవేశపెడతామని అసెంబ్లీ ఎజెండాలో పేర్కొన్నారు. దీంతో అసెంబ్లీలో డిజిటల్ స్క్రీన్లు ఏర్పాటు చేశారు. సోమవారం ఉదయం 10 గంటలకు సభ ప్రారంభమైన వెంటనే తెలంగాణ పవర్ జనరేషన్ కార్పొరేషన్, స్టేట్ ఫారెస్ట్ డిపార్ట్‌మెంట్ కార్పొరేషన్ వార్షిక నివేదికలను సమర్పించారు. మాజీ ఎమ్మెల్యేలు బి.మచ్చేందర్‌రావు, పి.నరసారెడ్డి, బిరుదు రాజమల్లు మృతిపట్ల సభ సంతాపం ప్రకటించింది. కేఆర్ఎంబీకి ప్రాజెక్టుల అప్పగింత తీర్మానం ఆమోదం పొందిన తర్వాత 2024-25 సంవత్సరానికి ఓటాన్ అకౌంట్ బడ్జెట్‌ను ఆర్థికమంత్రి, డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క సభలో సమర్పించారు. బీఆర్ఎస్ నల్లగొండ సభ, రాష్ట్ర ప్రభుత్వం ఆధ్వర్యంలో మేడిగడ్డ బ్యారేజి పర్యటన షెడ్యూలు ఉన్న నేపథ్యంలో మంగళవారం సభ ప్రారంభమైన వెంటనే వాయిదా పడే అవకాశముంది. ఓటాన్ అకౌంట్ బడ్జెట్‌పై ఈ నెల 14, 15 తేదీల్లో చర్చ జరిగే అవకాశమున్నట్లు తెలిసింది.

కేసీఆర్ ఎందుకు రాలేదంటే..

• మేమేం మాట్లాడినా అది మా పార్టీ అభిప్రాయమే: కడియం శ్రీహరి



సాక్షి, హైదరాబాద్: శాసనసభకు మాజీ సీఎం కేసీఆర్ కొన్ని ప్రత్యేక కారణాల వల్ల రాలేకపోయారని, ఆయన వచ్చి మాట్లాడినా, ఆయన స్థానంలో బీఆర్ఎస్ సభ్యులుగా తాము మాట్లాడినా అది పార్టీ అభిప్రాయమే అవుతుందని బీఆర్ఎస్ నేత కడియం శ్రీహరి పేర్కొన్నారు. కృష్ణా నదిపై నిర్మించిన ప్రాజెక్టుల నిర్వహణ బాధ్యతను కేఆర్ఎంబీకి అప్పగించలేదన్న అంశంపై సోమవారం శాసనసభలో ప్రవేశపెట్టిన తీర్మానంపై చర్చ జరిగింది. ఈ చర్చకు బీఆర్ఎస్ పార్టీ శాసనసభాపక్ష నేత కేసీఆర్ హాజరు కాకపోవటాన్ని అధికార పక్ష సభ్యులు పదే పదే పేర్కొన్న సందర్భంలో కడియం స్పందించారు. కేసీఆర్ హాజరు కాలేకపోయినా, పార్టీ అభిప్రాయంగా తాము మాట్లాడుతున్నామని వెల్లడించారు.

ఆశ వర్కర్లకు పెండింగ్ జీతాలు చెల్లిస్తాం: మంత్రి దామోదర



సాక్షి, హైదరాబాద్: ఆశ వర్కర్ల పెండింగ్ జీతాలను వెంటనే చెల్లించాలని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఆదేశించినట్లు వైద్య, ఆరోగ్య శాఖల మంత్రి దామోదర రాజనర్సింహ సోమవారం వెల్లడించారు. ఈ మేరకు ప్రభుత్వం అవసరమైన బడ్జెట్ విడుదల చేసిందని, అన్ని జిల్లాల్లో మొత్తం 28,160 మంది ఆశ వర్కర్లకు రెండు నెలల పెండింగ్ జీతాలు చెల్లిస్తామని పేర్కొన్నారు. కామారెడ్డి జిల్లా ప్రభుత్వ ఆసుపత్రిలో జరిగిన ఘటనపై ప్రభుత్వం విచారణకు ఆదేశించిందని, నివేదిక వచ్చిన తర్వాత చర్యలు చేపడతామని మంత్రి తెలిపారు. తెలంగాణ ప్రభుత్వ వైద్యుల సంఘం జాయింట్ యాక్షన్ కమిటీ ప్రతినిధులతో వివిధ సమస్యల పరిష్కారానికి మంత్రి సుదీర్ఘంగా చర్చించారు. జేఏసీ ప్రతినిధులు విజ్ఞప్తి చేసిన పలు అంశాలపై సానుకూలంగా స్పందించారు.

ఇదండీ జగత్



ఇలా పేర్లు, లోగోలు మారుస్తుంటే 'మార్పు' అనరేమో సార్!

స్వరాష్ట్రంలోనే అన్యాయం!

▶ మొదటి పేజీ తరువాయి

అప్పగించినది గత ప్రభుత్వమేనని పేర్కొన్నారు. సోమవారం అసెంబ్లీలో కృష్ణాబోర్డుకు ప్రాజెక్టుల అప్పగింత అంశంపై ఉత్తమ్ పవర్ పాయింట్ ప్రజెంటేషన్ (పీపీపీ) ఇచ్చారు. ఈ సందర్భంగా మాజీ మంత్రులు కేటీఆర్, హరీశ్‌రావు, కడియం శ్రీహరి పలుమార్లు అడ్డుతగిలే ప్రయత్నం చేసినా.. స్పీకర్ ప్రసాద్‌కుమార్ జోక్యం చేసుకొని మంత్రిని మాట్లాడనివ్వాలని సూచించారు. ఈ సందర్భంగా ఉత్తమ్ చెప్పిన అంశాలు ఆయన మాటల్లోనే..

''2020లో శ్రీశైలం ప్రాజెక్టు నుంచి పోతిరెడ్డిపాడు ద్వారా 92,500 క్యూసెక్కుల నీటిని తరలించుకుపోవడానికి ఏపీలోని వైఎస్ జగన్ ప్రభుత్వం జీవో నంబర్ 203 తెచ్చినా కేసీఆర్ సర్కార్ అడ్డుకోలేదు. ఏపీ ప్రభుత్వంతో కుమ్మక్కయ్యారు. కృష్ణా నుంచి రోజుకు 3 టీఎంసీల నీటిని తరలించుకుపోయేందుకు ఏపీ రాయలసీమ ఎత్తిపోతల పథకం చేపట్టినా పట్టించుకోలేదు. పోతిరెడ్డిపాడు ద్వారా 1983లో 11,150 క్యూసెక్కుల నీరు తరలిస్తే.. 2005లో వైఎస్సార్ ప్రభుత్వం దానిని 44,000 క్యూసెక్కుల సామర్థ్యానికి పెంచింది. జగన్ వచ్చిన తర్వాత పోతిరెడ్డిపాడు సామర్థ్యాన్ని ఏకంగా 92,500 క్యూసెక్కులకు పెంచారు.

ఏనాడూ అభ్యంతరం తెలపలేదు

2014లో కేంద్ర ప్రభుత్వం కృష్ణాజలాల్లో నీటి వాటాను తెలంగాణకు 299 టీఎంసీలు, ఏపీకి 512 టీఎంసీలుగా నిర్ణయిస్తే.. అప్పటి సీఎం కేసీఆర్, నీటిపారుదల శాఖ మంత్రి ఏమాత్రం అభ్యంతరం తెలపలేదు. సాగునీటి మంత్రిగా హరీశ్‌రావు ఢిల్లీ వెళ్లి 299 టీఎంసీలకు ఒప్పుకొని.. కృష్ణా జలాల్లో తెలంగాణకు శాశ్వత నష్టం చేకూర్చారు. 2015 నుంచి 2023 వరకు ఏటా ఢిల్లీలో జరిగిన సమావేశాల్లో పాల్గొన్న కేసీఆర్, హరీశ్‌రావు, రాష్ట్ర ప్రభుత్వ అధికారులు అభ్యంతరాలేమీ తెలపలేదు. అప్పటివరకు ఉన్న ప్రాజెక్టుల కోసం 299 టీఎంసీలకు ఒప్పుకొన్నవాళ్లు.. నిర్మాణంలో ఉన్న ప్రాజెక్టులకు అవసరమైన 225 టీఎంసీల గురించి గానీ, కొత్తగా చేపట్టే ప్రాజెక్టులకు అవసరమైన 206 టీఎంసీల గురించి గానీ ఏనాడూ అడగలేదు. ఎస్ఎల్‌బీసీ, కల్వకుర్తి, నెట్టెంపాడు, పాలమూరు-రంగారెడ్డిలకు అవసరమైన నీటి గురించి కేంద్రాన్ని నిలదీయలేదు.

అపెక్స్ కమిటీ భేటీలో కేసీఆర్ సైతం..


2016 సెప్టెంబర్ 16న ఢిల్లీలో జరిగిన తొలి అపెక్స్ కమిటీ సమావేశానికి అధికారులతో పాటు అప్పటి సీఎం కేసీఆర్, హరీశ్‌రావు హాజరయ్యారు.

కేసీఆర్ సభకు వస్తే.. తేలుస్తాం: రేవంత్‌రెడ్డి



పదేళ్లు తెలంగాణకు అన్యాయం చేసిన పాపాల భైరవుడు కేసీఆర్ అని.. కృష్ణా నదీజలాలపై ముఖ్యమైన చర్చ జరుగుతుంటే ఆయన సభకు ఎందుకు రాలేదని సీఎం రేవంత్‌రెడ్డి ప్రశ్నించారు. ''అసెంబ్లీ చర్చలో మాట్లాడుతున్న బీఆర్ఎస్ నాయకులకు, వారి మాటలకూ ఏమాత్రం విలువ లేదు. గత పదేళ్ల పాపాలకు కేసీఆరే బాధ్యుడు. ఆ పాపాల భైరవుడు సభలోకి వచ్చి చర్చ చేస్తే మేం సమాధానం చెప్తాం. బీఆర్ఎస్ అధినేత ఇక్కడికొచ్చి మాట్లాడాలి. ఆయనకు ఎంతసేపైనా మైక్ ఇచ్చేందుకు సిద్ధం. తెలంగాణకు ఎవరు అన్యాయం చేశారో తేలుస్తాం..'' అని పేర్కొన్నారు. ఇందుకోసం అవసరమైతే సభను వాయిదా వేయాలని స్పీకర్‌ను కోరారు.

అప్పుడు కూడా కృష్ణాలో ఏపీకి 512 టీఎంసీలు, తెలంగాణకు 299 టీఎంసీల నీటి వాటాకు ఒప్పుకొని వచ్చారు. నీటి వాటాలపై ట్రిబ్యునల్ తీర్పు వచ్చేదాకా పాత ఒప్పందమే కొనసాగించాలంటూ రెండో అపెక్స్ కౌన్సిల్ మీటింగ్‌లో కూడా కేసీఆర్ అంగీకరించడం రాష్ట్రానికి తీరని ద్రోహమే. బీఆర్ఎస్ ప్రభుత్వ పదేళ్ల హయాంలో నీటిపారుదల శాఖలో జరిగిన అవినీతి, అన్యాయం స్వతంత్ర భారత చరిత్రలో ఎక్కడా జరగలేదు. ఇంతా చేసి తెలంగాణ ప్రజానీకంలో అపోహలు కల్పించేందుకు ప్రయత్నిస్తున్నారు. అందుకే వాస్తవాలతో ప్రజెంటేషన్ ఇస్తున్నాం. కృష్ణానీటి వాటాలో అన్యాయంపై మేం పోరాడుతాం.



ఏపీకి ప్రయోజనం కలిగేలా చేశారు

ఏపీ సీఎం జగన్, అప్పటి తెలంగాణ సీఎం కేసీఆర్ గంటల కొద్దీ ఏకాంత చర్చలు చేసుకున్నారు. రాయలసీమ ప్రాజెక్టు టెండర్లు ముగిసేదాకా కేసీఆర్ అపెక్స్ కమిటీ భేటీకి హాజరుకాకుండా ఏపీకి ప్రయోజనం కలిగేలా వ్యవహరించారు. కేసీఆర్ తెలంగాణ నీళ్లను ఏపీకి ఇస్తున్నారంటూ జగన్ ఆ రాష్ట్ర అసెంబ్లీలో పొగడటం నిజం కాదా? అసెంబ్లీ ఎన్నికల చివరిరోజున నాగార్జునసాగర్‌ను ఏపీ ప్రభుత్వం అనధికారికంగా తమ చేతుల్లోకి తీసుకోవడం వెనుక రాజకీయం లేదా? కుడికాల్వ గేట్లు ఎత్తి నీటిని తరలించుకోవడం వాస్తవం కాదా? ఈ ఘటనపై కేసీఆర్ ఒక్కమాట కూడా మాట్లాడలేదు. కృష్ణాబోర్డుకు సాగర్‌ను అప్పగించేందుకు సిద్ధమ న్న రీతిలో అప్పటి సీఎంవో కార్య దర్శి స్మితా సబర్వాల్ కేంద్రానికి లేఖ రాయడం మరింత నష్టం కలిగించింది. మేం అధికారంలోకి వచ్చాక ప్రాజెక్టుల అప్పగింతకు వ్యతిరేకమని కేంద్రానికి స్పష్టం చేశాం. ఇందుకు సంబంధించిన సమావేశం మినిట్స్ మార్చాలని కోరాం. అయినా ప్రతిపక్షం రాద్ధాంతం చేయడం తగదు..'' అని ఉత్తమ్ పేర్కొన్నారు.

కేసీఆర్ క్షమాపణ చెప్పాల్సిందే: కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి



గత ఎన్నికల్లో కేసీఆర్‌కు నల్లగొండ జిల్లా ప్రజలు ఇచ్చిన తీర్పు చెప్పుతో కొట్టినట్టుగా ఉందని మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి వ్యాఖ్యానించారు. దక్షిణ తెలంగాణను కనీసం మంచినీళ్లు కూడా అందని విధంగా నాశనం చేశారని ఆరోపించారు. ఇంత అన్యాయం చేసిన కేసీఆర్ నల్లగొండకు వచ్చే ముందు ముక్కు నేలకురాసి తప్పు ఒప్పుకోవాలని డిమాండ్ చేశారు.

కోవర్టులున్నారు.. సాగనంపుతాం: భట్టి

ఉత్తమ్ ప్రజెంటేషన్ ఇస్తున్న సమయంలో హరీశ్ జోక్యం చేసుకుంటూ.. కృష్ణా జలాలపై అప్పటి ఈఎన్సీ మురళీధర్‌రావు చేసిన వ్యాఖ్యలను ప్రస్తావించారు. దీనిపై ఉప ముఖ్యమంత్రి భట్టి మండిపడ్డారు. ఈఎన్సీ బీఆర్ఎస్ వ్యక్తిగా పనిచేశారని, అందుకే సాగనంపామని పేర్కొన్నారు. ఇలాంటి కోవర్టులు ఇంకా ఉన్నారని, వారిని కూడా పంపేస్తామని చెప్పారు.

'కృష్ణా'పై కాంగ్రెస్ అబద్ధాలు చెబుతోంది

సాక్షి, హైదరాబాద్: కృష్ణా నదీ జలాలపై కాంగ్రెస్ పార్టీ అబద్ధాలు చెప్తోందని ఆరోపిస్తూ వాస్తవాల పేరిట బీఆర్ఎస్ పార్టీ సోమవారం 23 స్లైడ్స్‌తో కూడిన పవర్ పాయింట్ ప్రజెంటేషన్ విడుదల చేసింది. అసెంబ్లీలో ప్రభుత్వం ఇచ్చిన పవర్ పాయింట్ ప్రజెంటేషన్‌లోని అంశాలను ప్రస్తావిస్తూ ఈ ప్రజెంటేషన్‌ను రూపొందించారు. కేఆర్ఎంబీ రెండో అపెక్స్ సమావేశంలో ప్రాజెక్టులు అప్పగించలేదని, సుప్రీంకోర్టు పరిధిలో ఈ అంశం ఉందని కేసీఆర్ చెప్పిన విషయాన్ని ప్రస్తావించారు. గతంలో స్పెషల్ సీఎస్ రజత్‌కుమార్ రాసిన లేఖలోని అంశాలను ఇటీవల ప్రభుత్వ కార్యదర్శి రాహుల్ బొజ్జా ప్రస్తావించారని పేర్కొన్నారు. ఆపరేషన్ ప్రోటోకాల్ నిర్ణయం కానందునే ప్రాజెక్టులను కేఆర్ఎంబీకి అప్పగించలేదని గత ప్రభుత్వం చెప్పిన వాస్తవాన్ని రాహుల్ బొజ్జా లేఖలో ప్రస్తావించారన్నారు. కృష్ణా జలాల్లో తెలంగాణ వాటా తేల్చాలని అపెక్స్ కమిటీ భేటీలో కేసీఆర్ కోరినట్లు మినిట్స్‌లో నమోదైందని చెప్పారు. కాంగ్రెస్ ప్రభుత్వం కేఆర్ఎంబీతో జరిగిన సమావేశంలో శ్రీశైలం, నాగార్జునసాగర్ ప్రాజెక్టులను కేంద్రానికి అప్పగించేందుకు సాక్ష్యాలు ఉన్నాయని పలు లేఖలను పవర్‌పాయింట్ ప్రజెంటేషన్‌లో బీఆర్ఎస్ ప్రస్తావించింది. ఈ మేరకే ఇరు రాష్ట్రాల ఈఎన్‌సీలు చేసిన ప్రకటనలు పొందుపరిచారు. కృష్ణా జలాల్లో 50 శాతం నీటి వాటా, కేఆర్ఎంబీ 16, 17 సమావేశాల్లో టీఆర్ఎస్ ప్రభుత్వం చేసిన డిమాండ్లు తదితరాలను ఈ పవర్ పాయింట్ ప్రజెంటేషన్‌లో చూపించారు. రాయలసీమ లిఫ్ట్ ఇరిగేషన్ జీవోలు రాకముందే టీఆర్ఎస్ ప్రభుత్వం చేసిన ఫిర్యాదు లేఖలను విడుదల చేశారు. పోతిరెడ్డిపాడు జీవోపై ఉమ్మడి ఏపీ అసెంబ్లీలో బీఆర్ఎస్ నెల రోజులపాటు వాయిదా తీర్మానాలు ఇచ్చిందని, నాటి కాంగ్రెస్ నేతలు పదవుల కోసం పెదవులు మూసుకున్నారని ఈ ప్రజెంటేషన్‌లో పేర్కొన్నారు.

వాస్తవాల పేరిట బీఆర్ఎస్ పవర్ పాయింట్ ప్రజెంటేషన్

హుక్కా పార్లర్లపై నిషేధం

సాక్షి, హైదరాబాద్: రాష్ట్రంలో హుక్కా పార్లర్లను నిషేధిస్తూ ప్రభుత్వం ప్రవేశపెట్టిన బిల్లును శాసనసభ ఏకగ్రీవంగా ఆమోదించింది. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి తరఫున శాసనసభ వ్యవహారాల మంత్రి శ్రీధర్‌బాబు సోమవారం సభలో బిల్లును ప్రవేశపెట్టారు. యువత, విద్యార్థులు మోజుతో హుక్కా సెంటర్లకు వెళుతున్నారని, తద్వారా వారికి ధూమపానం అలవాటు అవుతోందన్నారు. ఈ నేపథ్యంలో ప్రభుత్వం హుక్కా సెంటర్లను రాష్ట్రంలో నిషేధించాలని నిర్ణయించిందని, దీనికి మంత్రివర్గం కూడా ఆమోదం తెలిపిందని చెప్పారు. శ్రీధర్‌బాబు ప్రవేశపెట్టిన సిగరెట్లు, ఇతర పొగాకు ఉత్పత్తుల (ప్రకటనల నిషేధం, వర్తక, వాణిజ్య, ఉత్పత్తి, సరఫరా, పంపిణీల క్రమబద్ధీకరణ) చట్టం-2003 బిల్లును సభ ఎలాంటి చర్చ లేకుండా ఏకగ్రీవంగా ఆమోదించింది. గంజాయి ఇతర మాదకద్రవ్యాల నిరోధానికి గ్రామాల్లోని కిరాణాషాపులు మొదలు పట్టణ ప్రాంతాల్లోని దుకాణాల్లో త్వరలో ప్రత్యేక డ్రైవ్ నిర్వహిస్తామని మంత్రి దుద్దిళ్ల శ్రీధర్‌బాబు మండలిలో తెలిపారు. మంత్రి జవాబు తర్వాత బిల్లుకు మండలి ఆమోదం తెలిపింది.

కడలిలో కలిసేవే ఇచ్చాం...

▶ మొదటి పేజీ తరువాయి

తీర్మానం చేయడం తెలంగాణ ప్రజల విజయమన్నారు. సోమవారం అసెంబ్లీలో ఈ అంశంపై జరిగిన చర్చలో హరీశ్‌రావు మాట్లాడారు. వివరాలు ఆయన మాటల్లోనే..

''మేం నల్లగొండలో సభ పెట్టుకోవడం చూసే ఈ తీర్మానం చేశారు. చర్చ సందర్భంగా ప్రభుత్వం అసత్యాలు మాట్లాడింది. ట్రిబ్యునల్ పరిధిలో ఉన్న ఈ అంశాన్ని మేం కృష్ణాబోర్డుకు అప్పగించడం సాధ్యమేకాదు. కాంగ్రెస్ సర్కారు మాటలు అవాస్తవమని ప్రస్తుత అధికారి రాహుల్ బొజ్జా కేంద్రానికి రాసిన లేఖే నిదర్శనం. ఆపరేషన్ ప్రొటోకాల్ లేకుండా ఒప్పుకోబోమని మేం అధికారంలో ఉండగా చెప్పాం. రెండో అపెక్స్ సమావేశంలో నీటి వాటాను వ్యతిరేకిస్తూ లేఖ రాశాం. గత కాంగ్రెస్ ప్రభుత్వాల వల్లే కృష్ణా జలాల్లో తెలంగాణకు 299 టీఎంసీలు, ఆంధ్రాకు 512 టీఎంసీలు వాటాగా ఉన్నాయి. మేం ఏపీ, తెలంగాణ చెరో సగం అనే డిమాండ్ తెచ్చాం. దీనిపై అనేకసార్లు లేఖలు రాశాం.

కేసీఆర్ లేకుంటే తెలంగాణ లేదు..

జలాల విషయంలో కేసీఆర్‌ను విమర్శించడం సరికాదు. కేసీఆర్ లేకుంటే తెలంగాణ రాష్ట్రం లేదు. సీఎం రేవంత్‌రెడ్డికి ఆ సీటు ఉండేది కాదు. సోనియాను దేవత, బలిదేవత అన్నదెవరో ప్రజలకు తెలుసు. ప్రాజెక్టులను బోర్డుకు అప్పగించబోమన్న తీర్మానాన్ని బలపరుస్తున్నాం. అయితే ప్రాజెక్టులను అప్పగించేందుకు కాంగ్రెస్ ప్రభుత్వం ప్రయత్నించినందుకు క్షమాపణ చెప్పాలి.

ఉత్తమ్‌వన్నీ అవాస్తవాలే..

ప్రాజెక్టుల విషయంలో మంత్రి ఉత్తమ్ మాటలన్నీ ఉత్తవే. పదేళ్ల కేసీఆర్ పాలనలో ప్రాజెక్టులను అప్పగించలేదు. మీరు రెండు నెలల్లో అప్పగించారు. పైగా నాటి ప్రభుత్వం ఒప్పుకుందని అవాస్తవాలు చెప్తున్నారు.

అవాస్తవం 1: అపెక్స్ కమిటీ మీటింగ్‌లో కృష్ణాబోర్డుకు అప్పగించామన్నారు. అది తప్పు. ఎందుకంటే మ్యాటర్ సబ్ జ్యుడిస్(కోర్టు పరిధిలో)గా ఉంది.

అవాస్తవం 2: కేంద్ర ప్రభుత్వం జారీచేసిన నోటిఫికేషన్‌ను బీఆర్ఎస్ సర్కారు సవాల్ చేయలేదన్నారు. ఇది అవాస్తవం. ఐఏఎస్ అధికారి రాహుల్ బొజ్జా.. 15.07.2021 నాటి గెజిట్‌లో మార్పులు చేయాలని కేంద్రానికి రాసిన లేఖ దీనికి సాక్ష్యం.

అవాస్తవం 3: కృష్ణాబోర్డు 16వ సమావేశంలో ప్రాజెక్టుల అప్పగింతకు బీఆర్ఎస్ సర్కారు ఒప్పుకొందన్నారు. ఇది అవాస్తవం.. ఆపరేషన్ ప్రోటోకాల్ లేకుండా ప్రాజెక్టుల అప్పగింతకు మేం ఒప్పుకోబోమని స్పష్టంగా చెప్పాం.

అవాస్తవం 4: రెండో అపెక్స్ కౌన్సిల్‌లో నీటివాటాను అంగీకరించామన్నారు. అవాస్తవం. మేం వ్యతిరేకించాం. ఈ అంశంపై 27 లేఖలు రాశాం.

ఒప్పుకున్నది మీరే..

ఈ ఏడాది జనవరిలో జరిగిన మీటింగ్ మినిట్స్ ప్రకారం.. ''ఏపీ, తెలంగాణ చర్చల తర్వాత శ్రీశైలం, నాగార్జునసాగర్‌లను ఏడు రోజుల్లో అప్పగిస్తామనే ప్లాన్‌తో మీ ముందుకు వస్తాం. నెల రోజుల్లో ప్రాజెక్టులను అప్పగిస్తాం. సాగర్ డ్యాం వద్దకు వెళ్లాలంటే కృష్ణాబోర్డు అనుమతి కావాలి. బోర్డుకు ఇరు రాష్ట్రాలు డబ్బులు ఇస్తాయి..'' అని కాంగ్రెస్ సర్కారు పేర్కొంది. దీనిపై పత్రికల్లో వార్తలు కూడా వచ్చాయి. అప్పుడెందుకు నోరు మెదపలేదు. నేను ప్రెస్‌మీట్ పెట్టి నిలదీశాకే.. మీరు కేంద్రానికి లేఖ రాశారు. మళ్లీ ఫిబ్రవరి 1న జరిగిన మీటింగ్‌లో ప్రాజెక్టులను బోర్డుకు అప్పగిస్తామని చెప్పారు. మ్యాన్ పవర్ అవసరం గురించి చర్చించారు. ఉద్యోగులకు జీతాలు చెల్లించేందుకు అంగీకరించారు. అంటే.. కాంగ్రెస్ సర్కారే ఒప్పుకున్నట్టు స్పష్టంగా తెలుస్తోంది. ఈ రెండు మీటింగ్‌లలో తెలియకుండా ఒప్పుకొన్నామని శాసనసభకు క్షమాపణ చెప్పండి.

పోరాడండి.. సహకరిస్తాం

మొన్న బడ్జెట్ ప్రవేశపెట్టారు. దాని మీద చర్చ లేదు. కృష్ణా ప్రాజెక్టులపై రెండు రోజులైనా చర్చపెడదామన్నారు. ఇప్పుడు మైకులు ఇవ్వడం లేదు. 2014 జూలై 14న కృష్ణా జలాలను పునఃపంపిణీ చేయాలని కేంద్రాన్ని కేసీఆర్ అడిగారు. నదీ జలాల చట్టం ప్రకారం ఏడాది గడిచాక.. ట్రిబ్యునల్ వేయాలంటూ సుప్రీంకోర్టుకు వెళ్లాం. తర్వాత కేసు వాపస్ తీసుకుని, సెక్షన్ 3 కింద ఫిర్యాదు చేసినా ఫలితం లేదు. మేం 9 ఏళ్లు కష్టపడితే ట్రిబ్యునల్ వచ్చింది. మీరు పోరాటం చేయండి. మేం సహకరిస్తాం. ట్రిబ్యునల్‌కు సమయం పెడదాం. 6 నెలల్లో ప్రాజెక్టుల వారీగా నీళ్ల కేటాయించాలని అడుగుదాం.

పోతిరెడ్డిపాడుపై అప్పుడు మాట్లాడలేదేం?

మేం సముద్రంలో కలిసే గోదావరి జలాలను వినియోగించుకునేందుకు ఏపీకి అవకాశం ఇచ్చామే గానీ.. కృష్ణా జలాల గురించి చెప్పలేదు. రాయలసీమ లిఫ్ట్ గురించి 2020 మే 5న జీఓ వచ్చింది. అంతకుముందే 2020 జనవరి 29నే మేం కేంద్రానికి ఫిర్యాదు చేశాం. ఆ ప్రాజెక్టును ఆపాలంటూ మే 12న లేఖ రాశాం. అపెక్స్ కమిటీ మీటింగ్‌లలో కూడా కోరాం. కాంగ్రెస్ సర్కారు అవాస్తవాలు చెప్తోంది. పోతిరెడ్డిపాడు సామర్థ్యం పెంచినప్పుడు మేం పేగులు తెగేదాకా కొట్లాడాం. అప్పుడు మీరెందుకు మాట్లాడలేదు?..'' అని హరీశ్‌రావు నిలదీశారు.

హరీశ్ వర్సెస్ అరడజను మంత్రులు

• బీఆర్ఎస్ తరఫున సుదీర్ఘ వాదన వినిపించిన మాజీ మంత్రి
• కౌంటర్ చేసేందుకు మంత్రులతోపాటు, సీఎం రేవంత్, డిప్యూటీ సీఎం భట్టి కూడా బరిలోకి..

సాక్షి హైదరాబాద్: కృష్ణాబోర్డుకు ప్రాజెక్టుల అప్పగింత అంశంపై అసెంబ్లీలో జరిగిన చర్చలో.. బీఆర్ఎస్ తరఫున మాజీ మంత్రి హరీశ్‌రావు సుదీర్ఘ వాదన వినిపించారు. ఈ సందర్భంగా ఆయన ప్రసంగానికి పలువురు మంత్రులు పదే పదే అడ్డుపడ్డారు. ఈ క్రమంలో 21 సార్లు హరీశ్‌రావు మైక్‌ను కట్ చేశారు. ఆ సమయంలో మంత్రులు ఉత్తమ్, శ్రీధర్‌బాబు, కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి, పొన్నం ప్రభాకర్, జూపల్లి కృష్ణారావు, తుమ్మల నాగేశ్వర్‌రావు మైక్ తీసుకుని కాంగ్రెస్ ప్రభుత్వ వాదన వినిపించారు. వీరితోపాటు సీఎం రేవంత్‌రెడ్డి, డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క కూడా మైక్ తీసుకుని మాట్లాడారు. మరోవైపు హరీశ్‌రావు దీటుగా మాట్లాడారు. మంత్రులు లేవనెత్తిన అంశాలకు తనదైన శైలిలో సమాధానాలిస్తూ ప్రసంగాన్ని కొనసాగించారు.

చురకలు.. చెణుకులు

కేఆర్ఎంబీపై చర్చ సందర్భంగా సభలో ఎవరేమన్నారంటే...

సాక్షి, హైదరాబాద్: ఉమ్మడి ప్రాజెక్టులు కృష్ణానది యాజమాన్య బోర్డుకు అప్పగించబోమంటూ శాసనసభలో రాష్ట్ర ప్రభుత్వం సోమవారం ప్రతిపాదించిన తీర్మానంపై చర్చ సందర్భంగా అధికార కాంగ్రెస్, విపక్ష బీఆర్ఎస్ సభ్యుల నడుమ పరస్పర విమర్శలు, ఆరోపణలు చోటు చేసుకున్నాయి. ఒకరికొకరు చురకలు అంటించుకోవడం ఇరుపక్షాల నడుమ వాగ్యుద్ధానికి దారితీసింది.



కేఆర్ఎంబీకి ప్రాజెక్టుల అప్పగింతకు సంబంధించి నీటిపారుదలశాఖ ఈఎన్సీ చేసిన వ్యాఖ్యలతో కూడిన వీడియోను హరీశ్‌రావు ప్రదర్శించి అసెంబ్లీ రికార్డుల్లో నమోదు చేయాలని కోరారు. దీనిపై కాంగ్రెస్ పక్షం నుంచి అభ్యంతరం వ్యక్తమైంది. సదరు అధికారి బీఆర్ఎస్ ఏజెంటుగా పనిచేశారని భట్టి విక్రమార్క ఆరోపిస్తూ, అందుకే ఆయన్ను ఉద్యోగం నుంచి తొలగించామన్నారు. ఇతర శాఖల్లో ఉన్న బీఆర్ఎస్ ఏజెంట్లను కూడా తొలగిస్తామని భట్టి వ్యాఖ్యలు చేశారు. నెపాన్ని అధికారుల మీదకు నెట్టి ఈ ప్రభుత్వం తప్పించుకుంటోందని హరీశ్ విమర్శించారు.

ప్రతిపక్ష నాయకుడు కేసీఆర్ సభకు రావాలని సీఎం రేవంత్, డిప్యూటీ సీఎం భట్టి తదితరులు విమర్శనాత్మక ధోరణిలో ఆహ్వానించారు. సభకు వచ్చి తన అనుభవాన్ని ప్రభుత్వంతో పంచుకోవాలని, సభకు రాకుండా నల్లగొండ సభకు వెళితే లాభం లేదని అన్నారు.

➤ తాను ప్రసంగిస్తున్న సమయంలో పదేపదే అడ్డుపడుతున్న ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డిని ఉద్దేశించి మాజీ డిప్యూటీ సీఎం కడియం శ్రీహరి తీవ్ర వ్యాఖ్యలు చేశారు. 'మీరు హోం మంత్రి అయ్యేది లేదు.. చచ్చేది లేదు. నీకెందుకయ్యా కూర్చో..'అని అన్నారు.

➤ ఎజెండాలో పెట్టకుండా చివరి నిమిషంలో పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ఇస్తే తాము ఎలా ప్రిపేర్ అవుతామని సీపీఐ ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు ప్రశ్నించారు.

➤ శాసనసభలో తమకూ పవర్‌పాయింట్ ప్రజెంటేషన్‌కు అవకాశమివ్వాలని బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు స్పీకర్ ప్రసాద్‌కుమార్‌ను ఆయన చాంబర్‌లో కలిశారు. స్పీకర్‌ను కలిసిన వారిలో మాజీ మంత్రులు వేముల ప్రశాంత్‌రెడ్డి, సునీత, మల్లారెడ్డి ఎమ్మెల్యేలు పల్లా రాజేశ్వర్‌రెడ్డి, వెంకటేశ్, అనిల్‌జాదవ్, మాణిక్‌రావు తదితరులు ఉన్నారు.

'వెంకన్నా బీపీ ఉన్నట్టుంది.. ఓ గోలీ వేసుకో'

కేసీఆర్‌ను ఉద్దేశించి మంత్రి కోమటిరెడ్డి చేసిన వ్యాఖ్యలకు అభ్యంతరం తెలుపుతూ హరీశ్‌రావు కాంగ్రెస్ నేత రాహుల్‌పై కామెంట్ చేశారు. కోమటిరెడ్డి చేసిన వ్యాఖ్యలను రికార్డుల నుంచి తొలగిస్తేనే తాను మాట్లాడుతానని పట్టుబట్టడంతో ఆ వ్యాఖ్యలను రికార్డుల నుంచి తొలగిస్తున్నట్టు ప్రకటించారు. కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి తన ప్రసంగానికి పదేపదే అడ్డు పడుతుండటంతో 'వెంకన్నా బీపీ ఉన్నట్టుంది. బయటకు వెళ్లి ఓ గోలీ వేసుకో'అని హరీశ్ చమత్కరించారు.

సోనియాను కేసీఆర్ దేవత అని కొనియాడారని మంత్రులు వ్యాఖ్యానించగా, బలిదేవత అన్న వ్యక్తి మీ ముఖ్యమంత్రిగా ఉన్నారని హరీశ్ సమాధానం ఇచ్చారు.

కేసీఆర్‌ను కరీంనగర్ ప్రజలు తరిమితే మహబూబ్‌నగర్ నుంచి పార్లమెంటుకు పోటీ చేశారని సీఎం రేవంత్ వ్యాఖ్యానించారు. దీనికి స్పందిస్తూ కొడంగల్ ప్రజలు తరిమితే మీరు మల్కాజిగిరి నుంచి పోటీ చేశారా అని హరీశ్ ప్రశ్నించారు.

హరీశ్‌కు కేటీఆర్ అభినందన

కేఆర్ఎంబీకి ప్రాజెక్టుల అప్పగింతపై జరిగిన చర్చలో పాల్గొన్న మాజీ మంత్రి హరీశ్‌రావును బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ 'ఎక్స్'వేదికగా అభినందించారు. అంశంపై పట్టులేని ముఖ్యమంత్రి రేవంత్, ఆయన సహచర మంత్రివర్గాన్ని హరీశ్‌రావు అద్భుతంగా ఒంటిచేత్తో ఎదుర్కొన్నారన్నారు. కృష్ణా జలాలు, కేఆర్ఎంబీ విషయంలో కాంగ్రెస్ నాయకులు చేసిన అసత్య ప్రచారం, అబద్ధాలను తిప్పికొట్టి అపోహలు తొలగించారన్నారు. మంగళవారం జరిగే 'చలో నల్లగొండ'సభలో బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ తనదైన శైలిలో కాంగ్రెస్ చేస్తున్న దుష్ప్రచారం, అబద్ధాలను తిప్పి కొడతారని కేటీఆర్ పేర్కొన్నారు.

కేంద్రానికి ఇవ్వం...

కృష్ణా ప్రాజెక్టులపై అధికార పక్ష తీర్మానానికి సీపీఐ, ఎంఐఎం మద్దతు

• నీటి వాటాలు తేలేవరకు ప్రాజెక్టులు అప్పగించొద్దన్న అక్బరుద్దీన్
• అధికార, ప్రతిపక్షం కలిసి నీటిపై పోరాటం చేయాలన్న కూనంనేని
• బీఆర్ఎస్ ట్రాప్‌లో పడొద్దన్న బీజేపీ ఎమ్మెల్యే మహేశ్వర్‌రెడ్డి
• కేసీఆర్ ఎందుకు రావడం లేదన్న రాజగోపాల్‌రెడ్డి
• ఎక్కువ మాట్లాడితే ఆ స్థానం కూడా ఉండదని హరీశ్‌నుద్దేశించి వ్యాఖ్య

సాక్షి, హైదరాబాద్: కృష్ణా ప్రాజెక్టులు కేంద్రానికి అప్పగించేది లేదని అసెంబ్లీలో కాంగ్రెస్ చేసిన తీర్మానానికి ఎంఐఎం, సీపీఐ మద్దతు పలికాయి. ఎంఐఎం పక్ష నేత అక్బరుద్దీన్ ఒవైసీ మాట్లాడుతూ నీటి వాటాలు తేలేవరకు ప్రాజెక్టులను కేఆర్ఎంబీకి అప్పగించవద్దని కోరారు. కేఆర్ఎంబీలో 16 అనుమతిలేని ప్రాజెక్టులు ఉన్నాయని పేర్కొన్న ఒవైసీ ప్రాజెక్టులపై ప్రభుత్వ తీర్మానానికి తమ పార్టీ మద్దతు ఇస్తుందని తెలిపారు. సీపీఐ పక్ష నాయకుడు కూనంనేని సాంబశివరావు మాట్లాడుతూ, ప్రభుత్వం ప్రవేశపెట్టిన తీర్మానానికి తమ పార్టీ మద్దతు పలుకుతుందని స్పష్టం చేశారు. రాష్ట్రంలో ప్రభుత్వ, ప్రతిపక్షాలు ఘర్షణలకు దిగవద్దని, నీటిని తీసుకెళ్లేవారిపై కలిసికట్టుగా పోరాటం చేయాలని సూచించారు. దివంగత ముఖ్యమంత్రి డాక్టర్ వైఎస్ రాజశేఖర్‌రెడ్డి సీఎంగా ఉన్నప్పుడే పోతిరెడ్డిపాడుకు బీజం పడిందన్నారు. ఆయన అందరినీ ఒప్పించి 44 వేల క్యూసెక్కులు తీసుకున్నారని చెప్పారు. 2004 ఎన్నికల్లో కాంగ్రెస్, నాటి టీఆర్ఎస్‌లు కలిసే ఉన్నాయని కూనంనేని గుర్తు చేశారు.

కేంద్రాన్ని సీబీఐ విచారణ కోరండి: బీజేపీ



బీజేపీ పక్ష నాయకుడు మహేశ్వరరెడ్డి మాట్లాడుతూ రాష్ట్రంలోని ప్రాజెక్టుల్లో అవినీతి జరిగిందని కాంగ్రెస్ ప్రభుత్వం ఆరోపిస్తున్నందున సీబీఐ విచారణ కోసం కేంద్రాన్ని కోరాలన్నారు. సీబీఐ విచారణ అడిగి సీఎం రేవంత్ తన చిత్తశుద్ధిని నిరూపించుకోవాలని సూచించారు. కృష్ణా నీటి విషయంలో గత ప్రభుత్వాలు తెలంగాణ ప్రజలకు అన్యాయం చేశాయన్నారు. అపెక్స్ కౌన్సిల్ మీటింగ్‌లో 299 టీఎంసీలకు కేసీఆర్ ఎందుకు సంతకం చేశారని నిలదీశారు. కేంద్ర జలశక్తి సంఘం పిలిస్తే కూడా ఢిల్లీ సమావేశానికి కేసీఆర్ వెళ్లలేదన్నారు. గత బీఆర్ఎస్, కాంగ్రెస్ ప్రభుత్వాల కారణంగా తెలంగాణ నష్టపోయిందన్నారు. కేఆర్ఎంబీకి ప్రాజెక్టులు ఇస్తే నష్టం ఏమిటో, లాభం ఏమిటో ప్రభుత్వం చెప్పాలని డిమాండ్ చేశారు. బీఆర్ఎస్ ట్రాప్‌లో కాంగ్రెస్ పడొద్దని మహేశ్వర్‌రెడ్డి సలహాయిచ్చారు.


6 నెలల్లో అనుమతులు తెస్తాం: కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి

ఆరు నెలల్లో తమ ప్రభుత్వం ప్రాజెక్టులకు అనుమతులు తీసుకొస్తుందని కాంగ్రెస్ సభ్యుడు కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి తెలిపారు. కీలకమైన అసెంబ్లీ సమావేశాలు జరుగుతుంటే, కేసీఆర్ ఎందుకు రారని ప్రశ్నించారు. 'మీ కారుకు డ్రైవరే లేడా? లీడర్ లేని పార్టీ బీఆర్ఎస్'అని విమర్శించారు. 'ప్రజాతీర్పును కేసీఆర్ గౌరవించరా? ఆయన సీఎం కుర్చీలోనే కూర్చుంటారా? ప్రతిపక్ష స్థానంలో కూర్చోరా? అధికారం శాశ్వతమా? ప్రతిపక్ష హోదా ఉన్న వ్యక్తి రాకపోతే ఆ పదవి ఎందుకుందని'నిలదీశారు. కొండపోచమ్మ రిజర్వాయర్‌ను కేసీఆర్ ఫామ్ హౌస్‌కు నీటిని తరలించేందుకే నిర్మించారని ఆరోపించారు.బీఆర్ఎస్ ప్రభుత్వం చేసిన తప్పులను తాము మోస్తున్నామని వ్యాఖ్యానించారు.

మేం చెప్పినట్టు వింటే హరీశ్‌కు మంచిది

ప్రతిపక్షంలో ఉన్నప్పుడు ఎక్కువ మాట్లాడితే ఆ స్థానం కూడా ఉండదని హరీశ్‌ను ఉద్దేశించి కోమటిరెడ్డి వ్యాఖ్యానించారు. అయితే తాము ప్రతిపక్షం లేకుండా చేయాలని అనుకోవడంలేదన్నారు. 'హరీశ్‌రావు కష్టపడతారు. కానీ కేసీఆర్ నిర్ణయాల వల్ల ఆయన ఏం చేస్తారు? హరీశ్‌రావు మేం చెప్పినట్లు వింటే మంచిది. తాము చేసే మంచి పనులకు సహకారం ఇవ్వాల'న్నారు. మంత్రి తుమ్మల నాగేశ్వరరావు మాట్లాడుతూ, సముద్రంలో నదుల వృథా జలాలు కలిసే మాట వాస్తవమేనన్నారు.

'హరీశ్ కాంగ్రెస్‌లోకి వస్తే దేవాదాయ శాఖ ఇస్తాం'



సాక్షి, హైదరాబాద్: బీఆర్ఎస్ ఎమ్మెల్యే, మాజీమంత్రి తన్నీరు హరీశ్‌రావు కాంగ్రెస్ పార్టీలోకి వస్తే తీసుకుంటామని కాంగ్రెస్ ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి వ్యాఖ్యానించారు. హరీశ్‌రావుకు దేవాదాయ శాఖ మంత్రి పదవిని కూడా ఇస్తామని, అధికారంలో ఉన్నప్పుడు బీఆర్ఎస్ చేసిన పాపాల ప్రక్షాళనకు ఈ పదవి ఆయనకు ఉపయోగపడుతుందని పేర్కొన్నారు. అయితే ఇందుకోసం హరీశ్‌రావు మరో 25 మంది బీఆర్ఎస్ ఎమ్మెల్యేలను తీసుకురావాల్సి ఉంటుందని షరతు విధించారు. సోమవారం అసెంబ్లీ లాబీల్లో రాజగోపాల్‌రెడ్డి మీడియా ప్రతినిధులతో చిట్‌చాట్‌గా మాట్లాడుతూ హరీశ్‌రావు 'రైట్‌పర్సన్ ఇన్ రాంగ్ పార్టీ'అని, ఆయన కష్టపడతారని, ఇప్పుడున్న పార్టీలో భవిష్యత్‌లేదని అన్నారు. నల్లగొండలో బీఆర్ఎస్ సభకు ప్రజలు హాజరయ్యే అవకాశాలు లేవని, అది అట్టర్‌ఫ్లాప్ అవుతుందని, డబ్బులు పంచి జనాల కాళ్లు పట్టుకుంటున్నారని పేర్కొన్నారు. మాజీమంత్రి కేటీఆర్‌కు దమ్ముంటే బీఆర్ఎస్ పార్టీని నడపాలని సవాల్ విసిరారు. బీఆర్ఎస్‌లో హరీశ్‌రావు, కడియం శ్రీహరి మాదిరిగా తమది అన్నింటికీ తలూపే జీ హుజూర్ బ్యాచ్ కాదని పేర్కొన్నారు.

నేడు సర్కారు మేడిగడ్డ టూర్!

- సీఎం రేవంత్, మంత్రులు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, ఎంపీల పర్యటన
- హైదరాబాద్ నుంచి ప్రత్యేక బస్సుల్లో వెళ్లనున్న ప్రజాప్రతినిధులు
- ఉదయం 10.15కు బయలుదేరి.. మధ్యాహ్నం 3.30 గంటలకు చేరనున్న బృందం
- ప్రాజెక్టు పరిసరాల్లో ఏర్పాట్లు.. భారీగా బందోబస్తు
- కాళేశ్వరం ఆర్కిటెక్ట్ కేసీఆర్ మేడిగడ్డకు రావాలి: మంత్రి ఉత్తమ్



మేడిగడ్డ వద్ద ఏర్పాట్లను పరిశీలిస్తున్న కలెక్టర్ భవేశ్‌మిశ్రా, ఎస్పీ కిరణ్ కరే, నీటిపారుదల శాఖ ఉన్నతాధికారులు

సాక్షి ప్రతినిధి, వరంగల్/ సాక్షి, హైదరాబాద్: రాష్ట్ర మంత్రులు, ఎమ్మెల్యేలు, ఇతర ప్రజాప్రతినిధులు మంగళవారం కాళేశ్వరం ప్రాజెక్టు పరిధిలోని మేడిగడ్డ బ్యారేజీని సందర్శించనున్నారు. ఈ మేరకు సర్కారు ఏర్పాట్లు చేసింది. గత ప్రభుత్వం చేపట్టిన ఈ ప్రాజెక్టు లోపభూయిష్టమని.. ఈ విషయాన్ని చూపేందుకు ఎమ్మెల్యేలు, ఇతర ప్రజాప్రతినిధులను మేడిగడ్డకు తీసుకెళతామని నాలుగు రోజుల కింద సీఎం రేవంత్ అసెంబ్లీలో ప్రకటించిన విషయం తెలిసిందే. ఈ మేరకు మంగళవారం ఉదయం 10.15 గంటలకు సీఎం రేవంత్‌తోపాటు మంత్రులు ఉత్తమ్, వెంకట్‌రెడ్డి, పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి, ఎమ్మెల్యేలు, ఎంపీలు హైదరాబాద్ నుంచి ప్రత్యేక బస్సుల్లో మేడిగడ్డ బ్యారేజీ వద్దకు వెళ్లనున్నారు. సీఎం, మంత్రులు వస్తున్న నేపథ్యంలో.. బ్యారేజీ పరిసర ప్రాంతాల్లో భారీగా బందోబస్తు ఏర్పాటు చేశారు.

సందర్శన తర్వాత సభ?

సీఎం, మంత్రులు, ప్రజాప్రతినిధుల పర్యటన సందర్భంగా మేడిగడ్డ వద్ద అధికారులు భారీగా ఏర్పాట్లు చేశారు. బ్యారేజీని పరిశీలించేందుకు వీలుగా.. బ్యారేజీ దిగువన, గోదావరి తీరానికి వెళ్లే మార్గాలను సిద్ధం చేస్తున్నారు. వ్యూపాయింట్ ప్రాంగణం వద్ద 3 వేల మంది కూర్చునేలా ఏర్పాట్లు చేస్తున్నారు. బ్యారేజీ నిర్మాణ లోపాలు, ఇతర అంశాలపై ఇక్కడ సభ నిర్వహించి, పవర్‌పాయింట్ ప్రజెంటేషన్ ఇచ్చే అవకాశం ఉందని తెలిసింది.

మేడిగడ్డ టూర్ షెడ్యూల్ ఇలా..

సీఎం రేవంత్, మంత్రులు, ఎమ్మెల్యేలు, ఇతర ప్రజాప్రతినిధులు మంగళవారం ఉదయం 10.15 గంటల సమయంలో హైదరాబాద్ నుంచి బయలుదేరుతారు. మధ్యాహ్నం మూడున్నర గంటల కల్లా జయశంకర్ భూపాలపల్లి జిల్లా మహదేవపూర్ మండలం మేడిగడ్డ బ్యారేజీ వద్దకు చేరుకుంటారు. సాయంత్రం 6 గంటల వరకు బ్యారేజీని పరిశీలించి, నీటిపారుదలశాఖ అధికారులతో సమీక్షిస్తారు. అనంతరం సీఎం రేవంత్, మంత్రులు మీడియాతో మాట్లాడుతారు. రాత్రి 7 గంటలకు మేడిగడ్డ నుంచి తిరుగు ప్రయాణం అవుతారు.

కేసీఆర్ మేడిగడ్డకు రావాలి: ఉత్తమ్

కాళేశ్వరం ప్రాజెక్టు నిర్మాత (ఆర్కిటెక్ట్) కేసీఆర్ మేడిగడ్డ బ్యారేజీ సందర్శనకు రావాలని నీటిపారుదలశాఖ మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి వ్యాఖ్యానించారు. కృష్ణా ప్రాజెక్టులు, బోర్డుకు అప్పగింత అంశంపై అసెంబ్లీ ఏకగ్రీవ తీర్మానాన్ని (బీఆర్‌ఎస్ మద్దతుతో) ఆమోదించిన విషయాన్ని గమనించాలని కోరారు. సోమవారం అసెంబ్లీ వాయిదాపడ్డాక లాబీలో ఆయన మీడియాతో మాట్లాడారు. మంగళవారం ఉదయం 10 గంటలకు అసెంబ్లీ సమావేశం మొదలవుతుందని.. మేడిగడ్డ పర్యటన నిమిత్తం సభను వాయిదా వేసి, బయలుదేరుతామని వివరించారు.



నల్లగొండ పట్టణ శివారు మర్రిగూడ బైపాస్ వద్ద సిద్ధమైన సభావేదిక

నేడు నల్లగొండలో కేసీఆర్ సభ

అసెంబ్లీ ఎన్నికల ఫలితాల తర్వాత తొలిసారి జనంలోకి

- కృష్ణానది ప్రాజెక్టుల అప్పగింతపై సమరభేరి
- ఆరు నెలల్లోగా నీటివాటా తేల్చాలని కేంద్ర, రాష్ట్రాలపై ఒత్తిడి

సాక్షి, హైదరాబాద్/సాక్షి ప్రతినిధి, నల్లగొండ: అసెంబ్లీ ఎన్నికల్లో ఓటమి తర్వాత బీఆర్‌ఎస్ అధినేత కేసీఆర్ తొలిసారి జనంలోకి అడుగుపెడుతున్నారు. నల్లగొండ జిల్లాకేంద్రంలోని మర్రిగూడ బైపాస్‌రోడ్డులోని 50 ఎకరాల స్థలంలో మంగళవారం మధ్యాహ్నం 3 గంటల నుంచి రాత్రి 7 గంటల వరకు రైతుగర్జన పేర బీఆర్‌ఎస్ భారీ బహిరంగసభకు ఏర్పాట్లు చేసింది. కృష్ణానదిపై ఉన్న ఉమ్మడి ప్రాజెక్టులను కేంద్రానికి అప్పగించే విషయంలో రాష్ట్రంలోని కాంగ్రెస్ ప్రభుత్వం అనుసరిస్తున్న వైఖరిని ఈ సభ ద్వారా ఎండగట్టాలని కేసీఆర్ భావిస్తున్నారు. కేఆర్ఎంబీకి ప్రాజెక్టులు అప్పగింత విషయంలో రాష్ట్ర ప్రభుత్వం సోమవారం అసెంబ్లీలో తీర్మానం చేసిన నేపథ్యంలో కేసీఆర్ నల్లగొండ సభలో తన ప్రసంగ శైలిని మార్చే అవకాశముంది. 6 నెలల్లోగా నదీ జలాల పంపకం పూర్తి చేయాలని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలకు నల్లగొండ సభావేదికగా కేసీఆర్ అల్టిమేటం జారీ చేసే అవకాశాలు ఉన్నాయి.

పార్లమెంట్ ఎన్నికల నేపథ్యంలో సభకు ప్రాధాన్యం

గత ఏడాది డిసెంబర్‌లో వెలువడిన అసెంబ్లీ ఎన్నికల ఫలితాల్లో బీఆర్‌ఎస్ అధికారం కోల్పోయి ప్రతిపక్ష పాత్రకే పరిమితమైంది. ఇది జరిగిన కొద్ది రోజుల్లోనే పార్టీ అధినేత కేసీఆర్ తుంటి ఎముక శస్త్ర చికిత్స జరిగి విశ్రాంతి తీసుకున్నారు. పార్టీ నేతలతో నందినగర్ నివాసంలో, ఎర్రవల్లి వ్యవసాయ క్షేత్రంలో భేటీ అయిన కేసీఆర్, ఇప్పటివరకు బహిరంగంగా జనంలోకి రాలేదు. ఈనెల 1న గజ్వేల్ ఎమ్మెల్యేగా స్పీకర్ సమక్షంలో ప్రమాణ స్వీకారం చేసిన కేసీఆర్ అదేరోజు తెలంగాణభవన్‌లో పార్టీ ఎమ్మెల్యేలు, ఇతర ముఖ్యనేతలతోనూ భేటీ అయ్యారు. ప్రస్తుతం శాసనసభ బడ్జెట్ సమావేశాలు జరుగుతున్నా, కేసీఆర్ వాటికి దూరంగా ఉన్నారు. కానీ నల్లగొండ సభలో కేసీఆర్ చేసే ప్రసంగంపై ఆసక్తి నెలకొంది. ఈ సభ ద్వారా లోక్‌సభ ఎన్నికల ప్రచారాన్ని పరోక్షంగా ప్రారంభించినట్లేనని బీఆర్‌ఎస్ వర్గాలు వెల్లడించాయి.

తెలంగాణభవన్ నుంచి నల్లగొండ సభకు

పార్టీ ముఖ్య నేతలు తెలంగాణభవన్ నుంచి బయలుదేరేందుకు సన్నాహాలు పూర్తయ్యాయి. పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్, మాజీ మంత్రులు హరీశ్‌రావు, ప్రశాంత్ రెడ్డి, తలసాని శ్రీనివాస్‌యాదవ్, మల్లారెడ్డి, సబితా ఇంద్రారెడ్డి తదితరులతోపాటు పార్టీ ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, ఎంపీలు నల్లగొండ సభకు హాజరవుతారు. కేటీఆర్ నేతృత్వంలో నేతలందరూ ప్రత్యేక బస్సుల్లో నల్లగొండకు వెళతారు. కేసీఆర్ మాత్రం హెలికాప్టర్ ద్వారా నల్లగొండకు చేరుకొని, సభ అనంతరం తిరిగి వాయుమార్గాన హైదరాబాద్‌కు చేరుకుంటారు. రాష్ట్ర ప్రభుత్వం మేడిగడ్డ సందర్శనకు ఏర్పాటు చేసిన నేపథ్యంలో నల్లగొండసభకు కీలక నేతలు హాజరు కావడం ద్వారా ప్రభుత్వ వాదనను తిప్పికొట్టాలని బీఆర్‌ఎస్ భావిస్తోంది.

బీసీలను అవమానిస్తున్న కాంగ్రెస్

బీజేపీ ఓబీసీ మోర్చా జాతీయ అధ్యక్షుడు డాక్టర్ లక్ష్మణ్



సాక్షి, హైదరాబాద్: ప్రధాని నరేంద్ర మోదీ కులాన్ని పదేపదే విమర్శిస్తూ బీసీలను కాంగ్రెస్ పార్టీ అవమానిస్తోందని బీజేపీ ఓబీసీ మోర్చా జాతీయ అధ్యక్షుడు డాక్టర్ కె.లక్ష్మణ్ ధ్వజమెత్తారు. కాంగ్రెస్ నేతలకు కూడా మోదీ ప్రభుత్వం భారతరత్న ఇచ్చి గౌరవించిందని, కానీ రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బీఆర్ అంబేడ్కర్‌కు భారతరత్న ఇచ్చేందుకు కూడా కాంగ్రెస్‌కు అప్పట్లో మనసు రాలేదన్నారు. సోమవారం ఇక్కడ ఆయన మీడియాతో మాట్లాడుతూ అయోధ్యలో రామమందిరం నిర్మాణం విషయంపై పార్లమెంటులో చర్చిస్తే కాంగ్రెస్ అక్కసు వెళ్లగక్కిందని, త్వరలోనే అందుకు మూల్యం చెల్లించుకుంటుందని హెచ్చరించారు. మోదీ ప్రభుత్వం హిందుత్వం కోసం పనిచేస్తోందనీ ఎంపీ అసదుద్దీన్ ఒవైసీ విమర్శించడంపై మండిపడ్డారు. రానున్న పార్లమెంట్ ఎన్నికల్లో సంపూర్ణ మెజార్టీతో బీజేపీ విజయం సాధిస్తుందని ధీమావ్యక్తం చేశారు. మరోసారి మోదీ ప్రధాని కాగానే ఉమ్మడి పౌరస్మృతిని తీసుకురావడంతోపాటు ప్రపంచంలో భారత్ మూడో ఆర్థిక దేశంగా ఎదగడం ఖాయమనే అక్కసుతో కాంగ్రెస్ ఓర్వలేకపోతోందన్నారు.

తెలంగాణ ప్రజలను కేసీఆర్ అవమానించారు: మల్లు రవి



సాక్షి, హైదరాబాద్: మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ ప్రజాస్వామ్యాన్ని అపహాస్యం చేస్తున్నారని, తెలంగాణకు కీలకమైన కృష్ణా జలాల గురించి అసెంబ్లీలో చర్చ జరుగుతుంటే ప్రధాన ప్రతిపక్ష నేతగా ఆయన అసెంబ్లీకి రాకుండా ప్రజలను అవమానించారని వ్యాఖ్యానించారు. టీపీసీసీ అధికార ప్రతినిధి శ్రీకాంత్ యాదవ్‌తో కలిసి రవి గాంధీభవన్‌లో విలేకరులతో మాట్లాడారు. కీలకమైన బడ్జెట్ సమావేశాలకు హాజరు కాకుండా కేసీఆర్ ఎక్కడో బయట మాట్లాడటమేంటని ప్రశ్నించారు. ప్రతిపక్షాలకు ఎంతసేపైనా మాట్లాడే అవకాశమిస్తామని అధికార పార్టీ చెప్తున్నా.. ఆయన మొహం చాటేయడం దారుణమని పేర్కొన్నారు. చెప్పాల్సింది అసెంబ్లీలో చెప్పకుండా నల్లగొండలో సభ పెట్టి మాట్లాడటమేంటని రవి నిలదీశారు. కృష్ణాజలాలను ఆంధ్రప్రదేశ్ తరలింపు చేసుకుంటుంటే చూస్తూ కూర్చున్న కేసీఆర్, బీఆర్‌ఎస్‌కు కృష్ణా జలాల గురించి మాట్లాడే నైతిక అర్హత లేదని మండిపడ్డారు. కృష్ణాజలాల విషయంలో వాస్తవాలను తప్పుదోవ పట్టిస్తూ బీఆర్‌ఎస్ నేతలు ఎంత మాట్లాడినా ప్రజలు నమ్మే పరిస్థితి లేదని చెప్పారు.

పాలమూరు, నేరేడుచర్ల మున్సిపాలిటీలు కాంగ్రెస్ వశం

మహబూబ్‌నగర్ మున్సిపాలిటీ/నేరేడుచర్ల: పాలమూరు, సూర్యాపేట జిల్లా నేరేడుచర్ల మున్సిపాలిటీలను కాంగ్రెస్ వశం చేసుకుంది. పాలమూరు మున్సిపల్ కొత్త చైర్మన్‌గా ఎ.ఆనంద్‌గౌడ్, వైస్ చైర్మన్‌గా షబ్బీర్‌అహ్మద్ ఎన్నికయ్యారు. సోమవారం అదనపు కలెక్టర్ శివేంద్రప్రతాప్ ఆధ్వర్యంలో మున్సిపల్ ప్రత్యేక సమావేశం నిర్వహించారు. మొత్తం 49 మందిలో ఆనంద్‌గౌడ్‌కు 32 మంది కౌన్సిలర్లు, ఎక్స్ అఫీషియో సభ్యుడిగా ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్‌రెడ్డి ఓటు వేశారు. కాగా, నేరేడుచర్ల బీఆర్‌ఎస్ పార్టీకి చెందిన మున్సిపల్ చైర్మన్ చందమళ్ల జయబాబుపై ప్రవేశపెట్టిన అవిశ్వాస తీర్మానం నెగ్గింది. మున్సిపల్ వైస్ చైర్‌పర్సన్ చల్లా శ్రీలత.. అసెంబ్లీ ఎన్నికల ముందు తన పదవికి రాజీనామా చేశారు. ఈ రెండు పదవులకు సోమవారం ఎన్నిక నిర్వహించగా.. చైర్మన్‌గా కాంగ్రెస్ పార్టీకి చెందిన బచ్చలకూరి ప్రకాశ్, వైస్ చైర్‌పర్సన్‌గా అలక సరిత ఎన్నికయ్యారు.

నేటి నుంచి సాగర్ ప్రాజెక్టులో తనిఖీలు

మూడురోజుల పాటు తనిఖీలు చేయనున్న ఎన్డీఎస్‌ఏ

నాగార్జునసాగర్: నేషనల్ డ్యాం సేఫ్టీ అథారిటీ(ఎన్డీఎస్‌ఏ) నేతృత్వంలో నిపుణుల బృందం మంగళవారం నుంచి 15వ తేదీ వరకు నాగార్జునసాగర్ ప్రాజెక్టును తనిఖీ చేయనున్నట్లు సాగర్‌డ్యాం అధికారులు తెలిపారు. ఎన్డీఎస్‌ఏ సభ్యుడు రాకేశ్ కశ్యప్ నేతృత్వంలోని బృందంలో ఎన్డీఎస్‌ఏ నుంచి ముగ్గురు, కేంద్ర జలసంఘం(సీడబ్ల్యూసీ), కృష్ణా నది యాజమాన్య బోర్డు (కేఆర్ఎంబీ)తో పాటు ఏపీ, తెలంగాణకు చెందిన అధికారులు కలిపి మొత్తం ఎనిమిది మంది సభ్యులు ఉంటారు. నాగార్జునసాగర్ స్పిల్‌వేలో కాంక్రీట్ పనులు, సీపేజ్ గుంతలకు మరమ్మతులు, కుడికాల్వ హెడ్‌రెగ్యులేటర్ గేట్లకు మరమ్మతులు, పూడికను బయటకు పంపే గేటు మార్పిడి వంటి పనులు చేయాల్సి ఉంటుందని కేఆర్ఎంబీ ఇప్పటికే గుర్తించినట్లు సమాచారం. అలాగే ఎడమకాల్వ తూముల ముందర కాల్వలో పూడిక పేరుకుపోయింది. నీటిని విడుదల చేసినప్పుడు నీళ్లు వేగంగా వెళ్లడం లేదు. ఈ పనులను కూడా చేయాల్సి ఉంటుంది. శ్రీశైలం ప్రాజెక్టు నుంచి భారీగా వరదలు వచ్చినప్పుడు సాగర్ నుంచి ఆ నీటిని ఏకకాలంలో విడుదల చేసేందుకుగాను మరో స్పిల్‌వే అవసరమని గతంలో నిపుణుల కమిటీ గుర్తించింది. అదికూడా ఈ తనిఖీలలో చర్చకు రానున్నట్లు సమాచారం.

విద్యార్థుల ఆత్మహత్యలపై అసెంబ్లీలో చర్చించాలి

బీఎస్పీ మహాధర్నాలో ప్రవీణ్‌కుమార్

నాంపల్లి/విజయనగర్ కాలనీ (హైదరాబాద్): ప్రభుత్వ సంక్షేమ గురుకులాలు, వసతి గృహాల్లో జరుగుతున్న వరుస ఆత్మహత్యలకు సీఎం రేవంత్‌రెడ్డి పూర్తి బాధ్యత వహించాలని బీఎస్పీ రాష్ట్ర అధ్యక్షుడు ఆర్‌ఎస్ ప్రవీణ్‌కుమార్ డిమాండ్ చేశారు. సోమవారం మాసబ్‌ట్యాంక్‌లోని దామోదరం సంజీవయ్య సంక్షేమ భవన్ ఎదుట గురుకుల విద్యార్థుల ఆత్మహత్యలపై బీఎస్పీ ఆధ్వర్యంలో నిర్వహించిన మహాధర్నాకు ప్రవీణ్ ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. ప్రభుత్వ నిర్లక్ష్యం కారణంగానే విద్యా సంస్థల్లో చదువుతున్న 60 లక్షల మంది పేద విద్యార్థులు బాల్యంలోనే సమాధులయ్యే పరిస్థితి రాష్ట్రంలో ఏర్పడిందని ఆందోళన వ్యక్తంచేశారు. విద్యార్థుల వరుస ఆత్మహత్యలపై ముఖ్యమంత్రి స్పందించి అసెంబ్లీ సమావేశాల్లో చర్చించాలని కోరారు. ప్రతి గురుకుల పాఠశాలలో సైకాలజిస్టులను నియమించి విద్యార్థులకు కౌన్సిలింగ్ ఇవ్వాలని డిమాండ్ చేశారు. విద్యార్థులకు నాణ్యమైన విద్య, భోజనం, వసతులు అందడం లేదని ప్రవీణ్‌కుమార్ ఆందోళన వ్యక్తంచేశారు. మృతుల తల్లిదండ్రులు రోడ్డుపై బైఠాయించి ధర్నా చేస్తున్నా.. ప్రభుత్వం స్పందించకపోవటం సిగ్గుచేటన్నారు. గురుకులాల ఉద్యోగులకు జీతాలు రాకపోవడం శోచనీయమని ప్రవీణ్ వ్యాఖ్యానించారు. సంక్షేమ శాఖలకు మంత్రులు లేకపోతే లక్షలాది మంది విద్యార్థులు తమ గోడును ఎవరికి చెప్పుకోవాలని ప్రశ్నించారు. విద్యార్థుల ఆత్మహత్యలన్నీ ప్రభుత్వ హత్యలుగానే భావించాలని ఎంపీఎస్ జాతీయ కన్వీనర్ ఆర్.వెంకట్ రెడ్డి అన్నారు.

కేసీఆర్ కుటుంబాన్ని అరెస్ట్ చేసే దమ్ముందా?

ప్రజాహితయాత్రలో కాంగ్రెస్‌కు ఎంపీ బండి సంజయ్ సవాల్



వేములవాడలో జరిగిన యాత్రలో ఎంపీ బండి సంజయ్

వేములవాడ: కాళేశ్వరంలో అంతర్భాగమైన మేడిగడ్డ ప్రాజెక్టు కుంగడానికి కారకులైన కేసీఆర్ కుటుంబాన్ని అరెస్టు చేసే దమ్ము కాంగ్రెస్ ప్రభుత్వానికి ఉందా ? అని కరీంనగర్ ఎంపీ బండి సంజయ్ సవాల్ విసిరారు. ప్రజాహిత యాత్రలో భాగంగా సోమవారం రాత్రి వేములవాడకు చేరుకున్న ఆయన విలేకరులతో మాట్లాడారు. ఎల్‌అండ్‌టీ సంస్థను బెదిరించి సబ్‌కాంట్రాక్టు తీసుకొని పనులు చేసిన వారిపై క్రిమినల్ కేసులు పెట్టాలన్నారు. కాంగ్రెస్ వారు మేడిగడ్డను టైంపాస్‌గా చూసేందుకో, పిక్నిక్ స్పాట్, వాటర్‌ఫాల్స్ చూడటానికి వెళ్లినట్టు ఉండొద్దని సూచించారు. రూ.లక్ష కోట్ల ప్రజాధనం వృథా చేసిన కేసీఆర్ కుటుంబం ఆస్తుల జప్తు చేయాలని కోరారు. మేడిగడ్డపై కాంగ్రెస్ ప్రభుత్వం సీబీఐ విచారణ ఎందుకు కోరడం లేదని ప్రశ్నించారు. వేములవాడలో సంజయ్ సరదాగా ఆటో నడిపారు. ఆయన పక్కనే బీజేపీ నేత డాక్టర్ వికాస్‌రావు కూర్చున్నారు.

ఒంటరిగానే బరిలోకి దిగుతాం..

పార్లమెంట్ ఎన్నికల్లో ఒంటరిగానే బరిలోకి దిగుతామని బండి సంజయ్ అన్నారు. బీఆర్‌ఎస్‌తో పొత్తు పెట్టుకునే ఖర్మ తమకు లేదని స్పష్టం చేశారు. వేములవాడరూరల్ మండలం చెక్కపల్లి, నూకలమర్రి, నమిలిగుండుపల్లి, వట్టెంల, శాత్రాజుపల్లి గ్రామాల్లో జరిగిన ప్రజాహితయాత్రలో ఆయన మాట్లాడారు.

గత ప్రభుత్వ అక్రమాలపై విచారణ జరపాలి

- హెచ్ఎండీఏలో ఉద్యోగిని పట్టుకుంటే పెద్దోళ్లు బయటకు వస్తున్నారు
- ఈ అవినీతిలో ఎవరున్నారో బయటపెట్టాలి: కోదండరెడ్డి
- ప్రతిపక్ష నేతను సభకు రమ్మని అడగాల్సిన దుస్థితి: జగ్గారెడ్డి



కోదండరెడ్డి



జగ్గారెడ్డి


సాక్షి, హైదరాబాద్: గత బీఆర్‌ఎస్ ప్రభుత్వంలో జరిగిన అన్ని అక్రమాలపై విచారణ జరపాలని ఏఐసీసీ కిసాన్ సెల్ వైస్‌చైర్మన్ ఎం.కోదండరెడ్డి డిమాండ్ చేశారు. తెలంగాణ ఉద్యమాన్ని ప్రతిసారీ చేసింది కాంగ్రెస్ నేతలయితే, కేసీఆర్ కుటుంబం సెంటిమెంట్‌ను వాడుకుని రాష్ట్రాన్ని దోచుకుందని ఆయన ఆరోపించారు. సోమవారం గాంధీభవన్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో టీపీసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్ జగ్గారెడ్డి, టీపీసీసీ ఎస్సీ సెల్ చైర్మన్ నాగరిగారి ప్రీతం, ఫిషర్‌మెన్ చైర్మన్ మెట్టు సాయి కుమార్‌లతో కలిసి ఆయన మాట్లాడుతూ, హెచ్ఎండీఏలో ఉద్యోగిని అవినీతి నిరోధక శాఖ పట్టుకుంటే పెద్దోళ్లు బయటకు వస్తున్నారని అన్నారు. ఈ శాఖను కేసీఆర్ కుమారుడు కేటీఆర్ నిర్వహించిన నేపథ్యంలో ఈ అవినీతిలో ఎవరెవరు ఉన్నారన్నది బట్టబయలు చేయాలని కోరారు. ఏకకాలంలో రైతు రుణమాఫీ చేసిన చరిత్ర తమదని, తెలంగాణ రైతాంగానికి కూడా రుణమాఫీ చేస్తామని, రైతుల అప్పుల వివరాలు సేకరించే పనిలో ప్రభుత్వం ఉందని చెప్పారు.

నాడు పోపో అంటే... నేడు రా.. రా అంటున్నారు: జగ్గారెడ్డి

ధరణి పోర్టల్ లోపాలు ఒక్కొక్కటిగా బయటపడుతున్నాయని, రైతులకు ఉపయోగపడని ధరణిని రద్దు చేయాలని రాహుల్‌గాంధీనే చెప్పారని టీపీసీసీ కార్యనిర్వాహక అధ్యక్షుడు జగ్గారెడ్డి అన్నారు. రాష్ట్రంలో తొమ్మిదేళ్ల తర్వాత అసెంబ్లీలో మూడున్నర గంటలపాటు చర్చ జరిగిందని, అసెంబ్లీలో ఏం జరుగుతోందన్నది తెలంగాణ ప్రజలకు ఇప్పుడు అర్థమవుతోందన్నారు. గతంలో ప్రతిపక్ష నాయకుడిని పోపో అని నోరు మూసేవారని, ఇప్పుడు సీఎం రేవంత్ మాత్రం రా..రా.. అంటున్నా ప్రతిపక్ష నేత సభకు రావడం లేదని ఎద్దేవా చేశారు. అధికారం ఇవ్వకపోతే కేసీఆర్ అసెంబ్లీకి రాడా అని ప్రశ్నించారు. ప్రజలిచ్చిన తీర్పును కేసీఆర్ అవమానపరుస్తున్నారని జగ్గారెడ్డి విమర్శించారు.

గవర్నర్‌కు విచక్షణాధికారం ఉంటుంది

- మంత్రిమండలి ఏ నిర్ణయం తీసుకున్నా ఆమోదించాల్సిందేనని ఎక్కడా లేదు
- చట్టప్రకారమే కోదండరాం, అమేర్ అలీఖాన్‌ల నియామకం
- హైకోర్టులో సీనియర్ న్యాయవాది అవినాశ్ దేశాయ్ వాదనలు



సాక్షి, హైదరాబాద్: రాష్ట్ర మంత్రిమండలి ఏం నిర్ణయం తీసుకున్నా దానికి గవర్నర్ ఆమోదం తెలిపి తీరాల్సిందేనని చట్టంలో ఎక్కడా లేదని.. అతడు/ఆమెకు విచక్షణాధికారం ఉంటుందని ప్రొఫెసర్ కోదండరాం, జర్నలిస్ట్ అమేర్ అలీఖాన్‌ల సీనియర్ న్యాయవాది అవినాశ్ దేశాయ్ పేర్కొన్నారు. 'ఎవరికైనా రాజ్యాంగం అనేది సుప్రీం. దాన్ని ఎవరైనా అనుసరించాలి. భాషాపరమైన, సైన్స్ లాంటి రంగాల్లో సేవలందించిన వారిని మంత్రి మండలి సిఫారసు చేయాలి. అలా కాకుండా రాజకీయ విభాగాలకు చెందిన వారిని సిఫారసు చేస్తే.. కారణాలను పేర్కొంటూ తిరస్కరించే అధికారం గవర్నర్‌కు ఉంటుంది..'అని స్పష్టం చేశారు. గవర్నర్ కోటా ఎమ్మెల్సీ అభ్యర్థులుగా బీఆర్‌ఎస్ నాయకులు దాసోజు శ్రవణ్, కుర్ర సత్యనారాయణ పేర్లను సిఫారసు చేస్తూ గత ప్రభుత్వం గవర్నర్‌కు ప్రతిపాదనలు పంపింది. ప్రభుత్వ సిఫారసును తిరస్కరిస్తూ 2023, సెప్టెంబర్ 19న గవర్నర్ ఉత్తర్వులు జారీ చేశారు. ఈ ఉత్తర్వుల్ని సవాల్ చేస్తూ శ్రవణ్, సత్యనారాయణ హైకోర్టులో వేర్వేరుగా పిటిషన్లు దాఖలు చేశారు. ఈ పిటిషన్లపై ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ అలోక్ అరాధే, జస్టిస్ అనిల్‌కుమార్ జూకంటి ధర్మాసనం సోమవారం మరోసారి విచారణ చేపట్టింది. పిటిషనర్ల విజ్ఞప్తి మేరకు గవర్నర్ కోటాలో ఎమ్మెల్సీలుగా నియమితులైన ప్రొ.కోదండరాం, జర్నలిస్ట్ అమేర్ అలీఖాన్‌కు కూడా ధర్మాసనం ప్రతివాదుల జాబితాలో ఇంప్లీడ్ చేసింది. వీరి తరపున దేశాయ్ వాదనలు వినిపించారు.

గవర్నర్ రబ్బర్ స్టాంప్ కాదు

'ఎవరికైనా రాజ్యాంగం అనేది సుప్రీం. దాన్ని ఎవరైనా అనుసరించాలి. భాషాపరమైన, సైన్స్ లాంటి రంగాల్లో సేవలందించిన వారిని మంత్రి మండలి సిఫారసు చేయాలి. అలా కాకుండా రాజకీయ విభాగాలకు చెందిన వారిని సిఫారసు చేస్తే.. కారణాలను పేర్కొంటూ తిరస్కరించే అధికారం గవర్నర్‌కు ఉంటుంది. గవర్నర్ రబ్బరు స్టాంప్ కాదు. మంత్రిమండలి నిర్ణయాల మేరకు నడుచుకోవాలని ఎక్కడా లేదు. అప్పటి ప్రభుత్వ సిఫారసులను గవర్నర్ తిరస్కరించిన తర్వాత మళ్లీ పంపడానికి అవకాశం ఉన్నా ప్రభుత్వం పంపలేదు. మంత్రిమండలి సిఫారసులను గవర్నర్ వెనక్కు పంపడాన్ని అలహాబాద్ హైకోర్టు, బాంబే హైకోర్టు సమర్థించాయి..'అని వివరించారు. కోదండరాం, అమేర్ అలీ ఖాన్‌ల నియామకం చట్టప్రకారమే జరిగిందని చెప్పారు. దీనిపై ధర్మాసనం స్పందిస్తూ.. ఆ రెండు కేసుల్లో సిఫారసులను గవర్నర్ వెనక్కు పంపించారని, ఇక్కడ తిరస్కరించారని గుర్తు చేసింది. రాజ్యాంగంలోని ఆర్టికల్ 171 ప్రకారం మంత్రిమండలి నిర్ణయాల మేరకే గవర్నర్ వ్యవహరించాలి కదా అని వ్యాఖ్యానించింది. దీంతో.. పదాలు వేరుగా ఉన్నా తీసుకున్న చర్య మాత్రం దాదాపు ఒకటే అని అవినాశ్ దేశాయ్ నివేదించారు. రాజ్యాంగంలోని ఆర్టికల్ 171 ప్రకారం గవర్నర్ తీసుకున్న చర్యను సవాల్ చేస్తూ న్యాయస్థానంలో పిటిషన్ దాఖలు చేయలేరన్నారు. కోదండరాం, అమేర్ అలీ ఖాన్‌ను నేరుగా గవర్నర్ నియమించలేదని, మంత్రి మండలి సిఫారసు చేసిన తర్వాత.. ఆయా రంగాల్లో వారి సేవను పరిశీలించాకే ఆమోదముద్ర వేశారని చెప్పారు. కాగా అత్యంత మారుమూల ప్రాంతాల నుంచి వచ్చిన పిటిషనర్ సత్యనారాయణ ఎస్టీల అభివృద్ధి కోసం కృషి చేశారని ఆయన తరఫు న్యాయవాది మయూర్‌రెడ్డి వాదించారు. ఈ నేపథ్యంలో తదుపరి విచారణను ధర్మాసనం 14వ తేదీకి వాయిదా వేసింది. విచారణకు అడ్వొకేట్ జనరల్ (ఏజీ) సుదర్శన్‌రెడ్డి, శ్రవణ్ తరఫు సుప్రీంకోర్టు న్యాయవాది ఆదిత్యా సోంధీ హాజరయ్యారు.


రాజ్యసభ అభ్యర్థిగా సుప్రియా శ్రీనేత్?

- రెండు స్థానాల్లో ఒకటి ఏఐసీసీకి.. మరోటి రాష్ట్రానికి
- బీసీలకు ఇస్తే రేసులో వీహెచ్, విజయశాంతి!



సుప్రియా శ్రీనేత్

సాక్షి, హైదరాబాద్: త్వరలో జరగనున్న రాజ్యసభ ఎన్నికల్లో తెలంగాణ నుంచి ఏఐసీసీ సోషల్ మీడియా చైర్మన్ సుప్రియా శ్రీనేత్‌కు అవకాశం కల్పిస్తారనే చర్చ జరుగుతోంది. ఈసారి తెలంగాణ నుంచి కాంగ్రెస్ పార్టీకి రెండు రాజ్యసభ స్థానాలు దక్కే చాన్స్ ఉన్న నేపథ్యంలో ఒకటి ఏఐసీసీ నుంచి మరోటి తెలంగాణ నుంచి భర్తీ చేయాలనే ఆలోచనలో అధిష్టానం ఉందని తెలుస్తోంది. ఈ మేరకు ఉత్తరప్రదేశ్‌కు చెందిన మాజీ జర్నలిస్టు సుప్రియా శ్రీనేత్ పేరును పరిశీలిస్తున్నారని గాంధీ భవన్ వర్గాలంటున్నాయి. కాంగ్రెస్ పార్లమెంటరీ పార్టీ చైర్‌పర్సన్ సోనియాగాంధీ లేదంటే ఏఐసీసీ ప్రధాన కార్యదర్శి ప్రియాంకాగాంధీలను తెలంగాణ నుంచి లోక్‌సభకు పోటీ చేయించాలని, లేదంటే రాజ్యసభకు పంపాలని కోరుతూ టీపీసీసీ తీర్మానం చేసింది. ఈ నేపథ్యంలో ఆ ఇద్దరి అభ్యర్థిత్వాలు కాని పక్షంలో శ్రీనేత్‌తో పాటు కేంద్ర మాజీ మంత్రులుగా పనిచేసిన ఇద్దరి నేతల పేర్లు కాంగ్రెస్ హైకమాండ్ పరిశీలిస్తున్నట్టు సమాచారం. ఇక రాష్ట్రానికి చెందిన ఒకరిని ఈమారు రాజ్యసభకు పంపనున్నారు. చాలాకాలం తర్వాత రాష్ట్రం నుంచి రాజ్యసభకు వెళ్లే అవకాశం లభిస్తుండటంతో పలువురు నేతలు రేసులో ఉన్నారు. అయితే, ఈసారి తెలంగాణ నుంచి బీసీ నేతను రాజ్యసభకు పంపుతారనే చర్చ జరుగుతోంది. ఈ జాబితాలో మాజీ ఎంపీలు వి.హనుమంతరావు, విజయశాంతి పేర్లు వినిపిస్తున్నాయి. ఇతర సామాజిక వర్గాలకు ఇవ్వాల్సి వస్తే జానారెడ్డి, రేణుకా చౌదరిల పేర్లను పరిశీలిస్తున్నట్టు సమాచారం. అయితే, ఈనెల 15వ తేదీతో రాజ్యసభ అభ్యర్థిత్వాల కోసం నామినేషన్ల ప్రక్రియ ముగియనున్న నేపథ్యంలో బుధవారం రాజ్యసభ అభ్యర్థులెవరన్న దానిపై స్పష్టత వస్తుందని తెలుస్తోంది.



ఒక్కో ఎంపీ స్థానానికి ఐదేసి పేర్లు

- జాబితా ఖరారు చేసి ఢిల్లీకి పంపించనున్న రాష్ట్ర బీజేపీ
- లోక్‌సభ ఎన్నికల సన్నద్ధతను మొదలుపెట్టిన నేతలు
- స్టేట్ ఎలక్షన్, మేనేజ్‌మెంట్ కమిటీల సమావేశాల నిర్వహణ

సాక్షి, హైదరాబాద్: లోక్‌సభ ఎన్నికల సన్నద్ధతలో భాగంగా రాష్ట్ర బీజేపీ కసరత్తు మొదలుపెట్టింది. ఈ మేరకు సోమవారం నాంపల్లిలోని బీజేపీ కార్యాలయంలో కేంద్ర మంత్రి, పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు జి.కిషన్‌రెడ్డి అధ్యక్షతన రాష్ట్ర ఎన్నికల కమిటీ, ఎన్నికల మేనేజ్‌మెంట్ కమిటీల సమావేశాలు జరిగాయి. వచ్చే లోక్‌సభ ఎన్నికల్లో పోటీకి ఆసక్తి చూపుతున్నవారు, దరఖాస్తులు, విజ్ఞప్తుల ద్వారా అందిన పేర్లతో స్థూలంగా రాష్ట్ర పార్టీ ఓ ప్రాథమిక జాబితాను సిద్ధం చేసుకునే పనిలో పడింది. త్వరలోనే కేంద్ర ఎన్నికల కమిటీ సమావేశమై అభ్యర్థుల జాబితాలపై చర్చించనున్నందున.. అలోగా ఒక్కో స్థానానికి ఐదేసి పేర్లను ప్రతిపాదిస్తూ జాబితాను ఢిల్లీకి పంపించాల్సి ఉంది. ఈ నేపథ్యంలో మరోసారి ఈ కమిటీ సమావేశమై ఐదేసి పేర్లు ఖరారు చేయనున్నట్టు తెలిసింది. సోమవారం జరిగిన సమావేశాల్లో పార్టీ నేతలు డా.కె.లక్ష్మణ్, డీకే అరుణ, అర్వింద్ మీనన్, ప్రధానకార్యదర్శి చంద్రశేఖర్ తివారీ (సంస్థాగత), ఎమ్మెల్సీ ఏవీఎన్‌రెడ్డి, కమిటీ సభ్యులు ఈటల రాజేందర్, పొంగులేటి సుధాకరరెడ్డి, ఏపీ జితేందర్‌రెడ్డి మురళీధర్‌రావు, రాష్ట్ర ప్రధానకార్యదర్శులు గుజ్జుల ప్రేమేందర్‌రెడ్డి, దుగ్యాల ప్రదీప్‌కుమార్, బంగారు శ్రుతి, డా. కాసం వెంకటేశ్వర్లు యాదవ్, మహిళా మోర్చా రాష్ట్ర అధ్యక్షురాలు డా.శిల్పారెడ్డి పాల్గొన్నారు.

ఆ 37కమిటీలకు సభ్యులను నియమించాలని నిర్ణయం

ఎన్నికల మేనేజ్‌మెంట్ కమిటీ సమావేశమైన సందర్భంగా రాష్ట్రంలో ఎన్నికల నిర్వహణ నిమిత్తం... బహిరంగసభలు, పర్యటనలు, సోషల్ మీడియా, మీడియా, పబ్లిసిటీ, ఎలక్షన్ మెటీరియల్ ఇలా 37 కమిటీలకు కన్వీనర్లు, సభ్యులను నియమించాలని నిర్ణయించారు. ఇక ఈ నెల 20 నుంచి రాష్ట్రంలోని ఐదు క్లస్టర్లలో(17లోక్‌సభ స్థానాల్లో) విజయసంకల్ప రథ(బస్సు)యాత్రలను ప్రారంభించనున్న విషయం తెలిసిందే. సోమవారం జరిగిన యాత్ర క్లస్టర్స్ మీటింగ్‌లో ఆ యాత్రలకు చేయాల్సిన ఏర్పాట్లు, అందుకోసం నియమించాల్సిన కమిటీలపై చర్చించారు.

సోనియాగాంధీ తెలంగాణ నుంచి పోటీ చేయాలి: చిన్నారెడ్డి

సాక్షి, హైదరాబాద్: తెలంగాణ ఇచ్చిన నాయకురాలు సోనియాగాంధీ రానున్న లోక్‌సభ ఎన్నికల్లో రాష్ట్రం నుంచి పోటీ చేయాలని మాజీ మంత్రి, టీపీసీసీ క్రమశిక్షణా కమిటీ చైర్మన్ జి.చిన్నారెడ్డి కోరారు. ఆమె పోటీ చేయడం ద్వారా రాష్ట్రం ఇచ్చినందుకు ప్రజలు కృతజ్ఞతలు తెలిపే అవకాశం ఉంటుందని, ఈ మేరకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చొరవ తీసుకోవాలని సోమవారం ఒక ప్రకటనలో చిన్నారెడ్డి విజ్ఞప్తి చేశారు.

సాక్షి ఉద్యోగ అవకాశాలు

WANTED PROs
We're hiring result oriented admission Counsellors (PRO'S) to assist with admissions for
1) INTER+CLAT/IPM/CUET.
2) DEGREE + IAS.
Salary+ Incentives : 80,000/- PM
PRATHIBHA GROUP OF COLLEGES
KUKATPALLY, HYDERABAD
Ph. : 9121217743 / 8309894678





లేనివాటిని ఆశించి ఉన్నవాటిని పాడు చేసుకోకు.
ఇప్పుడు నువ్వు కలిగి ఉన్నవి ఒకప్పుడు నీకు లేనివేనని గుర్తుకు తెచ్చుకో!
– ఎపిక్యురస్

సాక్షి
మంగళవారం, 13 ఫిబ్రవరి 2024

ఇంకా వుంది!

ఎక్కడైనా ఎన్నికలు ముగిసి, ఫలితాలు వచ్చాక రాజకీయంగా సుస్థిరత నెలకొంటుందని ఆశించడం సహజం. పాకిస్తాన్‌లో మాత్రం అందుకు పూర్తి భిన్నమైన పరిస్థితి. దాయాది దేశంలోని ఇటీవలి 12వ జనరల్ ఎలక్షన్ ఓటింగ్ సరళి, తాజా ఫలితాలు చూస్తే... ఎన్నికలు ముగిశాయి కానీ, అసలు కథ ఇంకా మిగిలే ఉందని అర్థమవుతోంది. చిత్రమేమిటంటే, సొంతంగా ప్రభుత్వ ఏర్పాటుకు సంఖ్యాబలం లేకపోయినా పాక్ మాజీ ప్రధానులు నవాజ్ షరీఫ్, ఇమ్రాన్ ఖాన్‌లు ఇరువురూ ఎన్నికల్లో తమదే విజయమని ప్రకటించుకోవడం! ఇక, 2018 ఎన్నికల్లో ఇమ్రాన్‌కు అనుకూలంగా వ్యవహరించిన సైన్యం జనరల్ ఆసిమ్ మునీర్ సారథ్యంలో ఈసారి సంకీర్ణ ప్రభుత్వ నిర్మాణం దిశగా పావులు కదుపుతోంది. పోలింగ్‌కు ముందూ, తర్వాత నిస్సిగ్గుగా రిగ్గింగ్‌కు పాల్పడి ఎన్నికలను ప్రహసనంగా మార్చిన ఆర్మీ ఇప్పటికీ పగ్గాలను తన చేతుల్లో ఉంచుకొని, 'హైబ్రిడ్' నమూనా ప్రభుత్వాన్ని నడపాలని చూస్తోంది. కౌంటింగ్‌లో రిగ్గింగ్ సాగకుంటే, జాతీయ అసెంబ్లీలో మూడింట రెండొంతుల మెజారిటీ ఇమ్రాన్‌కే వచ్చి ఉండేదని అభిప్రాయం. ఇప్పుడు రెండోస్థానంలో నిలిచిన నవాజ్ షరీఫ్ గద్దెనెక్కినా, కొత్త సర్కార్ సైతం సైన్యం చేతిలో కీలుబొమ్మగానే కొనసాగనుంది.

ఎన్నికల్లో ఓటర్లు ఇమ్రాన్ వైపు మొగ్గారన్నది సుస్పష్టం. కానీ ఒకపక్క రకరకాల కేసుల్లో శిక్షలు పడి, కారాగారంలో ఉన్న ఇమ్రాన్ రాజకీయ పదవిని అధిష్ఠించడంపై నిషేధం ఎదుర్కొంటున్నారు. పైగా, ఆయన నేతృత్వంలోని పాకిస్తాన్ తెహ్రీక్-ఎ-ఇన్సాఫ్ (పీటీఐ)కు ఎన్నికల చిహ్నమైన క్రికెట్ బ్యాట్ సైతం ఈసారి దూరమైంది. దాంతో ఆ పార్టీ తరఫున అభ్యర్థులందరూ స్వతంత్రులుగానే గెలిచారు. కాబట్టి ఏదో ఒక రిజిస్టర్డ్ పార్టీతో జతకడితే తప్ప... సాంకేతికంగా చూసినా, చట్టపరంగా చూసినా ఆ పార్టీ ప్రభుత్వం ఏర్పాటు చేయలేదు. ఏ ఇతర పార్టీతోనూ కలిసేందుకు పీటీఐ ఇష్టపడకపోవడం పెద్ద ఇబ్బంది. మరోపక్క ప్రభుత్వ ఏర్పాటుకు అవసరమైన సంఖ్యాబలం కోసం వివిధ పార్టీల మధ్య చర్చోపచర్చలు సాగుతున్నాయి. పీటీఐ పక్షాన గెలిచిన వారిలో కొందరు ఇప్పటికే గోడ దూకుతున్నట్టు వార్త. వేరొకపక్క ఎన్నికల్లో రిగ్గింగ్, కౌంటింగ్ ప్రక్రియలో తప్పులు సహా పలు అక్రమాలు జరిగాయంటూ పలువురు కోర్టుకెక్కుతున్నారు. వెరసి, జాతీయ ఎన్నికలు ముగిసి, ఫలితాలు వచ్చాయన్న మాటే కానీ... పాకిస్తాన్‌లో పరిస్థితులు గందరగోళంగా ఉన్నాయి.

ఎన్నికల ఫలితాలు, చివరకు వాటి పర్యవసానాలు ఏమైనప్పటికీ... ఒకరకంగా ఈ ఎన్నికల్లో అసలైన విజేతలు సాధారణ పాకిస్తానీ ప్రజలు. సర్వశక్తిమంతమైన సైన్యం ఆ దేశంలో ప్రజాస్వామ్యం వేళ్ళూనుకోకుండా చేయడంలో పేరుమోసింది గనక ఎన్నికలు తూతూమంత్రమనీ, ప్రధాని ఎవరు కావాలన్నది మిలటరీ ముందే నిర్ణయించేసిందనే భావన నెలకొంది. అందుకు తగ్గట్టే, గతంలో సైన్యంతో సత్సంబంధాలు లేకపోవడంతో 1999లో పదవీచ్యుతుడైన నవాజ్ షరీఫ్ సరిగ్గా ఎన్నికల వేళకు ప్రవాసం నుంచి పాక్‌కు తరలివచ్చారు. వస్తూనే ఆయనపై ఆరోపణలన్నీ గాలికి పోయాయి. అలాగే ఒకప్పుడు సైన్యం సాయంతో గద్దెనెక్కి, ప్రస్తుతం దాని కరుణాకటాక్షాలకు దూరమైన ఇమ్రాన్, ఆయన పార్టీ అరెస్టులను ఎదుర్కోవాల్సి వచ్చింది. పాక్‌లో అధికార వ్యవస్థకు పర్యాయపదంగా మారిన సైన్యం ఎన్నికల్ని రిగ్ చేయాలని చూసింది. ఇన్నింటి మధ్య కూడా ప్రజలు ధైర్యంగా ఓటేశారు. ప్రజాస్వామ్య ఆకాంక్ష పట్ల ఆశలు రేకెత్తించారు.

ఇమ్రాన్‌ను పోటీకి దూరంగా ఉంచి, ఆ పార్టీని గద్దెనెక్కకుండా చేయాలన్న ఆర్మీ వ్యూహాలను ప్రజలు తిరస్కరించారు. తెర వెనుక నుంచి ఆడించేది ఆర్మీయే అని అంతర్జాతీయంగా అందరూ అనుకున్నా సామాన్యులకు నిన్న మొన్నటి వరకు ఆర్మీ పట్ల గౌరవం ఉండేది. కానీ, ప్రస్తుతం సైనిక జోక్యం పట్ల ప్రజలు సుముఖంగా లేరని తాజా ఎన్నికల ఫలితాలు తొలిసారిగా నిరూపించాయి. జాతీయ అసెంబ్లీలో నేరుగా ఎన్నికలు జరిగే 266 స్థానాల్లో ఎక్కువ సీట్లను ఇమ్రాన్ పార్టీ సమర్థించిన స్వతంత్రులే గెలిచారు. అతిపెద్ద పక్షంగా నిలిచారు. తర్వాతి స్థానాల్లో నవాజ్ షరీఫ్ 'పాకిస్తాన్ ముస్లిమ్ లీగ్ – నవాజ్' (పీఎంఎల్-ఎన్), బిలావల్ భుట్టో 'పాకిస్తాన్ పీపుల్స్ పార్టీ' (పీపీపీ) నిలిచాయి. హంగ్ పార్లమెంట్ ఏర్పడినా ప్రజాతీర్పు ఇమ్రాన్ వైపుందనేది స్పష్టం. దాన్ని తోసిపుచ్చే ప్రయత్నాలు జోరుగా సాగుతున్నాయి. పీఎంఎల్-ఎన్, పీపీపీ నేతలు ప్రభుత్వ ఏర్పాటుకు కూటమి కట్టాలని చర్చలు చేస్తున్నారు. పీటీఐ సైతం తమ సమర్థనతో గెలిచినవారంతా పార్లమెంట్‌లో కలసికట్టు కూటమిగా నిలిచేందుకు ఏం చేయాలా అని చూస్తోంది. ఏమైనా, ఇప్పటికే పలు సంక్షోభాల్లో కూరుకుపోయిన పొరుగుదేశం దీర్ఘకాలిక రాజకీయ అనిశ్చితిలో కొనసాగడం వాంఛనీయం కాదు.

రాగల రోజుల్లో సైన్యం పర్యవేక్షణలో పీఎంఎల్, పీపీపీల మధ్య కొత్త కూటమి ఏర్పాటుకై బేరసారాలు తప్పవు. పరస్పర ప్రయోజనాలే ప్రాతిపదికైన ఆ సర్కారైనా ఎంత స్థిరంగా ఉంటుందో ఊహించలేం. పాకిస్తానీ పెద్దలు ఇకనైనా ప్రజల భావావేశాలను గ్రహించాలి. ప్రజాభిప్రాయానికి భిన్నంగా ప్రవర్తిస్తే ఇక ప్రజాస్వామ్యానికి అర్థమేముంది! 'గులామీ న మంజూర్' (బానిసత్వాన్ని సమర్థించబోము) అని వినిపిస్తున్న నినాదాల్నీ, మంగళవారం నుంచి పీటీఐ చేపట్టదలచిన నిరసనల్నీ కొట్టేయలేం. 'ప్రజాస్వామ్య విక్రయానికి విపణి సిద్ధమైం'దన్న విమర్శల్ని నిజం చేస్తే అంతకన్నా ఘోరం లేదు. పేరుకు మిగిలిన ప్రజాస్వామ్యం, ఎన్నికల తర్వాత సైతం అనిశ్చితి నెలకొనడం ... పాకిస్తాన్ ప్రజల పాలిట శాపం. సరిహద్దు సమస్యలు, మరోమారు తలెత్తిన మతపరమైన హింసాత్మక తీవ్రవాదం, ఆర్థికరంగ సంక్షోభం నేపథ్యంలో ప్రస్తుతానికి పాక్ కథ సశేషమే!

సైన్యంలోని అవినీతిపై చైనా పోరాటం

విశ్లేషణ



జయదేవ రానాడే

2013 నుండి నిరంతర ప్రయత్నాలు చేసినప్పటికీ, చైనా అధ్యక్షుడు షీ జిన్‌పింగ్, ప్రజా విముక్తి సైన్యం(పీఎల్‌ఏ)లోని అవినీతిని తొలగించలేకపోయారు. దానికోసం ఆయన అమలు చేసిన పర్యవేక్షణ వ్యవస్థ కూడా పనిచేసినట్లు లేదు. జిన్‌పింగ్‌కు మరింత ఇబ్బంది కలిగించే విషయం ఏమిటంటే, సీనియర్ అధికారులందరూ ఆయన ద్వారానే పదోన్నతి పొందారు. అవినీతి ఆరోపణలపై విచారణను ఎదుర్కొంటున్న కనీసం 70 మంది పీఎల్‌ఏ అధికారులను తాము గుర్తించినట్లు ఒక కెనడా థింక్ ట్యాంక్ పేర్కొంది. ఇక, తైవాన్‌పై దాడికి పీఎల్‌ఏ సిద్ధంగా లేదని మరో నివేదిక పేర్కొంది. పీఎల్‌ఏ రాజకీయ విశ్వసనీయతను, సైద్ధాంతిక నిబద్ధతను బలోపేతం చేయడానికి చైనా అధ్యక్షుడు ఒక కఠినమైన ప్రచారం నిర్వహించనున్నారనేది స్పష్టం.

గత సంవత్సరం మధ్య నుండి చైనీస్ పీపుల్స్ లిబరేషన్ ఆర్మీ (పీఎల్‌ఏ-ప్రజా విముక్తి సైన్యం) ఉన్నత స్థాయులలో స్పష్టంగా గందరగోళం కనిపిస్తోంది. చైనా సెంట్రల్ మిలిటరీ కమిషన్ (సీఎంసీ) నిర్వహించిన నూతన సంవత్సర ప్రదర్శనలో జనవరి 29న కనిపించిన సీఎంసీ సీనియర్ వైస్ చైర్మన్ జనరల్ జాంగ్ యూక్సియాను, రక్షణ మంత్రి జనరల్ లీ షాంగ్‌ఫును ఆకస్మికంగా తొలగించడం గురించి సుదీర్ఘకాలంపాటు చైనా ప్రభుత్వం వివరణ ఇవ్వలేదు. వీరిద్దరికీ చైనా అధ్యక్షుడు షీ జిన్‌పింగ్‌తో సన్నిహిత కుటుంబ సంబంధాలు ఉండటం అనిశ్చితిని మరింతగా పెంచింది. అవినీతి లేదా రాజకీయ క్రమశిక్షణను ఉల్లంఘించిన ఆరోపణలపై చాలా మంది సీనియర్ అధికారులను ఇటీవలి నెలల్లో పదవుల నుండి తొలగించారు. అవినీతి ఆరోపణలపై విచారణలో ఉంచిన కనీసం 70 మంది పీఎల్‌ఏ అధికారులను తాము గుర్తించినట్లు ఒక కెనడా థింక్ ట్యాంక్ (మేధా సంస్థ) పేర్కొంది. అదనంగా, తైవాన్ పై దాడికి పీఎల్‌ఏ సిద్ధంగా లేదని పీఎల్‌ఏ అధికారులు జిన్‌పింగ్‌కు తెలియజేసినట్లు మరో నివేదిక పేర్కొంది. అవినీతిని నిర్మూలించడం, రాజకీయ క్రమశిక్షణ, విశ్వసనీయతను నిర్ధారించడంపై చైనా అధ్యక్షుడు దృష్టి సారించడంతో, పీఎల్‌ఏ పూర్తిగా 'ప్రక్షాళన' లేదా దిద్దుబాటుకు లోనవుతుందనే విషయం దాదాపు నిశ్చయమైంది.

కదులుతున్న సోపానక్రమం

గత ఏడాది సెప్టెంబర్‌లో జనరల్ లీ షాంగ్‌ఫు ఆకస్మికంగా ప్రజల దృష్టి నుండి అదృశ్యమైనప్పటి నుండి, ఇది ఎందుకు జరిగింది, అతని స్థానంలో ఎవరు ఉంటారు? అనే దానిపై నిరంతర ఊహాగానాలు కొనసాగుతున్నాయి. జిన్‌పింగ్ మరొక ఆశ్రితుడైన విదేశాంగ మంత్రి క్విన్ గ్యాంగ్ జూలైలో ఆకస్మికంగా, ఇప్పటికీ వివరించలేని విధంగా అదృశ్యమవడం కారణంగా మరింతగా ఊహాగానాలు పెరిగాయి. బహుశా వారు అవినీతికి పాల్పడ్డారనీ, పార్టీ క్రమశిక్షణను ఉల్లంఘించారనీ ఆ తర్వాత సంకేతాలు వచ్చాయి. ఆసక్తికరంగా, వీరిద్దరూ చైనా కమ్యూనిస్ట్ పార్టీ సెంట్రల్ కమిటీ సభ్యులుగా తమ స్థానాన్ని మాత్రం నిలుపుకొన్నారు.

2023 సంవత్సరం అక్టోబరులో జనరల్ లి షాంగ్‌ఫు అధికారికంగా రక్షణ మంత్రి పదవి నుండి వైదొలిగారు. అయితే పీఎల్‌ఏ మాజీ నేవీ కమాండర్ జనరల్ డాంగ్ జున్‌ను ఆయన వారసుడిగా నియమించటానికి మరో మూడు నెలలు పట్టింది. మొదటిసారిగా, మాజీ పీఎల్‌ఏ నేవీ కమాండర్‌ను రక్షణ మంత్రిగా నియమించడం వలన పీఎల్‌ఏ పదాతి బలగం, పీఎల్‌ఏ రాకెట్ బలగం గురించి సందేహాలు తలెత్తాయి. అదే సమయంలో, ఏప్రిల్ నుండి సెప్టెంబర్ వరకు జనరల్ జాంగ్ చాలా కాలం గైర్హాజరు కావడం, మళ్లీ అడపాదడపా సుదీర్ఘకాలం కనిపించకపోవడం వల్ల, జిన్‌పింగ్‌తో ఆయన సంబంధాలు దెబ్బతిన్నాయని ఊహాగానాలు వచ్చాయి. జనవరి 16న బీజింగ్‌లోని సెంట్రల్ పార్టీ స్కూల్‌లో 'అధిక నాణ్యత, ఆర్థిక అభివృద్ధిని ప్రోత్సహించడం'పై జరిగిన అధ్యయన సెషన్‌లో జనరల్ జాంగ్, జనరల్ హీ వీడాంగ్ వెనుక మూడవదైన చివరి వరుసలో కూర్చున్నట్లు ప్రభుత్వ యాజమాన్యంలోని సీసీటీవీ కవరేజి చూపించింది. ఇది పీఎల్‌ఏ సోపానక్రమం విషయంలో చాలా అసాధారణమైనది.



చైనా అధ్యక్షుడు షీ జిన్‌పింగ్

తనిఖీ పరిధిలోకి వచ్చినప్పటికీ...

పీఎల్‌ఏలో దశాబ్దాలుగా అవినీతి రాజ్యమేలుతున్న సంగతి తెలిసిందే. 2012 నవంబర్‌లో సెంట్రల్ మిలిటరీ కమిషన్ చైర్మన్‌గా జిన్‌పింగ్ బాధ్యతలు స్వీకరించిన వెంటనే, పీఎల్‌ఏను చైనా కమ్యూనిస్టు పార్టీకి చెందిన అవినీతి నిరోధక సంస్థ అయిన కేంద్ర క్రమశిక్షణా తనిఖీ కమిషన్ పరిధిలోకి తీసుకువచ్చారు. దానిని ఏడాది పొడవునా సైద్ధాంతిక, అవినీతి వ్యతిరేక ప్రచారాలకు గురిచేశారు. పీఎల్‌ఏ ఆధునీకరణ, ఆల్-రౌండ్ టెక్నాలజీ అప్‌గ్రేడ్‌పై కొత్త, ప్రధాన ప్రాధాన్యత కారణంగా భారీ మొత్తంలో డబ్బు అందుబాటులోకి వచ్చేది. పీఎల్‌ఏ రాకెట్ ఫోర్స్ ముఖ్యంగా క్షిపణుల జాబితాను పెంచడానికి, కొత్త రకాల క్షిపణులను ప్రవేశపెట్టడానికి, అనేక భూగర్భ గోతులను నిర్మించడానికి చేసిన కృషి కారణంగా పెద్ద మొత్తాలను అందుకుంది. పీఎల్‌ఏ సామగ్రి అభివృద్ధి విభాగానికి సంబంధించిన రక్షణ శాస్త్రీయ సంస్థల్లోని అధికారుల తొలగింపు, వారు కూడా అవినీతికి పాల్పడ్డారని నిర్ధారిస్తుంది.

తాను కనీవినీ ఎరుగని స్థాయిలో అవినీతి వ్యతిరేక ప్రచారం సాగించినప్పటికీ, పీఎల్‌ఏలో ఇంత పెద్ద ఎత్తున అవినీతి కొనసాగడంపై జిన్‌పింగ్ ఆగ్రహం చెందారు. దీని ఫలితంగా 2017 నాటికి అవినీతి ఆరోపణలపై 40 శాతం మంది అధికారులను తొలగించారు. రిపోర్టింగ్, పర్యవేక్షణ యంత్రాంగం పని చేయలేదనీ, దానిని పర్యవేక్షించడానికి పార్టీ చేసిన ప్రయత్నాలను పీఎల్‌ఏ ప్రతిఘటించిందనీ ఇది సూచిస్తుంది. దీనికి అనుగుణంగా, 2024 జనవరి 1న నాటి పీఎల్‌ఏ దినపత్రిక సంపాదకీయం, అవినీతిపై పోరాటానికి ప్రాధాన్యతనిస్తూ మూడుసార్లు 'అవినీతి'ని ప్రస్తావించింది! అప్పటి నుండి, పీఎల్‌ఏ అవినీతిని అరికట్టాల్సిన అవసరాన్ని నొక్కిచెప్పే దాదాపు అరడజను కథనాలు వచ్చాయి.

కఠిన ప్రచారం

ఇంతలో, రహస్య పీఎల్‌ఏ రాకెట్ ఫోర్స్ కమాండర్, పొలిటికల్ కమిస్సార్, జనరల్ లీ యుచావో, జనరల్ గ్జు జోంగ్‌బోలను, వరుసగా వారి పదవుల నుండి తొలగించారు. అవినీతి ఆరోపణలపై వీరిపై విచారణ సాగించారు. విశ్వసనీయ నివేదికల ప్రకారం, ఈ అవినీతి సొమ్ము విలువ మొత్తం 2 బిలియన్ డాలర్లు అని అంచనా. డిసెంబర్ 29న, చైనా పార్లమెంటుగా పేర్కొనే నేషనల్ పీపుల్స్ కాంగ్రెస్ తొమ్మిది మంది సీనియర్ పీఎల్‌ఏ అధికారులను వారి పదవుల నుండి తొలగించింది. 2023 జూన్‌లో, అణువ్యతిరేక దాడిని ప్రారంభించడం కోసం చర్యలను పర్యవేక్షించిన జనరల్ లి యుచావో, జనరల్ జు, ఆయన సహాయకులు లియు గ్వాంగ్బిన్, జాంగ్ జెన్‌జాంగ్‌లను కూడా వారి పదవుల నుండి తొలగించారు. పీఎల్‌ఏ సామగ్రి అభివృద్ధి విభాగం అధికారులైన జాంగ్ యులిన్, రావో వెన్‌మిన్‌లను తొలగించడం మరింత ఆసక్తికరంగా ఉంది. గత నెల ప్రారంభంలో, దాదాపు 15 మంది సీనియర్ పీఎల్‌ఏ రాకెట్ ఫోర్స్ అధికారులను కూడా తొలగించి విచారణలో ఉంచారు. వారిలో ఐదుగురు ఆ సంస్థకు చెందిన గత లేదా ప్రస్తుత కమాండర్లు.

2013 నుండి నిరంతర ప్రయత్నాలు చేసినప్పటికీ, జిన్‌పింగ్, పీఎల్‌ఏ నుండి అవినీతిని తొలగించలేకపోయారు. పైగా ఆయన అమలులో ఉంచిన పర్యవేక్షణ వ్యవస్థ కూడా పనిచేసినట్లు లేదు. జిన్‌పింగ్‌కు మరింత ఇబ్బంది కలిగించే విషయం ఏమిటంటే, సీనియర్ అధికారులందరూ ఆయన ద్వారానే పదోన్నతి పొందారు. జనరల్ లి షాంగ్‌ఫు వంటి ఆయన సన్నిహిత వ్యక్తులు కూడా వారి స్థానాల నుండి తొలగించబడిన అధికారులలో ఉన్నారు. పీఎల్‌ఏ రాజకీయ విశ్వసనీయతను, సైద్ధాంతిక నిబద్ధతను బలోపేతం చేయడానికి ఒక కఠినమైన కేంపెయిన్ నిర్వహించనున్నారని స్పష్టం అవుతోంది.

వ్యాసకర్త 'సెంటర్ ఫర్ చైనా ఎనాలిసిస్ అండ్ స్ట్రాటెజీ' అధ్యక్షుడు ('ద ట్రిబ్యూన్' సౌజన్యంతో)

సోషల్ మీడియా

సోషల్ నెట్ వర్కింగ్ వెబ్‌సైట్లు ఫేస్‌బుక్, ట్విట్టర్‌లలో సెలబ్రిటీల 'మనసులోని మాట'లు తాజాగా ఇలా...!

అంత నవ్వేంటి!



సాగరికా ఘోష్ మీద జోకులు వేయాల్సిన అవసరం లేదు. ఆమె జర్నలిస్టు మాత్రమే. ఇద్దరు మాజీ చీఫ్ ఎలక్షన్ కమిషనర్లు – టి.ఎన్.శేషన్, ఎం.ఎస్. గిల్ – కాంగ్రెస్‌లో చేరారని మీకు తెలుసా? ఇండియాలో నిష్పక్షపాతంగా ఉండటం అంటే 'యాంటీ-బీజేపీ' అనే కదా అర్థం. (రాజ్యసభ అభ్యర్థులలో ఒకరిగా సాగరికను తృణమూల్ కాంగ్రెస్ ఎంపిక చేసిన సందర్భం).

– అభిషేక్ బెనర్జీ, కాలమిస్ట్

దౌత్య భారత్



ఎనిమిది మంది భారతీయ నౌకాదళ సీనియర్ అధికారులను ఖతార్ విడుదల చేసిన వార్తలతో సోమవారం సానుకూలంగా ఆరంభం అయింది. గూఢచర్య ఆరోపణలపై ఖతార్ వీరికి విధించిన మరణశిక్ష రద్దయి, విడుదల అవటం అనేది ప్రధాని మోదీ ఆధ్వర్యంలో నూతన భారతదేశ విదేశీ సంబంధాల మెరుగుదలను సూచిస్తోంది.

– సుధీర్ చౌదరి, జర్నలిస్ట్

ఇస్తానన్నవే కదా!



ఫిబ్రవరి 13న ఢిల్లీలో ప్రదర్శనకు తరలి వెళుతున్న లక్షలాది మంది రైతుల ప్రధాన డిమాండ్లు: కనీస మద్దతు ధర భరోసాకు చట్టం, ఎమ్మెస్ స్వామినాథన్ నివేదిక అమలు. నిజానికి ఈ డిమాండ్లు 2021 ఢిల్లీ కిసాన్ మోర్చా సమయంలో రైతులకు కేంద్ర ప్రభుత్వం హామీలుగా ఇచ్చినవే!

– గుర్పంపీర్ సింగ్ వారిచ్ పంజాబ్ రైతుబిడ్డ

కాంగ్రెస్ 'రత్న'



మహారాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి అశోక్ చవాన్ కాంగ్రెస్‌ను వీడి బీజేపీలో చేరారు. అది కూడా తన తండ్రి శంకర్‌రావ్ చవాన్‌కు భారత రత్న ఇవ్వకుండానే! బీజేపీకి ఇది మంచి డీల్. 'ఇండియా' కూటమికి మాత్రం డీలా పడే పరిణామం.

– అభయ్, రాజకీయ వ్యాఖ్యాత

అక్టోబర్ 7



ఐ.డి.ఎఫ్. (ఇజ్రాయిల్ రక్షణ దళాలు) గాజాలోని చిట్టచివరి ఆశ్రయం రఫా పైన కూడా బాంబు దాడులు ప్రారంభించడం చూస్తుంటే, అక్టోబర్ 7న హమాస్ దాడుల అనంతరం... "ఈ యుద్ధాన్ని ఇజ్రాయిల్ ప్రారంభించలేదు. కానీ ఇజ్రాయిల్ పూర్తి చేస్తుంది" అని బెంజమిన్ నెతన్యాహు అన్న మాటలు గుర్తుకొస్తున్నాయి.

– అభిజిత్ మజుందార్, జర్నలిస్ట్

ఇన్ బాక్స్

సజీవ స్వరం 'రేడియో'

ఆకాశవాణి వార్తలు చదువుతున్నది అద్దంకి మన్నార్... భాయియో ఔర్ బెహనో మై అమీన్ సయానీ బోల్ రహాహూ... ప్రాంతీయ వార్తలు చదువుతున్నది సురమౌళి... రేడియో సిలోన్ నుంచి మీనాక్షీ పొన్నుదురై... ఇంకా రేడియో అక్కయ్య, అన్నయ్య, చిన్నక్క, రాంబాబు... ఇట్లా ఎన్నో గొంతులు ఈ తరానికి పరిచయం లేకపోవచ్చు. కానీ ఒకనాడు ఇంటింటా మార్మోగాయి. టీవీలూ, ఇంటర్నెట్‌కూ ప్రజలు ఎంత అలవాటుపడినప్పటికీ అర్థవంతమైన, ఆరోగ్యవంతమైన భాషా వినియోగానికీ, భావాల ప్రసారానికీ రేడియో ఎంతో ఉపయోగపడే మాధ్యమం.

1981 ఆగస్టులో మొదలైన ఎంటీవీ ప్రారంభ కార్యక్రమంలో వీడియో కిల్ రేడియో స్టార్ అని పాట పాడారు. అయినా రేడియో అనేక ఆటుపోట్లు, అవరోధాల నడుమ ఇంకా సజీవంగానే ఉన్నది. దేశంలో నేటికీ ఆకాశవాణి 23 భాషల్లో, 179 మాండలికాల్లో తన ప్రసారాలను కొనసాగిస్తున్నది. భౌగోళికంగా దేశంలో 92 శాతం ఉన్న ప్రాంతాలకూ, 99.19 శాతం ప్రజలకూ తన ప్రసారాలను వినిపిస్తున్నది. బుందేల్‌ఖండ్, గఢ్వాలీ, అవధ్, సంథాలీ లాంటి భాషల్లో 180కి పైగా కమ్యూనిటీ రేడియోలు ఉన్నాయంటే దాని రీచ్‌ను అర్థం చేసుకోవచ్చు. ఈ ప్రసార విస్తృతిని గమనించే ప్రధాని మోదీ 'మన్ కీ బాత్' పేరున ప్రజలతో తన భావాలను పంచుకునేందుకు రేడియోను వాహకంగా ఉపయోగించుకుంటున్నారు.

ఇంతటి ప్రభావవంతమైన రేడియో ప్రసారాలను మోర్స్ 1844లో కనిపెట్టిన టెలిగ్రాఫ్ సుసాధ్యం చేసింది. టెలిగ్రాఫ్, టెలిఫోన్ ప్రాచుర్యంలోకి రాకముందే వ్యాక్యూమ్ ట్యూబ్ ద్వారా ధ్వని తరంగాలను పంపించే ప్రక్రియ రావడంతో రేడియో ప్రసారాలు సాధ్యమయ్యాయి. అమెరికాలో 1910–12 ప్రాంతంలోనే రేడియో మార్గదర్శకాలు రూపొందాయి. 1922 నాటికి ఇంగ్లండ్‌లో రేడియో ప్రసారాలు స్థిరీకరించబడి, 'బీబీసీ' ఏర్పడింది. మనదేశంలో రేడియో వ్యవస్థ 1926లో ప్రారంభమైంది. ఇండియన్ బ్రాడ్ కాస్టింగ్ కంపెనీ ముంబై, కోల్‌కతా నగరాల్లో 1927లో రేడియో కేంద్రాలను ఆరంభించింది. 1930లో ఆ సంస్థ ఇండియన్ స్టేట్ బ్రాడ్ కాస్టింగ్ సంస్థగా మారింది. 1936లో ఆల్ ఇండియా రేడియోగానూ, స్వాతంత్ర్యం వచ్చిన తర్వాత ఆకాశవాణి గానూ మారింది.



అనేక మార్పు, చేర్పులకు లోనై దేశవ్యాప్తంగా విస్తరించిన ఆకాశవాణిని 1997లో దూరదర్శన్‌తో కలిపేసి సమాచార ప్రసారాల శాఖ నుంచి విడగొట్టారు. కొత్తగా ప్రసారభారతి చట్టాన్ని తెచ్చి నూతన వ్యవస్థను ఏర్పాటుచేశారు. ఇతర మాధ్యమాలతో రేడియో తీవ్రమైన పోటీని ఎదుర్కొంటున్నది. అయినప్పటికీ ఎలాంటి కేబుల్ ఛార్జీ, నెట్‌ఛార్జీ లేకుండా వినియోగదారులకు అందుతున్నది. ఎప్పటికీ అద్భుతమైన, అనువైన వినోద, సమాచార సాధనంగా రేడియో నిలిచిపోతుంది.

– వారాల ఆనంద్ । కవి, అనువాదకుడు (నేడు ప్రపంచ రేడియో దినోత్సవం)

సాక్షి ఎడిటోరియల్ పేజీకి వ్యాసాలను, అభిప్రాయాలను యూనికోడ్‌లో పంపాలి. ఎక్కడా పరిశీలనలో లేనట్టు హామీపత్రం జతచేయాలి. ఈ-మెయిల్: editpage@sakshi.com
ఎడిట్ పేజీలో ప్రచురితమయ్యే వ్యాసాలను ఆ యా రచయితల వ్యక్తిగత అభిప్రాయాలుగా గమనించాలి.

సారాంశం
సరికొండ చలపతి

స్ట్రీట్ ఫుడ్.. ఆ 'పాత' మధురమే..



కుమారి ఆంటీ ఒక్కసారి మన చూపులన్నీ స్ట్రీట్ ఫుడ్ వైపు మరో సారి లాగేసింది కానీ, వీధిలో నిలబడి ఓ కప్పు చాయ్, ఓ సాయంత్రం నాలుగు ప్లేట్ల పానీపూరీ విత్ ప్యాజ్, కాసింత చాట్ .. బాగా వేయించిన ఫిష్ ఫ్రై.. గరం గరం మిర్చి బజ్జీలు, వేడి వేడి ఇడ్లీలు, వావ్ అనిపించే వడాపావ్‌లు.. తినని సగటు జీవి ఉంటాడా..

మన రోడ్లన్నీ ఘుమ ఘుమలాడే రెస్టారెంట్లే కదా.. మన కడుపు నింపే వారి కడుపు నింపుకొని నలభీములు తిరుగాడే ప్లేస్‌లే కదా.. పల్లె, పట్నం తేడా లేదు. వెజ్ నాన్ వెజ్ తేడాల్లేవు. ఎక్కడికివెళ్లినా రోడ్డు టిఫిన్ సెంటర్ల నుంచి మినీ 'స్ట్రీట్ హోటళ్ల' దాకా ఎన్నో .. ధరలు తక్కువ.. ఉన్నంతలో రుచీ ఎక్కువే.

అయితే స్ట్రీట్ ఫుడ్‌కు.. రామాయణ, మహాభారతాలకు ఉన్నంత చరిత్ర ఉంది. ఆనాటి నుంచే నగరాల్లోని వీధుల్లో 'వేయించిన గింజలు, రొట్టెలు' వంటివి అమ్మేవారట. పాత రుచులపై మొహం మొత్తిన కొద్దీ, జనం పెరిగిన కొద్దీ.. మెల్లగా కొత్త కొత్త రుచులు పుట్టుకొచ్చాయి. స్థానిక ఆచారాలు, ఆహార అలవాట్లను బట్టి ఎక్కడికక్కడ కొత్త వెరైటీలు మొదలయ్యాయి.

షాజహాన్ చాట్ ...

మొఘలుల కాలం నాటికి స్ట్రీట్ ఫుడ్ బాగా ప్రాచుర్యంలోకి వచ్చిందట. షాజహాన్ ఆగ్రా నుంచి ఢిల్లీకి రాజధానిని మార్చినప్పుడు.. వర్తకులు, రోజువారీ పనిచేసుకునేవారు మధ్యాహ్నం కడుపు నింపుకోవడానికి వీలుగా 'చాట్' స్టాల్స్‌ను ఏర్పాటు చేయించాడని అంటారు. అలా మొదలైన 'చాట్' ఇప్పుడు దేశంలో ఎక్కడ చూసినా కనిపిస్తోంది.

గ్రీస్ .. ఫ్రై ఫిష్..

ప్రపంచవ్యాప్తంగా చూస్తే.. గ్రీస్ సామ్రాజ్యంలో పది వేల ఏళ్ల కిందే 'స్ట్రీట్ ఫుడ్' అమ్మకాలు మొదలయ్యాయట. ప్రధాన రహదారుల పక్కన ఫ్రై చేసిన చేప ముక్కలను అమ్మేవారట. తర్వాత ఇది రోమ్‌కు విస్తరించిందని పురాతత్వ శాస్త్రవేత్తలు చెప్తున్నారు. అయితే నాడు 'స్ట్రీట్ ఫుడ్' ధనవంతుల కేనని, వారు ఇళ్లలో వండుకోకుండా తెప్పించుకుని తినేవారని అంటున్నారు. తర్వాత నగరాలు విస్తరించి, జనాభా పెరిగే కొద్దీ.. 'స్టాల్స్' పెరిగిపోయి పేదల ఫుడ్‌గా మారింది.

ఈజిప్ట్ బ్రెడ్..

■ క్రీస్తుపూర్వం 1200వ సంవత్సరం సమయంలోనే ఈజిప్ట్‌లోని సిర్సా నగర వీధుల్లో గోధుమ రొట్టెలను అమ్మినట్టు పురాతత్వ తవ్వకాల్లో గుర్తించారు.

స్టూడెంట్స్‌కు నంబర్ వన్

స్ట్రీట్ ఫుడ్ ఏనాడో భారత సంస్కృతిలో, చరిత్రలో ఓ భాగమైపోయింది. మెల్లగా ప్రపంచవ్యాప్తంగా చాలా దేశాలకూ విస్తరించింది. కాలేజీ స్టూడెంట్లు, ఉద్యోగులు, రోజువారీ పనిచేసుకునే వారు, ఏదో ఓ పనిపై బయటికి వెళ్లే వారు.. ఇలా అందరికీ 'స్ట్రీట్ స్టాల్స్' తోనే కడుపు నిండేది. ఇలాంటి వారు ఎక్కువగా ఎక్కడెక్కడ ఉంటారో.. అలాంటి ప్రాంతాలన్నీ స్ట్రీట్ ఫుడ్‌కు అడ్డాలే.

■ ఇటీవల వారణాసిలో నిర్వహించిన అధ్యయనంలోనూ ఈ విషయం స్పష్టమైంది. 25–45 ఏళ్ల మధ్య వయసువారిలో 42 శాతం, 14–21 ఏళ్ల మధ్య వయసువారిలో 61 శాతం మంది ఉద్యోగులు, విద్యార్థులు మధ్యాహ్నం పూట 'స్ట్రీట్ ఫుడ్'తోనే బండి లాగించేస్తామని చెప్పడం గమనార్హం.

■ రాజస్తాన్‌లోని ఉదయ్‌పూర్‌లో ఉన్న మహారాణా ప్రతాప్ వ్యవసాయ, సాంకేతిక వర్సిటీ విద్యార్థుల 'స్ట్రీట్ ఫుడ్' అలవాటుపై ఇటీవల ఓ సర్వే జరిగింది. రుచిగా, ధర తక్కువగా ఉండటం, త్వరగా తినేయగలగడం, స్నేహితులతో కలసి సరదాగా వెళ్లి తినడం వల్ల 'స్ట్రీట్ ఫుడ్'కు ప్రాధాన్యత ఇస్తామని 88.3 శాతం మంది యువకులు, 90 శాతం మంది యువతులు వెల్లడించారు.

ఫుడ్ పెట్టే... స్ట్రీట్

స్ట్రీట్‌ఫుడ్ విక్రయించేవారు.. అందరి కడుపు నింపుతూ, తామూ పొట్టపోసుకుంటున్నారు. మన దేశంలో స్ట్రీట్ ఫుడ్‌తో ఉపాధి పొందుతున్నవారు కోటి మంది వరకు ఉంటారని అంచనా. ఇందులో ఢిల్లీ, ముంబై, హైదరాబాద్, బెంగళూరు, చెన్నై వంటి పెద్ద నగరాల్లోనే 60 లక్షల మంది దాకా ఉన్నారు. ఈ నగరాల్లో రోజూ ఓ పూట బయటే తిని బతుకు వెళ్లదీస్తున్నవారూ లక్షల మంది ఉన్నారు.

■ ఇలా అమ్మేవాళ్లు, తినేవాళ్లు కలసి దేశ ఆర్థిక వ్యవస్థ అభివృద్ధికీ ఓ చెయ్యి వేస్తున్నారు. దేశంలో స్ట్రీట్‌ఫుడ్ రోజువారీ వ్యాపారం విలువ రూ.8 వేల కోట్ల వరకు ఉంటుందని అంచనా. అంటే ఏడాదికి రూ.30 లక్షల కోట్లపైమాటే.

■ దేశంలో ప్రాంతాన్ని బట్టి 2 శాతం నుంచి 10 శాతం మంది జనాభా స్ట్రీట్ ఫుడ్, దానిపై ఆధారపడిన పనులతోనే ఉపాధి పొందుతున్నారు.

సాటి లేని వెరైటీ..

దేశంలోని ఉత్తర, దక్షిణ ప్రాంతాలనే తేడా లేదు.. సమోసాలు, మిర్చీలు, బజ్జీలు, పానీపూరీ, చాట్, ఇడ్లీ, దోశ వంటివాటితోపాటు కబాబ్‌లు, ఫ్రైడ్ రైస్‌లు, బిర్యానీల దాకా 'స్ట్రీట్ స్టాల్స్'లో దొరకని వెరైటీలంటూ లేవు. జిలేబీ వంటి స్వీట్లనూ అలా రోడ్డుపక్కన నిలబడి లాగించేయొచ్చు. స్ట్రీట్ ఫుడ్‌లో ఏ రాష్ట్రానికి ఆ రాష్ట్రం.. ఏ నగరానికి ఆ నగరమే ప్రత్యేకం. మధ్యప్రదేశ్‌లోని ఇండోర్‌లో పోహా, జిలేబీ కాంబినేషన్ ఊరిస్తే.. ముంబైలో వడాపావ్ నోరూరిస్తుంటుంది. యూపీలో ఆలూ టిక్కీ ఆకర్షిస్తే.. కోల్‌కతా నగర వీధుల్లో చేపల ఫ్రై, కబాబ్ రోల్స్ రారమ్మని పిలుస్తుంటాయి.

■ ఒక అంచనా ప్రకారం.. ప్రపంచవ్యాప్తంగా అన్ని దేశాల్లోకెల్లా ఇండియాలో ఫుడ్ వెరైటీలు ఎక్కువ. పదో, ఇరవయ్యో కాదు.. స్ట్రీట్‌ఫుడ్‌లోనే వందల రకాలు ఉన్నాయి మరి.

స్ట్రీట్ ఫుడ్ పండుగే..

'నోయిడా ఉత్సవ్.. ఇక్కడ అన్ని స్ట్రీట్ ఫుడ్‌లు దొరకబడును! ఢిల్లీ శివార్లలోని నోయిడాలో ఏటా ఫిబ్రవరి 2 నుంచి 4 వరకు జరిగే 'నోయిడా ఉత్సవ్' స్ట్రీట్‌ఫుడ్‌కు వెరీ స్పెషల్. 'నేషనల్ అసోసియేషన్ ఆఫ్ స్ట్రీట్ వెండార్స్ ఆఫ్ ఇండియా (నస్వీ) ఆధ్వర్యంలో నిర్వహించే ఈ ఉత్సవంలో.. దేశవ్యాప్తంగా అన్ని ప్రాంతాలకు చెందిన విభిన్నమైన స్ట్రీట్ ఫుడ్‌లన్నీ అందుబాటులో ఉంటాయి. ఆహా.. ఈ జన్మమే రుచి చూడడానికి దొరికెరా..!

గ్రహం అనుగ్రహం

శ్రీ శోభకృత్ నామ సంవత్సరం, ఉత్తరాయణం, శిశిర ఋతువు, మాఘ మాసం, **తిథి:** శు.చవితి రా.8.26 వరకు, తదుపరి పంచమి, **నక్షత్రం:** ఉత్తరాభాద్ర సా.6.07 వరకు, తదుపరి రేవతి, **వర్జ్యం:** తె. 5.24 నుండి 6.54 వరకు (తెల్లవారితే బుధవారం), **దుర్ముహూర్తం:** ఉ.8.50 నుండి 9.34 వరకు, తదుపరి రా.10.59 నుండి 11.50 వరకు, **అమృతఘడియలు:** ప.1.36 నుండి 3.06 వరకు; **రాహుకాలం:** ప.3.00 నుండి 4.30 వరకు, **యమగండం:** ఉ.9.00 నుండి 10.30 వరకు, **సూర్యోదయం:** 6.33, **సూర్యాస్తమయం:** 5.56.

మీకు సాక్షి దినపత్రిక అందడంలో ఏమైనా ఇబ్బందులున్నా లేక సాక్షి బదులుగా ఇతర దినపత్రికలు వేస్తున్న యెడల టోల్ ఫ్రీ నెంబర్‌కు ఉ. 7.00 గం.ల నుండి రా. 8.00 గం.ల లోపు తెలుపగలరు. వెంటనే తగు చర్యలు తీసుకోబడును.
టోల్ ఫ్రీ నం: 1800 425 9899

తెలంగాణ ప్రభుత్వం
కలెక్టర్, అదనపు కలెక్టర్, స్పెషల్ (భూసేకరణ), స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ (భూసేకరణ)
ఫారం-7
(చట్టం-30/2013లోని సెక్షన్ 19(1)లోని సబ్ రూల్-1 రూల్ 25 ప్రకారం)
రూఢీ ప్రకటన

ఫైల్ నెం.ఏ4/221/2017 తేది: 25.01.2024

తెలంగాణ ప్రభుత్వం/ జిల్లా కలెక్టర్, నల్గొండ గారి ఆదేశాలనుసారం నల్గొండ జిల్లా, చింతపల్లి మండలం మరియు గ్రామములో విస్తీర్ణం ఎ.428.16 ½ గుంటల భూమి ప్రజా ప్రయోజనార్థం నిమిత్తం అనగా SRVR DLIP అధ్వర్యంలో చింతపల్లి బ్యాలెన్సింగ్ రిజర్వాయర్ నిర్మాణము నిమిత్తం భూమి అవసరమున్నది.
కావున ఈ ప్రాజెక్ట్ క్రింద నల్గొండ జిల్లా, చింతపల్లి మండలం, మరియు గ్రామములో విస్తీర్ణం ఎ.428.16 ½ గుంటల ఎక్కువ లేదా తక్కువ షెడ్యూల్‌లో చూపబడిన భూమి ప్రయోజనార్థం గురించి అవసరమైనందున భూమి సేకరించుటకు డిక్లరేషన్ జారీ చేయనైనది.

క్ర. సం.	సర్వే నెం.	భూమి స్వభావం, హక్కు స్వభావం	సర్వే నెం. వారి మొత్తం విస్తీర్ణం	విస్తీర్ణం ఎ.లు/ గుం.లు	పట్టాదారు పేరు/ అనుభవదారు పేరు/ తండ్రి పేరు	భూమిపై చెట్లు/ పైపులైను/ బావి/బోరు/ ఇతరములు
1	2	3	4	5	6	7
1	139	పట్టా/ మెట్ట	ఎ. 11.11 గుం.	0.17	మోతుకపల్లి వెంకట ధర్మారెడ్డి తం. నర్సిరెడ్డి	4 తాటి చెట్లు
				1.02	కరంటోతు కమల భర్త భాగ్యనాయక్	1 బెంగుళూరు పెంక పై కప్పు, 2 జామ చెట్లు, 1 నిమ్మ చెట్టు, 2 బత్తాయి చెట్లు, 15 టేకు మొక్కలు, 1 ఈత, 1 బోర్ పైప్‌లైన్
				2.32	కరంటోతు క్రాంతి తం. భాగ్యనాయక్	-
				2.32	తిరుగుళ్ల సత్తయ్య తం. నారయ్య	-
				2.01	మొగిలి రేణుక భర్త విజయకుమార్	-
				0.08	కొంగర సత్తయ్య తం. అర్జపల్లి	-
				0.08	కొంగర వెంకటయ్య తం. అర్జపల్లి	-
				2.00	కొంగర గోపయ్య తం. రంగయ్య	-
2	143	పట్టా/ మెట్ట	ఎ.0.01 గుం.	0.01	లింగంపల్లి భాస్కర్ తం. యాదగిరి	-
3	144	పట్టా/ మెట్ట	ఎ.0.01 గుం.	0.01	లింగంపల్లి భారతమ్మ భర్త కృష్ణయ్య	-
4	147	పట్టా/ మెట్ట	ఎ.1.13 గుం.	1.13	జాలే ప్రేమలత భర్త నర్సింహా రెడ్డి	-
5	179	పట్టా/ మెట్ట	ఎ.3.13 గుం.	0.01	జంగిటి యల్లమ్మ భర్త పాపయ్య	-
				0.35	జంగిటి పాపయ్య తం. చెన్నయ్య	6 తాటి చెట్లు
				0.34	జంగిటి రమణమ్మ భర్త శ్రీను	4 తాటి చెట్లు
				1.23	జంగిటి సత్తయ్య తం. సాయన్న	1 చింత చెట్టు, 8 తాటి చెట్లు, పైప్ లైన్
6	180	పట్టా/ మెట్ట	ఎ.4.11 గుం.	0.23	జంగిటి సత్తయ్య తం. సాయన్న	2 బోర్లు, పైప్‌లైన్
				2.00	జంగిటి శ్రీనయ్య తం. లింగయ్య	-
				1.28	కీసర్ల వెంకటయ్య తం. రాములు	-
7	181	పట్టా/ మెట్ట	ఎ.2.00 గుం.	2.00	పోతు విజయలక్ష్మి భర్త జగదీశ్వర్ రావు	7 బోర్లు, డ్రిప్, 135 బత్తాయి చెట్లు, 3 కొబ్బరి చెట్లు
8	182	పట్టా/ మెట్ట	ఎ. 10.06 గుం.	0.16	వల్లకొండ రాములు తం. రామచంద్రం	-
				0.31	వల్లకొండ యాదయ్య తం. సుబ్బయ్య	-
				0.32	వల్లకొండ నర్సింహ తం. సుబ్బయ్య	-
				1.38	జబ్బు యల్లయ్య తం. సోమయ్య	2 బోర్లు, పైప్‌లైన్, 1 చింత చెట్టు
				1.09	పంగ పద్మ భర్త పుల్లయ్య	-
				1.19	వల్లకొండ వెంకటయ్య తం. మల్లయ్య	2 ఈత చెట్లు
				3.21	పోతు విజయలక్ష్మి భర్త గుజదీశ్వర్ రావు	3 బోర్లు, 240 బత్తాయి చెట్లు, 2 మామిడి చెట్లు 1 చింత చెట్టు
9	183	పట్టా/ మెట్ట	ఎ. 10.07 గుం.	1.12	వల్లకొండ యాదయ్య తం. సుబ్బయ్య	-
				1.12	వల్లకొండ నర్సింహ తం. సుబ్బయ్య	-
				0.05	వల్లకొండ మాణిక్యమ్మ భర్త బాలయ్య	-
				1.12	వల్లకొండ వెంకటయ్య తం. మల్లయ్య	3 ఈత చెట్లు, 3 తాటి చెట్లు
				1.12	వల్లకొండ నర్సింహ తం. మల్లయ్య	-
				2.25	వల్లకొండ రాములు తం. రామచంద్రం	-
				2.09	జబ్బు యల్లయ్య తం. సోమయ్య	-
10	184	పట్టా/ మెట్ట	ఎ. 8.05 గుం.	0.08	వల్లకొండ యాదయ్య తం. సుబ్బయ్య	-
				0.07	వల్లకొండ నర్సింహ తం. సుబ్బయ్య	-
				0.15	వల్లకొండ మాణిక్యమ్మ భర్త బాలయ్య	-
				0.06	వల్లకొండ వెంకటయ్య తం. మల్లయ్య	1 బోర్ పైప్‌లైన్
				0.06	వల్లకొండ నర్సింహ తం. మల్లయ్య	-
				0.12	వల్లకొండ రాములు తం. రామచంద్రం	-
				5.01	పోతు విజయలక్ష్మి భర్త జగదీశ్వర్ రావు	-
				1.04	బొమ్మిరెడ్డి శైలజ భర్త గిరిధర్	-
				0.06	చింతపల్లి గిరిధర్ రావు తం. సుందర్ రావు	-
				0.05	చింతపల్లి రామేశ్వర్ రావు తం. సుందర్ రావు	-
				0.05	చింతపల్లి కృష్ణారావు తం. సుందర్ రావు	-
				0.05	చింతపల్లి జయప్రద భర్త సుందర్ రావు	-
				0.05	చింతపల్లి గీత భర్త సుందర్ రావు	-
11	185	పట్టా/ మెట్ట	ఎ.1.35 గుం.	1.35	పోతు విజయలక్ష్మి భర్త జగదీశ్వర్ రావు	-
12	186	పట్టా/ మెట్ట	ఎ.1.06 గుం.	1.06	బొమ్మిరెడ్డి శైలజ భర్త గిరిధర్	-
13	187	పట్టా/ మెట్ట	ఎ.1.00 గుం.	1.00	బొమ్మిరెడ్డి శైలజ భర్త గిరిధర్	2 బోరు బావులు
14	188	పట్టా/ మెట్ట	ఎ.0.13 గుం.	0.13	బొమ్మిరెడ్డి శైలజ భర్త గిరిధర్	-
15	189	పట్టా/ మెట్ట	ఎ.5.32 గుం.	5.15	బిక్కుం యాదమ్మ భర్త మధుసూధన్	-
				0.17	బొమ్మిరెడ్డి శైలజ భర్త గిరిధర్	-
16	190	పట్టా/ మెట్ట	ఎ.1.28 గుం.	1.28	బిక్కుం యాదమ్మ భర్త మధుసూధన్	-
17	191	పట్టా/ మెట్ట	ఎ.1.00 గుం.	1.00	బిక్కుం యాదమ్మ భర్త మధుసూధన్	-
18	192	పట్టా/ మెట్ట	ఎ.1.03 గుం.	0.31	బిక్కుం యాదమ్మ భర్త మధుసూధన్	-
				0.12	వాసిరెడ్డి వెంకట్ రెడ్డి తం. రామలింగారెడ్డి	-
19	193	పట్టా/ మెట్ట	ఎ.1.03 గుం.	1.03	బిక్కుం యాదమ్మ భర్త మధుసూధన్	-
20	194	పట్టా/ మెట్ట	ఎ.1.05 గుం.	1.05	బిక్కుం యాదమ్మ భర్త మధుసూధన్	-
21	195	పట్టా/ మెట్ట	ఎ.1.01 గుం.	1.01	బిక్కుం యాదమ్మ భర్త మధుసూధన్	-
22	196	పట్టా/ మెట్ట	ఎ.1.11 గుం.	1.11	యం.వి.రజిత భర్త వెంకటేశ్వర్లు	-
23	197	పట్టా/ మెట్ట	ఎ.1.14 గుం.	0.14	బిక్కుం యాదమ్మ భర్త మధుసూధన్	-
24	198	పట్టా/ మెట్ట	ఎ.5.08 గుం.	4.24	బిక్కుం యాదమ్మ భర్త మధుసూధన్	1 బోరు బావి
				0.24	వాసిరెడ్డి వెంకట్ రెడ్డి తం. రామలింగారెడ్డి	-
25	199	పట్టా/ మెట్ట	ఎ. 10.17 గుం.	1.01	ఎల్లంకి అంజయ్య తం. సత్తయ్య	-
				5.11	ఎల్లంకి సత్తయ్య తం. ముత్తయ్య	-
				1.00	ఎల్లంకి రాములు తం. సత్తయ్య	1 బావి, 2 బోర్లు, పైప్ లైన్, 3 చింత చెట్లు 10 టేకు చెట్లు
				1.02	కానరపు వసంత భర్త హనుమంత్	-
				0.24	ఎల్లంకి వెంకటయ్య తం. వెంకయ్య	1 చింత చెట్టు
				1.19	ఎల్లంకి చంద్రకళ భర్త సైదులు	-
26	200	పట్టా/ మెట్ట	ఎ. 6.11 గుం.	2.00	కానరపు కృష్ణమ్మ భర్త సత్తయ్య	-
				4.11	కానరపు సత్తయ్య తం. లక్ష్మయ్య	1 జామ, 200 బత్తాయి చెట్లు, 1 దానిమ్మ 3 బోర్లు, పైప్‌లైన్, 1 మామిడి చెట్టు, 3 కొబ్బరి చెట్లు
27	201	పట్టా/ మెట్ట	ఎ. 2.05 గుం.	1.00	ఎల్లంకి వెంకటేష్ తం. సత్తయ్య	-
				0.15	ఎల్లంకి అంజయ్య తం. లింగయ్య	-
				0.15	ఎల్లంకి జంగమ్మ భర్త లింగయ్య	-
				0.15	ఎల్లంకి కృష్ణయ్య తం. లింగయ్య	-
28	202	పట్టా/ మెట్ట	ఎ.1.04 గుం.	1.04	వి. అనిరుధ్ రెడ్డి తం. వెంకట్ రెడ్డి	1 బోర్, పైప్‌లైన్
29	203	పట్టా/ మెట్ట	ఎ. 6.04 గుం.	2.16	కరణం నర్సింహారావు తం. సత్యనారాయణ	-
				3.28	అర్వపల్లి అక్బర్ తం. మహబూబ్	2 బోర్లు, పైప్‌లైన్, 13 తాటి చెట్లు, 23 మామిడి చెట్లు
30	204	పట్టా/ మెట్ట	ఎ.10.02 గుం.	10.02	యం.వి.రజిత తం. వెంకటేశ్వర్లు	బోర్లు
31	205	పట్టా/ మెట్ట	ఎ. 10.34 గుం.	8.06	దుగ్యాల ఈరయ్య తం దుర్గయ్య	2 బోర్లు, పైప్‌లైన్, 10 తాటి చెట్లు, 1 చింత చెట్టు, 1 కొబ్బరి చెట్టు
				0.15	యం.వి.రజిత తం. వెంకటేశ్వర్లు	-
				2.13	వల్లకొండ లింగమ్మ భర్త జంగయ్య	-
32	206	పట్టా/ మెట్ట	ఎ.0.10 గుం.	0.10	వల్లకొండ ఆనందు తం. బిక్షమయ్య	2 తాటి చెట్లు
33	207	పట్టా/ మెట్ట	ఎ.3.38 గుం.	3.35	ఆదిత్యుని శేషమ్మ తం. విశ్వనాథం	-
				0.03	వల్లకొండ పద్మ భర్త కృష్ణయ్య	-
34	208	పట్టా/ మెట్ట	ఎ.2.33 గుం.	1.16	వల్లకొండ ఆనంద్ తం. బిక్షమయ్య	1 బావి, పైప్‌లైన్, 7 తాటి చెట్లు
				1.17	వల్లకొండ అచ్చయ్య తం. జంగయ్య	7 తాటి చెట్లు
35	209	పట్టా/ మెట్ట	ఎ.1.01 గుం.	0.20	వల్లకొండ ఆనంద్ తం. బిక్షమయ్య	4 తాటి చెట్లు
				0.21	వల్లకొండ అచ్చయ్య తం. జంగయ్య	-
36	210	పట్టా/ మెట్ట	ఎ.0.24 గుం.	0.12	వల్లకొండ ఆనంద్ తం. బిక్షమయ్య	-
				0.11	వల్లకొండ అచ్చన్న తం. జంగయ్య	-
				0.01	వల్లకొండ సైదులు తం. జంగయ్య	-
37	211	పట్టా/ మెట్ట	ఎ. 12.37 గుం.	4.12	వల్లకొండ లింగమ్మ భర్త జంగయ్య	-
				4.12	వల్లకొండ పార్వతమ్మ భర్త బిక్షం	4 తాటి చెట్లు
				4.13	వల్లకొండ సంతోష్ భర్త అచ్చయ్య	-
38	212	పట్టా/ మెట్ట	ఎ. 11.01 గుం.	2.03 1/2	దుగ్యాల అంజనేయులు తం. వీరయ్య	-
				0.02	కరంటోతు కమల భర్త భాగ్య నాయక్	-
				2.05 1/2	దుగ్యాల యాదయ్య తం. వీరయ్య	-
				4.00	యం.వి.రజిత భర్త వెంకటేశ్వర్లు	-
				2.30	దుగ్యాల శేఖరయ్య తం. దుర్గయ్య	2 ఈత చెట్లు
39	213	పట్టా/ మెట్ట	ఎ. 10.03 గుం.	6.01	కంచర్ల చుక్కా రెడ్డి తం. నర్సింహా రెడ్డి	1 బావి, 4 చింత చెట్లు బోర్ పైప్‌లైన్
				3.01	యం.వి.రజిత భర్త వెంకటేశ్వర్లు	-
				1.01	దుగ్యాల శేఖరయ్య తం. దుర్గయ్య	-
40	214	పట్టా/ మెట్ట	ఎ. 12.04 గుం.	5.03	యం.వి.రజిత భర్త వెంకటేశ్వర్లు	14381 జామాయిల్ చెట్లు 1 కుంకుడు చెట్టు
				7.01	కంచర్ల నర్సింహా రెడ్డి తం. పుల్లారెడ్డి	-
41	215	పట్టా/ మెట్ట	ఎ. 11.12 గుం.	9.28	వాసిరెడ్డి సాధన భర్త వెంకట్ రెడ్డి	814 బత్తాయి చెట్లు, 9 బోర్లు పైప్‌లైన్, 2 స్లాబ్ గదులు, 1 హౌస్ 6 పెంక కప్పు గదులు, 2 షెడ్లు, 131 టేకు చెట్లు
				1.24	వాసిరెడ్డి వెంకట్ రెడ్డి తం. రామలింగారెడ్డి	109 నిమ్మ చెట్లు, 159 టేకు చెట్లు
42	216	పట్టా/ మెట్ట	ఎ.4.20 గుం.	4.20	పుంరెడ్డి దిలీప్ కుమార్ తం.వెంకట రామారావు	2 తాటి చెట్లు
43	217	పట్టా/ మెట్ట	ఎ.3.38 గుం.	0.10	ఎల్లంకి కృష్ణయ్య తం. మల్లయ్య	2 బోర్లు, పైప్‌లైన్, 1 తాటి చెట్టు
				0.12	ఎల్లంకి అంజయ్య తం. సత్తయ్య	-
				0.17	ఎల్లంకి పెద అంజయ్య తం. లింగయ్య	1 బోర్
				0.13	ఎల్లంకి రవి తం. సత్తయ్య	-
				0.12	ఎల్లంకి పాండయ్య తం. లక్ష్మయ్య	-
				0.11	ఎల్లంకి శ్రీను తం. లక్ష్మయ్య	-
				0.15	ఎల్లంకి కృష్ణయ్య తం. లింగయ్య	-
				0.13	ఎల్లంకి వెంకటయ్య తం. లింగయ్య	-
				0.14	ఎల్లంకి వెంకటేష్ తం. సత్తయ్య	-
				0.13	ఆవుల వెంకటయ్య తం. హనుమంతు	-
				0.13	ఆవుల శేఖర్ తం. హనుమంతు	-
				0.15	ఆకుల రాములు తం. వెంకటయ్య	-
44	218	పట్టా/ మెట్ట	ఎ. 7.08 గుం.	0.25	ఆకుల రాములు తం. వెంకటయ్య	-
				0.10	ఎల్లంకి పాండయ్య తం. లక్ష్మయ్య	-
				1.23	ఎల్లంకి కృష్ణయ్య తం. ఎల్లయ్య	-
				0.32	ఎల్లంకి ఉత్తమ్మ భర్త సత్తయ్య	-
				0.12	ఎల్లంకి పెద అంజయ్య తం. లింగయ్య	-
				1.01	ఎల్లంకి లక్ష్మమ్మ భర్త సత్తయ్య	-
				1.25	ఆకుల శేఖర్ తం. హనుమంతు	-
				0.20	ఎల్లంకి వెంకటయ్య తం. లింగయ్య	-
				0.20	ఎల్లంకి శ్రీను తం. లక్ష్మయ్య	-
45	219	పట్టా/ మెట్ట	ఎ.0.12 గుం.	0.12	ఎల్లంకి వెంకటయ్య తం. వెంకయ్య	-
46	225	పట్టా/ మెట్ట	ఎ.0.04 గుం.	0.04	రాజియా బేగం భర్త అర్వపల్లి మస్తాన్	-
47	226	పట్టా/ మెట్ట	ఎ.1.01 గుం.	1.01	దేవ అర్చన భర్త శైలేందర్ రెడ్డి	-
48	227	పట్టా/ మెట్ట	ఎ.0.29 గుం.	0.02	ఆకుల ఎల్లమ్మ భర్త హనుమంతు	-
				0.27	దేవ అర్చన భర్త శైలేందర్ రెడ్డి	-
49	230	పట్టా/ మెట్ట	ఎ.0.19 గుం.	0.19	కానరపు సత్తయ్య తండ్రి లక్ష్మయ్య	-
50	235	పట్టా/ మెట్ట	ఎ.1.02 గుం.	0.03	దాకలి చంద్రయ్య తం. మునలయ్య	-
				0.03	దాకలి శివరాములు తం.	-
				0.05	దాకలి రాములు తం.శాయన్న	-
				0.04	దాకలి బాలయ్య తం. బక్క రాములు	-
				0.05	దాకలి రాజమ్మ భర్త రాజయ్య	-
				0.07	గోవిందు అప్పయ్య రాములు, వెంకయ్య, పాపయ్య, కొండేటి చెన్నమ్మ (ఈ)	-
				0.01	దాకలి నర్సయ్య తం. చంద్రయ్య కొండేటి చెన్నమ్మ (ఈ)	-
				0.02	దాకలి శివయ్య తం. చెన్నయ్య, కొండేటి చెన్నమ్మ (ఈ)	-
				0.03	దాకలి శాయమ్మ భర్త దుర్గయ్య, గోవిందు లక్ష్మీనారి తం. నర్సయ్య (ఈ)	-
				0.02	దాకలి ఇంద్రమ్మ భర్త శాయన్న, గోవిందు లక్ష్మీనారి, తం.నర్సయ్య (ఈ)	-
				0.02	దాకలి మునలమ్మ భర్త రామయ్య, గోవిందు లక్ష్మీనారి తం. నర్సయ్య (ఈ)	-
				0.05	దాకలి నర్సయ్య తం. వెంకయ్య గోవిందు పుల్లయ్య(ఈ)	-
51	249	పట్టా/ మెట్ట	ఎ. 1.26 గుం.	1.26	వాసిరెడ్డి సాధన భర్త వెంకటరెడ్డి	5 ఉసిరి, 3 సపోటా, 2 పనస, 15 తాటిచెట్లు, ఫెన్సింగ్
52	250	పట్టా/ మెట్ట	ఎ.9.02 గుం.	2.04	వాసిరెడ్డి సాధన భర్త వెంకటరెడ్డి	-
				2.00	వాసిరెడ్డి అనిరుధ్‌రెడ్డి తం. వెంకటరెడ్డి	28 కొబ్బరి, 135 బత్తాయి చెట్లు, ఫెన్సింగ్
				4.38	వాసిరెడ్డి సాధన భర్త వెంకటరెడ్డి	385 బత్తాయి చెట్లు
53	251	పట్టా/ మెట్ట	ఎ.4.20 గుం.	4.20	వాసిరెడ్డి సాధన భర్త వెంకటరెడ్డి	380 బత్తాయి చెట్లు, 504 టేకు చెట్లు
54	253	పట్టా/ మెట్ట	ఎ.5.26 గుం.	5.26	కంచర్ల నర్సింహారెడ్డి తం. పుల్లారెడ్డి	-
55	256	పట్టా/ మెట్ట	ఎ.1.03 గుం.	1.03	బబ్బూర్ శిల్ప భర్త చక్రపాణి	-
56	259	పట్టా/ మెట్ట	ఎ.3.22 గుం.	3.22	బబ్బూర్ శిల్ప భర్త చక్రపాణి	-
57	260	పట్టా/ మెట్ట	ఎ.1.29 గుం.	0.23	కొంగర సత్తయ్య తం. అర్జపల్లి	-
				0.23	కొంగర వెంకటయ్య తం. అర్జపల్లి	-
				0.23	మెరుగు శ్యామల భర్త వేణు	-
58	270	పట్టా/ మెట్ట	ఎ.0.35 గుం.	0.35	కొంగర యాదగిరి తం. గోపయ్య	-
59	274	పట్టా/ మెట్ట	ఎ.1.05 గుం.	0.09	సుంకోజు భాస్కర్ తం.లక్ష్మీనారాయణ	-
				0.09	సుంకోజు శ్రీనివాసులు తండ్రి బ్రహ్మయ్య	-
				0.09	సుంకోజు రఘునాచారి తండ్రి శ్రీనివాసులు	-
				0.18	సుంకోజు దక్షిణామూర్తి తం. కృష్ణయ్య	-
60	277	పట్టా/ మెట్ట	ఎ.2.12 గుం.	0.06	ఆదిమల్ల రాలమ్మ	-
				0.02	కొమ్ము యాదయ్య తం. నర్సింహ	-
				0.02	సిద్దె జంగయ్య తం. రామయ్య	-
				0.02	సిద్దె ముత్తయ్య తం. రామయ్య	-
				0.02	మద్దె రామయ్య తం. శాయన్న	-
				0.02	పూతే పెంటయ్య తం. ఇద్దయ్య	-
				0.06	నల్ల మల్లమ్మ భర్త నర్సయ్య	-
				0.04	ఆదిమల్ల కృష్ణయ్య తండ్రి	-
				0.04	పూతే పెద్దయ్య తం. రామయ్య	-
				0.04	పూతే లింగయ్య భర్త సోమయ్య	-
				0.04	పూతే బిక్షమయ్య తం. వెంకయ్య	-
				0.02	జక్కుల నర్సయ్య తం. శాయన్న	-
				0.02	సిద్దె సైదయ్య తం. చిన్న పైనయ్య	-
				0.02	సిద్దె లక్ష్మమ్మ భర్త నర్సయ్య	-
				0.02	సిద్దె సైదయ్య తం. రామయ్య	-
				0.01	కందుకూరు మల్లయ్య తం. బాలయ్య	-
				0.01	కొమ్ము సరోజ భర్త రామచంద్రం	-
				0.01	కొమ్ము వెంకటమ్మ భర్త పెద్దయ్య	-
				0.02	సిద్దె పెద్ద పైనయ్య తం. ముత్తయ్య	-
				0.01	పూతే సాలయ్య తం. శయన్న	-
				0.01	సిద్దె రామయ్య తం. ముత్తయ్య	-
				0.01	మద్దె పిచ్చయ్య తం. శాయన్న	-
				0.02	మాసాని లచ్చమ్మ భర్త రామయ్య	-
				0.02	సిద్దె వెంకటయ్య తం. ముత్తయ్య	-
				0.04	పూతే రామయ్య తం. రఘుపయ్య	-
				0.02	యర్రా చంద్రయ్య తం. మల్లయ్య	-
				0.03	మాసాని లింగమ్మ భర్త లాలయ్య	-
				0.02	పోలె కతమ్మ భర్త పోచయ్య	-
				0.02	సిద్దె లాలయ్య తం. పెంటయ్య	-
				0.02	సిద్దె రాజమణి భర్త పెద్దయ్య	-
				0.02	సిద్దె ప్రమీల భర్త రామదాసు	-
				0.02	సిద్దె ఇద్దయ్య తం. వెంకయ్య	-
				0.02	మాసాని ముత్తమ్మ భర్త నర్సింహ	-
				0.06	చాట్ల రామయ్య తం. పెద్దయ్య	-
				0.01	మద్దె లచ్చయ్య తం. శాయన్న	-
				0.06	చాట్ల చంద్రయ్య తం. పెద్దయ్య	-
61	278	పట్టా/ మెట్ట	ఎ.0.20 గుం.	0.10	అబ్దుల్ జబ్బార్ తం. బిక్షన్ సాబ్	-
				0.10	అబ్దుల్ కరీం తం. అబ్దుల్ సత్తార్	-
62	279	పట్టా/ మెట్ట	ఎ.0.26 గుం.	0.26	నల్ల ముత్తయ్య తం. గుర్వయ్య	-
63	280	పట్టా/ మెట్ట	ఎ.0.08 గుం.	0.08	మామిళ్ల జంగమ్మ భర్త	-
64	281	పట్టా/ మెట్ట	ఎ.0.12 గుం.	0.06	వాసిరెడ్డి వెంకట్ రెడ్డి తం. రామలింగారెడ్డి	-
				0.06	కదారి లింగయ్య తం. రాములు	-
65	283	పట్టా/ మెట్ట	ఎ.0.37 గుం.	0.10	నల్ల మల్లమ్మ	-
				0.18	నల్ల నర్సయ్య తం. దుర్గయ్య	-
				0.09	నల్ల సోమయ్య తం. దుర్గయ్య	-
66	284	పట్టా/ మెట్ట	ఎ.0.30 గుం.	0.30	పుంరెడ్డి లక్ష్మీదేవి భర్త నర్సింహారావు	-
67	287	పట్టా/ మెట్ట	ఎ.1.07 గుం.	1.07	పుంరెడ్డి నర్సింహారావు తం. చలపతిరావు	-
68	288	పట్టా/ మెట్ట	ఎ.2.24 గుం.	0.29	బబ్బూర్ శిల్ప భర్త చక్రపాణి	-
				1.35	మూల సిద్ధార్థరెడ్డి తండ్రి మోహన్ రెడ్డి	-
69	290	పట్టా/ మెట్ట	ఎ.8.06 గుం.	3.17	మూల సిద్ధార్థరెడ్డి తం. మోహన్ రెడ్డి	1 బోర్, పైప్‌లైన్
				3.00	మూల ప్రమోదిని భర్త మోహన్ రెడ్డి	135 బత్తాయి చెట్లు, 1 చింత చెట్టు, 5 నిమ్మ చెట్లు, 9 తాటి చెట్లు
				0.09	మోతుకపల్లి యాదగిరి రెడ్డి తం. నర్సింహారెడ్డి	2 తాటి
				0.09	తాటికొండ కుసుమ కుమారి భర్త నర్సింహారెడ్డి	-
				0.08	పుంరెడ్డి కల్పన భర్త గోపాల్ రెడ్డి	1 తాటి చెట్టు
				0.08	వాసిరెడ్డి సాధన భర్త వెంకట్ రెడ్డి	-
				0.08	మోతుకపల్లి వెంకట ధర్మారెడ్డి తం. నర్సింహారెడ్డి	-
				0.27	తిరుగుల సత్తయ్య తం. నారయ్య	-
70	291	పట్టా/ మెట్ట	ఎ. 11.07 గుం.	11.07	లవంగాల కార్తీక్‌రాజ్ తం. అనిల్ కుమార్	-
71	292	పట్టా/ మెట్ట	ఎ.7.36 గుం.	7.36	లవంగాల కార్తీక్‌రాజ్ తం. అనిల్ కుమార్	బోర్లు
72	293	పట్టా/ మెట్ట	ఎ. 9.37 గుం.	6.00	లవంగాల అనిల్ కుమార్ తం. మాణిక్‌రావు	బోర్లు 2 చింతచెట్లు, 16 తాడిచెట్లు, 2 ఈత చెట్లు
				2.37	లవంగాల కార్తీక్‌రాజ్ తం. అనిల్ కుమార్	-
				1.00	నల్ల చినమల్లయ్య తండ్రి చెన్నయ్య	-
73	294	పట్టా/ మెట్ట	ఎ. 12.07 గుం.	12.07	లవంగాల కార్తీక్‌రాజ్ తం. అనిల్ కుమార్	28592 జామాయిల్ చెట్లు, 1 చింత చెట్టు
74	295	పట్టా/ మెట్ట	ఎ.8.03 గుం.	8.03	కాలం సుదర్శన్ రెడ్డి తం. నర్సింహారెడ్డి	2 తాటి చెట్లు
75	296	పట్టా/ మెట్ట	ఎ.9.09 గుం.	5.25	మూల ప్రమోదిని భర్త మోహన్‌రెడ్డి	ఫెన్సింగ్ 400 బత్తాయి చెట్లు, 1 చింతచెట్టు, 5 నిమ్మ చెట్లు, 9 తాడిచెట్లు
				3.24	మూల సిద్ధార్థరెడ్డి తం. మోహన్ రెడ్డి	1 బావి, 1 బోర్ మరియు పైప్‌లైన్
76	297	పట్టా/ మెట్ట	ఎ. 20.00 గుం.	2.04	మోతుకపల్లి యాదగిరి రెడ్డి తం. నర్సింహారెడ్డి	-
				2.02	తాటికొండ కుసుమ కుమారి భర్త	-
				3.01	గుత్తా కరుణ భర్త ప్రభాకర్ చౌదరి	1 బోర్, 1 బావి
				2.04	మూల ప్రమోదిని భర్త మోహన్ రెడ్డి	-
				2.02	కుంరెడ్డి కల్పన భర్త గోపాల్ రెడ్డి	-
				2.02	వాసిరెడ్డి సాధన భర్త వెంకటరెడ్డి	-
				2.04	మోతుకపల్లి వెంకట ధర్మారెడ్డి తం. నర్సింహారెడ్డి	-
				4.21	జిల్లెల బక్కమ్మ భర్త నర్సయ్య	-
77	298	పట్టా/ మెట్ట	ఎ.0.34 గుం.	0.34	పుంరెడ్డి నర్సింహారావు తం. చలపతిరావు	-
78	299	పట్టా/ మెట్ట	ఎ.0.39 గుం.	0.06 1/2	మోతుకపల్లి యాదగిరి రెడ్డి తం. నర్సింహారెడ్డి	-
				0.06 1/2	తాటికొండ కుసుమ కుమారి భర్త నర్సింహారెడ్డి	2 తాటి చెట్లు
				0.06 1/2	మూల ప్రమోదిని భర్త మోహన్ రెడ్డి	-
				0.06 1/2	పుంరెడ్డి కల్పన భర్త గోపాల్ రెడ్డి	1 తాటి చెట్టు
				0.06 1/2	వాసిరెడ్డి సాధన భర్త వెంకటరెడ్డి	-
				0.06 1/2	మోతుకపల్లి వెంకట ధర్మారెడ్డి తం. నర్సింహారెడ్డి	1 బోరు, 1 చింత
79	300	పట్టా/ మెట్ట	ఎ.2.28 గుం.	2.28	మూల ప్రమోదిని భర్త మోహన్ రెడ్డి	1 బోరు, 5 వేప, 1 తుమ్మ
80	301	పట్టా/ మెట్ట	ఎ.2.26 గుం.	2.26	మోతుకపల్లి యాదగిరి రెడ్డి తం. నర్సింహారెడ్డి	ఫెన్సింగ్ మరియు 3 రూములు
81	302	పట్టా/ మెట్ట	ఎ.1.19 గుం.	1.19	వాసిరెడ్డి వెంకట రెడ్డి తం. రామలింగారెడ్డి	1 బావి, 2 పంపు సెట్లు
82	303	పట్టా/ మెట్ట	ఎ.1.25 గుం	0.11	మోతుకపల్లి యాదగిరి రెడ్డి తం. నర్సింహారెడ్డి	ఫెన్సింగ్ మరియు 3 రూములు
				0.18	తాటికొండ కుసుమ కుమారి భర్త నర్సింహారెడ్డి	-
				0.11	మూల ప్రమోదిని భర్త మోహన్ రెడ్డి	-
				0.11	కుంరెడ్డి కల్పన భర్త గోపాల్ రెడ్డి	3 రూములు, తాడి ఫెన్సింగ్
				0.11	వాసిరెడ్డి సాధన భర్త వెంకటరెడ్డి	-
				0.03	మోతుకపల్లి వెంకట ధర్మారెడ్డి తం. నర్సింహారెడ్డి	-
83	304	పట్టా/ మెట్ట	ఎ.2.12 గుం	0.16	మోతుకపల్లి యాదగిరి రెడ్డి తం.నర్సింహారెడ్డి	-
				0.16	తాటికొండ కుసుమ కుమారి భర్త నర్సింహారెడ్డి	-
				0.15	మూల ప్రమోదిని భర్త మోహన్ రెడ్డి	-
				0.15	కుంరెడ్డి కల్పన భర్త గోపాల్ రెడ్డి	-
				0.15	వాసిరెడ్డి సాధన భర్త.వెంకట్ రెడ్డి	--
				0.15	మోతుకపల్లి వెంకట ధర్మారెడ్డి తం. నర్సింహా రెడ్డి	--
84	305	పట్టా/మెట్ట	ఎ. 2.10 గుం.	0.23	మోతుకపల్లి యాదమ్మ భర్త. నర్సింహారెడ్డి	-
				1.27	గుత్త కరుణ భర్త ప్రభాకర చౌదరి	7 తాడి చెట్లు, 7 టేకు చెట్లు, 1 చింతచెట్టు, 1 వేప
85	306	పట్టా/మెట్ట	ఎ. 11.17 గుం.	2.01	ఇడమోని కాయమ్మ భర్త. రాజయ్య	-
				7.27	గుత్తా కరుణ భర్త. ప్రభాకర్ చౌదరి	16 నిమ్మ చెట్లు
				0.35	జిల్లెల జంగయ్య తం. నర్సయ్య	1బోరు, పైప్ లైన్
				0.34	జిల్లెల యాదయ్య తం. నర్సయ్య	-
86	307	పట్టా/మెట్ట	ఎ. 11.39 గుం.	5.39	జిల్లెల జంగయ్య తం. నర్సయ్య	-
				6.00	జిల్లెల యాదయ్య తం. నర్సయ్య	-
87	308	పట్టా/మెట్ట	ఎ.1.32 గుం.	1.32	జిల్లెల మల్లమ్మ భర్త. నర్సయ్య	-
88	309	పట్టా/మెట్ట	ఎ.1.07 గుం.	0.23	వల్లకొండ యాదయ్య తం.సుబ్బయ్య	-
				0.23	వల్లకొండ నర్సింహ్మా తం.సుబ్బయ్య	-
				0.01	ఇద్దబోయిన ముత్తమ్మ భర్త చంద్రయ్య	-
89	310	పట్టా/మెట్ట	ఎ.2.17 గుం.	1.17	జిల్లెల జంగయ్య తం.నర్సయ్య	-
				1.00	జిల్లెల యాదయ్య తం.నర్సయ్య	-
90	311	పట్టా/మెట్ట	ఎ.1.08 గుం.	1.08	జిల్లెల జంగయ్య తం.నర్సయ్య	-
91	312	పట్టా/మెట్ట	ఎ.0.14 గుం.	0.03 1/2	కొప్పెర రాములు తం.వెంకటయ్య	-
				0.03 1/2	కొప్పెర పైనా అంజయ్య తండ్రి.లింగయ్య కొప్పెర లక్ష్మమ్మ భర్త. వెంకయ్య	-
				0.07	గుండ్లపల్లి సత్తయ్య తం.మల్లయ్య	-
92	313	పట్టా/మెట్ట	ఎ.1.16 గుం.	1.16	బూతెల్లి పద్మమ్మ భర్త. సత్తయ్య	-
93	314	పట్టా/మెట్ట	ఎ.1.22 గుం.	0.39	జిల్లెల జంగయ్య భర్త. నర్సయ్య	-
				0.23	జిల్లెల యాదయ్య తం.నర్సయ్య	-
94	319	పట్టా/మెట్ట	ఎ.1.02 1/2 గుం.	1.02	జక్కుల మల్లయ్య తం.మల్లయ్య	-
				0.00 1/2	జక్కుల హనుమంతు తం.పాపయ్య	-
95	320	పట్టా/మెట్ట	ఎ.0.17 గుం.	0.09	జక్కుల మల్లయ్య తం.మల్లయ్య	-
				0.03	జక్కుల నర్సింహా తం.చంద్రయ్య	-
				0.03	జక్కుల సత్యనారాయణ తం.చంద్రయ్య	-
				0.02	జక్కుల శ్రీనివాస్ తం.చంద్రయ్య	-
96	327	పట్టా/మెట్ట	ఎ.0.14 గుం.	0.07	వర్రెల ఇద్దయ్య తం.రామయ్య	-
				0.07	వర్రెల మల్లయ్య తం.నర్సింహ	-
97	330	పట్టా/మెట్ట	ఎ.1.39 గుం.	1.39	C.E.O., వక్ఫ్‌బోర్డు, తెలంగాణ, హైదరాబాద్	-
98	332	పట్టా/మెట్ట	ఎ.1.03 గుం.	0.07	తిరుగళ్ళ వెంకటమ్మ భర్త సత్తయ్య	-
				0.07	తిరుగళ్ళ భారతమ్మ భర్త. శంకరయ్య	-
				0.29	జిల్లెల జంగయ్య తం.నర్సయ్య	-
99	335	పట్టా/మెట్ట	ఎ.0.07 గుం.	0.07	మొగిలమోని లక్ష్మమ్మ భర్త రాములయ్య	-
100	340	పట్టా/మెట్ట	ఎ.0.02 గుం.	0.02	ఖుర్షిద్ బీబీ భర్త. అమీరోద్దీన్	3 ఈత చెట్లు
101	344	పట్టా/మెట్ట	ఎ.1.25 గుం.	0.25	చింతపల్లి రామకృష్ణా రావు తం.వెంకటేశ్వర్ రావు, ఎల్లంకి సత్తయ్య (E), ఎల్లంకి వెంకయ్య (E) ఎల్లంకి లక్ష్మయ్య (E)	-
				0.13	ఎల్లంకి వెంకయ్య (E)	
				0.18	చింతపల్లి జయమ్మ భర్త. వేణుగోపాలరావు, కానరపు సత్తయ్య (E)	
				0.09	చింతపల్లి అలివేలమ్మ భర్త. వెంకటేశ్వర్ రావు	
102	345	పట్టా/మెట్ట	ఎ.0.18 గుం.	0.14	చింతపల్లి అలివేలమ్మ భర్త. వెంకటేశ్వర్ రావు	-
				0.02	ఆలెపు సత్తయ్య తం.	-
				0.02	ఎల్లంకి వెంకయ్య తం.	-
103	348	పట్టా/మెట్ట	ఎ.0.04 గుం.	0.01	మహ్మద్ సర్వర్ తం.జానిమియా	-
				0.02	షేక్ సుల్తానా భర్త. ఇస్మాయిల్	-
				0.01	ఖాదర్ బీబీ భర్త. ఇసుల్ హుస్సేన్	-
104	349	పట్టా/మెట్ట	ఎ.0.06 గుం.	0.06	ఖాదర్ బీబీ భర్త ఇసుల్ హుస్సేన్	-
105	355	పట్టా/మెట్ట	ఎ.1.20 గుం.	0.20	బబ్బూర్ శిల్పా భర్త చక్రపాణి	-
				1.00	ఇతిపాక రాములమ్మ భర్త. రాములు	-
106	356	పట్టా/మెట్ట	ఎ.2.11 గుం.	1.28	పూతే బిక్షమయ్య తం.వెంకయ్య	-
				0.04	మొహమ్మద్ సక్రు తం.జానిమియా	-
				0.04	మహ్మద్ మహమూద్ తం.జానిమియా	-
				0.12	మహమ్మద్ కరీం తం.మహబూబ్	-
				0.03	ఎల్లంకి వెంకయ్య తం.ఐన్నయ్య	-
107	362	పట్టా/మెట్ట	ఎ.2.20 గుం.	2.20	పుంరెడ్డి నరేందర్ రెడ్డి తం.మోహన్ రెడ్డి	-
108	363	పట్టా/మెట్ట	ఎ.0.24 గుం.	0.24	పుంరెడ్డి నరేందర్ రెడ్డి తం.మోహన్ రెడ్డి	-
109	371	పట్టా/మెట్ట	ఎ.0.33 గుం.	0.24	పూరెడ్డి వెంకట నర్సమ్మ భర్త. రంగయ్య	-
				0.07	పుంరెడ్డి రామకృష్ణయ్య తం.రామచంద్రమ్	-
				0.02	శీలం సత్తయ్య తం.అంతయ్య	-
110	372	పట్టా/మెట్ట	ఎ.1.13 గుం.	0.13	పుంరెడ్డి దిలీప్ తం.వెంకట రామారావు	-
				1.00	ఆదిమల్ల ముత్తమ్మ భర్త. నర్సయ్య	-
111	374	పట్టా/మెట్ట	ఎ.1.01 గుం.	0.04	ఖాదర్ బీ భర్త. జనహుస్సేన్	-
				0.37	మహమ్మద్ గౌస్ ఖురేష్ తం.అల్లర్ హుస్సేన్ ఖురేషి	-
112	379	పట్టా/మెట్ట	ఎ.2.02 గుం.	2.02	పుంరెడ్డి దిలీప్ తం.వెంకట రామారావు	-
113	381	పట్టా/మెట్ట	ఎ.0.33 గుం.	0.33	ముక్కాల రాములు తం.నారయ్య	-
114	386	పట్టా/మెట్ట	ఎ.0.20 గుం.	0.20	పుంరెడ్డి రంగమ్మ భర్త.రంగయ్య	-
115	389	పట్టా/మెట్ట	ఎ.2.10 గుం.	1.05	ఉల్లెల శ్రీనివాస్ రెడ్డి తం.జంగారెడ్డి	-
				1.05	ఉల్లెల రామకృష్ణ రెడ్డి తం.జంగారెడ్డి	-
116	391	పట్టా/మెట్ట	ఎ.1.02 గుం.	1.02	ఎర్కల లక్ష్మమ్మ భర్త. నర్సింహ	1 బోర్, 2 తుమ్మ
117	392	పట్టా/మెట్ట	ఎ.0.18 గుం.	0.18	ఎర్కల లక్ష్మమ్మ భర్త. నర్సింహ	-
118	393	పట్టా/మెట్ట	ఎ.0.24 గుం.	0.23	ఎర్కల లక్ష్మమ్మ భర్త. నర్సింహ	-
				0.01	ముక్కాల మాణిక్యమ్మ భర్త. నారయ్య	-

(మిగతా 10వ పేజీలో...)



ఆచార్లగూడెంలోని వరి పొలంలో పశువులను మేపుతున్న రైతు

పశువులకు మేతగా వరి పంట

సాగునీరు లేక వదిలేస్తున్న రైతాంగం

నేలకొండపల్లి: పొట్ట మీద ఉన్న వరి పొలాలకు నీరు అందక బీటలు బారాయి. దీంతో సాగునీటి కోసం ఎదురుచూసిన రైతులు ఫలితం లేక పశువులకు మేతగా వదిలేస్తున్నారు. ఖమ్మం జిల్లా నేలకొండపల్లి మండలంలోని ఆచార్లగూడెం, కోనాయిగూడెం, ఆరెగూడెం తదితర గ్రామాల్లో వరి పొలాలకు నీరందక ఎండిపోతున్నాయి. బావుల్లో నీరు అడుగంటడంతో వేరే మార్గం లేక.. రూ.లక్షల పెట్టుబడి పెట్టిన పంటను కాపాడుకోలేక పశువులను మేపుతున్నారు. మండలంలోని ఆచార్లగూడెంకు చెందిన కోటిరెడ్డి రైతు రెండెకరాల వరి పంటలో సోమవారం పశువులను మేపుతూ కనిపించాడు. దాదాపు మండలం అంతా ఇదే పరిస్థితి ఉండగా.. సాగర్ కాల్వలోకి నీరు విడుదల చేస్తే సమీప ప్రాంతాల్లో భూగర్భ జలాలు పెరిగే అవకాశముందని రైతులు చెబుతున్నారు.

నల్సార్ యూనివర్సిటీ ఆఫ్ లా

నల్సార్ యూనివర్సిటీ ఆఫ్ లా, శామీర్‌పేటలో మెయిన్ ప్యానెల్ నుండి IPR బిల్డింగ్ వరకు ఒక కొత్త 120 Sqmm 3.5 కోర్ UG ఆర్మర్డ్ కేబుల్‌తో పాడైన కేబుల్ రీప్లేస్‌మెంట్ కోసం టెండరుకు పిలుపు.
వివరాల కోసం దర్శించండి :
eprocurement.gov.in
సం/- రిజిస్ట్రార్
DIPR RO No.10340-PP/CL/Advt/1/2023-24, Dt: 12.02.2024

ANDHRA PRADESH TECHNOLOGY SERVICES LIMITED
3rd Floor, R & B Building, Opp. Indira Gandhi Municipal Stadium, MG Road, Labbipet, Vijayawada - 520 010, Andhra Pradesh, India
APTS Ref. No.: ITC51-15021/16/2023-PROC-APTS, Dt. 12-02-2024.
Short Tender Notice for Procurement of 28,014 Nos. of 65" Smart TVs for the School Education Department, GoAP (2nd call).
For further details regarding detailed Tender Notification, specifications and digital certificate please visit https://www.apts.gov.in and www.apeprocurement.gov.in
Sd/- Managing Director, A.P. Technology Services Ltd., Vijayawada.

తెలంగాణ స్టేట్ మెడికల్ సర్వీసెస్ & ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్
3వ అంతస్తు, DM & HS క్యాంపస్, సుల్తాన్‌బజార్, కోఠి, హైదరాబాద్-95.
ఫోన్ నం.040-40032888, ఇ-మెయిల్: cetsmsidc@gmail.com
టెండరు నోటీస్ నం.21/TSMSIDC/Tech/2023-24, తేది: 12-02-2024
కొడంగల్ వద్ద 50 పడకల కమ్యూనిటీ హెల్త్ సెంటర్, కొడంగల్‌ను 220 పడకల టీచింగ్ హాస్పిటల్‌గా అప్‌గ్రేడేషన్ పని కోసం ఇ-ప్రొక్యూర్‌మెంట్ ప్లాట్‌ఫారం ద్వారా టెండర్లు కోరబడుచున్నవి. ఇతర వివరాలను మా వెబ్‌సైట్ http://www.tsmsidc.telangana.gov.in మరియు https://tender.telangana.gov.in లో చూడవచ్చును.
సం/- చీఫ్ ఇంజినీర్
DIPR RO No.10372-PP/CL/Advt/1/2023-24, Dt. 12.02.2024

రామగుండం మున్సిపల్ కార్పొరేషన్, పెద్దపల్లి జిల్లా.
ఇ-మెయిల్: ramagundam.corporation@gmail.com
టెండరు ప్రకటన
NIT No.24/EE/NTPC-CSR Fund/RMC/2024
పని పేరు: RMCలో సమ్మక్క సారలమ్మ జాతర వద్ద డిపార్ట్‌మెంట్ CC కెమెరాల స్థాపన, పబ్లిక్ అడ్రస్సింగ్ సిస్టమ్ ఏర్పాటు మరియు పెయింటింగ్ మరియు లార్డ్ శివుడు హిమాలయ మౌంటెయిన్ బ్యాక్‌గ్రౌండ్ ఏర్పాటు (2 పనులు). అంచనా వ్యయం: రూ.7.50 లక్షలు. టెండరు ప్రోగ్రామ్ షెడ్యూల్: బిడ్ దాఖలు ప్రారంభ తేది: 12-02-2024, బిడ్ దాఖలు ముగింపు తేది మరియు సమయం: 16-02-2024న సా.4.00 గం.లు, ధర బిడ్ తెరచు తేది: 16-02-2024న సా.4.30 గం.లు. తదుపరి వివరాలను ఇ-ప్రొక్యూర్‌మెంట్ @https://tender.telangana.gov.in లో చూడగలరు.
సం/- కమిషనర్, రామగుండం మున్సిపల్ కార్పొరేషన్
DIPR RO No.10373-PP/CL/Advt/1/2023-24, Dt: 12.02.2024

తెలంగాణ రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ
టెండరు ప్రకటన
నం.K5/122(1)/2024-BBW Date:12.02.2024
బి.బి.డబ్ల్యూ.మియాపూర్ నందు ఆసక్తి కలిగిన, అనుభవజ్ఞులైన కాంట్రాక్టర్లు ఈ క్రింది టెండర్లలో పాల్గొనుటకు కోరడమైనది. 01) ఒక సెమిస్కిల్డ్, ఐదుగురు అన్‌స్కిల్డ్ వర్కర్లను కాంట్రాక్ట్‌లో పనిచేయుటకు 02) పదిహేడు అన్‌స్కిల్డ్ వర్కర్లను వర్క్‌షాప్ స్వీపింగ్ పని చేయుటకు 03) ఐదుగురు సెమి స్కిల్డ్, పది అన్ స్కిల్డ్ వర్కర్లను వర్క్‌షాప్ నందు బస్సు బాడీ ఫ్యాబ్రికేషన్ పనులలో అసిస్టెంట్లుగా పనిచేయుటకు.. ఏర్పాటు చేయడానికి పేటికీదిగా టెండర్ ఫారం లభ్య తేది: 13.02.2024 నుండి 20.02.2024 వరకు సీనియర్ మేనేజర్ (బి.బి.డబ్ల్యూ&స్టోర్స్) కార్యాలయము, మియాపూర్, హైదరాబాద్-49 నందు ఉ.10.30 గంటల నుండి సా.04.00 గం. వరకు టెండర్ ఫారంను ఒక్కొక్క ఫారంకు రూ.1,770/-లు చెల్లించి పొందవచ్చును. పూరించిన టెండర్ ఫారంను చీఫ్ మెకానికల్ ఇంజనీర్, టి.యస్.ఆర్.టి.సి కేంద్ర కార్యాలయము, బస్సు భవన్, ముషీరాబాద్, హైదరాబాద్ నందు ఉంచబడిన టెండర్ బాక్స్‌లో తేదీ 21.02.2024 మ.02.00 గం. లోపు దాఖలు చేయవలెను. వివరముల కొరకు మా వెబ్‌సైట్ http://tsrtc.telangana.gov.in (tenders) చూడగలరు. ఎటువంటి కారణములు తెలుపకనే ఏదైనా లేదా అన్ని టెండర్లను తిరస్కరించుటకు/రద్దు చేయు అధికారము టీయస్.ఆర్.టి.సికి కలదు.
సం/- సీనియర్ మేనేజర్ (BBW & స్టోర్స్), TS R.T.C,Miyapur, Hyderabad
DIPR RO No.10375-PP/CL/Advt/1/2023-24, Dt: 12.02.2024

తెలంగాణ ప్రభుత్వం
నీటి పారుదల మరియు ఆయకట్టు అభివృద్ధి శాఖ
ఇ-ప్రొక్యూర్‌మెంట్ ప్రకటన
క్ర.సం., టెండరు నోటీస్ నం., తేది, పని వివరణ & పని అంచనా కాంట్రాక్టు విలువ : 1) 24/2023-24, తేది : 12.02.2024 : FDR 2023-24 జయశంకర్ భూపాలపల్లి జిల్లా, ఘన్‌పూర్ (మం.), ములుగు, బుద్దారం (గ్రా), వంగపల్లి వాణి చెరువుకు శాశ్వత మరమ్మతులు - **రూ.27,82,200/-**, 2) 25/2023-24 తేది : 12.02.2024 : FDR 2023-24 జయశంకర్ భూపాలపల్లి జిల్లా, రేగొండ (మం.), దమ్మన్నపేట (గ్రా.) పెద్ద చెరువుకు శాశ్వత మరమ్మతులు - **రూ.36,51,619/-**. టెండరు డాక్యుమెంట్లు **13.02.2024న ఉ.11.00 గం.ల** నుండి లభిస్తాయి. మరిన్ని వివరాల కోసం మరియు టెండరు డాక్యుమెంట్లను డౌన్‌లోడ్ చేసుకునేందుకు వెబ్‌సైట్ **www.eprocurement.gov.in** దర్శించండి.
సం/- (వై. మోహన్‌రావు) సూపరింటెండింగ్ ఇంజినీర్, ఇరిగేషన్ సర్కిల్, ములుగు
DIPR RO No. 10351-PP/CL/Advt/1/2023-24, Dt: 12.02.2024

తెలంగాణ ప్రభుత్వం
నీటిపారుదల మరియు ఆయకట్టు అభివృద్ధి శాఖ
పర్యవేక్షక అభియంత కార్యాలయం, నీటి పారుదల వలయం నెం.3, మక్తల్
ఇ-ప్రొక్యూర్‌మెంట్ నోటీస్

క్రమ సంఖ్య	టెండరు నోటీసు సంఖ్య	పని పేరు	పని విలువ రూ. కోట్లు	టెండరు స్వీకరించు చివరి తేది మరియు సమయం	చిరునామా మరియు ఫోన్ నెంబర్
1	10/2023-24, Dt:10-02-2024	NKLIS - కరువు ప్రాంతాలైన కొడంగల్, నారాయణపేట, మక్తల్ నియోజకవర్గాలకు సాగునీరు అందించేందుకు నారాయణపేట-కొడంగల్ ఎత్తిపోతల పథకం అమలు.	1894.00	Dt: 05-03-2024, 11.00 AM	L. చక్రధరం, పర్యవేక్షక అభియంత, నీటి పారుదల వలయం నెం.3, మక్తల్. Ph.No.9885367472

తదుపరి వివరాలకు ఇ-ప్రొక్యూర్‌మెంట్ నోటీసు మార్కెట్‌ప్లేస్ వెబ్‌సైట్ చూడగలరు www.tender.telangana.gov.in.
సం/- పర్యవేక్షక అభియంత, నీటి పారుదల వలయం నెం.3, మక్తల్
DIPR RO No.10352-PP/CL/ADVT/1/2023-24; Dt: 12.02.2024

GOVERNMENT OF ANDHRA PRADESH
EDUCATION & WELFARE INFRASTRUCTURE DEVELOPMENT CORPORATION, VIJAYAWADA
e-procurement Tender Notice
NIT No. 135 to 152/MD/APEWIDC/VJA/2023-24, Dated: 12-02-2024
Downloading commencement on 14-02-2024 and closing date may be viewed in e-procurement.gov.in
Tenders are invited from the Original Equipment Manufacturers (OEM)/Original Equipment Manufacturing firms / Companies / authorised dealers of Original Equipment Manufacturers (OEM) for Procurement of Powder Coated Galvanized Steel doors (Frames with shutters) and Double Skin powder coated GI openable casement single rabate Windows with 5mm thick Polycarbonate sheet size of window 1.50 M X 1.35M (three openable shutters) for Govt. Schools (Educational Institutions) and Drinking Water Systems and Pre-Stressed Reinforced Cement Concrete Compound Walls in Andhra Pradesh under Mana Badi:Nadu-Nedu Phase-II and Estimated Cost ranging from **Rs. 0.70 Crores to Rs. 135.14 Crores.** Further details may be viewed at **http://tender.apeprocurement.gov.in Contact No. 08645 295758**
Note : (1) Changes / amendment if any will only be communicated through above e-procurement platform. **(2)** Reverse auction applicable as per G.O.Ms.No.67, dated:18-08-2019 of Water Resources (Reforms) Department and G.O. No. 79, Dated: 25-08-2020 of the Finance (HR.V-TFR) Dept.
Sd/- Managing Director, APEWIDC, Vijayawada.

తెలంగాణ రాష్ట్ర పారిశ్రామిక మౌలిక సదుపాయాల సంస్థ లిమిటెడ్
(తెలంగాణ ప్రభుత్వరంగ సంస్థ)
5వ అంతస్తు, పరిశ్రమ భవనం, ఇ.నం.59-5BB, ఫతేమైదాన్ రోడ్, హైదరాబాద్-04, ఫోన్: 23238290-250
ఇ-ప్రొక్యూర్‌మెంట్ ప్రకటన
No.51, 52, 53, 54 & 55/CGM/TSIIC/2023-24 తేది: 10.02.2024
TN.No.51 : IP-పాశమైలారం, సంగారెడ్డి జిల్లా వద్ద Ph-III లో GC ఇండియా డెంటల్ ప్రైవేట్ లిమిటెడ్ నుండి శ్రీ లియా ఎంటర్‌ప్రైజెస్ వరకు సిమెంట్ కాంక్రీట్ రోడ్ ఏర్పాటు (IALA ఫండ్స్ క్రింద) (APWLC/SC/ST కోసం రిజర్వ్ చేయబడింది) ECV : **రూ.35,48,700.00**
TN.No.52 : ఫేజ్-III, IP - పాశమైలారం, పటాన్‌చెరు (మం.), సంగారెడ్డి జిల్లా వద్ద ప్లాట్ నం. 174 నుండి ప్లాట్ నం. 8 (బిర్లా రోడ్), వెల్మాస్ హైడ్రోయర్ లిమిటెడ్ నుండి BG కాంటా (L&T) వరకు ప్రస్తుతం గల పాడైన BT రోడ్‌కు మరమ్మతులు (IALA ఫండ్స్ క్రింద). ECV : **రూ.1,25,58,046.00**
TN.No.53 : ప్లాట్ నం. 16/1/1 (సబ్ డివిజన్) IP-నాచారం, మేడ్చల్ జిల్లా వద్ద సిమెంట్ కాంక్రీట్ రోడ్ మరియు 450mm డయా పైప్ లైన్ నిర్మాణం (IALA ఫండ్స్ క్రింద) ECV : **రూ.78,73,732.00**
TN.No.54 : IP-ఉప్పల్ వద్ద 5 సంవత్సరాల వారంటీతో సేఫ్టీ అండ్ సెక్యూరిటీ కోసం అన్నియాక్సెసరీస్‌తో CCTV కెమెరాల సరఫరా మరియు అమర్పుట (IALA వర్క్స్ క్రింద) ECV : **రూ.63,85,581.00**
TN.No.55 : IDA-జీడిమెట్ల (అన్ని ఫేజ్‌లు), కుత్బుల్లాపూర్ (మం.), మేడ్చల్ జిల్లా వద్ద 5 సంవత్సరాల వారంటీతో సేఫ్టీ అండ్ సెక్యూరిటీ కోసం అన్ని యాక్సెసరీస్‌తో CCTV కెమెరాల సరఫరా మరియు అమర్పుట (IALA వర్క్స్ క్రింద) ECV : **రూ.98,25,280.00**
బిడ్ డౌన్‌లోడ్ ప్రారంభ తేది: **13.02.2024 సా.05.00 గం.ల** నుండి, బిడ్ల దాఖలుకు ఆఖరి తేది: **27.02.2024 మ.03.00 గం.ల వరకు.** టెండరు ప్రకటనల వివరాలు మరియు బిడ్ డాక్యుమెంట్లను వెబ్‌సైట్ **www.tender.telangana.gov.in** నుండి డౌన్‌లోడ్ చేసుకోవచ్చును.
DIPR RO No.10337-PP/CL/Advt/1/2023-24, Dt: 12.02.2024 సం/- చీఫ్ జనరల్ మేనేజర్ (E)

ఒకే రోజు... ఐదు ఎన్నికలు

ఇండోనేసియా అధ్యక్ష పదవికి ముగ్గురు నేతల మధ్య హోరాహోరీ

రేపే జాతీయ, స్థానిక ఎన్నికల సమరం

ప్రపంచంలో అతిపెద్ద ప్రజాస్వామ్య దేశాల్లో ఒకటైన ఇండోనేసియాలో పార్లమెంట్, స్థానిక ఎన్నికలకు రంగం సిద్ధమైంది. దేశ జనాభా 27 కోట్లు కాగా, 20 కోట్ల మంది ఓటర్లు ఉన్నారు. 17 ఏళ్లు నిండినవారంతా ఓటు వేయడానికి అర్హులే. ఈ నెల 14వ తేదీన జరిగే ఎన్నికల్లో విజయం కోసం ప్రధానంగా మూడు పార్టీలు హోరీహోరీగా తలపడుతున్నాయి. ఈ ఎన్నికల్లో అధ్యక్షుడు, ఉపాధ్యక్షుడితోపాటు నేషనల్, ప్రొవిన్షియల్, రీజినల్, రిజెన్సీ, సిటీ స్థాయిల్లో ప్రజాప్రతినిధులను ఎన్నుకుంటారు. మొత్తం ఐదు బ్యాలెట్ పేపర్లపై ఓటు వేయాల్సి ఉంటుంది. జాతీయ, స్థానిక ఎన్నికలు ఒకే రోజు జరగడం ఇండోనేసియా ప్రత్యేకత. అయితే, ఈ ఎన్నికల్లో ఓటు వేయడం తప్పనిసరి కాదు. అయినా ప్రజలు ఉత్సాహంగా ఓటింగ్ ప్రక్రియలో పాల్గొంటారు. 2019లో జరిగిన ఎన్నికల్లో 81 శాతానికిపైగా పోలింగ్ నమోదైంది. దేశంలో 575 పార్లమెంట్ స్థానాలు ఉండగా, 18 జాతీయ పార్టీలు ఎన్నికల బరిలో నిలిచాయి. వివిధ స్థాయిలో మొత్తం 20,616 పదవులకు 2,58,602 మంది అభ్యర్థులు పోటీ పడుతున్నారు. అధ్యక్షుడి పదవీ కాలం ఐదేళ్లు. అమెరికా అధ్యక్షుడి తరహాలో రెండుసార్లు మాత్రమే పదవిలో కొనసాగడానికి అర్హత ఉంటుంది. ప్రస్తుత అధ్యక్షుడు జొకో విడొడొ(జొకోవి) వరుసగా రెండుసార్లు గెలిచారు. పదేళ్లపాటు పదవిలో కొనసాగారు. ఆయన రెండు టర్మ్‌లు పూర్తయ్యాయి. కాబట్టి పది సంవత్సరాల తర్వాత ఈసారి మార్పు తప్పనిసరి కాబోతోంది. మొత్తం జనాభాలో 90 శాతం మంది ముస్లింలే ఉన్న ఇండోనేషియాలో పోలీసులకు, సైనికులకు ఎన్నికల్లో ఓటు వేసే హక్కు లేదు.

- సాక్షి, నేషనల్ డెస్క్



ఈస్ట్ జావాలో ఎన్నికల ప్రచారంలో పాల్గొన్న సుబియాంటో

సుబియాంటోకు విజయావకాశాలు!

ఇండోనేసియా ఎన్నికల్లో అధ్యక్ష పదవిపై ప్రధానంగా ముగ్గురు నేతలు కన్నేశారు. ఇండోనేషియా జాతీయవాద పార్టీ అయిన గెరింద్రా పార్టీ నుంచి మాజీ సైనికాధికారి ప్రబొవో సుబియాంటో(72) పోటీలో ఉన్నారు. ఇదే పార్టీ నుంచి ఉపాధ్యక్ష పదవికి జొకో విడొడో తనయుడైన 36 ఏళ్ల గిబ్రాన్ రాకాబుమింగ్ రాకా బరిలో నిలిచారు. 2014, 2019 ఎన్నికల్లో అధ్యక్ష పదవికి సుబియాంటో పోటీపడ్డారు. రెండుసార్లు ఓటమి పాలయ్యారు. మూడోసారి అదృష్టం పరీక్షించుకుంటున్నారు. జొకోవి ప్రభుత్వంలో రక్షణ మంత్రిగా పనిచేసిన సుబియాంటోపై పలు తీవ్ర అభియోగాలు ఉన్నాయి. 1990వ దశకంలో సైనికాధికారిగా పని చేస్తున్న సమయంలో 20 మందికిపైగా ప్రజాస్వామ్య ఉద్యమ కార్యకర్తలను కిడ్నాప్ చేయించినట్లు ప్రచారం జరిగింది. వారిలో 10 మందికిపైగా ఆచూకీ ఇప్పటికీ లభించలేదు. సుబియాంటో ఈస్ట్ తిమోర్, పపువా న్యూ గినియా దేశాల్లో మానవ హక్కుల ఉల్లంఘనకు పాల్పడ్డారు. 1998లో సైన్యం నుంచి తప్పుకున్నారు. 2020 వరకు తమ దేశంలో ప్రవేశించకుండా ఆయనపై అమెరికా నిషేధం విధించింది. గిబ్రాన్ రాకాబుమింగ్ కూడా వివాదాస్పదుడే. ప్రస్తుతం సురకర్తా సిటీ మేయర్‌గా పనిచేస్తున్నాడు. తమను గెలిపిస్తే దేశాన్ని మరింత ముందుకు తీసుకెళ్తామని, ప్రజల జీవనాన్ని మెరుగుపరుస్తామని సుబియాంటో, గిబ్రాన్ హామీ ఇస్తున్నారు. గెరింద్రా పార్టీకి ఇతర చిన్నా చితక పార్టీలు మద్దతిస్తున్నాయి. ఇప్పుడు అంచనాలను బట్టి చూస్తే ప్రబొవో సుబియాంటో తదుపరి అధ్యక్షుడయ్యే అవకాశాలు అధికంగా ఉన్నాయి.

40 కొత్త నగరాలు నిర్మిస్తాం అనీస్ బాస్వెదాన్



జకార్తా మాజీ గవర్నర్, విద్యావేత్తగా పేరుగాంచిన అనీస్ బాస్వెదాన్(54) స్వతంత్ర, ప్రతిపక్ష అభ్యర్థిగా అధ్యక్ష పదవికి పోటీ పడుతున్నారు. ఆయన అమెరికాలో విద్యాభ్యాసం చేశారు. స్వదేశంలో తొలుత విద్యారంగంలోకి, తర్వాత రాజకీయాల్లోకి అడుగుపెట్టారు. విద్యాశాఖ మంత్రిగానూ వ్యవహరించారు. ఇక అనీస్ సహచరుడిగా ఉపాధ్యక్ష పదవికి నేషనల్ అవేకెనింగ్ పార్టీ నేత, పీపుల్స్ రిప్రిజెంటేటివ్ కౌన్సిల్ డిప్యూటీ స్పీకర్ ముహైమిన్ ఇస్కాందర్(57) బరిలో ఉన్నారు. వీరికి మరో రెండు పార్టీలు మద్దతిస్తున్నాయి. ఎన్నికల్లో తమను గెలిపిస్తే దేశవ్యాప్తంగా 40 కొత్త నగరాలు నిర్మిస్తామని అనీస్ బాస్వెదాన్, ఇస్కాందర్ హామీ ఇస్తున్నారు. యువత కోసం కొత్త ఉద్యోగాలు సృష్టిస్తామని చెబుతున్నారు.

కీలక ప్రచారాంశాలు?

- ప్రపంచవ్యాప్తంగా ఇతర దేశాల్లో ఉన్నట్లుగానే ఇండోనేషియాలోనూ ఎన్నో సమస్యలు ప్రజలను పట్టి పీడిస్తున్నాయి. ఆర్థిక వృద్ధి 2022లో 5.3 శాతం కాగా, 2023లో అది 5.05 శాతానికి పడిపోయింది. దేశంలో ప్రజల జీవన వ్యయం విపరీతంగా పెరిగిపోయింది. కుటుంబాలను పోషించుకోవడం కష్టతరంగా మారింది.
- నిరుద్యోగ సమస్య వేధిస్తోంది. యువతకు ఉద్యోగ, ఉపాధి అవకాశాలు కరువైపోయాయి. ఉద్యోగులు, కార్మికులకు వేతనాలు తగ్గిపోయాయి. మొత్తం ఓటర్లలో సగానికి పైగా ఓటర్లు 40 ఏళ్లలోపు యువతే ఉన్నారు. వారే నిర్ణయాత్మక శక్తిగా తీర్పు ఇవ్వబోతున్నారు.
- దేశంలో మానవ హక్కుల హననం, ప్రజాస్వామ్య వ్యవస్థ పతనమవుతుండడంపై యువత పెద్ద ఎత్తున ఉద్యమిస్తున్నారు. ఎన్నికలు పారదర్శకంగా జరుగుతాయన్న నమ్మకం తమకు లేదని చెబుతున్నారు. అక్రమాలకు తావు లేకుండా ఎన్నికలు సజావుగా నిర్వహించాలని డిమాండ్ చేస్తున్నారు.

అధ్యక్ష బరిలో విద్యావేత్త ప్రనొవో



మెగావతి సుకర్నోపుత్రి సారథ్యంలోని ఇండోనేషియన్ డెమొక్రటిక్ పార్టీ ఆఫ్ స్ట్రగుల్ నుంచి అధ్యక్ష పదవికి గాంజార్ ప్రనొవో(55), ఉపాధ్యక్ష పదవికి మహ్‌ఫుద్ ఎండీ(66) పోటీలో ఉన్నారు. ప్రనొవో గతంలో సెంట్రల్ జావా గవర్నర్‌గా సేవలందించారు. మహ్‌ఫుద్ ఎండీకి గతంలో మంత్రిగా పనిచేసిన అనుభవం ఉంది. డెమొక్రటిక్ పార్టీ ఆఫ్ స్ట్రగుల్‌తో మరో మూడు పార్టీలు జట్టుకట్టాయి. ఇద్దరు అభ్యర్థులపై ఎలాంటి ఆరోపణలు, వివాదాలు లేకపోవడం కలిసివచ్చే అంశంగా భావిస్తున్నారు. సామాన్య ప్రజల సమస్యలు తమకు తెలుసని, అధికారం అప్పగిస్తే వారి సంక్షేమం, అభివృద్ధే ధ్యేయంగా పని చేస్తామని ప్రనొవో, మహ్‌ఫుద్ విస్తృతంగా ప్రచారం సాగిస్తున్నారు. ప్రజలకు సామాజిక సాయం పంపిణీ చేస్తామని, ఉద్యోగుల వేతనాలు పెంచుతామని అంటున్నారు.

భారత్ దౌత్య విజయం

8 మంది భారత నేవీ మాజీ అధికారుల విడుదల

- ఖతార్ నుంచి స్వదేశానికి చేరుకున్న ఏడుగురు అధికారులు
- గూఢచర్యం ఆరోపణలపై వీరికి మరణ శిక్ష విధించిన అక్కడి కోర్టు
- ప్రధాని మోదీ జోక్యంతోనే వీరికి విముక్తి లభించిందన్న విదేశాంగ శాఖ

న్యూఢిల్లీ: దౌత్యంలో భారత్ ఘన విజయం సాధించింది. గూఢచర్యం ఆరోపణలపై మూడు నెలల క్రితం ఖతార్ కోర్టు మరణ శిక్ష విధించిన 8 మంది భారత నేవీ మాజీ అధికారులను అక్కడి ప్రభుత్వం విడుదల చేసింది. వీరిలో ఏడుగురు సోమవారం ఢిల్లీకి చేరుకున్నారు. మరో అధికారిని త్వరలో స్వదేశానికి తీసుకువచ్చేందుకు ప్రయత్నాలను కొనసాగిస్తామని విదేశాంగ శాఖ తెలిపింది. ఖతార్‌లో చిక్కుకున్న కెప్టెన్ నవ్‌తేజ్ గిల్, సౌరభ్ వశిష్ట్, కమాండర్లు పూర్ణేందు తివారీ, అమిత్ నాగ్‌పాల్, ఎస్‌కే గుప్తా, బీకే వర్మ, సుగుణాకర్ పాకాల, సైలర్ రాగేశ్‌లు విడుదల కాగా, కమాండర్ తివారీ అక్కడే ఉన్నారు. వీరు ఏడుగురూ దోహా నుంచి ప్రైవేట్ విమానంలో బయలుదేరి సోమవారం ఉదయం 2.35 గంటలకు ఢిల్లీకి చేరుకున్నారు. వీరంతా విమానంలో ఎక్కాకే కుటుంబసభ్యులకు విషయం చెప్పారు. ఈ కేసులో పరిణామాలను ప్రధాని మోదీ స్వయంగా పర్యవేక్షించారని, మన వాళ్లను సురక్షితంగా తీసుకువచ్చేందుకు అందుబాటులో ఉన్న అన్ని మార్గాలనూ ఆయన వినియోగించుకున్నారని విదేశాంగ శాఖ కార్యదర్శి వినయ్ క్వాత్రా చెప్పారు. ఖతర్ అమీర్ షేక్ తమీమ్ బిన్ హమద్ అల్–తానీ వీరికి క్షమాభిక్ష ప్రకటించారా లేదా అనేది వెల్లడించలేదు. 'విడుదలయ్యారా లేక క్షమాభిక్ష పెట్టారా అనే విషయాలను కాకుండా, వీరంతా స్వదేశానికి, తమ ఇళ్లకు చేరుకున్నారా లేదా అన్నదే మనం చూడాలి. ఈ విషయంలో ఖతార్ రాజుకు భారత్ కృతజ్ఞతలు తెలిపింది'అని వినయ్ క్వాత్రా చెప్పారు.

అల్-డహ్రా కంపెనీలో ఉద్యోగులుగా వెళ్లి..

ఖతార్‌లోని అల్ డహ్రా అనే కంపెనీలో భారత్ నేవీకి చెందిన 8 మంది మాజీ అధికారులు పనిచేసేవారు. 2022 ఆగస్టులో అక్కడి అధికారులు వారిని అరెస్ట్ చేశారు. గత ఏడాది మార్చి 25వ తేదీన వారిపై గూఢచర్యం ఆరోపణలు మోపారు. ఆ తర్వాత మేలో ఆ కంపెనీ కార్యకలాపాలను నిలిపివేసింది. ఆరోపణలేమిటనే విషయాన్ని రెండు ప్రభుత్వాలూ వెల్లడించలేదు. విచారణ జరిపిన ఖతార్ అప్పిల్ కోర్టు అక్టోబర్ 26వ తేదీన 8మందికీ మరణ శిక్ష విధిస్తూ తీర్పిచ్చింది. డిసెంబర్‌లో మరణ శిక్షను కోర్టు రద్దు చేసింది. దాని స్థానంలో 8 మంది భారతీయులకు మూడు నెలల నుంచి 25 ఏళ్ల వరకు జైలు శిక్షలు విధిస్తూ, అప్పీలుకు గడువిచ్చింది. డిసెంబర్‌లో మోదీ ఖతార్ వెళ్లారు. అనంతరం పలుమార్లు జాతీయ భద్రతా సలహాదారు దోవల్ అక్కడి ప్రభుత్వంతో చర్చలు జరిపారు. ఆయన సంప్రదింపుల ఫలితంగా నేవీ మాజీ అధికారుల విడుదల సాధ్యమైందని చెబుతున్నారు.

యూఏఈ, ఖతార్ పర్యటనకు మోదీ

యూఏఈలో రెండు రోజుల పర్యటన నిమిత్తం మోదీ సోమవారం బయలుదేరారు. ప్రధాని 14న ఖతార్ రాజధాని దోహాకు చేరుకుంటారు. భారత నేవీ మాజీ అధికారుల విడుదల నేపథ్యంలో ఖతార్ పర్యటన జరగనుండటం గమనార్హం. యూఏఈతో వాణిజ్యం, డిజిటల్ రంగాల్లో పూర్తిస్థాయిలో సహకారం పెంచుకోవడమే లక్ష్యంగా ప్రధాని పర్యటన ప్రధాన ఉద్దేశమని విదేశాంగ శాఖ కార్యదర్శి వినయ్ క్వాత్రా చెప్పారు. దోహాలో ఖతార్ అమీర్ షేక్ తమీమ్ బిన్ హమద్ అల్–తానీతో ప్రధాని చర్చలు జరుపుతారన్నారు. విదేశాల నుంచి భారత్ దిగుమతి చేసుకునే ఎల్ఎన్‌జీలో 48 శాతం ఒక్క ఖతార్ నుంచి కావడం గమనార్హం. గత కొన్నేళ్లుగా రెండు దేశాల మధ్య వాణిజ్యంలో గణనీయంగా పెరుగుదల నమోదవుతోంది. 2008లో చివరిసారిగా అప్పటి ప్రధాని మన్మోహన్ సింగ్ సారథ్యంలో భారత్ నుంచి అత్యున్నతస్థాయి ప్రతినిధి వర్గం ఖతార్ వెళ్లింది.

గాజాపై ఇజ్రాయెల్ భీకర దాడి

67 మంది పాలస్తీనియన్ల దుర్మరణం

రఫా: హమాస్ దాడికి ప్రతీకారంగా గాజా స్ట్రిప్‌పై దండెత్తి భీకర దాడులకు దిగిన ఇజ్రాయెల్ సోమవారం మరింత రెచ్చిపోయింది. గాజా స్ట్రిప్‌లోని ఒక భవంతిపై వైమానిక దాడులు చేసింది. దీంతో భవనం నేలమట్టమై అందులోని 67 మంది పాలస్తీనియన్లు ప్రాణాలు కోల్పోయారు. చనిపోయిన వారిలో చిన్నారులు, మహిళలు సైతం ఉన్నారు. సోమవారం నాటి దాడిలోనే కాదు అక్టోబర్ ఏడున మొదలైన ఇజ్రాయెల్ దాడుల్లో ఇప్పటిదాకా మైనర్లే ఎక్కువ మంది మరణించారని గాజా ఆరోగ్య శాఖ పేర్కొంది. ఇప్పటిదాకా 12,300 మంది మైనర్లు ఈ యుద్ధంలో బలయ్యారు. మరోవైపు రఫా పట్టణంలో దాడులు చేస్తూ ఆక్రమించుకున్న భవనాలను సోదాలు చేస్తూ ఇద్దరు బందీలను ఇజ్రాయెల్ సైన్యం కాపాడింది. యుద్ధంలో బందీలను కాపాడటం ఇదే తొలిసారి. సైన్యం కాపాడిన ఇద్దరిని 60 ఏళ్ల ఫెర్నాండో సిమోన్, 70 ఏళ్ల లూయిస్ హర్‌గా ఇజ్రాయెల్ సైన్యం గుర్తించింది.

రాజ్యసభకు సోనియా.. బరేలీకి ప్రియాంక





న్యూఢిల్లీ: కాంగ్రెస్ అగ్రనేత, రాయ్‌బరేలీ ఎంపీ సోనియా గాంధీ త్వరలో జరగనున్న లోక్‌సభ ఎన్నికల బరి నుంచి తప్పుకునే అవకాశాలు కనిపిస్తున్నాయి. ఆ బాధ్యతలను కూతురు ప్రియాంకా గాంధీ వాద్రాకు అప్పగిస్తారని పార్టీ వర్గాలు అంటున్నాయి. ఆరోగ్య సమస్యలతో బాధపడుతున్న 77 ఏళ్ల సోనియా గాంధీ రాజస్తాన్‌లోని జైపూర్ నుంచి లేదా హిమాచల్ ప్రదేశ్ నుంచి రాజ్యసభకు నామినేట్ చేసేందుకు రంగం సిద్ధమైనట్లు తెలుస్తోంది. ఈ నెల 27వ తేదీన దేశవ్యాప్తంగా ఉన్న 56 సీట్లకు జరిగే రాజ్యసభ ఎన్నికలకుగాను నామినేషన్ల దాఖలుకు ఆఖరు తేదీ ఈ నెల 15. దీంతో, ఒకట్రెండు రోజుల్లోనే సోనియా గాంధీ అభ్యర్థిత్వంపై స్పష్టత రానుంది. అదే సమయంలో, వచ్చే లోక్‌సభ ఎన్నికల్లో ప్రియాంకా గాంధీ వాద్రాను దశాబ్దాలుగా కుటుంబానికి కోటగా ఉన్న రాయ్‌బరేలీ నుంచి బరిలోకి దించనున్నారు. రాయ్‌బరేలీ నుంచి ప్రియాంక బరిలోతొలిసారిగా నిలవనున్నారు.

కాంగ్రెస్‌కు అశోక్ చవాన్ రాజీనామా



ముంబై: లోక్‌సభ ఎన్నికల ముందు మహారాష్ట్రలో కాంగ్రెస్ పార్టీకి భారీ షాక్ తగలింది. మాజీ ముఖ్యమంత్రి, సీనియర్ నేత అశోక్ చవాన్ సోమవారం కాంగ్రెస్‌కు రాజీనామా చేశారు. ఆయన బీజేపీలో చేరబోతున్నట్లు ప్రచారం సాగుతోంది. కాంగ్రెస్‌కు రాజీనామా చేయాలన్న నిర్ణయం తన వ్యక్తిగతమని అశోక్ చవాన్ చెప్పారు. బీజేపీలో చేరికపై ఇంకా ఎలాంటి నిర్ణయం తీసుకోలేదన్నారు. ఒకటి రెండు రోజుల్లో తన భవిష్యత్తు కార్యాచరణను ప్రకటిస్తానని వెల్లడించారు. ఆయన తన ఎమ్మెల్యే పదవికి కూడా రాజీనామా చేశారు. రాజీనామా పత్రాన్ని అసెంబ్లీ స్పీకర్ రాహుల్ నర్వేకర్‌కు సమర్పించారు. మహారాష్ట్రలో సీనియర్ నాయకులు బాబా సిద్దిఖీ, మిలింద్ దేవ్‌రా ఇటీవలే కాంగ్రెస్ నుంచి బయటకు వెళ్లిపోయిన సంగతి తెలిసిందే.

ఫిన్లాండ్ అధ్యక్షుడిగా అలెగ్జాండర్ స్టబ్



హెల్సింకీ: ఫిన్లాండ్ అధ్యక్ష ఎన్నికల్లో మాజీ ప్రధాన మంత్రి అలెగ్జాండర్ స్టబ్ విజయం సాధించారు. ఆదివారం జరిగిన రెండో దఫా ఎన్నికల్లో 'గ్రీన్ లెఫ్ట్' మద్దతుతో బరిలోకి దిగిన స్వతంత్ర అభ్యర్థి, మాజీ విదేశాంగ మంత్రి పెకా హావిస్టోకు 48.4 శాతం ఓట్లు రాగా, నేషనల్ కొలిషన్ పార్టీ అభ్యర్థి అలెగ్జాండర్‌కు మెజారిటీ మార్క్ దాటి 51.6 శాతం ఓట్లు పడ్డాయి. దీంతో 55 ఏళ్ల అలెగ్జాండర్ మార్చి నెలలో అధ్యక్ష బాధ్యతలు స్వీకరించనున్నారు. ఆరోగ్యకరమైన పోటీకి చిరునామాగా నిలిచే యురోపియన్ దేశం ఫిన్లాండ్‌లో ఎన్నికల ఫలితాలు వెలువడగానే ప్రత్యర్థి హావిస్టోకు చెందిన పార్టీ కార్యక్రమంలో అలెగ్జాండర్ పాల్గొనడం విశేషం. అలెగ్జాండర్ 2014–15 కాలంలో ప్రధానిగా, తర్వాత కొంతకాలం ఆర్థిక మంత్రిగా, విదేశాంగ మంత్రిగా సేవలందించారు.

సిసోడియాకు తాత్కాలిక బెయిల్

న్యూఢిల్లీ: మద్యం కుంభకోణం కేసులో అరెస్టయి విచారణ ఖైదీగా జైలులో గడుపుతున్న ఆప్ సీనియర్ నేత, ఢిల్లీ మాజీ మంత్రి మనీశ్ సిసోడియాకు సోమవారం స్వల్ప ఊరట దక్కింది. ఆయనకు మూడు రోజుల తాత్కాలిక బెయిల్ లభించింది. ఒక వివాహ వేడుక నిమిత్తం ఆయనకు బెయిల్ మంజూరుచేస్తూ స్పెషల్ జడ్జి ఎంకే నాగ్‌పాల్ ఉత్తర్వులిచ్చారు. ఆయన అభ్యర్థనను అంగీకరించిన న్యాయస్థానం ఫిబ్రవరి 13వ తేదీ నుంచి 15 వరకు మధ్యంతర బెయిల్ మంజూరుచేసింది. తోబుట్టువు కుమార్తె వివాహానికి హాజరయ్యేందుకు ఈయనకు కోర్టు అనుమతులిచ్చింది.

గడువులోగా నియామకాలు: మోదీ

రోజ్‌గార్ మేళాలో లక్ష మందికి నియామక పత్రాలు

న్యూఢిల్లీ: ఉద్యోగాల నియామకాల ప్రక్రియను పారదర్శకత తీసుకొచ్చామని ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ ఉద్ఘాటించారు. నిర్దేశిత గడువులోగా నియామకాలు పూర్తి చేస్తున్నామని చెప్పారు. గతంలో రిక్రూట్‌మెంట్ల విషయంలో అంతులేని జాప్యం జరిగేదని, తాము అధికారంలోకి వచ్చాక ఆ పరిస్థితికి చరమగీతం పాడామని, లంచగొండితనం నిర్మూలించామని అన్నారు. గత యూపీఏ ప్రభుత్వ హయాంలో పదేళ్లలో ఇచ్చిన ఉద్యోగాల కంటే తమ పదేళ్ల పాలనలో 1.5 రెట్లు అధికంగా ఉద్యోగాలు ఇచ్చామని వెల్లడించారు. రోజ్‌గార్ మేళాలో భాగంగా ప్రధాని మోదీ సోమవారం లక్ష మందికిపైగా యువతకు వీడియో కాన్ఫరెన్స్ ద్వారా నియామక పత్రాలు అందజేశారు. వీరంతా వివిధ ప్రభుత్వ శాఖలు, విభాగాల్లో ఉద్యోగాలు సాధించారు. తమ పాలనలో వివక్షకు తావు లేకుండా యువతకు సమాన అవకాశాలు లభిస్తున్నాయని, కష్టపడే తత్వం, నైపుణ్యం ఉంటే ప్రభుత్వ ఉద్యోగాలు సులభంగా సాధించవచ్చని ప్రధాని మోదీ పేర్కొన్నారు.

బీజేపీ కార్యకర్తలతో రాహుల్ కరచాలనం

కోర్బా: ప్రధానమంత్రి నరేంద్ర మోదీకి అనుకూలంగా నినాదాలు చేస్తున్నవారితో కాంగ్రెస్ నేత రాహుల్ గాంధీ కరచాలనం చేశారు. ప్రేమలో గొప్ప బలం ఉందని పేర్కొన్నారు. ఛత్తీస్‌గఢ్‌లో కొనసాగుతున్న భారత్ జోడో న్యాయ్ యాత్ర సందర్భంగా సోమవారం ఈ సంఘటన చోటుచేసుకుంది. సంబంధిత వీడియోను కాంగ్రెస్ పార్టీ 'ఎక్స్'లో షేర్ చేసింది. రాహుల్ యాత్ర ప్రస్తుతం కోర్బా జిల్లాలో కొనసాగుతోంది. ఆయన వాహనంపై ఉండగా, రోడ్డుకు ఇరువైపులా బీజేపీ కార్యకర్తలు పెద్దసంఖ్యలో బారులు తీరారు. కాషాయం రంగు కండువాలు ధరించారు. హనుమంతుడి చిత్రం ముద్రించి ఉన్న జెండాలు చేతపట్టుకున్నారు. రాహుల్ గాంధీని చూడగానే 'జైశ్రీరామ్, మోదీ, మోదీ' అంటూ బిగ్గరగా నినాదాలు చేయడం ప్రారంభించారు. ఇది గమనించిన రాహుల్ వాహనం దిగి వచ్చి వారి వద్దకు చేరుకున్నారు. వారిలో కొంత మందితో కరచాలనం చేశారు. తర్వాత తన వాహనంపైకి చేరుకున్నారు. జనంపైకి గాలిలోనే ముద్దులు విసిరారు. అంతకుముందు ఆయన సీతామఢీలో కాంగ్రెస్ మద్దతుదారులను ఉద్దేశించి ప్రసంగించారు. బీజేపీ పాలనలో ద్రవ్యోల్బణం, నిరుద్యోగంతో ప్రజలు కష్టాలు ఎదుర్కొంటున్నారని ఆరోపించారు. మత విద్వేషం రెచ్చగొడుతూ దేశంలో విభజన రాజకీయాలు చేస్తోందని ఆరోపించారు.



ఢిల్లీ సరిహద్దులోని సింఘు వద్ద మోహరించిన భద్రతా సిబ్బంది



సింఘు వద్ద రోడ్డుపై అడ్డంగా ఉంచిన బారికేడ్లు

నేడే రైతుల 'చలో ఢిల్లీ'

- డిమాండ్ల సాధనకు పోరుబాట పట్టిన అన్నదాతలు
- 2 వేలకు పైగా ట్రాక్టర్లతో ర్యాలీ నిర్వహించేందుకు సిద్ధం
- 'చలో ఢిల్లీ'కి అనుమతి నిరాకరించిన ఢిల్లీ పోలీసులు
- దేశ రాజధానిలో నెల రోజులపాటు 144 సెక్షన్

సాక్షి, న్యూఢిల్లీ: దేశ రాజధాని ఢిల్లీలో నెల రోజులపాటు సభలు, ప్రదర్శనలు, ర్యాలీలకు అనుమతి లేదని, నగరంలోకి ట్రాక్టర్ల ప్రవేశాన్ని పూర్తిగా నిషేధిస్తున్నట్లు పోలీసులు తేల్చిచెప్పారు. ఢిల్లీలో నెల రోజులపాటు 144 సెక్షన్ అమలవుతుందని ప్రకటించారు. ఈ మేరకు ఢిల్లీ పోలీసు కమిషనర్ సంజయ్ అరోరా సోమవారం ఉత్తర్వు జారీ చేశారు. ఈ నెల 12 నుంచి వచ్చే నెల 12వ తేదీ దాకా 144 సెక్షన్ అమల్లో ఉంటుందని, జనం గుంపులుగా గుమికూడవద్దని పేర్కొన్నారు. రైతు సంఘాల 'చలో ఢిల్లీ'కి అనుమతి లేదని స్పష్టం చేశారు. రోడ్లను దిగ్బంధించడం, ప్రయాణికుల రాకపోకలను అడ్డుకోవడం వంటి చర్యలకు పాల్పడితే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. సిటీలో ట్రాక్టర్ల ర్యాలీలపై పూర్తిస్థాయిలో నిషేధం విధిస్తున్నట్లు తెలిపారు. నగర పరిధిలో అనుమానిత వస్తువులు, పేలుడు పదార్థాలు, బాణాసంచా, ఇతర అనుమతి లేని ఆయుధాలు, ప్రమాదకరమైన రసాయనాలు, పెట్రోల్, సోడా సీసాలు రవాణా చేయడంపైనా నిషేధం విధిస్తున్నట్లు స్పష్టం చేశారు. రెచ్చగొట్టే నినాదాలు, ప్రసంగాలు, సోషల్ మీడియాలో అనుచిత మెసేజ్‌లు పంపడంపైనా నిషేధం ఉందన్నారు. భూసేకరణలో తీసుకున్న భూములకు పరిహారం పెంచడం, పంటలకు కనీస మద్దతు ధర కల్పిస్తూ చట్టం తీసుకురావడంతోపాటుఇతర డిమాండ్ల సాధన కోసం రైతులు మంగళవారం తలపెట్టిన 'చలో ఢిల్లీ' కార్యక్రమ నేపథ్యంలో ఎలాంటి అవాంఛనీయ ఘటనలు జరగకుండా, గత అనుభవాల దృష్ట్యా పోలీసులు ఆంక్షలు కఠినతరం చేసినట్లు తెలుస్తోంది.

రోడ్లపై బారికేడ్లు.. కొయ్యముక్కలు


సంయుక్త కిసాన్ మోర్చా, కిసాన్ మజ్దూర్ మోర్చాతోపాటు పలు రైతు సంఘాలు చలో ఢిల్లీకి పిలుపునిచ్చాయి. 13వ తేదీన పార్లమెంట్ ఎదుట నిరసన ప్రదర్శన నిర్వహిస్తామని ప్రకటించాయి. పంజాబ్, ఉత్తరప్రదేశ్, హరియాణా రైతులు ఈ కార్యక్రమంలో పాల్గొనే అవకాశాలు కనిపిస్తున్నాయి. ఢిల్లీలో 2 వేలకు పైగా ట్రాక్టర్లతో ఢిల్లీలో నిరసన చేపట్టేందుకు రైతులు సిద్ధమయ్యారు. నిరసనకారులను అడ్డుకోవడానికి వివిధ అంచెల్లో బారికేడ్లు ఏర్పాటు చేశారు. వాహనాలను దారి మళ్లిస్తున్నారు. సరిహద్దుల్లో రోడ్లపై మేకుల్లాంటి పదునైన కొయ్యముక్కలు బిగించారు.

రైతు సంఘాలతో మంత్రుల చర్చలు

కేంద్ర మంత్రులు పీయూష్ గోయల్, అర్జున్ ముండా సోమవారం చండీగఢ్‌లో రైతు సంఘాల నేతలతో రెండో దశ చర్చలు ప్రారంభించారు. సంయుక్త కిసాన్ మోర్చా నేత జగజీత్ దలీవాల్, కిసాన్ మజ్దూర్ సంఘర్ష్ కమిటీ ప్రధాన కార్యదర్శి శర్వన్ తదితరులు ఈ చర్చల్లో పాల్గొన్నారు. రైతుల డిమాండ్ల పట్ల ప్రభుత్వం సానుకూల ధోరణితో ఉందని, చలో ఢిల్లీ కార్యక్రమాన్ని విరమించుకోవాలని మంత్రులు కోరారు. మూడు వ్యవసాయ చట్టాలను రద్దు చేయాలంటూ 2020–2021 కాలంలో చేపట్టిన రైతుల ఉద్యమం సందర్భంగా వారిపై పెట్టిన కేసులను ఉపసంహరించుకునేందుకు ఒప్పుకుంటున్నట్లు ప్రభుత్వ ప్రతినిధులు చెప్పారు.

బలపరీక్ష నెగ్గిన నితీశ్ సర్కారు

వాకౌట్ చేసిన ఎన్డీయేతర ప్రతిపక్షాలు



పట్నా: బిహార్ ముఖ్యమంత్రి నితీశ్ కుమార్ సారథ్యంలోని ఎన్డీఏ ప్రభుత్వం సోమవారం అసెంబ్లీలో జరిగిన బలపరీక్షలో నెగ్గింది. ప్రభుత్వానికి అనుకూలంగా 129 మంది ఎమ్మెల్యేలు ఓటేయగా, ఎన్డీయేతర పక్షాల సభ్యులంతా బలపరీక్ష సమయంలో సభ నుంచి వాకౌట్ చేశారు. 243 మంది సభ్యులున్న అసెంబ్లీలో ఎన్డీఏకి జేడీయూ, బీజేపీలతోపాటు మాజీ సీఎం జితన్ రామ్ మాంఝీకి చెందిన హెచ్ఏఎం, ఒక స్వతంత్ర అభ్యర్థి కలిపి 128 మంది సభ్యుల బలముంది. అయితే, చివరి నిమిషంలో ప్రతిపక్ష ఆర్జేడీకి చెందిన ముగ్గురు ఎమ్మెల్యేలు అధికార పక్షంలో చేరారు. మొదటగా ఆర్జేడీకి చెందిన అసెంబ్లీ స్పీకర్ అవధ్ బిహారీ చౌదరిపై అధికార పక్షం అవిశ్వాస తీర్మానం ప్రవేశపెట్టింది. తీర్మానానికి ఆర్జేడీ ఎమ్మెల్యేలు ముగ్గురితోపాటు 125 మంది అనుకూలంగా ఓటేయగా, 112 మంది తిరస్కరించారు. ఈ సమయంలో జేడీయూ, బీజేపీ ఎమ్మెల్యేలు కొందరు సభకు రాలేదని ఎన్డీఏ వర్గాలు తెలిపాయి. అనంతరం జరిగిన బలపరీక్షలో వీరు నితీశ్ సర్కారుకు అనుకూలంగా ఓటేసినట్లు తెలిసింది. నితీశ్ ప్రభుత్వం బలపరీక్షలో నెగ్గినట్లు ప్రకటించగానే బీజేపీ సభ్యులు జై శ్రీరాం అంటూ నినాదాలు చేశారు. అనంతరం నితీశ్ కుమార్ అరగంటపాటు ప్రసంగించారు. గత ప్రభుత్వంలో మిత్రపక్షాలైన ఆర్జేడీ, కాంగ్రెస్‌లతోపాటు ప్రతిపక్ష ఇండియా కూటమిపై దుమ్మెత్తిపోశారు.

ప్రసంగం పూర్తి పాఠం చదవని గవర్నర్

తమిళనాట మరోసారి బహిర్గతమైన గవర్నర్, డీఎంకే సర్కార్ విభేదాలు



గవర్నర్ రవి

సాక్షి, చెన్నై: తమిళనాట అధికార డీఎంకే పార్టీ ప్రభుత్వాన్ని తరచూ విమర్శించే ఆ రాష్ట్ర గవర్నర్ ఆర్ఎన్ రవి సోమవారం మరోసారి ప్రభుత్వ విధానాన్ని తప్పుబట్టారు. శాసనసభలో గవర్నర్ ప్రసంగానికి ముందు, తర్వాత జాతీయ గీతాలాపన ఉండాలని, ఆ సంస్కృతికి డీఎంకే సర్కార్ చరమగీతం పాడిందని ఆగ్రహం వ్యక్తంచేశారు. ప్రభుత్వం అవలంబిస్తున్న విధానాన్ని నిరసిస్తూ ఆయన సోమవారం తన ప్రసంగాన్ని శాసనసభలో పూర్తిగా చదవకుండానే వదిలేశారు. 'జాతీయగీతాన్ని ప్రసంగం ముందు, తర్వాత ఆలపించాలన్న నియమావళిని ప్రభుత్వం పట్టించుకోలేదు. ప్రభుత్వం సిద్ధంచేసిన ప్రసంగపాఠంలోని అంశాలు సత్యదూరంగా ఉన్నాయి. ఇలాంటి అసత్యాలను నా ప్రసంగం ద్వారా వినిపిస్తే రాజ్యాంగాన్ని అపహాస్యం చేసినట్లే' అని గవర్నర్ రవి అన్నారు. ప్రసంగంలో మొదటి వాక్యాలు చదివాక, ప్రసంగ పాఠాన్ని పూర్తిచేయబోనని తేల్చిచెప్పారు. దీంతో ఆయన తరఫున ఆ ప్రసంగం తమిళ తర్జుమాను స్పీకర్ చదివి వినిపించారు. చదవడం పూర్తవగానే జాతీయగీతం ఆలపించాల్సి ఉండగా సీట్లోంచి లేచి గవర్నర్ వెళ్లిపోయారు.

బుల్డోజర్లతో ఇళ్లు కూల్చడం ఫ్యాషనైంది!

భోపాల్: చట్ట పరమైన ప్రక్రియను అమలు చేయడానికి బదులుగా క్రిమినల్ కేసుల్లో నిందితుల ఇళ్లను బుల్డోజర్లతో కూల్చడం ఇప్పటి అధికారులకు ఫ్యాషన్‌గా మారిందని మధ్యప్రదేశ్ హైకోర్టు వ్యాఖ్యానించింది. ఉజ్జయినికి చెందిన రాహుల్ లాంగ్రి ఓ వ్యక్తి ఆస్తిని స్వాధీనం చేసుకునేందుకు ప్రయత్నించినట్లు ఆరోపణలున్నాయి. రాహుల్ బెదిరించి, దాడి చేయడంతోనే ఆ వ్యక్తి ఆత్మహత్య చేసుకున్నట్లు కేసు నమోదైంది. ఈ మేరకు పోలీసులు రాహుల్‌ను అరెస్ట్ చేశారు. దీనిపై పోలీసులు స్థానిక అధికారుల సాయంతో రాహుల్ ఇంటిని బుల్డోజర్‌తో నేలమట్టం చేయించారు. దీనిపై రాహుల్ భార్య హైకోర్టును ఆశ్రయించారు. ఒక్క రోజు ముందు నోటీసు ఇచ్చిన అధికారులు ఆ ఇల్లు తమదని ఎంత మొత్తుకున్నా వినకుండా ధ్వంసం చేశారని ఆరోపించారు. ఇంటిని కూల్చడం అక్రమమని, ఉన్నఫళంగా నిర్మాణాలను కూల్చడం ఫ్యాషన్‌గా మారిందని జడ్జి అన్నారు. కూల్చివేతకు కారణమైన వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.

సాక్షి కరీంనగర్

మంగళవారం । 13 । ఫిబ్రవరి । 2024



15న పోల్ క్లైంబింగ్ టెస్ట్

కొత్తపల్లి(కరీంనగర్): టీఎస్ ఎన్‌పీడీసీఎల్ కరీంనగర్ సర్కిల్ కార్యాలయంలో ఈ నెల 15న ఉదయం 9 గంటలకు ఐదోవిడత జేఎల్‌ఎం అభ్యర్థుల సర్టిఫికెట్ల పరిశీలన, పోల్ క్లైంబింగ్ టెస్ట్ నిర్వహిస్తున్నట్లు ఎస్ఈ గంగాధర్ తెలిపారు.



పత్తి ధర రూ.6,700

జమ్మికుంట: మార్కెట్‌లో సోమవారం క్వింటాల్ పత్తిధర గరిష్ఠంగా రూ.6,700 పలికింది. మోడల్ ధర రూ.6,600, కనిష్ట ధర రూ. 6,000కు వ్యాపారులు కొనుగోలు చేశారు.

వాతావరణం

గరిష్ఠం/కనిష్ఠం 32.0/22.4

ఆకాశం మేఘావృతమై ఉంటుంది. పగలు ఉక్కపోతగా ఉంటుంది. ఉదయం, సాయంత్రం చలితీవ్రత పెరిగే అవకాశం ఉంది.

న్యూస్‌రీల్

మానసిక దివ్యాంగులకు అండగా ఉంటా

- కలెక్టర్ పమేలా సత్పతి



తిమ్మాపూర్(మానకొండూర్): మానసిక దివ్యాంగులకు అండగా ఉంటానని కలెక్టర్ పమేలా సత్పతి అన్నారు. తిమ్మాపూర్ మండలం ఎల్ఎండీ కాలనీలో స్వాతంత్ర్య సమరయోధుల ట్రస్ట్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న మానసిక దివ్యాంగుల ప్రత్యేక పాఠశాల, వృత్తి శిక్షణ కేంద్రాన్ని సోమవారం సందర్శించారు. వారధి సొసైటీ ఆధ్వర్యంలో 120 బెడ్లు అందజేశారు. తరగతి గదిలో విద్యార్థులను ఆప్యాయంగా పలకరించి, వారి ఆరోగ్యం, చదువు, వసతి గృహ పరిస్థితులను తెలుసుకున్నారు. ఆత్మస్థైర్యంతో ప్రపంచాన్ని జయించగలమని నిరూపిస్తున్న విద్యార్థుల శ్రేయస్సుకు నిధులు, తన వంతు సహాయ సహకారాలు అందిస్తానన్నారు. దివ్యాంగ విద్యార్థుల నృత్యం ఆకట్టుకుంది. జిల్లాలో గ్రూప్–1, 2, ఆర్‌అండ్‌బీ, టీచర్ నోటిఫికేషన్లకు సిద్ధమయ్యే నిరుద్యోగ యువతకు ఉచితంగా శిక్షణ ఇస్తామని కలెక్టర్ తెలిపారు. పాఠశాల చైర్మన్ చాడ వెంకట్‌రెడ్డి, మాజీ ట్రస్టీ భూపతి, డీడబ్ల్యూవో సరస్వతి, వారధి సొసైటీ కో–ఆర్డినేటర్ ఆంజనేయులు, సభ్యులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

ఏసీపీల బదిలీ



కరీంనగర్‌క్రైం: కరీంనగర్ కమిషనరేట్ పరిధిలో పలువురు ఏసీపీల బదిలీ అయ్యారు. కరీంనగర్ రూరల్ ఏసీపీ కరుణాకర్‌రావును వనపర్తి డీసీఆర్‌బీ డీఎస్పీగా, ఇంటెలిజెన్స్ డీఎస్పీ వెంకటరమణను కరీంనగర్ రూరల్ ఏసీపీగా, హుజూరాబాద్ ఏసీపీ జీవన్‌రెడ్డిని డీజీపీ కార్యాలయానికి బదిలీ చేశారు. కరీంనగర్ సీసీఎస్ ఏసీపీ మాధవి రామగుండం డీసీఆర్‌బీకి, పీటీసీ డీఎస్పీ జి.మహేశ్‌బాబును రామగుండం సీసీఎస్ ఏసీపీగా, ఆదిలాబాద్ డీసీఆర్‌బీ డీఎస్పీ సీహెచ్.శ్రీనివాస్‌జీ హుజూరాబాద్ ఏసీపీగా, కాజీపేట ఏసీపీ డేవిడ్ రాజ్ కరీంనగర్ పీటీసీకి బదిలీ అయ్యారు.

ఐదుగురు సీఐలు..

కరీంనగర్ అర్బన్ సీఐ తాతాజీ పరకాలకు, కరీంనగర్ రూరల్ సీఐ తిరుమలత హనుమకొండ ఐఎంఎల్ డిపోకు, హుజూరాబాద్ సీఐ దుర్గాభవాని హనుమకొండకు, తిమ్మాపూర్ సీఐ ఇంద్రప్రసాద్ బెల్లంపల్లికి, జమ్మికుంట సీఐ ఎండీ.అక్బర్ హుస్సేన్ ఆదిలాబాద్ ఎన్‌ఫోర్స్‌మెంట్ సీఐగా బదిలీ అయ్యారు. కరీంనగర్ అర్బన్ సీఐగా వేములవాడ నుంచి జి.రాము, కరీంనగర్ రూరల్ సీఐగా జగిత్యాల జిల్లా టాస్క్‌ఫోర్స్ విభాగం నుంచి ఎస్.అశోక్ కుమార్, తిమ్మాపూర్ సీఐగా లక్షెట్‌పేట్ సీఐ ఎస్.బాబా, హుజూరాబాద్ సీఐగా వరంగల్ ఎన్‌ఫోర్స్‌మెంట్ సీఐ టి.శ్రీనివాసులు, జమ్మికుంట సీఐగా వరంగల్ ఎన్‌ఫోర్స్‌మెంట్ సీఐ మాధవిలత నియమితులయ్యారు.

శాస్త్రీయ దృక్పథం అలవర్చుకోవాలి



సప్తగిరికాలనీ(కరీంనగర్): జిల్లా విద్యాశాఖ ఆధ్వర్యంలో సోమవారం నగరంలోని ధన్గర్‌వాడీ పాఠశాలలో సుస్థిర సమగ్రాభివృద్ధికి సైన్స్ అనే అంశంపై కవిత్వ రచన, చిత్రలేఖనం, ఉపన్యాస, పాటల పోటీలను నిర్వహించారు. డీఈవో జనార్దన్‌రావు మాట్లాడుతూ.. కళల్లో, మనం చేసే ప్రతీ పనిలో సైన్స్ ఉంటుందన్నారు. అందరూ శాస్త్రీయ దృక్పథం అలవర్చుకోవాలని సూచించారు. రాష్ట్ర పరిశీలకులు అనిల్ నతేశన్, జిల్లా సైన్స్ అధికా రి జైపాల్ రెడ్డి, నోడల్ అధికారి లక్ష్మారెడ్డి, డీసీఈబీ కార్యదర్శి స్వదేశీకుమార్, అకాడమిక్ మానిటరింగ్ అధికారి అశోక్ రెడ్డి పాల్గొన్నారు.

విజేతలు వీరే..

ఉపన్యాస పోటీలో నిఖిత, అక్షయ, కసిఫా, పాటల్లో స్వీకృతి, అభిరామ్, సింధూజ, చిత్రలేఖనంలో నిత్యశ్రీ, వెన్నెల, ప్రీతి, కవిత్వ రచనలో వైష్ణవి, లోకేశ్, అంజలి విజేతలుగా నిలిచారు.

రాష్ట్రస్థాయి అవార్డులకు మహిళల నుంచి ఆహ్వానం

కరీంనగర్: మార్చి 8న అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకొని మహిళాభివృద్ధి, శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో రాష్ట్రస్థాయి అవార్డులకు దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు డీడబ్ల్యూవో సరస్వతి తెలిపారు. వివిధ రంగాల్లో విశిష్ట సేవలందించిన ఔత్సాహికులైన మహిళలు అర్జీలను ఈ నెల 17 సాయంత్రం 5 గంటల్లోగా జిల్లా సంక్షేమ అధికారి కార్యాలయం, భగత్‌నగర్‌లోని బాలరక్ష భవన్ ఇంటి నం.9–1–131లో అందించాలన్నారు.

ఆ.. రోడ్డంటేనే భయం

కరీంనగర్ జిల్లా వైద్యశాఖలో పనిచేసి, రిటైరైన ఓ మహిళా ఉద్యోగిని ఇటీవల కారు ఢీకొట్టడంతో తీవ్ర గాయపడింది. స్థానికులు సమీపంలోని ఆస్పత్రికి తరలించేలోగా మృతిచెందింది.

పెద్దపల్లి జిల్లా ఓదెల మండలానికి చెందిన ఓ దివ్యాంగుడు జనవరి 26 గణతంత్ర వేడుకల కోసం ట్రై మోటార్ సైకిల్‌పై కరీంనగర్ వచ్చాడు. తిరిగి వెళ్తుండగా ఓ లారీ మరో లారీని ఓవర్ టేక్ చేసే క్రమంలో అతని వాహనాన్ని ఢీకొట్టింది. దీంతో తీవ్రంగా గాయపడి, మృతిచెందాడు.





అమ్మో.. 'బాటిల్ నెక్' దారి

- ప్రమాదాలకు నిలయంగా గుంటూరుపల్లి స్టేజీ
- 2016 నుంచి ఇప్పటివరకు 69 మంది మృతి
- పదుల సంఖ్యలో క్షతగాత్రులు.. శాశ్వత వైకల్యం పొందిన వారెందరో
- ఆర్టీఐ దరఖాస్తులో వెల్లడించిన రూరల్ పోలీసులు

సాక్షి ప్రతినిధి, కరీంనగర్:

కరీంనగర్–గోదావరిఖని హైవేలోని చిన్న బస్టాప్ ప్రాంతం.. పక్కనే బొమ్మకల్ ఆర్‌యూబీ, మరో పక్కన గుంటూరుపల్లి బస్టాప్.. రెండు ప్రాంతాలు కలిసేచోట ఇరుకైన రోడ్డు.. ఇక్కడ ప్రమాదాలు నిత్యకృత్యం. దీన్ని బ్లాక్ స్పాట్ అని, ప్రమాదాలు జరిగే ప్రాంతమని ఇంతవరకు అధికారులు గుర్తించకపోవడం గమనార్హం. వాహనాలకు ఫిట్‌నెస్ లేకనో, మానవ తప్పిదాల వల్లనో జరుగుతున్న ప్రమాదాలు కావని, పూర్తిగా రోడ్డు నిర్మాణంలో ఉన్న ఇంజినీరింగ్ లోపాల వల్లే రహదారి రక్తసిక్తమవుతోందని గుంటూరుపల్లి వాసులు ఆరోపిస్తున్నారు. సీసామూతి ఆకారం (బాటిల్‌నెక్)లో ఉన్న ఇరుకు దారి వల్లే ఈ దుస్థితికి కారణమని అంటున్నారు.



బొమ్మకల్ ఆర్‌యూబీ వద్ద వాహనాల రద్దీ

తాము రోడ్డు దాటాలంటే భయపడుతున్నామని వాపోతున్నారు.

అసలేంటి సమస్య?

కరీంనగర్ శివారులో చెలిమెడ ఆస్పత్రి దాటిన తర్వాత బొమ్మకల్ ఆర్‌యూబీ(రైల్వే అండర్ బ్రిడ్జి) వస్తుంది. ఇక్కడే గుంటూరుపల్లి బస్టాప్. బ్రిడ్జి కింద ఉన్న రోడ్డుపై నిత్యం ప్రమాదాలు జరుగుతున్నాయి. కరీంనగర్‌కు పని మీద వచ్చే పౌరులు, ఆస్పత్రికి వెళ్లేవారు ఈ దారిలోనే వెళ్తారు. ఆర్‌యూబీకి రెండువైపులా 100 మీటర్ల పొడవున సింగిల్ రోడ్డు ఉంది. అది కూడా కరీంనగర్ వైపు కొంచెం వంగి, వంకరగా ఉంది. నగరం నుంచి గోదావరిఖని వైపు వెళ్లే వాహనాలు, అటు గోదావరిఖని నుంచి కరీంనగర్ వైపు వచ్చే వాహనాలు 80 నుంచి 100 కి.మీ. వేగంతో దూసుకువస్తున్నాయి. ఈ క్రమంలో రోడ్డు ఇరుకు అన్న సంగతి తెలియకుండానే ఒక వాహనాన్ని మరో వాహనం ఓవర్ టేక్ చేస్తూ.. ఎదురుగా వస్తున్న వాహనాలను ఢీకొడుతున్నాయి. లేదంటే రోడ్డు దాటుతున్న వారిని, పక్కన నిల్చున్నవారిని కొట్టేస్తున్నాయి.

69 మంది మృతి.. 114 మందికి గాయాలు

ఇక్కడ రోడ్డు నిర్మాణంలో లోపం ఉందని, అందుకే తరచూ ప్రమాదాలు జరుగుతున్నాయని గుంటూరుపల్లి గ్రామస్తులు ఆరోపిస్తున్నారు. 2016 నుంచి 2023 ఈ స్టేజీ వద్ద ఎన్ని ప్రమాదాలు జరిగాయని సామాజిక ఉద్యమకారుడు తౌఫిక్ కరీంనగర్ రూరల్ పోలీస్‌స్టేషన్‌లో సమాచార హక్కు చట్టం కింద దరఖాస్తు చేశారు. దీనిపై స్పందించిన పోలీసులు బొమ్మకల్ ఆర్‌యూబీకి ఇరువైపులా జరిగిన ప్రమాదాల్లో 69 మంది మరణించారని, 114 మంది గాయపడ్డారని పేర్కొన్నారు. గతంలో బొమ్మకల్ ఫ్లైఓవర్, లిమ్రా ఫ్యాక్టరీ సమీప రోడ్డు, చలిమెడ ఆస్పత్రి ఎదుట దారి, ఇరుకుల్ల ఎక్స్‌రోడ్డు తదితర ప్రాంతాలను బ్లాక్‌స్పాట్లుగా అధికారులు గుర్తించారు. ఈ ప్రాంతాన్ని కూడా వెంటనే బ్లాక్ స్పాట్‌గా గుర్తించి, ప్రమాద నివారణ చర్యలు చేపట్టాలని గ్రామస్తులు కోరుతున్నారు.

స్పీడ్‌గా వస్తున్నారు



గుంటూరుపల్లి స్టేజి వద్ద రోడ్డు ఇరుగ్గా ఉంటుంది. ఆ విషయం వాహనాలపై వచ్చే వారికి తెలియదు. అందుకే, స్పీడ్‌గా వచ్చి, ఎదురుగా వచ్చే వాహనాన్ని లేదా రోడ్డును దాటే వారిని ఢీకొడుతున్నారు. ఇదంతా క్షణాల్లో జరిగిపోతుంది. వేగనియంత్రణ చర్యలు లేకనే ఇక్కడ చాలామంది ప్రాణాలు పోతున్నాయి.

– సామల కొమురయ్య, గుంటూరుపల్లి

హెచ్చరిక బోర్డులు లేవు



బొమ్మకల్ ఆర్‌యూబీ కింద ఉన్న ఇరుకు రోడ్డు మా ఊరికి ప్రధాన సమస్య. ఇక్కడ రోడ్డు ప్రమాదాల వల్ల మా ఊరివారితోపాటు ఇతర గ్రామాలవారు మరణిస్తున్నారు. రోడ్డు ఇరుగ్గా ఉందని తెలిపే ఎలాంటి హెచ్చరిక బోర్డులు లేవు. దీంతో వాహనాల స్పీడ్‌గా వస్తున్నాయి.

– సాయని రవి, గుంటూరుపల్లి

అమాయకులు బలవుతున్నారు



ఇరుకు రోడ్డు, కొరవడిన వేగ నియంత్రణ కారణంగా జరిగే ప్రమాదాలకు అమాయకులు బలవుతున్నారు. గాయపడిన వారిని ఆస్పత్రికి తరలిస్తుంటే మా చేతుల్లో పోయిన ప్రాణాలకు లెక్కేలేదు. మనుషుల ప్రాణాలకు విలువ లేదా? దయచేసి ప్రభుత్వం వెంటనే నివారణ చర్యలు చేపట్టాలి.

– తౌఫిక్, గుంటూరుపల్లి

మళ్లీ గెలిపిస్తే ఎములాడను అభివృద్ధి చేస్తా

- రాజన్న ఆలయానికి నిధులు తెస్తా
- ఎంపీ బండి సంజయ్
- రెండో రోజు ప్రజాహిత యాత్ర



ప్రజాహిత యాత్రలో పాల్గొన్న ఎంపీ బండి సంజయ్‌కుమార్, నాయకులు

వేములవాడరూరల్: మళ్లీ ఎంపీగా గెలిపిస్తే వేములవాడ రాజన్న ఆలయాన్ని అభివృద్ధి చేస్తానని కరీంనగర్ ఎంపీ, బీజేపీజాతీయ ప్రధాన కార్యదర్శి బండి సంజయ్‌కుమార్ పేర్కొన్నారు. వేములవాడరూరల్ మండలం చెక్కపల్లి, నూకలమర్రి, నమిలిగుండుపల్లి, వట్టెంల, శాత్రాజుపల్లి గ్రామాలలో సోమవారం ప్రజాహితయాత్ర కొనసాగింది. ఈ సందర్భంగా బండి సంజయ్ ప్రజలను ఉద్దేశించి మాట్లాడారు. అయోధ్య అక్షింతలను కూడా రేషన్ బియ్యమంటూ హేళన చేస్తూ కాంగ్రెస్ నేతలు ప్రధాని మోదీపై అక్కసు వెళ్లగక్కుతున్నారన్నారు. వేములవాడకు రూ.500 కోట్లు ఇస్తానని కేసీఆర్ మోసం చేసిండని, మూలవాగుపై బ్రిడ్జి రెండుసార్లు కూలిందన్నారు. బ్రిడ్జి నుంచి రాజన్న ఆలయం, బద్ది పోచమ్మ గుడి వరకు రోడ్డు విస్తరణ కోసం ప్రజలు ఎదురుచూస్తున్నారన్నారు. వేములవాడ నియోజకవర్గ అభివృద్ధి కోసం మోదీ ప్రభుత్వం రూ.575.95 కోట్లకు పైగా నిధులు ఇచ్చిందని తెలిపారు. రెండోసారి ఎంపీగా గెలిపిస్తే వేములవాడ, కొండగట్టు ఆలయాలను అభివృద్ధి చేస్తానని హామీ ఇచ్చారు. అధికారం పోయినా కేసీఆర్ మంది కొంపలు ఎట్లా ముంచాలనేదానిపైనే కుట్రలు చేస్తున్నాడన్నారు. నిరుద్యోగులు, రైతుల కోసం పోరాడితే తనపై వంద కేసులు బనాయించి, రెండు సార్లు జైలుకు పంపారని గుర్తు చేశారు. బీజేపీ జిల్లా అధ్యక్షుడు ప్రతాప రామకృష్ణ, నాయకులు చెన్నమనేని వికాస్‌రావు, తిరుపతి, రవికిశోర్ పాల్గొన్నారు.

కరెంట్ సౌకర్యం కల్పించండి

శాత్రాజుపల్లిలో ఆయుష్మాన్ సెంటర్‌ను బండి సంజయ్ తనిఖీ చేశారు. సెంటర్‌లో కరెంట్ సౌకర్యం, ఫ్యాన్‌లు, టేబుళ్లు లేకపోవడంతో వెంటనే విద్యుత్ సిబ్బందికి ఫోన్ చేసి 24 గంటల్లో కరెంట్ సౌకర్యం కల్పించాలని ఆదేశించారు. టాయిలెట్లు కూడా లేకపోవడంపై అధికారులపై ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రాథమిక పాఠశాలకు బెంచీలను తన సొంత ఖర్చుతో ఏర్పాటు చేయిస్తానని హామీ ఇచ్చారు.

కోనరావుపేట(వేములవాడ): కోనరావుపేట మండలం సుద్దాల, పల్లిమక్త, నాగారం గ్రామాల్లో బండి సంజయ్‌కుమార్ ప్రజాహిత యాత్ర కొనసాగింది. రాత్రి నాగారంలో బస చేశారు.

ఆయాశాఖల అధికారుల బదిలీలు



కరీంనగర్/కరీంనగర్‌అర్బన్/కరీంనగర్ స్పోర్ట్స్/కరీంనగర్ క్రైం: పార్లమెంట్ ఎన్నికల్లో భాగంగా జెడ్పీ సీఈవో, డీపీవోలను బదిలీ చేస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. పెద్దపల్లి జెడ్పీ సీఈవో ఎం.శ్రీనివాస్ కరీంనగర్‌కు, కరీంనగర్ డిప్యూటీ సీఈవో టి.పవన్‌కుమార్ వరంగల్ జెడ్పీ డిప్యూటీ సీఈవోగా, కరీంనగర్ డీపీవో వీరబుచ్చయ్య రాజన్న సిరిసిల్ల జిల్లా డీపీవోగా, రాజన్న సిరిసిల్ల జిల్లా డీపీవో ఎనగందుల రవీందర్ కరీంనగర్ డీపీవోగా, కరీంనగర్ డీఆర్‌డీవో(డిప్యూటీ సీఈవో) ఎల్.శ్రీలత రంగారెడ్డి డీఆర్డీవోగా, పెద్దపల్లి డీఆర్డీవో(డిప్యూటీ సీఈవో) వి.శ్రీధర్ కరీంనగర్ డీఆర్డీవోగా బదిలీ అయ్యారు.

జిల్లా క్రీడా శాఖ అధికారి..

జిల్లా యువజన క్రీడాశాఖ అధికారి కీర్తి రాజవీరు బదిలీ అయ్యారు. ఈ మేరకు సోమవారం స్పోర్ట్స్ అథారిటీ ఆఫ్ తెలంగాణ వైస్ చైర్మన్ అండ్ మేనేజింగ్ డైరెక్టర్ ఉత్తర్వులు జారీ చేశారు. ఆయన మంచిర్యాల జిల్లాకు, మంచిర్యాల జిల్లా క్రీడాశాఖ అధికారి బి.శ్రీకాంత్ రెడ్డి కరీంనగర్‌కు బదిలీ అయ్యారు.

ముగ్గురు తహసీల్దార్లు..

పార్లమెంట్ ఎన్నికల నేపథ్యంలో ముగ్గురు తహసీల్దార్లను బదిలీ చేస్తూ సీసీఎల్ఏ ఉత్తర్వులు జారీ చేసింది. జిల్లాలోని తహసీల్దార్లు వి.రమేశ్(కరీంనగర్ అర్బన్) పెద్దపల్లికి, ఎం.రజని(జమ్మికుంట) మంచిర్యాలకు, ఎం.కాళీచరణ్(డీఆర్డీఏ సూపరింటెండెంట్) కామారెడ్డికి బదిలీ అయ్యారు. రాజన్నసిరిసిల్ల జిల్లా నుంచి ఎం.రమేశ్, సిద్దిపేట నుంచి కె.రామేశ్వర్ జిల్లాకు వచ్చారు. వీరికి ఆయా జిల్లాల కలెక్టర్లు త్వరలో పోస్టింగ్ ఇవ్వనున్నారు.

ఎక్సైజ్ శాఖలో..

కరీంనగర్ ఎక్సైజ్ శాఖ అసిస్టెంట్ కమిషనర్(ఇన్‌చార్జి డిప్యూటీ కమిషనర్) విజయభాస్కర్ రెడ్డి మహబూబ్‌నగర్‌కు, రంగారెడ్డి డిప్యూటీ కమిషనర్ డేవిడ్ రవికాంత్ కరీంనగర్ డిప్యూటీ కమిషనర్‌గా, హైదరాబాద్ అసిస్టెంట్ కమిషనర్(ఎన్‌ఫోర్స్‌మెంట్) వరప్రసాద్ కరీంనగర్ అసిస్టెంట్ కమిషనర్(ఎన్‌ఫోర్స్‌మెంట్)గా బదిలీ అయ్యారు.

అవే సమస్యలు మళ్లీ.. మళ్లీ!

- గతంలో దరఖాస్తులు ఇచ్చినవారే మళ్లీ ఇస్తున్నారు..
- సమస్యలు పరిష్కారం కావడం లేదని బాధితుల ఆవేదన
- ప్రజావాణికి 212 అర్జీలు



అర్జీలు తీసుకుంటున్న కలెక్టర్ పమేలా సత్పతి

కరీంనగర్ అర్బన్: కలెక్టరేట్ ఆడిటోరియంలో సోమవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమానికి 212 దరఖాస్తులు వచ్చాయని కలెక్టరేట్ ఏవో సుధాకర్ తెలిపారు. అయితే, వీటిలో చాలా దరఖాస్తులు ఇదివరకు ఇచ్చినవారే మళ్లీ ఇవ్వడం ఆందోళనకర పరిణామం. భూములను ఆక్రమిస్తున్నారని కొందరు, ప్రభుత్వ భూములను రక్షించాలని మరికొందరు, ధరణిలో తమ పేర్లు నమోదు కాకపోవడంతో రైతుబంధు ఇతర ప్రయోజనాలకు దూరమవుతున్నామని రైతులు ఆవేదన వ్యక్తం చేశారు. మొత్తంగా భూ సమస్యలపై అర్జీలు ఎక్కువగా ఉండగా త్వరగా పరిష్కరించాలని బాధితులు కోరుతున్నారు. కలెక్టర్ పమేలా సత్పతి, అదనపు కలెక్టర్ ప్రఫుల్ దేశాయ్, ఆర్డీవో మహేశ్వర్ అర్జీలను స్వీకరించారు. పలు సమస్యలను అక్కడికక్కడే పరిష్కరించేందుకు కలెక్టర్ చొరవ చూపారు. వచ్చిన దరఖాస్తుల్లో పోలీస్ కమిషనర్ కార్యాలయానికి 7, మున్సిపల్ ఆఫీస్‌కు 34, డీఈవో ఆఫీస్‌కు 6, వ్యవసాయ శాఖకు 3, ఆర్డీవో కార్యాలయానికి 18, కరీంనగర్ రూరల్ తహసీల్దార్ ఆఫీస్‌కు 11, కొత్తపల్లి తహసీల్దార్ కార్యాలయానికి 10, ఇతర శాఖలకు 123 వచ్చినట్లు పేర్కొన్నారు.

ఇక్కడేం పని.. స్కూల్ లేదా?

- ప్రజావాణికి విద్యార్థి రావడంపై కలెక్టర్ అసంతృప్తి



ఆగ్రహం వ్యక్తం చేస్తున్న కలెక్టర్

ఈ రోజు స్కూల్ లేదా? నీకు ఇక్కడేం పని? స్కూల్ నుంచి పర్మిషన్ తీసుకొని వచ్చావా అంటూ కలెక్టర్ పమేలా సత్పతి ఓ విద్యార్థిని మందలించారు. సోమవారం ప్రజావాణికి సోషల్ వర్కర్ బామండ్ల రవీందర్ విద్యార్థితో వచ్చి, అర్జీని అందజేశారు. నగరంలోని ఎస్సీ హాస్టల్, పురాతన పాఠశాలకు దారి పునరుద్ధరించాలని కోరారు. స్పందించిన కలెక్టర్ ఈ సమస్యను అదనపు కలెక్టర్ క్షేత్రస్థాయిలో పరిశీలించారని, పరిష్కారమవుతుందని తెలిపారు. విద్యార్థితో రావడం ఏంటని ఆగ్రహం వ్యక్తం చేశారు.

వేలిముద్ర రావట్లే.. సదరం ఎలా?



నేను చర్మవ్యాధితో బాధపడుతున్న. మూడేళ్లుగా పింఛన్ కోసం తిరుగుతున్న. సదరం శిబిరానికి పోతే స్లాట్ బుక్ చేసుకోవాలంటుర్రు. అక్కడికి వెళ్తే వేలిముద్ర వేయమంటున్నరు. చర్మవ్యాధి వల్ల నా వేలిముద్రలు రావడం లేదు. ఇదీ.. నా పరిస్థితి అని చెప్పినా ఎవరూ పట్టించుకోవడం లేదు.

– వేల్పుల రాజు, తిమ్మాపూర్

'గృహలక్ష్మి' లేదట.. ఇల్లు కట్టేదెలా?



మాది కరీంనగర్‌లోని 22వ డివిజన్. గత ప్రభుత్వంలో గృహలక్ష్మి పథకం కింద ఎంపికయ్యాం. దీంతో పాడుబడిన ఇంటిని కూలగొట్టి, నిర్మాణం చేస్తున్న. అంతలోనే ప్రభుత్వం మారింది. పథకాన్ని నిలిపివేశారని చెబుతున్నారు. ఇప్పుడు నా పరిస్థితి ఏంటి? ఇల్లు కట్టేదెలా?

– సత్తయ్య, సుభాష్‌నగర్, కరీంనగర్

మాకు ఉద్యోగాలివ్వండి



మేము వీఆర్ఏల వారసులం. జీవోఎంఎస్ 81 ప్రకారం 61 ఏళ్ల వయసు దాటిన వీఆర్ఏల వారసులకు కారుణ్య నియామకాలు అమలు చేయాల్సి ఉంది. కానీ, నేటికీ జరగడం లేదు. ఇప్పటికైనా మాకు ఉద్యోగాలివ్వాలి.

– వీఆర్ఏల వారసులు

నల్లా నీరు రాక ఇబ్బందులు



కరీంనగర్ 21వ డివిజన్‌లో 5 నెలల క్రితం స్మార్ట్‌సిటీ పనుల్లో భాగంగా డ్రైనేజీ మరమ్మతులు ప్రారంభించారు. బిల్లులు రాలేదని కాంట్రాక్టర్ మధ్యలోనే పనులు నిలిపివేశారు. అప్పటినుంచి నల్లానీరు రాకపోవడంతో ఇబ్బందులు పడుతున్నాం.

– సూర్యనగర్ కాలనీవాసులు, కరీంనగర్

కవితను ఎందుకు అరెస్ట్ చేయరు?

- బీఆర్ఎస్, బీజేపీ రెండూ ఒక్కటే
- 15 ఎంపీ స్థానాలు లక్ష్యంగా పని చేయాలి
- మహిళా కాంగ్రెస్ రాష్ట్ర అధ్యక్షురాలు సునీతారావు



మాట్లాడుతున్న సునీతారావు

కరీంనగర్ కార్పొరేషన్: లిక్కర్ దందాలో ఆధారాలతోసహా చిక్కిన బీఆర్ఎస్ నాయకురాలు కల్వకుంట్ల కవితను బీజేపీ ప్రభుత్వం ఎందుకు అరెస్ట్ చేయలేదని మహిళా కాంగ్రెస్ రాష్ట్ర అధ్యక్షురాలు సునీతారావు ప్రశ్నించారు. బీఆర్ఎస్, బీజేపీ రెండూ ఒక్కటేనన్నారు. సోమవారం నగరంలోని డీసీసీ కార్యాలయంలో కరీంనగర్ పార్లమెంట్ నియోజకవర్గ పరిధిలోని జిల్లా, మండల, బ్లాక్, పట్టణ, నగర మహిళా విభాగం అధ్యక్షులతో ఆమె వచ్చే ఎన్నికల్లో అనుసరించాల్సిన వ్యూహాలపై సమీక్షించారు. బీఆర్ఎస్ హయాంలో బీసీలకు జరిగిన అన్యాయంపై కవిత ఎప్పుడూ నోరుమెదపలేదన్నారు. పదేళ్లపాటు అధికారంలో ఉన్నప్పుడు అసెంబ్లీలో మహాత్మా జ్యోతిబాపూలే విగ్రహం ఏర్పాటు చేయాలని తన తండ్రి, అప్పటి సీఎం కేసీఆర్‌ను ఎందుకు అడగలేదని నిలదీశారు. తెలంగాణ ఉద్యమంలో కవిత, కేటీఆర్ పాల్గొనలేదని చెప్పారు. బీఆర్ఎస్ అంటేనే బందిపోట్ల రాష్ట్ర సమితి అని ధ్వజమెత్తారు. నోట్ల రద్దు చేసి నల్లధనం బయటకు తీసుకువస్తానని చెప్పిన ప్రధాని మోదీ ఏ అకౌంట్‌లోనూ రూ.15 లక్షలు వేయలేదని విమర్శించారు. కాంగ్రెస్ ప్రభుత్వం మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం కల్పిస్తే బీఆర్ఎస్‌కు కడుపు మంట ఎందుకని ప్రశ్నించారు. ఆటో డ్రైవర్లకు డబ్బులు ఇచ్చి కాంగ్రెస్‌కు వ్యతిరేకంగా మాట్లాడిస్తున్నారని ఆరోపించారు. ఇన్ని రోజులు బీజేపీ, బీఆర్ఎస్ దోచుకొన్న డబ్బును వచ్చే పార్లమెంట్ ఎన్నికల్లో ఖర్చు చేస్తారని అన్నారు. వాళ్లిచ్చిన డబ్బు తీసుకుని కాంగ్రెస్ పార్టీకి ఓటు వేసి గెలిపించాలని కోరారు. అధిష్టానం ఎవరికి టికెట్ ఇచ్చినా ఆ అభ్యర్థి విజయం కోసం కృషి చేయాలని సూచించారు. ఆరు గ్యారెంటీలను ప్రజల్లోకి బలంగా తీసుకువెళ్లాలన్నారు. జిల్లాలో పార్టీ కమిటీల విషయంలో నిర్లక్ష్యం కనిపిస్తుందన్నారు. పార్లమెంట్ ఎన్నికల్లో 17కు కనీసం 15 స్థానాలు సాధించేలా పనిచేయాలని ఆమె కోరారు. మహిళా కాంగ్రెస్ జిల్లా అధ్యక్షురాలు కర్ర సత్యప్రసన్నా అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో నాయకులు చర్ల పద్మ, తాటిపర్తి శోభారాణి, పద్మ, ముద్దం లక్ష్మి, చంద్రకళ, తాటిపర్తి విజయలక్ష్మి, సరళ, నీలం పద్మ తదితరులు పాల్గొన్నారు.

పోలీసుల కస్టడీకి తోట శ్రీపతిరావు?



శ్రీపతిరావు ఇంట్లో సోదాలు చేస్తున్న పోలీసులు

కరీంనగర్ క్రైం: తీగలగుట్టపల్లి భూ కబ్జా కేసులో రిమాండ్‌లో ఉన్న తోట శ్రీపతిరావును కరీంనగర్ రూరల్ పోలీసులు సోమవారం కస్టడీకి తీసుకున్నట్లు సమాచారం. ఈ సందర్భంగా నగరంలోని శ్రీపతిరావు ఇంట్లో సోదాలు జరిపారు. పలు కీలక డాక్యుమెంట్లు స్వాధీనం చేసుకున్నట్లు తెలిసింది.

దోస్తునే చంపేశాడు

- వేములవాడలో యువకుడి దారుణహత్య
- కత్తితో గొంతుకోసి ఘాతుకం
- పాతకక్షలేనని పోలీసుల అనుమానం



ఘటన స్థలంలో శ్రీధర్ మృతదేహం, సెల్‌ఫోన్, మద్యం బాటిల్



రోదిస్తున్న మృతుడి కుటుంబ సభ్యులు

వేములవాడ: వాళ్లిద్దరు మంచి దోస్తులు.. ధర్మగుండం వద్ద డ్యూటీ చేయగా వచ్చిన డబ్బులు పంచుకుంటూ నిత్యం మద్యం తాగడం, దావత్ చేసుకోవడం వారి అలవాటు. కలిసే తిరుగుతారు.. కలిసే ఉంటారు.. కానీ అకస్మాత్తుగా వారిలో చిన్న చిన్న తిట్ల పురాణం, పాత కక్షలు మద్యం మత్తులో చెలరేగాయి. దీంతో దోస్తు అని చూడకుండా కత్తితో మెడకోసి దారుణంగా హత్య చేసిన ఘటన సోమవారం వేములవాడలో జరిగింది. పట్టణంలోని ఓల్డ్ అర్బన్‌కాలనీకి చెందిన కురుకుంట్ల శ్రీధర్(26) హత్యకు గురయ్యాడు. మృతుడికి భార్య భాగ్యరేఖ అలియాస్ యామిని, మూడేళ్ల కుమారుడు సిద్ధార్థ నందన్, తండ్రి శ్రీశైలం, తల్లి జ్యోతి ఉన్నారు. ఘటనా స్థలాన్ని ట్రైనీ ఎస్పీ రాహుల్‌రెడ్డి, డీఎస్పీ నాగేంద్రచారి, టౌన్ సీఐ కరుణాకర్ పరిశీలించారు. క్లూస్‌టీం విభాగం వివరాలు సేకరించింది. మృతుడి భార్య ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేశారు. మృతదేహాన్ని పోస్టుమార్టం కోసం సిరిసిల్ల ఏరియా ఆసుపత్రికి తరలించారు.

బైక్‌పై తీసుకెళ్లి..

శ్రీధర్ హత్యపై కుటుంబ సభ్యులు తెలిపిన వివరాల ప్రకారం.. ఆదివారం రాత్రి 10 గంటలకు ఇంటి వద్ద గద్దెపై కూర్చున్న శ్రీధర్‌ను అదే కాలనీకి చెందిన బాబు అనే వ్యక్తి బైక్‌పై తీసుకెళ్లాడు. అప్పటి నుంచి ఉదయం వరకు శ్రీధర్ ఇంటికి రాలేదు. సోమవారం ఉదయం 9.30 గంటలకు పోలీసులు వచ్చి శ్రీధర్ భార్యను జర్మనీ గెస్ట్‌హౌస్ ప్రాంతంలో హత్య జరిగిన ప్రాంతానికి తీసుకెళ్లారు. అక్కడ తన భర్త చనిపోయి ఉన్నాడని భార్య యామిని రోదిస్తూ తెలిపింది.



కుమారుడితో శ్రీధర్ (ఫైల్)

లొకేషన్ సర్చ్ చేశా..: యామిని

తన భర్త శ్రీధర్ ఎక్కడున్నా తెలిసేలా తన మొబైల్‌లో గూగుల్ లొకేషన్ మ్యాప్ సెట్ చేసి ఇచ్చాడని భార్య యామిని తెలిపింది. గతంలోనూ రెండు, మూడు సార్లు మద్యం మత్తులో ఎక్కడో పడుకుని ఉంటే తాను గూగుల్‌లో సర్చ్ చేశానని, ఆదివారం రాత్రి సైతం గూగుల్‌లో సర్చ్ చేయగా బైపాస్‌రోడ్డు ప్రాంతంలో ఉన్నట్లు తెలిసిందని భార్య చెబుతోంది. ఎన్నిసార్లు ఫోన్ చేసినా లిఫ్ట్ చేయలేదని, బైక్‌పై తీసుకెళ్లిన బాబుకు సైతం ఫోన్ చేసినా లిఫ్ట్ చేయలేదని తెలిపింది. తన భర్తను అన్యాయంగా పొట్టనబెట్టుకున్నాడని రోదించింది. కేవలం మద్యం, గంజాయికి బానిసలైన వ్యక్తులే ఇలా చేస్తున్నారంటూ కుటుంబ సభ్యులు ఆరోపిస్తున్నారు.

పాతకక్షలే హత్యకు కారణమా..?

వేములవాడ పట్టణంలోని ఓల్డ్ అర్బన్ కాలనీకి చెందిన కురుకుంట్ల శ్రీధర్ పాత కక్షలకే బలైనట్లు పోలీసులు భావిస్తున్నారు. గతంలో శ్రీధర్ తన మిత్రుడైన బాబు బైక్‌ను తగులబెట్టాడని, అప్పటి నుంచి కక్ష పెంచుకున్న బాబు ఎలాగైనా హతమార్చాలని ప్లాన్ వేసినట్లు పోలీసులు అనుమానిస్తున్నారు. ఇప్పటికే బాబును, అతడికి సహకరించిన మరికొంత మందిని అదుపులోకి తీసుకున్నట్లు తెలిసింది. కాగా దోస్తునే చంపేశాడంటూ వేములవాడ పట్టణంలో ఈ దారుణహత్య కలకలం రేపింది.

మహిళ కడుపులోంచి 15 కిలోల కణతి తొలగింపు

- జగిత్యాల జిల్లా కోరుట్లలో అరుదైన శస్త్ర చికిత్స



తొలగించిన కణతులతో డాక్టర్ స్వీటీ అనూప్

కోరుట్ల: కడుపు నొప్పి.. ఆయాసంతో బాధపడుతున్న ఓ మహిళకు జగిత్యాల జిల్లా కోరుట్లలోని ఓ నర్సింగ్‌హోంలో శస్త్రచికిత్స చేసి సుమారు 15 కిలోల కణతులను తొలగించారు. పట్టణంలోని డాక్‌బంగ్లా ఏరియాకు చెందిన నాజియా(38) రెండేళ్లుగా కడుపు నొప్పితోపాటు ఆయాసంతో బాధపడుతోంది. ఆమెను బంధువులు మూడు రోజుల క్రితం కోరుట్ల నర్సింగ్‌హోంకు పరీక్షల నిమిత్తం తీసుకొచ్చారు. పరీక్షలు నిర్వహించిన సీనియర్ గైనకాలజిస్టు స్వీటి అనూప్ ఆమె కడుపులో కణతులు ఉన్నట్లు గుర్తించారు. స్థానికంగా శస్త్రచికిత్స కష్టమైనా రోగి ఆర్థిక పరిస్థితుల దృష్ట్యా సిద్ధమయ్యారు. సోమవారం ఉదయం నాజీయాకు శస్త్రచికిత్స చేసి సుమారు 15కిలోల రెండు కణతులను తొలగించారు. గర్భాశయంలో ఉన్న కణతి 8 కిలోలు.. అండాశయంలో ఉన్న ఏడు కిలోల కణతిగా విజయవంతంగా తొలగించామని డాక్టర్ స్వీటి అనూప్ తెలిపారు. ఒక మహిళ కడుపులో రెండు ప్రాంతాల్లో రెండు కణుతులు అరుదుగా ఉంటాయన్నారు. ఈ అరుదైన ఆపరేషన్‌లో పాలుపంచుకున్న డాక్టర్ అనూప్‌రావు, డాక్టర్ నారాయణ, డాక్టర్ జగదీశ్, థియేటర్ సిబ్బందిని అభినందించారు. నాజీయా ఆరోగ్యంగా ఉందని, మరో నాలుగు రోజుల్లో డిశ్చార్జి చేస్తామని ఆమె తెలిపారు.

'మిలియనీర్ ఫార్మర్' మల్లికార్జున్‌రెడ్డి



అవార్డు స్వీకరిస్తున్న మల్లికార్జున్‌రెడ్డి

చొప్పదండి: మండలంలోని పెద్దకూర్మపల్లి గ్రామానికి చెందిన జాతీయ ఉత్తమ రైతు అవార్డు గ్రహీత మావురం మల్లికార్జున్‌రెడ్డి తాజాగా డిస్ట్రిక్ట్ మిలియనీర్ ఫార్మర్ ఆఫ్ ఇండియా అవార్డు సొంతం చేసుకున్నారు. సూర్యాపేట జిల్లా గడ్డిపల్లిలోని కృషి విజ్ఞాన కేంద్రంలో నిర్వహించిన రైతు సదస్సు, వ్యవసాయ క్షేత్ర ప్రదర్శనలో ఐకార్ డిప్యూటీ డైరెక్టర్ జనరల్ డాక్టర్ ఉద్దంసింగ్, ఏటీఏఆర్ఐ డైరెక్టర్ డాక్టర్ షేక్ ఎన్ మీర చేతుల మీదుగా అవార్డు అందుకున్నారు. రైతు సదస్సుకు కరీంనగర్ జిల్లా తరపున హాజరయ్యారు. ఇటీవలే వికసిత్ భారత్ సంకల్ప్ యాత్రలో భాగంగా జిల్లా తరుపున ప్రధాన మంత్రి మోదీతో లైవ్‌లో మాట్లాడారు. కాగా, అవార్డు అందుకోవడం తనకు మరింత సంతోషాన్ని కలిగించిందని మల్లికార్జున్‌రెడ్డి తెలిపారు. సంప్రదాయ, రసాయనాలు లేని, సమీకృత వ్యవసాయం లక్ష్యంగా సాఫ్ట్‌వేర్ ఉద్యోగం వదిలి స్వగ్రామంలో సేద్యం చేస్తున్న తనకు ఇలా గుర్తింపు వస్తున్నందుకు ఆనందగా ఉందన్నారు.

రోడ్డుప్రమాదంలో ఇద్దరికి తీవ్రగాయాలు

బోయినపల్లి(చొప్పదండి): మండలంలోని దేశాయిపల్లి గ్రామ వరద కాలువ పరిసరాల్లో సోమవారం సాయంత్రం రెండు బైక్‌లు ఢీకొని ఇద్దరు తీవ్రంగా గాయపడ్డారు. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం.. మండలంలోని విలాసాగర్ గ్రామానికి చెందిన బాలయ్య టీవీఎస్ ఎక్స్‌ఎల్ వాహనంపై దేశాయిపల్లి వైపు వస్తున్నాడు. ఇదే సమయంలో నీలోజిపల్లికి చెందిన నాగరాజు బైక్‌పై బోయినపల్లి నుంచి కొదురుపాక వైపు వస్తున్నాడు. ఈ క్రమంలో రెండు వాహనాలు ఢీకొనడంతో ఇద్దరికి తీవ్ర గాయాలైనాయి. నాగరాజుకు తలకు తీవ్రగాయం కావడంతో అతడి కుటుంబీకులు చికిత్స నిమిత్తం కరీంనగర్ ప్రైవేటు ఆసుపత్రికి తరలించారు. స్థానికుల సమాచారంతో విలాసాగర్ బాలయ్యను 108 వాహనంలో ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. నీలోజిపల్లికి చెందిన నాగరాజు కోరెం గ్రామంలో కౌలు రైతుగా వ్యవసాయం చేస్తాడు. బాలయ్య గొర్రెల కాపరిగా జీవనోపాధి పొందుతాడు. సంఘటనా స్థలాన్ని పోలీసులు సందర్శించి వివరాలు నమోదు చేసుకున్నారు.

అంతర్జాతీయ మాస్టర్ అథ్లెటిక్స్ పోటీలకు మధుసూదన్



కరీంనగర్‌స్పోర్ట్స్: హైదరాబాద్ గచ్చిబౌలిలో ఈనెల 8 నుంచి 11 వరకు జరిగిన 5వ జాతీయస్థాయి మాస్టర్ అథ్లెటిక్స్ చాంపియన్‌షిప్ పోటీల్లో జిల్లాకు చెందిన సీనియర్ మాస్టర్ అథ్లెట్ మధుసూదన్ ప్రతిభ కనబరిచారు. బంగారు, రజత పతకాలు సాధించి అంతర్జాతీయ మాస్టర్ అథ్లెటిక్స్ పోటీలకు అర్హత సాధించారు. 5 కిలోమీటర్ల రేస్ వాక్‌లో బంగారు, 400 మీటర్ల రోల్ రన్నింగ్‌లో రజత పతకం సాధించారు. ఈ సందర్భంగా మధుసూదన్‌ను రాష్ట్ర మాస్టర్స్ అథ్లెట్ అసోసియేషన్ అధ్యక్ష, కార్యదర్శులు మర్రి లక్ష్మారెడ్డి, ప్రభుకుమార్, జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు రవీందర్‌రావు, నీలం లక్ష్మణ్, పలువురు అభినందించారు.

బ్యాంకులో షార్ట్ సర్క్యూట్.. చెలరేగిన మంటలు



కరీంనగర్‌క్రైం: నగరంలోని కలెక్టరేట్ ఎదుట గల యూనియన్ బ్యాంకులో సోమవారం మధ్యాహ్నం షార్ట్ సర్క్యూట్‌తో మంటలు చెలరేగాయి. వెంటనే సిబ్బంది, స్థానికులు గమనించి ఫైర్ అధికారులకు సమాచారం అందించగా, వారు వచ్చి మంటలు ఆర్పారు. బ్యాంకులోని స్టోర్ రూములో పలు ఫైల్స్ పాక్షికంగా కాలిపోయినట్లు అధికారులు తెలిపారు.

గీతకార్మికుడికి గాయాలు



ధర్మపురి: ఈత చెట్టు ఎక్కి కల్లు గీస్తుండగా ప్రమాదవశాత్తు చెట్టు విరిగిపోవడంతో గీత కార్మికుడికి తీవ్ర గాయాలయ్యాయి. స్థానికుల వివరాలు.. మండలంలోని కమలాపూర్ గ్రామానికి చెందిన కొండ సత్తన్న తాటి, ఈత చెట్లపై జీవనోపాధి పొందుతున్నాడు. రోజువారీలా సోమవారం ఈత చెట్టు ఎక్కి గీస్తుండగా ప్రమాదవశాత్తు చెట్టు విరిగి కింద పడిపోయాడు. తీవ్ర గాయాలైన సత్తన్నను 108 అంబులెన్సులో జగిత్యాల ఏరియా ఆస్పత్రికి తరలించారు.

క్లుప్తంగా

బ్రహ్మోత్సవాల కరపత్రం ఆవిష్కరణ



కరీంనగర్‌కల్చరల్: నగరంలోని మార్కెట్‌రోడ్ శ్రీవేంకటేశ్వరస్వామి సప్తమ వార్షిక బ్రహ్మోత్సవాలు ఈనెల 14 నుంచి ప్రారంభమవుతాయి. బ్రహ్మోత్సవాల కరపత్రాన్ని ఆదివారం రాత్రి హైదరాబాద్‌లోని మినిస్టర్స్ క్వార్టర్స్‌లో రాష్ట్ర బీసీ సంక్షేమ, రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ ఆవిష్కరించారు. ఉత్సవాలను శాస్త్రోక్తంగా ఘనంగా నిర్వహించాలని, వీలును బట్టి ప్రతీ కార్యక్రమంలో పాల్గొనేందుకు ప్రయత్నిస్తానని మంత్రి పేర్కొన్నారు. కార్యక్రమంలో మానకొండూర్ ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ, ఆలయ ధర్మకర్తలు చకిలం శ్రీనివాస్, చకిలం గంగాధర్, ఈవో వుడుతల వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

అద్దె ఇళ్లవారికీ 'గృహజ్యోతి' వర్తింపు

కొత్తపల్లి(కరీంనగర్): గృహజ్యోతి పథకంలో భాగంగా 200 యూనిట్ల ఉచిత విద్యుత్ అమలుకు టీఎస్ఎన్‌పీడీసీఎల్ కరీంనగర్ సర్కిల్ పరిధిలోని విద్యుత్ వినియోగదారులు సహకరించాలని ఎస్ఈ గంగాధర్ కోరారు. అద్దె ఇళ్ల వారికి కూడా ఈ పథకం వర్తిస్తుందన్నారు. సిబ్బంది ఇంటికి వచ్చినప్పుడు ప్రజాపాలన దరఖాస్తు రశీదు, ఆహార భద్రత, ఆధార్‌కార్డులు చూపించాలన్నారు. అందుబాటులో లేకుంటే విద్యుత్ సహాయ ఇంజినీర్, విద్యుత్ సహాయ గణాంక అధికారి కార్యాలయాల్లో ధ్రువపత్రాలు అందించాలని సూచించారు.

దొంగను పట్టుకున్న యువకులు

రాయికల్: పట్టణంలో ఓ మహిళ మెడలోంచి పుస్తెలతాడును లాక్కెందుకు యత్నించిన దొంగను కాలనీవాసులు పట్టుకుని పోలీసులకు అప్పగించారు. పట్టణంలోని ఇందిరానగర్ కాలనీకి చెందిన పడిగెల రాజేశ్.. ఒంటరిగా కనిపించిన మాదాసు లక్ష్మి మెడలోని పుస్తెలతాడును లాక్కెళ్లందుకు ప్రయత్నించాడు. బాధితురాలు ఒక్కసారిగా కేకలు వేయడంతో చుట్టుపక్కల ఉన్న యువకులంతా చేరి దొంగను పట్టుకుని చితకబాదారు. అనంతరం పోలీసులకు అప్పగించినట్లు ఎస్సై అజయ్ తెలిపారు.

చికిత్స పొందుతూ ఒకరి మృతి

వెల్గటూర్(ధర్మపురి): ప్రమాదం బారిన పడి.. చికిత్స పొందుతున్న ఎండపల్లి మండలం గుల్లకోట గ్రామానికి చెందిన పత్రి గంగాధర్ మృతిచెందాడు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. గుల్లకోటకు చెందిన గంగాధర్ (45) ఆర్ఎంపీ. ఈనెల 4న బయటకు వెళ్లి రాత్రి సమయంలో తిరిగి ఇంటికొస్తుండగా గుల్లకోట బస్టాండ్ సమీపంలో ఎదురుగా వచ్చిన బైక్ బలంగా ఢీకొట్టింది. ఈ ఘటనలో ఆయన తలకు తీవ్ర గాయాలయ్యాయి. ఆయనను హైదరాబాద్‌లోని గాంధీ ఆసుపత్రిలో చేర్పించారు. మృతుడి కుమారుడు రాకేశ్ ఫిర్యాదు మేరకు కేసు దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై శ్వేత తెలిపారు.

శివంగాలపల్లిలో మూడిళ్లలో చోరీ

కోనరావుపేట(వేములవాడ): మండలంలోని శివంగాలపల్లిలో ఆదివారం అర్ధరాత్రి మూడిళ్లలో దొంగలుపడ్డారు. గ్రామానికి చెందిన గూడూరి లక్ష్మీనారాయణ ఇంట్లో రూ.5వేలు, జంగం లక్ష్మి ఇంట్లో 20 తులాల వెండి గొలుసులు, రూ.3వేలు, బొడ్డు దేవయ్య ఇంట్లో 30 తులాల వెండి గొలుసులు ఎత్తుకెళ్లారు. ఎస్సై ఆంజనేయులు, ఏఎస్సై శ్రీనివాస్‌రెడ్డి ఆయా ఇళ్లను పరిశీలించారు. గ్రామీణులు అప్రమత్తంగా ఉండాలని, యువకులు రాత్రి వేళల్లో గస్తీ తిరగాలని సూచించారు.

సాక్షి క్లాసిఫైడ్స్

SERVICES

Finance Services

■ సిరి అసోసియేట్స్ అన్ని రకాల రుణాలు, పర్సనల్ హౌసింగ్ మార్ట్ గేజ్ ఓపెన్ ప్లాట్స్ పై కూడా సివిల్ ప్రాబ్లం ఉన్న చేయించబడును. సంప్ర: సెల్: 9666142226 [W-788988]

WANTED

■ ప్రముఖ కంపెనీలో పార్ట్ టైం మాన్యువల్ రైటింగ్ వర్క్ చేయుటకు స్త్రీ/పురుషులు కావలెను. వీక్లీ పేమెంట్. మీ పేరు, అడ్రస్ కాల్/వాట్సప్ చేయగలరు. 91777 36926. [M-1233785]

■ పెద్దపల్లి ఏరియాలో గవర్నమెంట్ సైట్‌లో పనిచేయడానికి అనుభవం గల సెక్యూరిటీ గార్డ్స్ కావలెను. సంప్ర।। 9704013331. [W-1220980]

www.sakshi.com

■ హరేకృష్ణ హోంకేర్ హైదరాబాద్ నందు వృద్ధులను, పేషెంట్స్‌ను చూసుకొనుటకు వర్కర్స్ / నర్సులు కావలెను. ఫ్రీ వసతి+ భోజనం. జీ: 18K. Ph: 9640258899, 9640468899 [H-793691]

గమనిక

సాక్షి తెలుగు దినపత్రికలో రోజూ ప్రచురించే క్లాసిఫైడ్ ప్రకటనలు చదివి, వాటిని నిశితంగా పరిశీలించిన పిదప ప్రతిస్పందించాల్సిందిగా మా పాఠకులను కోరడమైనది. ప్రకటనదారు తెలిపే లేదా క్లెయిమ్ చేసే వాటితో ఈ వార్తా పత్రికకు ఎలాంటి సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

For Classifieds, Advertisements Contact:

9951602933, 9951602824

17న 'భారతరత్నం పీవీ' అంశంపై ప్రసంగం

కరీంనగర్‌కల్చరల్: మాజీ ప్రధాని పీవీ నరసింహారావుకు భారతరత్న ప్రకటించిన సందర్భంగా నగరంలోని భగత్‌నగర్ బృందావన్‌గార్డెన్‌లో 17న సాయంత్రం 5.30 గంటలకు ప్రజ్ఞాభారతి, పీవీ సాహిత్య పీఠం ఆధ్వర్యంలో 'భారత్ కిరీటంలో మెరిసిన భారతరత్నం' అంశంపై ప్రసంగాన్ని ఏర్పాటు చేసిన ఆయా సంస్థల బాధ్యులు ప్రకటనలో తెలిపారు. డాక్టర్ ఎల్.రాజభాస్కరరెడ్డి అధ్యక్షతన జరిగే కార్యక్రమంలో ఎమ్మెల్సీ సురభి వాణీదేవి, పీవీ తనయుడు ప్రభాకరరావు, సామాజిక, రాజకీయ విశ్లేషకుడు భాస్కరయోగి, డి.నిరంజనాచారి, కేవీ సంతోష్‌బాబు, ఎలగందుల సత్యనారాయణ, మందల నగేశ్‌రెడ్డి తదితరులు పాల్గొంటారని పేర్కొన్నారు. పీవీ అభిమానులు, కవులు, రచయితలు, నగరవాసులు పాల్గొనాలని కోరారు.

కారు ఢీకొని ఒకరి మృతి

వెల్గటూర్(ధర్మపురి): ఎండపల్లి మండలం కొత్తపేటలో కారు ఢీకొని ఓ వ్యక్తి మృతిచెందాడు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. కొత్తపేటకు చెందిన బోగ లచ్చన్న (55) ఆటో నడుపుకుంటూ జీవనం సాగిస్తున్నాడు. ఆదివారం మధ్యాహ్నం తన ఆటోను కొత్తపేట బస్టాండ్‌లో నిలిపి భోజనానికి ఇంటికి వెళ్తుండగా వెల్గటూర్ నుంచి ధర్మారం వైపు వెళ్తున్న కారు అతివేగంగా వచ్చి లచ్చన్నను ఢీకొట్టడంతో తీవ్రగాయాలయ్యాయి. కరీంనగర్‌లోని ప్రభుత్వ ఆస్పత్రిలో చేర్పించగా ఆదివారం రాత్రి మృతిచెందాడు. మృతుడి మేనల్లుడు శ్రీనివాస్ ఫిర్యాదు మేరకు కేసు దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు పేర్కొన్నారు.

ఆర్థిక ఇబ్బందులతో రైతు ఆత్మహత్య

వీణవంక(హుజూరాబాద్): మండలంలోని బొంతుపల్లి గ్రామానికి చెందిన రైతు ముష్క సదయ్య (45) ఆర్థిక ఇబ్బందులతో ఉరేసుకొని ఆత్మహత్య చేసుకున్నాడు. పోలీసులు, గ్రామస్తులు తెలిపిన వివరాల ప్రకారం.. సదయ్యకు రెండు ఎకరాల వ్యవసాయ భూమి ఉంది. వ్యవసాయంలో అంతంతే దిగుబడులు రాడంతో నష్టపోయాడు. దీనికి తోడు కూతురు వివాహం గురించి ఆలోచించి జీవితంపై విరక్తి చెంది సోమవారం ఉదయం గేదెల పాలు పితికి పొలం వద్దకు వెళ్లాడు. అక్కడే చెట్టుకు ఉరేసుకున్నాడు. చుట్టుపక్కల వారు గమనించేలోపు మరణించాడు. మృతుడి భార్య రేణుక ఫిర్యాదు మేరకు కేసు దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై వంశీకృష్ణ తెలిపారు.

'దళితబంధు' కోసం సీఎంవోకు వినతి



పోస్టాఫీస్ వద్ద నాయకులు

జమ్మికుంట(హుజూరాబాద్): హుజూరాబాద్ నియోజకవర్గంలో పైలెట్ ప్రాజెక్టు కింద ఎంపికైన రెండో విడత దళితబంధు నిధులు విడుదల చేయాలని దళితబంధు సాధన సమితి నాయకులు కోరారు. సోమవారం నాయకులు కొలుగూరి సురేశ్, మంద రాజేశ్, కోలుగూరి నరేశ్, రామంచ రాకేశ్ ఆధ్వర్యంలో లబ్ధిదారుల వివరాలను సీఎంవో కార్యాలయానికి స్పీడ్ పోస్టులో పంపించారు. ఈ సందర్భంగా నియోజకవర్గంలో రెండో విడత నిధులు మంజూరు కాని లబ్ధిదారులు సుమారు 4,900 మంది ఉండగా.. 3,700 మంది నుంచి ఆధార్‌కార్డు, బ్యాంక్ పాస్ బుక్ జిరాక్స్‌లు, వినతిపత్రం జతపరిచి పోస్ట్ చేశారు. అనంతరం వారు మాట్లాడుతూ.. సీఎం రేవంత్‌రెడ్డి, సీఎంవో అధికారులు వెంటనే స్పందించి రెండో విడత నిధులు మంజూరు చేయాలని కోరారు. కార్యక్రమంలో అకినపల్లి ఆకర్షన్, నాగరాజు, రక్షిత్, దీపక్, సతీశ్, బండారి ప్రశాంత్ తదితరులు పాల్గొన్నారు.

తరగతిగదిలో నాగుపాము

- భయాందోళనతో పరుగు తీసిన విద్యార్థులు



తరగతిగదిలో నాగుపాము

కోనరావుపేట(వేములవాడ): మండలంలోని కనగర్తి ప్రాథమిక పాఠశాలలో సోమవారం నాగుపాము చొరబడింది. నాలుగో తరగతిగదిలో నాగుపాము చొరబడి ఒక మూలకు పడి ఉంది. ఇది గమనించని విద్యార్థులు రెండు పీరియడ్ల వరకు క్లాస్‌రూమ్‌లోనే ఉన్నారు. తర్వాత ఓ విద్యార్థి గమనించి కేకలు వేయడంతో విద్యార్థులు భయాందోళనలో బయటకు పరుగులు పెట్టారు. పల్లిమక్త పాఠశాలలో ఉపాధ్యాయునిగా పనిచేస్తున్న కాపిల్ల నరేశ్‌ను పిలవగా అతను వచ్చి పామును పట్టుకుని డబ్బాలో వేసుకుని అటవీ ప్రాంతంలో వదిలేశాడు. కాగా పాఠశాల ఆవరణలో చెత్తాచెదారం పేరుకుపోతున్నా, పంచాయతీ సిబ్బంది తీసుకెళ్లడం లేదని విద్యార్థుల తల్లిదండ్రులు ఆరోపిస్తున్నారు. చెత్తాచెదారం ఉండడంతోనే పాములు వస్తున్నాయన్నారు.

ముందస్తు అడ్మిషన్లు చేస్తున్న కాలేజీపై చర్యలు తీసుకోవాలి



కలెక్టర్‌కు వినతిపత్రం ఇస్తున్న రమేశ్

కరీంనగర్: విద్యాసంవత్సరం ప్రారంభం కాకముందే అడ్మిషన్లు చేస్తున్న కాలేజీలపై చర్యలు తీసుకోవాలని సోమవారం ప్రజావాణిలో ప్రగతిశీల ప్రజాస్వామ్య విద్యార్థి సంఘం (పీడీఎస్‌యూ) ఆధ్వర్యంలో కలెక్టర్ పమేలా సత్పతికి వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా పీడీఎస్‌యూ జిల్లా అధ్యక్షుడు రత్నం రమేశ్ మాట్లాడుతూ, ఈ విద్యా సంవత్సరం పరీక్షలు జరుగుతున్న క్రమంలో జిల్లా కేంద్రంలోని ఓ కార్పొరేట్ కాలేజీ అక్రమంగా ముందస్తు అడ్మిషన్లు చేస్తుందని పేర్కొన్నారు. ఎక్కడో వచ్చిన ర్యాంకులను ఇక్కడ వచ్చినట్టు చూపిస్తూ ఆకర్షణీయమైన హోర్డింగ్‌లతో విద్యార్థుల తల్లిదండ్రులను మోసం చేస్తున్నారని తెలిపారు. కాలేజీలో కనీస సౌకర్యాలు లేకున్నా కార్పొరేట్ విద్య పేరుతో దోపిడీ చేస్తున్నారన్నారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు దృష్టి సారించి సదరు కాలేజీ గుర్తింపు రద్దు చేయాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో నవీన్, సిద్ధు, నరేశ్, కళ్యాణ్ పాల్గొన్నారు.

కొడుకుకు ఉద్యోగం లేదని బెంగతో తల్లి బలవన్మరణం



రమణ(ఫైల్)

ముస్తాబాద్(సిరిసిల్ల): కుమారుడికి సరైన ఉద్యోగం లేదనే బెంగతో ఓ తల్లి ఆత్మహత్యాయత్నానికి పాల్పడగా.. ఆస్పత్రిలో చికిత్స పొందుతూ మృతిచెందింది. ఏఎస్సై వెంకటరమణ తెలిపిన వివరాలు. మండలంలోని తెర్లుమద్దికి చెందిన పల్లె రమణ(40) ఈనెల 10న ఇంట్లో పురుగుల మందు తాగింది. అపస్మారక స్థితిలో ఉన్న రమణను కుటుంబ సభ్యులు ఎల్లారెడ్డిపేటలోని ఓ ప్రైవేటు ఆస్పత్రికి తరలించారు. అక్కడే చికిత్స పొందుతూ ఆదివారం రాత్రి మృతిచెందింది. రమణ కుమారుడు నిఖిల్‌కు సరైన ఉద్యోగం లేదని తరచూ బాధపడుతుండేది. ఉద్యోగం లేక ఖాళీగా ఉంటున్నాడని మదనపడేది. ఈక్రమంలోనే పురుగుల మందు తాగి బలవన్మరణానికి పాల్పడింది. మృతురాలి కుమారుడు నిఖిల్ ఫిర్యాదుతో కేసు నమోదు చేసి, దర్యాప్తు చేస్తున్నట్లు ఏఎస్సై తెలిపారు.

రైతుబంధు పేరుతో సైబర్ మోసం

- నాచుపెల్లి గ్రామానికి చెందిన ముగ్గురి డబ్బులు మాయం

కొండగట్టు(చొప్పదండి): రైతుబంధు పేరుతో సైబర్ మోసం జరిగింది. కొడిమ్యాల మండలం నాచుపెల్లి గ్రామానికి చెందిన గాజర్ల సౌమ్య కొద్దిరోజుల క్రితం తన కుటుంబ సభ్యుడు చనిపోవడంతో రూ.5 లక్షల రైతుబీమా పొందింది. సోమవారం సాయంత్రం 4 గంటల సమయంలో 98738 22391 నంబర్ నుంచి గుర్తు తెలియని వ్యక్తి ఆమెకు ఫోన్ చేశాడు. రూ.21వేల రైతు బంధు డబ్బులు వచ్చాయని, ఏదైనా ఖాతా నంబర్ ఇస్తే దానికి డబ్బులు ట్రాన్స్‌ఫర్ చేస్తానని నమ్మబలికాడు. తన కుటుంబం, రైతు బీమా వివరాలు పక్కాగా చెప్పడంతో నిజమని నమ్మింది. ఈక్రమంలో మరో వ్యక్తి ఫోన్ నంబర్ కావాలని సైబర్ మోసగాడు అడగడంతో సౌమ్య తన పక్కనే ఉన్న తాళ్లపల్లి సంధ్య నంబర్ ఇచ్చింది. కాగా, సౌమ్య అకౌంట్‌కు రూ.9వేలు జమ చేశానని, అంతకంటే ఎక్కువ జమకావడం లేదని, మరొకరి ఫోన్ నంబర్ ఇవ్వాలని మోసగాడు నమ్మించాడు. దీంతో సంధ్య తన భర్త సుమన్ నంబర్ ఇచ్చింది. సుమన్ తన యూపీఐ నంబర్ చెప్పగా, సదరు ఖాతాకు డబ్బు ట్రాన్స్‌ఫర్ కావడం లేదని మరో వ్యక్తి ఫోన్‌నంబర్ ఇవ్వాలని కోరడంతో సుమన్ తన పక్కింటి తాళ్లపెల్లి రమేశ్ నంబర్ ఇచ్చాడు. ఈక్రమంలో సంధ్య ఖాతా నుంచి రూ.8,859, సుమన్ ఖాతా నుంచి రూ.18,549, రమేశ్ ఖాతానుంచి రూ.98,000 మాయమయ్యాయి. సైబర్ మోసగాడు తమ పేర్లు, వివరాలు పక్కాగా చెప్పడంతో తాము మోసపోయామని, సైబర్ మోసగాళ్ల చేతుల్లోకి తమ సమాచారం ఎలా వెళ్లిందో తెలియడం లేదని బాధితులు తెలిపారు. అనంతరం స్థానిక పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు.

నా కొడుకును కాపాడండి

- ఆపన్నహస్తం కోసం మాతృమూర్తి ఎదురుచూపులు
- రోడ్డు ప్రమాదంలో యువకుడి వెన్నుపూసకు గాయం



గంభీరావుపేట(సిరిసిల్ల): ఓ ప్రమాదం.. ఆ కుటుంబాన్ని రోడ్డున పడేసింది. కుటుంబానికి పెద్దదిక్కుగా నిలిచిన కొడుకును మంచానికే పరిమితం చేసింది. కూలీ పనికి వెళ్తుండగా బైక్ అదుపుతప్పి చెట్టుకు ఢీకొనడంతో వెన్నుపూస, మెదడుకు గాయాలై లేవలేని స్థితికి చేరుకున్నాడు. తన కొడుకు ప్రాణాలను కాపాడాలని ఆ నిరుపేద తల్లి వేడుకుంటుంది. గంభీరావుపేట మండలం ముచ్చర్ల గ్రామానికి చెందిన బోనగిరి కృష్ణంరాజు గత నవంబర్ నెలలో బైక్ అదుపుతప్పి గాయపడ్డాడు. హైదరాబాద్‌లోని గాంధీ ఆస్పత్రిలో చేరగా రెండు ఆపరేషన్లు చేసి ఇంటికి పంపించారు. ఆరోగ్యం కుదుట పడకపోవడంతో రూ.5లక్షల వరకు అప్పులు చేసి ప్రైవేట్ ఆస్పత్రిలో వైద్యం చేయించారు. అయినా ఫలితం లేకుండా పోయింది. ఇప్పటికే మంచానికే పరిమితమయ్యాడు. చేతిలో చిల్లిగవ్వ లేకపోవడంతో యువకుడి ఆరోగ్య పరిస్థితి రోజురోజుకు క్షీణించిపోతోంది. ప్రస్తుతం రెండు కాళ్లకు, ఎడమ చేతికి స్పర్శ లేదు. ఇంకా వైద్యం చేయించడానికి ఆర్థిక స్థోమత లేదని కుటుంబసభ్యులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. వైద్య సహాయం కోసం ఆపన్నహస్తం అందించాలని వేడుకుంటున్నారు. దాతలు స్పందించి ఆదుకోవాలని వేడుకుంటున్నారు.బాధితుడి పూర్తి వివరాల కోసం ఫోన్ నంబర్‌లో సంప్రదించాలని కోరుతున్నారు.

ఫోన్ నంబర్ 95021 42538

రాజన్నకు జనహారతి





వేములవాడ: వేములవాడ రాజన్నను దర్శించుకునేందుకు భారీ సంఖ్యలో భక్తులు తరలివస్తున్నారు. సోమవారం 45వేల మంది భక్తులు రాజన్నను దర్శించుకుని, మొక్కులు చెల్లించుకున్నారు. భక్తుల రద్దీ అధికంగా ఉండడంతో ఆర్జిత సేవలు రద్దు చేసి, లఘు దర్శనాలకు అనుమతించారు. భక్తుల ద్వారా రూ.40లక్షల ఆదాయం సమకూరినట్లు ఆలయ అధికారులు తెలిపారు. రాష్ట్ర ఎస్సీ, ఎస్టీ కమిషన్ చైర్మన్ వెంకటయ్య కుటుంబ సభ్యులతో కలసి రాజన్నను దర్శించుకున్నారు. ఈసందర్భంగా ఆలయ అధికారులు రాజన్న ప్రసాదం అందించి, సన్మానించారు.

క్లుప్తంగా

'సీబీసీఐడీతో విచారణ జరిపించాలి'

కరీంనగర్: నగరంలో భూ కబ్జాలు, అవినీతి, అక్రమాలకు పాల్పడిన కార్పొరేటర్ల ఆస్తులపై సీబీసీఐడీతో విచారణ జరిపించాలని సీపీఐ జిల్లా కౌన్సిల్ సభ్యుడు పైడిపల్లి రాజు ఒక ప్రకటనలో డిమాండ్ చేశారు. ప్రజల ఓట్లతో ఎన్నికైన బీఆర్ఎస్ కార్పొరేటర్లు ప్రజా సమస్యలు పక్కన పెట్టి అధికార దాహంతో అమాయక ప్రజల భూములను కబ్జా చేయడం, భూ తగాదాల్లో చొరబడి లక్షలాది రూపాయలు ఆర్జించడం లాంటి చర్యలకు పాల్పడ్డారని అన్నారు. వారి అక్రమ ఆస్తులపై విచారణ జరిపి బాధితులకు న్యాయం చేయాలని తెలిపారు. నగరంలో భూ ఆక్రమణలు ఆపాలని, ప్రజల జీవితాలతో ఆడుకున్న భూ మాఫియాపై ఉక్కుపాదం మోపి దోషులపై చర్యలు తీసుకోవాలని కోరారు.

ప్రసన్నాంజనేయస్వామి ఆలయంలో టెండర్‌కు ఆహ్వానం

కరీంనగర్‌కల్చరల్: నగరంలోని ప్రశాంతనగర్ ప్రసన్నాంజనేయస్వామి ఆలయంలో కొబ్బరి కాయలు, పూజా సామగ్రి అమ్ముకునే హక్కు కోసం టెండర్ ఆహ్వానిస్తున్నట్లు ఈవో ఎన్ శ్రీనివాస్ ఒక ప్రకటనలో తెలిపారు. టెండర్లను ఈనెల 20న ఉదయం 11 గంటలకు ఆలయంలో ఏర్పాటు చేసే బాక్స్‌లో వేయాలని, 11.30 గంటలకు వేలం నిర్వహిస్తామని పేర్కొన్నారు. 15వ తేదీ నుంచి ఫారములు ఆలయంలో అందుబాటులో ఉంటాయని తెలిపారు.

వడ్డెర సంఘం జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్‌గా శ్రీనివాస్

కరీంనగర్ కార్పొరేషన్: వడ్డెర యువజన సంఘం జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్‌గా ఆలకుంట శ్రీనివాస్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. సోమవారం సంఘం జిల్లా అధ్యక్షుడు దండి తిరుపతి ఆధ్వర్యంలో కార్యవర్గాన్ని విస్తరించారు. కరీంనగర్ రూరల్ మండల అధ్యక్షుడిగా దారం నర్సయ్య, అర్బన్ మండల అధ్యక్షుడిగా ఒర్సు బుచ్చయ్య, నగర అధ్యక్షుడిగా కొడిదల వెంకన్నలను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. కాగా వడ్డెరలను ఎస్టీ జాబితాలో చేర్చాలని ఈ సందర్భంగా సంఘం జిల్లా అధ్యక్షుడు తిరుపతి రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డిని కోరారు. అలాగే వడ్డెరుల కులవృత్తి అయిన బండ, ఇసుక క్వారీలపైన హక్కులు కల్పించాలన్నారు.

'డాక్టర్‌ని బాధ్యుడిని చేయడం సరికాదు'

కరీంనగర్ టౌన్: కామారెడ్డి ప్రభుత్వ ప్రధాన ఆసుపత్రి ఐసీయూలోని రోగిని ఎలుక కరిచిన ఉదంతంలో సంబంధం లేని డాక్టర్‌ను బాధ్యుడిని చేసి సస్పెండ్ చేయడం సరికాదని ఐఎంఏ జిల్లా అధ్యక్షుడు రాంకిరణ్, వెంకట్‌రెడ్డి అన్నారు. ఈ సంఘటనలో గాయపడిన రోగికి తమ సానుభూతి తెలియజేస్తున్నామని తెలిపారు. ఆస్పత్రి పారిశుద్ధ్య నిర్వహణ బాధ్యత అప్పగించిన వ్యక్తులను వదిలేసి రోగులకు వైద్యం చేసే డాక్టర్లపై చర్య తీసుకోవడం తగదన్నారు. సస్పెండ్ చేసిన డాక్టర్‌ను వెంటనే విధుల్లోకి తీసుకోవాలని డిమాండ్ చేశారు.

'కాళేశ్వరం బాధ్యులపై చర్య తీసుకోవాలి'

కరీంనగర్ కార్పొరేషన్: కాళేశ్వరం ప్రాజెక్ట్‌లో అక్రమాలకు బాధ్యులైన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని పీసీసీ సీనియర్ అధికార ప్రతినిది కటకం మృత్యుంజయం రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డిని కోరారు. అలాగే ఇప్పటికే వేల కోట్ల రూపాయల ప్రజాధనం నష్టపోయినందున, కాళేశ్వరం ప్రాజెక్ట్ మరమ్మతు పనులు, ఇతర పనులు తక్షణమే నిలిపివేయాలని కోరారు. గత కాంగ్రెస్ ప్రభుత్వహయాంలో తమ్మిడిహట్టి వద్ద చేపట్టిన ప్రాణహిత-చేవెళ్ల ప్రాజెక్ట్ పనులను కేసీఆర్ అధికారంలోకి రాగానే నిలిపివేశారని గుర్తు చేశారు. ప్రాణహితను రద్దు చేసి మేడిగడ్డ వద్ద ప్రాజెక్ట్ నిర్మాణం సరైనదేనంటూ తప్పుడు రిపోర్ట్‌లతో జనాలను నమ్మించే ప్రయత్నం చేశారని ఆరోపించారు. కాళేశ్వరం ప్రాజెక్ట్ అనేది పెద్ద కుంభకోణమని, ఇందులో పాత్రధారులైన కేసీఆర్‌తో పాటు అప్పటి మంత్రి హరీశ్‌రావు, ఇంజినీరింగ్ అధికారులపై చర్యలు తీసుకోవాలని కోరారు.

డీఎస్‌పీ జిల్లా ప్రధాన కార్యదర్శిగా నరేశ్



కరీంనగర్: ధర్మ సమాజ్ పార్టీ(డీఎస్‌పీ)జిల్లా ప్రధాన కార్యదర్శిగా చిగురుమామిడి మండలం బొమ్మనపల్లి గ్రామానికి చెందిన తాళ్ల నరేశ్‌ను నియమించినట్లు ధర్మ సమాజ్ పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు డాక్టర్ విశారదన్ మహరాజ్ ఒక ప్రకటన విడుదల చేశారు. ఈ సందర్భంగా నరేశ్ మాట్లాడుతూ జిల్లావ్యాప్తంగా పార్టీ బలోపేతం కోసం అహర్నిశలు పనిచేస్తానని తెలిపారు. తన నియామకానికి సహకరించిన డీఎస్‌పీ రాష్ట్ర అధ్యక్షుడు విశారదన్, రాష్ట్ర కమిటీకి నరేశ్ కృతజ్ఞతలు తెలిపారు. నరేశ్ నియామకం పట్ల చిగురుమామిడి మండలం ధర్మ సమాజ్ పార్టీ నాయకులు, కార్యకర్తలు హర్షం వ్యక్తం చేశారు.

బ్రహ్మోత్సవాలకు వేళాయే..

- రేపటి నుంచి శ్రీవేంకటేశ్వరస్వామి ఆలయ సప్తమ ఉత్సవాలు
- 18న శ్రీనివాసుని కల్యాణం
- 21న శోభాయాత్ర



ముస్తాబవుతున్న వెంకటేశ్వరాలయం

కరీంనగర్‌కల్చరల్: తిరుమల కొండపై కలియుగ దైవంగా శ్రీవేంకటేశ్వరస్వామి దేశ విదేశీ భక్తుల సేవలందుకుంటే.. కరీంనగర్ నడిఒడ్డున స్వయం భూగా కొలువైన స్వామి వారు భక్తుల కొంగు బంగారంగా.. కోనేటి రాయుడుగా విశేష పూజలు అందుకుంటున్నారు. కరీంనగర్ మార్కెట్ రోడ్డులోని శ్రీవేంకటేశ్వర స్వామి ఆలయంలో ఈనెల 14 నుంచి సప్తమ బ్రహ్మోత్సవాలు వైభవంగా జరుగనున్నాయి. శ్రీశ్రీ త్రిదండి చిన్న జీయర్ స్వామి మంగళశాసనములతో వేద పండితుడు గుదిమెళ్ల విజయ్‌కుమారాచార్యులు పర్యవేక్షణలో ఫిబ్రవరి 21న మార్క్‌ఫెడ్ గ్రౌండ్ నుంచి నిర్వహించే శోభాయత్రతో ఉత్సవాలు ముగుస్తాయి.

2018లో బ్రహ్మోత్సవాలకు శ్రీకారం

ఆలయ ఆవరణలో 1974లో త్రిదండి శ్రీమన్నారాయణ జీయర్ స్వామి చేతుల మీదుగా శ్రీవిష్ణు మూర్తి స్వామి వేద స్తూపం ప్రతిష్ఠ జరిగింది. అనంతరం 1990లో ఆలయ నిర్మాణం చేపట్టారు. ఇందులో భాగంగా మండపం, మధ్య మండపం, గర్భాలయం, గరుడాలయాలను నిర్మించారు. తొలిసారిగా 1996లో అప్పటి ఆలయ కమిటీ చైర్మన్ అధికారులతో కలిసి తొమ్మిది రోజులు పూజలు చేసి చక్ర ధ్వజ స్తంభం, గరుడ, నవగ్రహ, గణపతి విగ్రహాలను ప్రతిష్ఠించారు. నాడు తొమ్మిది రోజులు వైభవంగా పూజలు జరిపారు. ఆ తర్వాత బ్రహ్మోత్సవాల నిర్వహణ సాగలేదు. కాగా తొలిసారిగా 2018 నుంచి 2023 వరకు కరీంనగర్ ఎమ్మెల్యే గంగుల కమలాకర్ అధ్వర్యంలో బ్రహ్మోత్సవాలను కన్నుల పండువగా నిర్వహించారు.



వేంకటేశ్వరస్వామి మూల విరాట్

కార్యక్రమాలు ఇవే..

- ఈనెల 14న బుధవారం సాయంత్రం అధ్యయనోత్సవాలతో ఉత్సవాలు ప్రారంభం సాయంత్రం బ్రహ్మశ్రీ చాగంటి కోటేశ్వరరావు ఆధ్యాత్మిక ప్రవచనాలు
- 15న గురువారం బ్రహ్మోత్సవాలకు అంకురార్పణ, సహస్ర కలశాభిషేకం, సాయంత్రం శేష వాహన సేవ ఉంటుంది
- 16న శుక్రవారం యాగశాల ప్రవేశం, అగ్ని ప్రతిష్ఠ, సూర్యప్రభా వాహన సేవ, చంద్ర ప్రభ వాహన సేవ
- 17న శనివారం కల్పవృక్ష వాహన సేవ, సాయంత్రం ప్రకాశం గంజ్ శ్రీవరసిద్ధి వినాయక మందిరం నుంచి ఎదుర్కోళ్ల ఉత్సవం
- 18న శ్రీ భూసమేత వేంకటేశ్వర స్వామి, శ్రీలక్ష్మీ నారాయణుల కల్యాణ మహోత్సవం. సాయంత్రం గరుడ వాహన సేవ
- 19న హనుమత్ వాహన సేవ, సింహ వాహన సేవ
- 20న మహాపూర్ణాహుతి, చక్రతీర్థం, వసంతోత్సవం, పుష్పయాగం, ద్వాదశారాధన, ధ్వజారోహణ, ఏకాంతసేవ
- 21న మార్క్‌ఫెడ్ గ్రౌండ్ నుంచి శోభాయత్రతో ఉత్సవాలు ముగిస్తాయి.





నగరానికి ఉత్సవ శోభ

ఈనెల 14 నుంచి జరుగనున్న శ్రీవేంకటేశ్వర స్వామి బ్రహ్మోత్సవాల సందర్భంగా నగరానికి ఉత్సవ శోభ సంతరించుకుంది. పలు కూడళ్లలో ఏర్పాటు చేసిన వివిధ దేవతామూర్తుల విద్యుత్ దీపాల కటౌట్‌లు ఆకర్షణీయంగా కనిపిస్తున్నాయి. వన్‌టౌన్ పోలీస్‌స్టేషన్, బస్టాండ్ ఎదుట స్వాగత తోరణాలు విద్యుద్దీపాలతో కాంతులీనుతున్నాయి. వేంకటేశ్వరస్వామి, రాముడు హనుమంతుడు, సీతారామ లక్ష్మణ హనుమంతుని కటౌట్‌లతో నగరం విరాజిల్లుతోంది.

వేంకటేశ్వర స్వామి ఆశీస్సులతో..



ఏడు కొండల వేంకటేశ్వర స్వామి ఆశీస్సులు అందరిపై ఉండాలి. గతంలో కంటే వైభవంగా ఉత్సవాలను నిర్వహిస్తాం. రాజకీయ ప్రమేయంగా లేకుండా పండితులు, అధికారులు, దేవాదాయ శాఖ పర్యవేక్షణలో ఏర్పాటు చేస్తున్నాం. నేను కూడా సాధారణ భక్తుని మాదిరిగా ఉత్సవాల్లో పాల్గొంటా. భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని ఉత్సవాలను విజయవంతం చేయాలి.

– పొన్నం ప్రభాకర్, రాష్ట్ర బీసీ సంక్షేమ, రవాణా శాఖ మంత్రి

బ్రహ్మోత్సవాలను విజయవంతం చేయండి



మార్కెట్‌రోడ్‌లోని వేంకటేశ్వర ఆలయ సప్తమ బ్రహ్మోత్సవాల్లో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని స్వామి వారి కృపకు పాత్రులు కాగలరు. మంత్రి సూచనలు మేరకు దేవాదాయ శాఖ తరపున అన్ని ఏర్పాట్లు, భక్తులకు సౌకర్యాలు కల్పించాం. 150 ఏళ్ల చరిత్ర గల ఆలయానికి ఈవోగా ఉండటం నా అదృష్టం.

– ఉదుతల వెంకన్న, ఆలయ ఈవో

విద్యారంగానికి 30 శాతం నిధులు కేటాయించాలి



మాట్లాడుతున్న శనిగరపు రజనీకాంత్

కరీంనగర్: కొఠారి కమిషన్ ప్రకారం రాష్ట్ర బడ్జెట్‌లో విద్యారంగానికి 30 శాతం నిధులు కేటాయించాలని ఎస్ఎఫ్ఐ రాష్ట్ర ఉపాధ్యక్షుడు శనిగరపు రజనీకాంత్ డిమాండ్ చేశారు. సోమవారం సంఘ కార్యాలయంలో జిల్లా అధ్యక్షుడు కాంపెల్లి అరవింద్ అధ్యక్షతన జరిగిన సమావేశంలో మాట్లాడారు. రాష్ట్ర బడ్జెట్‌లో విద్యారంగానికి తీవ్ర అన్యాయం జరిగిందని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ బడ్జెట్ కేవలం పాఠశాలలో పనిచేస్తున్న ఉపాధ్యాయుల జీతాల కోసం మాత్రమే సరిపోతాయని తెలిపారు. రాష్ట్రవ్యాప్తంగా పెండింగ్‌లో ఉన్న స్కాలర్‌షిప్, ఫీజురీయింబర్స్‌మెంట్ రూ.7,200 కోట్లు రాక విద్యార్థులు అనేక ఇబ్బందులు పడుతున్నారన్నారు. బడ్జెట్ సమావేశాల్లో వాటిపై కనీసం చర్చించలేదని తెలిపారు. సంక్షేమ హాస్టళ్లలో విద్యార్థులకు రావాల్సిన 6,300 కోట్ల రూపాయలు మెస్ చార్జీలు రాక నాసిరకమైన భోజనం తింటూ ఇబ్బందులు పడుతున్న పరిస్థితి కనిపిస్తోందన్నారు. పెరిగిన ధరలకు అనుగుణంగా సంక్షేమ హాస్టల్ విద్యార్థులకు నెలకు రూ.3వేలు పెంచాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు పూజ, గజ్జెల శ్రీకాంత్, అభిలాష్, హరీశ్, వినయ్, సాగర్, తదితరులు పాల్గొన్నారు.

పీవీకి నివాళి



పీవీ నరసింహారావుకు నివాళి అర్పిస్తున్న నాయకులు

సప్తగిరికాలనీ(కరీంనగర్): దివంగత మాజీ భారత ప్రధాని పీవీ నరసింహారావుకు కేంద్ర ప్రభుత్వం భారతరత్న ప్రకటించడం హర్షణీయమని తెలంగాణ రాష్ట్ర విశ్రాంత ఉద్యోగుల సంఘం నాయకులు అన్నారు. సోమవారం నగరంలోని పెన్షనర్స్‌భవనంలో జిల్లా శాఖ అధ్యక్షుడు మోసం అంజయ్య అధ్యక్షతన నిర్వహించిన ఆత్మీయ సమావేశంలో పీవీ నరసింహారావు చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళి అర్పించారు. ఈ సమావేశంలో సంఘం ప్రధాన కార్యదర్శి తాటికొండ అంజయ్య, ఉపాధ్యక్షులు పోరెడ్డి నరేందర్‌రెడ్డి, రామచంద్రరావు, లక్ష్మీనారాయణ, కర్ర శ్యాంసుందర్‌రెడ్డి, శ్రీధర్‌రావు, రాజిరెడ్డి, శంషాద్దీన్, తదితరులు పాల్గొన్నారు.

బీఎంఎస్ మహాసభలను విజయవంతం చేయండి



పోస్టర్ ఆవిష్కరిస్తున్న నాయకులు

కరీంనగర్‌టౌన్: ఈనెల 17, 18 తేదీల్లో గోదావరిఖనిలో జరిగే బీఎంఎస్ రాష్ట్ర 4వ త్రైవార్షిక మహాసభలను విజయవంతం చేయాలని జిల్లా కన్వీనర్ పప్పుల సురేశ్ అన్నారు. సోమవారం నగరంలోని విద్యార్థిభవన్‌లో నిర్వహించిన బీఎంఎస్ జిల్లా కమిటీ సమావేశంలో మాట్లాడారు. కార్మికుల అభివృద్ధి కేవలం బీఎంఎస్‌తో మాత్రమే సాధ్యమన్నారు. దేశంలో రాజకీయాలకు అతీతంగా ఉన్న ఏకైక కార్మిక సంఘం బీఎంఎస్ అన్నారు. మహాసభల్లో కార్మికులు ఎదుర్కొంటున్న సమస్యలపై చర్చించి ప్రభుత్వాల దృష్టికి తీసుకెళ్తామని తెలిపారు. 93శాతం ఉన్న అసంఘటిత రంగ కార్మికుల కోసం ప్రభుత్వం ఆయా క్షేత్రంలో సంక్షేమ బోర్డులను ఏర్పాటు చేయాలని తీర్మానం చేస్తామన్నారు. ఈ సందర్భంగా బీఎంఎస్ మహాసభల పోస్టర్లను ఆవిష్కరించారు. ఈ సమావేశంలో జిల్లా నాయకులు పసుల శ్రవణ్, తొర్తి శ్రీనివాస్, గజ్జెల హరికాంత్, నక్క అరుణ్, ఎండీ సుల్తాన్ తదితరులు పాల్గొన్నారు.

రోడ్డు ప్రమాదంలో ఒకరికి గాయాలు

హుజూరాబాద్‌రూరల్: మండలంలోని రాజపల్లి గ్రామశివారులో సోమవారం రాత్రి జరిగిన రోడ్డు ప్రమాదంలో ఒకరికి గాయాలయ్యాయి. స్థానికులు తెలిపిన వివరాలు.. హన్మకొండకు చెందిన ఆర్.కల్పన ఓ ప్రైవేట్ ఫైనాన్స్ కంపెనీలో పనిచేస్తోంది. విధుల్లో భాగంగా ద్విచక్ర వాహనంపై జమ్మికుంటకు వచ్చి తిరిగి వెళ్లే క్రమంలో వాహనం అదుపు తప్పి పక్కన బోర్డును ఢీకొట్టింది. ప్రమాదంలో మహిళకు గాయాలుకాగా స్థానికులు 108లో హుజూరాబాద్ ప్రభుత్వాసుపత్రికి తరలించారు.

పోరాటాలతోనే సమస్యలకు పరిష్కారం



డైరీలు అందిస్తున్న శ్రీనివాస్‌రెడ్డి

కరీంనగర్ అర్బన్: సంఘటిత పోరాటాలతోనే ఉద్యోగుల సమస్యలు పరిష్కారమవుతాయని టీఎన్జీవోల సంఘం జిల్లా అధ్యక్షుడు దారం శ్రీనివాస్‌రెడ్డి అన్నారు. సోమవారం కరీంనగర్ మున్సిపాలిటీ, ఎస్సారార్ డిగ్రీ కళాశాలలోని అధికారులు, ఉద్యోగులకు డైరీలను అందజేశారు. ఆయా విభాగాల్లో సమస్యలను ఆరా తీస్తూ ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్తానని పేర్కొన్నారు. ఉద్యోగులకు సంఘం బాసటగా ఉంటుందని తెలిపారు. జిల్లా కార్యదర్శి సంగెం లక్ష్మణరావు, రూరల్ అధ్యక్షుడు మారుపాక రాజేశ్ భరద్వాజ్, అర్బన్ కార్యదర్శి వెలిచాల సుమంతరావు, మున్సిపల్ ఉద్యోగుల సంఘం అధ్యక్షుడు ఆంజనేయులు, ఎస్సారార్ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ రామకృష్ణ, ఎన్జీవోల సంఘం అధ్యక్షుడు నాగరాజు, తెలంగాణ నాలుగో తరగతి ఉద్యోగుల సంఘం అధ్యక్షుడు కోట రామస్వామి, కార్యదర్శి నరసింహారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

వైభవంగా శ్రీలక్ష్మీచెన్నకేశవస్వామి కల్యాణం



జమ్మికుంట: మున్సిపల్ పరిధి అబాది జమ్మికుంటలోని శ్రీలక్ష్మీచెన్నకేశవ స్వామి దేవాలయం పునర్ నిర్మించి ఏడాది పూర్తయిన సందర్భంగా సోమవారం దేవాలయంలో శ్రీలక్ష్మీచెన్నకేశవస్వామి కల్యాణ మహోత్సవం వైభవంగా నిర్వహించారు. వేదపండితులు డింగరి ప్రవీణాచార్యులు, ఎలుబాక ఫణిశర్మ, విజయ్‌శర్మ, నరేందర్‌శర్మ ఆధ్వర్యంలో వేదపండితులు వేద మంత్రోచ్ఛరణలతో స్వామివారి కల్యాణం కన్నుల పండుగగా నిర్వహించారు. మున్సిపల్ చైర్మన్ తక్కళ్లపెల్లి రాజేశ్వర్‌రావు, కౌన్సిలర్లు దయ్యాల శ్రీనివాస్, బోగం సుగుణ, నాయకులు బోగం వెంకటేశ్, ఆలయ అర్చకులు, దేవాలయం కమిటీ సభ్యులు, భక్తులు పాల్గొన్నారు.

రేపు ఈవీఎం ఎఫ్ఎల్‌సీ మాక్ పోలింగ్



రాజకీయ పార్టీల నేతలతో అదనపు కలెక్టర్ లక్ష్మీకిరణ్

కరీంనగర్ అర్బన్: పార్లమెంట్ ఎన్నికల నేపథ్యంలో నిర్వహిస్తున్న ఈవీఎం, వీవీప్యాట్స్‌ల మొదటి స్థాయి తనిఖీ ప్రక్రియ మాక్ పోలింగ్ ఈనెల 14న నిర్వహిస్తున్నట్లు అదనపు కలెక్టర్ లక్ష్మీకిరణ్ తెలిపారు. సోమవారం ఈవీఎం గోడౌన్‌ను పరిశీలించారు. రాజకీయ పార్టీల సమక్షంలో ఎఫ్ఎల్‌సి ప్రక్రియ జరుగుతుందని అన్నారు. ఈసీఐ నిబంధనల ప్రకారం ఎఫ్ఎల్‌సీ నిర్వహణ, ఈవీఎం బ్యాలెట్ యూనిట్, కంట్రోలింగ్ యూనిట్, వీవీప్యాట్ యంత్రాలను ఇంజినీర్లు పరిశీలిస్తున్నారని వివరించారు. కాంగ్రెస్, బీఆర్ఎస్, బీజేపీ, ఎంఐఎం, బీఎస్పీ, టీడీపీ పార్టీల ప్రతినిధులు మడుపు మోహన్, సత్తినేని శ్రీనివాస్, సత్యనారాయణరెడ్డి, సయ్యద్ ఇబ్రహీం, సిరిసిల్ల అంజయ్య, కళ్యాడపు ఆగయ్య తదితరులు పాల్గొన్నారు.

వైజ్ఞానిక చైతన్యానికి స్ఫూర్తినిచ్చిన గురువు



ఆది నారాయణ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళి అర్పిస్తున్న జన విజ్ఞాన వేదిక సంఘం బాధ్యులు

కరీంనగర్: వైజ్ఞానిక చైతన్యానికి స్ఫూర్తినిచ్చిన గురువు ప్రొఫెసర్ ఎం.ఆదినారాయణ అని జన విజ్ఞాన వేదిక రాష్ట్ర కమిటీ సభ్యులు రామరాజు అన్నారు. జనవిజ్ఞాన వేదిక జిల్లా శాఖ ఆధ్వర్యంలో సోమవారం నగరంలోని కోర్టుచౌరస్తాలో గల అంబేడ్కర్ విగ్రహం వద్ద ప్రొఫెసర్ ఆదినారాయణ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళి అర్పించారు. ఈ సందర్భంగా రామరాజు మాట్లాడుతూ వైజ్ఞానిక అభివృద్ధికి తపన పడే వ్యక్తి, సామాజిక రుగ్మతల నిర్మూలనకు సైన్సే అస్త్రంగా ముందుకు నడిచిన వ్యక్తి అన్నారు. శాస్త్రీయ దృక్పథానికి బాల్యమే మూలం కావాలని ముందుకు నడిచిన ఆచార్యుడన్నారు. జన విజ్ఞాన వేదిక రాష్ట్ర పూర్వ అధ్యక్షుడు ముండ్ర ఆదినారాయణ మృతి వైజ్ఞానిక సమాజానికి తీరనిలోటని అన్నారు. ఈ కార్యక్రమంలో జనవిజ్ఞాన వేదిక బాధ్యులు సంపతి రమేశ్, వెంకటేశ్వర్‌రావు, శంకర్, ఆంజనేయులు, దేవేందర్, స్వామి తదితరులు పాల్గొన్నారు.

బడ్జెట్ కేటాయింపులో విద్యారంగంపై చిన్నచూపు



మాట్లాడుతున్న రాకేశ్

విద్యానగర్(కరీంనగర్): బడ్జెట్ కేటాయింపులో విద్యారంగంపై రాష్ట్ర ప్రభుత్వం చిన్నచూపు చూపిందని ఏబీవీపీ రాష్ట్ర సంయుక్త కార్యదర్శి మల్యాల రాకేశ్ అన్నారు. సోమవారం కరీంనగర్ ప్రెస్‌భవన్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. రాష్ట్ర ప్రభుత్వం ఓటాన్ అకౌంట్ బడ్జెట్‌లో విద్యారంగానికి కేవలం 7.75శాతం నిధులే కేటాయించడం శోచనీయమన్నారు. ప్రభుత్వం పునర్ ఆలోచన చేసి విద్యారంగానికి 30శాతం నిధులు కేటాయించాలని డిమాండ్ చేశారు. ఎన్నికల మ్యానిఫెస్టోలో మొత్తం బడ్జెట్‌లో విద్యారంగానికి 15శాతం నిధులు కేటాయిస్తామని చెప్పి అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం ఇప్పుడు కంటితుడుపు చర్యగా నిధులు కేటాయించడాన్ని విమర్శించారు. ప్రభుత్వం వెంటనే విద్యారంగానికి 30శాతం నిధులు కేటాయించాలని లేని పక్షంలో విద్యార్థుల ఆగ్రహాన్ని చవిచూడాల్సి వస్తుందన్నారు. ఈ సమావేశంలో ఏబీవీపీ జిల్లా కన్వీనర్ పూసాల విష్ణు, లాఫోరం రాష్ట్ర కోకన్వీనర్ నక్క ప్రమోద్‌కుమార్, నాయకులు బామండ్ల నందు, వంగపెల్లి నితీశ్‌రెడ్డి, మధు, సాయిచారి, వంశీ, నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

మున్సిపల్ స్థలాలను గుర్తించి కాపాడాలి

కరీంనగర్ కార్పొరేషన్: నగరంలోని 40వ డివిజన్ పరిధిలో గల మున్సిపల్ స్థలాలను గుర్తించి కాపాడాలని కాంగ్రెస్ నాయకుడు వీర దేవేందర్‌పటేల్ ఆధ్వర్యంలో స్థానికులు సోమవారం కలెక్టర్‌ను కలిసి విజ్ఞప్తి చేశారు. గతంలో పట్టణ ప్రగతిలో భాగంగా సర్వే చేసి మున్సిపల్, భూ యజమానులు లేని స్థలాలను గుర్తించారన్నారు. కాని వరలక్ష్మీ గార్డెన్ ప్రక్కన ఖాళీ స్థలంలో అక్రమంగా రేకుల షెడ్ నిర్మాణం చేపట్టారన్నారు. ఇలాంటి అక్రమాలను అరికట్టాలంటే మున్సిపల్ స్థలాలను గుర్తించి ప్రజా వినియోగంలోకి తేవాలని కోరారు.

వీధి వ్యాపారులను తరలించాలి

నగరంలోని ఎస్ఆర్ఆర్ కళాశాల నుంచి ఆరెపల్లి రోడ్డుకు ఇరువైపులా ఉన్న వీధి వ్యాపారులను చైతన్యపురి మార్కెట్‌కు తరలించాలని దేవేందర్ తదితర స్థానికులు కలెక్టర్‌కు విన్నవించారు. పక్కనే పాఠశాలలు ఉండడం, డీమార్ట్, స్మార్ట్ పాయింట్ లాంటి వాణిజ్య వ్యాపార సంస్థలు ఉండడం వల్ల ఈ రోడ్డు నిత్యం రద్దీగా ఉంటుందన్నారు. ఇరువైపులా వీధివ్యాపారుల మూలంగా ట్రాఫిక్ సమస్య మరింతగా పెరిగిందన్నారు. వీధి వ్యాపారులకు సమీపంలోని చైతన్యపురి మార్కెట్, ఇతర మార్కెట్‌కు తరలించాలని వారు కోరారు.

మండప నిర్మాణం కోసం విరాళాలు సేకరణ



విరాళాలు సేకరిస్తున్న మేయర్ సతీమణి అపర్ణ

కరీంనగర్‌కల్చరల్: నగరంలోని సప్తగిరికాలనీలో ప్రసిద్ధి చెందిన పురాతన కోదండ రామాలయం మండప పునర్నిర్మాణం కోసం సోమవారం విరాళాల సేకరణ చేపట్టారు. వికాస తరంగిని శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో మేయర్ సతీమణి అపర్ణ పాల్గొన్నారు. భగత్‌నగర్ ప్రాంతంలో ఇంటింటా తిరుగుతూ విరాళాలు సేకరించారు. కార్యక్రమంలో వికాసతరంగిని శాఖ బాధ్యులు, మహిళా భక్తులు తదితరులు పాల్గొన్నారు.

రేపు 'జిల్లా సమగ్ర స్వరూపం' పుస్తకావిష్కరణ

కరీంనగర్‌కల్చరల్: తెలంగాణ సారస్వత పరిషత్తు ఆధ్వర్యంలో డాక్టర్ గండ్ర లక్ష్మణరావు కోర్ కమిటీ కన్వీనర్ గాజుల రవీందర్, నంది శ్రీ నివాస్, అన్నవరం దేవేందర్, కేఎస్ అనంతాచార్య సభ్యులుగా పలువురు కవులు, రచయితల సృజనలతో రూపొందించిన 'కరీంనగర్ జిల్లా సమగ్ర స్వరూపం' పుస్తకాన్ని బుధవారం సాయంత్రం 5 గంటలకు ఫిలింభవన్‌లో ఆవిష్కరించనున్నట్లు నిర్వాహకులు ఒక ప్రకటన తెలిపారు. పరిషత్తు అధ్యక్షుడు ఆచార్య ఎల్లూరి శివారెడ్డి అధ్యక్షత జరిగే కార్యక్రమానికి పెద్దపల్లి జిల్లా అడిషనల్ కలెక్టర్ జీవీ శ్యాంప్రసాద్‌లాల్, పరిషత్తు కార్యదర్శి డాక్టర్ జుర్రు చెన్నయ్య తదితరులు పాల్గొంటారని పేర్కొన్నారు. కవులు, రచయితలు, సాహిత్యాభిమానులు పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.

మున్సిపల్ కార్మికుల నిరసన

హుజూరాబాద్: పట్టణంలోని మున్సిపల్ కార్యాలయం ఎదుట సోమవారం మున్సిపల్ కార్మికులు నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా మున్సిపల్ కార్మికులు మాట్లాడుతూ... మూడు నెలలుగా వేతనాలు రాకపోవడంతో ఇబ్బందులు పడుతున్నామని అన్నారు. మున్సిపల్ చైర్‌పర్సన్ గందె రాధిక, కమిషనర్ సమ్మయ్య వేతనాలు రెండు రోజుల్లో చెల్లించేలా చర్యలు చేపడతామని కార్మికులకు హామీ ఇవ్వడంతో నిరసన విరమించారు. జీతాలు చెల్లించకపోతే ఆందోళనలు చేపడతామని కార్మికులు హెచ్చరించారు. నిరసనలో అధ్యక్షుడు ఎండీ అజ్జు, ఉపాధ్యక్షుడు సరోజన, సమ్మక్క, క్రాంతికుమార్, మొగిలి, కోశాధికారి రాజేశ్వరి, కార్మికులు పాల్గొన్నారు.

సాక్షి దినపత్రికలో ప్రకటనల కోసం మీ ప్రాంతంలో మా ప్రతినిధులు అందుబాటులో ఉన్నారు.
వివాహ, జన్మదిన, పదవీ విరమణ శుభాకాంక్షలు
వ్యాపార, ఉద్యోగ, బహిరంగ ప్రకటనలు
శ్రద్ధాంజలి, నిర్యాణము, వర్ధంతి మొదలగు
అన్ని రకాల ప్రకటనలు ఇవ్వదలిచిన వారు సంప్రదించండి.
కరీంనగర్ జిల్లా:
9951602933, 9951602958, 9951602824
Office mail : knrjagati@gmail.com

సాక్షి
పాఠక మహాశయులకు విజ్ఞప్తి
మీకు సాక్షి దినపత్రిక అందడంలో ఏమైనా ఇబ్బందులున్నా, లేక సాక్షికి బదులుగా ఇతర దిన పత్రికలు వేస్తున్న యెడల ఈ ఫోన్ నంబర్లకు ఉదయం 7.00 గం॥ల నుండి రాత్రి 8.00 గం॥ల లోపు తెలుపగలరు. వెంటనే తగు చర్యలు తీసుకోబడును.
రమేష్, ACO - 7997958214
కరీంనగర్: రాజశేఖర్ - 9618304759
చొప్పదండి: ముండయ్య - 7997958217
మానకొండూర్: మహేశ్ - 9573106760
హుజూరాబాద్: ప్రశాంత్ - 7331119941
టోల్ ఫ్రీ నెం.: 1800 425 9899

పిల్లల కిడ్నాపర్ అని దాడి

ఖలీల్‌వాడి(నిజామాబాద్): పిల్లలను ఎత్తుకెళ్లేవాడిగా అనుమానించి దాడి చేయడంతో ఓ వ్యక్తి మృత్యువాత పడ్డాడు. నాలుగో టౌన్ ఎస్‌ఐ సంజీవ్ తెలిపిన వివరాల ప్రకారం.. నిజామాబాద్ రూరల్ మండలంలోని ఖానాపూర్ గ్రామానికి చెందిన రాజు(60) పశువుల కాపరి. ఒంటరిగానే ఉంటూ దేవుడు పూనుతాడని చీర కట్టుకుంటాడు. సోమవారం ఉదయం 8 గంటల ప్రాంతంలో నిజామాబాద్ జిల్లా కేంద్రంలోని గాయత్రీనగర్ కాలనీకి వచ్చాడు. అతడి ఆకారాన్ని చూసి పిల్లలను కిడ్నాప్ చేసేవాడిగా అనుమానించి స్థానికులు దాడి చేశారు. తీవ్రంగా గాయపడిన రాజును జిల్లా ప్రభుత్వ ఆస్పత్రికి తరలించగా చికిత్స పొందుతూ మృతి చెందాడు. ఈ దాడిలో పాల్గొన్న ఐదుగురిపై కేసు నమోదు చేసినట్టు ఎస్‌ఐ తెలిపారు. కాగా, పిల్లలను కిడ్నాప్ చేసే ముఠా ఏదీ జిల్లాలో లేదని పోలీస్ కమిషనర్ కల్మేశ్వర్ తెలిపారు. ఇప్పటికే జిల్లాలో 15 ఘటనలు చోటు చేసుకున్నాయని, మూడింటిపై కేసులు నమోదు చేశామన్నారు.



రాజన్న సన్నిధిలో.. భక్తుల రద్దీ

వేములవాడ: రాజన్న సిరిసిల్ల జిల్లా వేములవాడ శ్రీరాజరాజేశ్వరస్వామి వారిని సోమవారం 40 వేల మంది భక్తులు దర్శించుకున్నారు. సమ్మక్క జాతర సమీపిస్తుండటంతో అక్కడికి వెళ్లే భక్తులు ముందుగా వేములవాడ రాజన్నను దర్శించుకోవడం ఆనవాయితీ. ప్రస్తుతం సమ్మక్క భక్తుల తాకిడి వేములవాడలో తీవ్రంగా ఉంది. భక్తుల రద్దీ దృష్ట్యా అధికారులు ఆర్జిత సేవలు రద్దు చేశారు. రాజన్నను దర్శించుకున్న భక్తులు బద్దిపోచమ్మకు బోనం మొక్కులు చెల్లించుకున్నారు. భక్తుల ద్వారా రూ.45 లక్షల ఆదాయం వచ్చినట్లు ఆలయ అధికారులు తెలిపారు. భక్తుల ఏర్పాట్లను ఈవో కృష్ణప్రసాద్, ఏఈవో శ్రీనివాస్, ప్రతాప నవీన్ పరిశీలించారు.




భక్తిశ్రద్ధలతో మార్కండేయ జయంతి

సిరిసిల్ల కల్చరల్: కార్మిక క్షేత్రం సిరిసిల్ల సోమవారం ఆధ్యాత్మిక శోభతో అలరారింది. పద్మశాలి సామాజికవర్గం ఇలవేల్పు శివభక్త మార్కండేయ జయంతి సందర్భంగా నిర్వహించిన శోభాయాత్ర కనులపండువగా సాగింది. ఆలయంలో ఉదయం ప్రత్యేక పూజలు, హోమాలు నిర్వహించారు. సాయంత్రం ప్రత్యేకంగా అలంకరించిన వాహనంపై మార్కండేయ చిత్రపటంతో ర్యాలీ తీశారు. మహిళల కోలాటాలు, విద్యార్థుల సాంస్కృతిక విన్యాసాలు ఆకర్షించాయి. మార్కండేయ ఆలయంలో జరిగిన కార్యక్రమంలో ఎంపీ బండి సంజయ్‌కుమార్, మున్సిపల్ చైర్‌పర్సన్ జిందం కళ తదితరులు పాల్గొన్నారు.

కొలువుల పట్టిక తారుమారు!

- హారిజాంటల్ పద్ధతిలో మహిళా రిజర్వేషన్ల అమలు ఫలితం
- ఉద్యోగ నోటిఫికేషన్లలో పేర్కొన్న పోస్టుల క్రమంలో మహిళా రిజర్వేషన్ ఇక మాయం
- ప్రభుత్వ శాఖల నుంచి సవరణ ప్రతిపాదనలు కోరిన నియామక సంస్థలు
- కొత్త ప్రతిపాదనల తర్వాతే కొలువుల భర్తీ



సాక్షి, హైదరాబాద్: ప్రభుత్వ శాఖల్లో ఉద్యోగాల భర్తీకి జారీ చేసిన నోటిఫికేషన్లలో కొలువుల పట్టిక తారుమారు కానుంది. ఇప్పటికే జారీ చేసిన నోటిఫికేషన్లలో నిర్దేశించిన పోస్టుల క్రమంలో మహిళా రిజర్వేషన్ మాయం కానుంది. సుప్రీం కోర్టు మార్గదర్శకాలకు అనుగుణంగా హారిజాంటల్ పద్ధతిలో మహిళలకు రిజర్వేషన్లు అమలు చేయాల్సిందిగా రాష్ట్ర ప్రభుత్వం ఇటీవల ప్రత్యేకంగా మెమో జారీ చేసిన సంగతి తెలిసిందే. ఈ నేపథ్యంలో హారిజాంటల్ రిజర్వేషన్ల అమలుకు నియామక సంస్థలు కసరత్తు వేగవంతం చేశాయి. ఇప్పటికే నోటిఫికేషన్లు జారీ చేసి, ఉద్యోగాలను భర్తీ చేయని వాటిల్లో హారిజాంటల్ రిజర్వేషన్లతో ఉద్యోగాల భర్తీకి నియామక సంస్థలు సన్నద్ధమయ్యాయి. ఇందులో భాగంగా ఆయా ప్రభుత్వ శాఖలు సవరణ ప్రతిపాదనలు సమర్పించాలని సూచిస్తూ నియామక సంస్థలైన తెలంగాణ స్టేట్ పబ్లిక్ సర్వీస్ కమిషన్ (టీఎస్‌పీఎస్సీ), తెలంగాణ గురుకుల విద్యా సంస్థల నియామకాల బోర్డు (టీఆర్ఈఐఆర్‌బీ)లు నోటీసులు ఇచ్చాయి. వీలైనంత వేగంగా పోస్టుల క్రమాన్ని మార్చి పంపించాలని స్పష్టం చేశాయి.

ప్రభుత్వ శాఖలు ఉరుకులు, పరుగులు

కొత్తగా ప్రతిపాదనలు సమర్పించిన తర్వాతే తదుపరి చర్యలకు దిగనున్నట్లు స్పష్టం చేయడంతో ప్రభుత్వ శాఖలు ఉరుకులు, పరుగులు పెడుతున్నాయి. గ్రూప్–1, గ్రూప్–2, గ్రూప్–3, గ్రూప్–4, గురుకుల కొలువులు, సంక్షేమ శాఖల్లో హాస్టల్ వెల్ఫేర్ ఆఫీసర్లు, గురుకుల టీచర్ ఉద్యోగాలకు సంబంధించి సవరణ ప్రతిపాదనల తయారీకి సిద్ధమవుతున్నారు. ఇప్పటివరకు అనుసరించిన వంద పాయింట్ల రోస్టర్ పట్టికలో మహిళలకు 33 1/3 శాతం పోస్టులను ఆయా వరుస క్రమంలో రిజర్వ్ చేసి (నిర్దిష్ట పాయింట్ కింద ఉన్న పోస్టును మహిళలకని ప్రత్యేకంగా మార్క్ చేసి) చూపించేవారు. కానీ తాజా హారిజాంటల్ విధానంలో మహిళలకు ఎక్కడా పోస్టులను రిజర్వ్ చేయరు (ఎలాంటి మార్కింగ్ ఉండదు). భర్తీ సమయంలోనే ప్రతి మూడింటా ఒక్క పోస్టు ఫార్ములాతో నేరుగా నియామకాలు చేపడతారు. అందువల్ల సంబంధిత శాఖలన్నీ మహిళా రిజర్వేషన్‌తో కూడిన కొలువుల పట్టికను సవరించి కేవలం పోస్టుల వారీగా కొత్త పట్టిక తయారు చేసి నియామక సంస్థలకు సమర్పించాల్సి ఉంది. ఉదాహరణకు గతంలో ఓ శాఖలో పది ఉద్యోగాలకు సంబంధించి 3 పోస్టులను మహిళలకు రిజర్వ్ చేసి పంపినట్‌లైతే, తాజా నిబంధనల ప్రకారం ఆ రిజర్వేషన్‌ను తొలగించి పది పోస్టులను జనరల్‌కు కేటాయిస్తూ కొత్త పట్టిక తయారు చేయాలి. అయితే ఇక్కడ కమ్యూనిటీ రిజర్వేషన్లు మారవు. కేవలం మహిళలకు రిజర్వ్ చేసిన స్థానం సంబంధిత వర్గ జనరల్ కేటగిరీకి మారుస్తారు. ఇలా శాఖలన్నీ హారిజాంటల్ విధానంలో కొత్తగా ప్రతిపాదనలు సమర్పించిన తర్వాతే కొలువుల భర్తీ ప్రక్రియ ముందుకు సాగనుంది.

సెల్‌పాయింట్ నెల కరెంటు బిల్లు రూ. 3,62,855

షాక్ అయిన షాపు యజమాని



జగిత్యాల రూరల్: ఓ షాపునకు కేవలం నెలరోజులకు రూ.లక్షల్లో బిల్లు వేసి కరెంటోళ్లు యజమానికి షాక్ ఇచ్చారు. జగిత్యాల జిల్లా కేంద్రంలోని మున్సిపల్ పార్క్ కాంప్లెక్స్‌లో గల ఓ మొబైల్‌షాప్‌నకు నెల బిల్లు ఏకంగా రూ.3,62,855 రావడంతో యజమాని బిత్తరపోయారు. జగిత్యాలకు చెందిన చెట్‌పల్లి విక్రమ్ మున్సిపల్ షాపింగ్‌కాంప్లెక్స్‌లో వారాహి మొబైల్స్ సెల్ పాయింట్ నిర్వహిస్తున్నారు. దానికి 32 రోజులకు 263 యూనిట్ల కరెంటు వినియోగించుకోగా, బిల్లు రూ.2458.10, ఫిక్స్‌డ్ చార్జెస్ కింద రూ.3,57,490, కస్టమర్ చార్జీ రూ.105, ఈడీ రూ.15.78, అడిషనల్ చార్జెస్ రూ.150, ఏరియర్ చార్జెస్ రూపంలో మరో రూ.2,636, మొత్తంగా రూ.3,62,855 బిల్లు వచ్చింది. దీంతో షాపు యజమాని విద్యుత్ శాఖ నిర్వాకంపై ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

ఇరిగేషన్ ఈఎన్సీ మురళీధర్ రాజీనామా ఆమోదం

సాక్షి, హైదరాబాద్: రాష్ట్ర నీటిపారుదల శాఖ ఈఎన్సీ (జనరల్) సి.మురళీధర్ రాజీనామాను రాష్ట్ర ప్రభుత్వం ఆమోదించింది. ఈ మేరకు నీటిపారుదలశాఖ కార్యదర్శి రాహుల్ బొజ్జా సోమవారం ఉత్తర్వులు జారీ చేశారు. కొత్త ఈఎన్సీ (జనరల్) నియామకానికి ప్రతిపాదనలు సమర్పించాలని ఈఎన్సీ (అడ్మిన్) అనిల్‌కుమార్‌ను ఆదేశించారు. నీటిపారుదల శాఖ ఇంజనీరింగ్ విభాగానికి అధిపతి అయిన ఈఎన్సీ పోస్టుకు ఈఎన్సీ(అడ్మిన్) అనిల్‌కుమార్, ఈఎన్సీ (ఆపరేషన్స్ అండ్ మెయింటెనెన్స్) బి.నాగేంద్రరావు ప్రధానంగా రేసులో ఉన్నారు. నాగేంద్ర మేలో పదవీ విరమణ చేయనుండగా, అనిల్ మరో 20 నెలల సర్వీసును కలిగి ఉన్నారు. మేడిగడ్డ బ్యారేజీ కుంగిన ఘటనపై విజిలెన్స్ విభాగం ప్రభుత్వానికి సమర్పించిన మధ్యంతర నివేదిక ఆధారంగా ఈఎన్సీ (రామగుండం) నల్లా వెంకటేశ్వర్లును ప్రభుత్వం తొలగించగా, ఈఎన్సీ(జనరల్) సి.మురళీధర్‌ను రాజీనామా చేయాలని ఆదేశించిన విషయం తెలిసిందే. ఈఎన్సీ (రామగుండం)గా మంచిర్యాల సీఈ శ్రీనివాస్‌రెడ్డికి అదనపు బాధ్యతలు అప్పగించాలని ప్రభుత్వం పరిశీలిస్తోంది.

పీఆర్‌లో జోరుగా ఎన్నికల బదిలీలు

సాక్షి, హైదరాబాద్: రాష్ట్రంలోని వివిధ శాఖల్లో అధికారులు, ఉద్యోగుల బదిలీలు వేగం పుంజుకున్నాయి. తాజాగా పంచాయతీ, గ్రామీణాభివృద్ధి శాఖ పరిధిలో రాష్ట్రవ్యాప్తంగా 105 మంది సీఈవోలు, డిప్యూటీ సీఈవోలు, డీపీవోలు, డీఆర్‌డీవోలు, అడిషనల్ డీఆర్‌డీవోలు, 24 మంది గ్రామీణ పేదరిక నిర్మూలన సంస్థ (సెర్ప్)లో పనిచేస్తున్న అదనపు డీఆర్‌డీవోలను, 39 మంది డివిజనల్ లెవల్ పంచాయతీ అధికారులను బదిలీ చేస్తూ సోమవారం ప్రభుత్వం ఉత్తర్వులు జారీచేసింది. ఈ మేరకు సీఈవోలు, డిప్యూటీ సీఈవో, ఇతర అధికారులను పంచాయతీరాజ్‌శాఖ ముఖ్యకార్యదర్శి సందీప్‌కుమార్ సుల్తానియా, సెర్ప్ అదనపు డీఆర్‌డీవోలను డీఎల్‌పీవోలను ట్రాన్స్‌ఫర్ చేస్తూ పీఆర్‌ఆర్‌డీ కమిషనర్ అనితా రామచంద్రన్ ఆదేశాలిచ్చారు. బదిలీ ఐన సీఈవో, డిప్యూటీ సీఈవోల ర్యాంక్ అధికారులను మంగళవారం రిలీవ్ చేయాలని, కొత్త పోస్టుల్లోకి బుధవారంలోగా జాయిన్ అయ్యేలా చూడాలని జిల్లా కలెక్టర్లను ఆదేశించారు. బదిలీ అయిన సెర్ప్ అడిషనల్ డీఆర్‌డీవోలు, డీఎల్‌పీవోలు మంగళవారంలోగా కొత్తపోస్టింగ్‌లలో చేరాలని సూచించారు. దీనికి సంబంధించి ఉన్నతాధికారుల కార్యాలయాలకు నివేదికలను పంపించాలని జిల్లా కలెక్టర్లను ఆదేశించారు.

పారాగ్లైడింగ్ చేస్తుండగా ఊడిన సేఫ్టీబెల్టు

- భవనంపై పడి జహీరాబాద్‌వాసి మృతి
- హిమాచల్‌ప్రదేశ్ కులూ విహారంలో విషాదం

జహీరాబాద్ టౌన్: హిమాచల్‌ప్రదేశ్‌లోని కులూలో జరిగిన ప్రమాదంలో సంగారెడ్డి జిల్లాకు చెందిన ఓ పర్యాటకురాలు మృతి చెందింది. ఆమె కుటుంబసభ్యులు తెలిపిన వివరాల ప్రకారం... జహీరాబాద్ పట్టణంలోని బృందావనం కాలనీలో నివాసం ఉంటున్న తిరుమలరావుకు ఇద్దరు కొడుకులు. పెద్దకొడుకు సాయిమోహన్, అతడి భార్య నవ్య(26) పంజాబ్‌లో ఉంటున్నారు. సాయిమోహన్ మార్కెటింగ్, నవ్య సాఫ్ట్‌వేర్ ఉద్యోగాలు చేస్తున్నారు. అయితే, వీరిద్దరూ మరో ముగ్గురితో కలిసి 20 రోజుల కిందట విహారయాత్రకు వెళ్లారు. పర్యటనలో భాగంగా ఆదివారం హిమాచల్‌ప్రదేశ్ కులూ జిల్లా ధోబీ పారాగ్లైడింగ్ సైట్ దగ్గరకు చేరుకున్నారు. అందరూ పారాగ్లైడింగ్ చేద్దామని నిర్ణయించుకున్నారు. ఈ క్రమంలో ఒక్కొక్కరు టేకాఫ్ అయ్యారు. నవ్య టేకాఫ్ అయిన కొద్దిసేపటికే సేఫ్టీ బెల్ట్ ఊడిపోయింది. చాలాఎత్తు నుంచి ఆమె ఓ భవనంపై పడటంతో అక్కడికక్కడే మృతి చెందింది. ఆమె భర్త సాయిమోహన్ ఫిర్యాదు మేరకు కోహల్ పోలీసులు కేసు నమోదు చేసుకొని పైలెట్‌ను అరెస్ట్ చేసి దర్యాప్తు చేస్తున్నారు.



నవ్య(ఫైల్)

జహీరాబాద్‌కు వస్తే బతికేది..

నవ్య అత్తగారికి ఆరోగ్యం బాగోలేదని తెలుసుకుని పరామర్శించడానికి జహీరాబాద్‌కు రావాలని నిర్ణయించుకుంది. అయితే, రావద్దని అత్తగారు వారించడంతో ఆమె హిమాచల్ ప్రదేశ్ టూర్‌కు వెళ్లింది. ఆమె జహీరాబాద్‌కు వచ్చి ఉంటే బతికిఉండేదని కుటుంబసభ్యులు కన్నీటిపర్యంతమయ్యారు. నవ్య మృతదేహాన్ని హిమాచల్‌ప్రదేశ్ నుంచి జహీరాబాద్‌కు తరలించేందుకు ఏర్పాట్లు చేస్తున్నారు.

పీజీ వైద్య విద్యార్థిని అనుమానాస్పద మృతి?



రచనా రెడ్డి

పటాన్‌చెరు టౌన్: కారు డ్రైవ్ చేస్తూ పీజీ వైద్య విద్యార్థిని అనుమానాస్పదస్థితిలో మృతి చెందిన ఘటన అమీన్‌పూర్ పోలీస్ స్టేషన్ పరిధిలో సోమవారం చోటుచేసుకుంది. సీఐ నాగరాజు తెలిపిన వివరాల ప్రకారం.. రామచంద్రాపురం బీహెచ్ఇఎల్ హెచ్‌ఐజీ కాలనీకి చెందిన ప్రకాశ్‌రెడ్డి కూతురు రచనారెడ్డి (26) ఎంబీబీఎస్ పూర్తి చేసి, ఖమ్మంలోని మమత వైద్య కాలేజీలో పీజీ చదువుతూ బాచుపల్లి మమత ఆసుపత్రిలో ఇంటర్న్‌షిప్ చేస్తోంది. రోజూమాదిరిగా సోమవారం ఉదయం కారులో ఆస్పత్రికి బయల్దేరింది. కిష్టారెడ్డిపేట్ రింగ్ రోడ్డు సమీపంలోకి రాగానే కారు అదుపుతప్పి రైలింగ్‌ను రాసుకుంటూ వెళ్లి రోడ్డు పక్కన ఆగిపోయింది. అప్పటికే రచనారెడ్డి కారులో స్పృహ తప్పి పడిపోయింది. ఆ సమయంలో ఆమె చేతికి ఇంజక్షన్ క్యాన్ పెట్టి ఉంది. స్థానికుల ద్వారా సమాచారం అందుకున్న పోలీసులు వెంటనే ఘటనా స్థలానికి చేరుకున్నారు. రచనారెడ్డిని చికిత్స నిమిత్తం తాను పనిచేసే ఆస్పత్రికే తరలించారు. అక్కడ చికిత్స పొందుతూ సాయంత్రం మృతిచెందింది. ఆమె ఆత్మహత్యకు పాల్పడాలనే చేతికి ఇంజక్షన్ క్యాన్ పెట్టుకుని కారు డ్రైవ్ చేసిందని పోలీసులు ప్రాథమికంగా భావిస్తున్నారు. మృతురాలికి గత నవంబర్‌లో ఎంగేజ్‌మెంట్ జరిగిందనీ, మార్చిలో పెళ్లి జరిపించాలని నిర్ణయించినట్టు తెలిసింది.

‘వేటగాళ్ల’ విద్యుత్ తీగకు గ్రేహౌండ్స్ కానిస్టేబుల్ బలి

- భూపాలపల్లి జిల్లా అడవుల్లో ఘటన
- సీఎం రేవంత్ రాక నేపథ్యంలో కూంబింగ్ చేపట్టిన బలగాలు
- రాత్రివేళ విద్యుత్ తీగ తగిలి ప్రవీణ్ మృత్యువాత
- పోలీస్ అధికార లాంఛనాలతో అంత్యక్రియలు
- ప్రవీణ్ అంతిమయాత్రలో పాల్గొన్న మంత్రి సీతక్క



వేటగాళ్లు అమర్చిన ఇనుప తీగ



ఆడె ప్రవీణ్(ఫైల్)

భూపాలపల్లి, నార్నూర్: అటవీ జంతువుల కోసం వేటగాళ్లు అమర్చిన విద్యుత్ తీగలకు ఓ గ్రేహౌండ్స్ కానిస్టేబుల్ బలయ్యాడు. ఈ ఘటన జయశంకర్ భూపాలపల్లి జిల్లా అడవుల్లో ఆదివారం రాత్రి చోటు చేసుకుంది. ఘటన పూర్వాపరాలిలా.. మంగళవారం సీఎం రేవంత్‌రెడ్డి, మంత్రులు మేడిగడ్డ ప్రాజెక్టు వద్దకు రానున్న నేపథ్యంలో పోలీసులు భద్రతాచర్యల్లో భాగంగా నస్తూర్‌పల్లి సమీప అటవీ ప్రాంతంలో ఆదివారం రాత్రి కూంబింగ్ చేపట్టారు. కాగా బ్రాహ్మణ వాగు పక్కన గుర్తు తెలియని వేటగాళ్లు అటవీ జంతువుల కోసం ఇనుప తీగ అమర్చి, దానికి 11కేవీ మెయిన్ లైన్ నుంచి కనెక్షన్ ఇచ్చారు. కూంబింగ్ టీమ్‌లోని ఆదిలాబాద్ జిల్లా నార్నూర్ మండలం రాజోలుగూడ గ్రామానికి చెందిన జూనియర్ కమాండర్ ఆడె ప్రవీణ్(34)కు ఆ విద్యుత్ వైరు తగిలింది. దీంతో తీవ్ర గాయాలై పడిపోయాడు. గమనించిన గ్రేహౌండ్స్ సిబ్బంది వెంటనే భూపాలపల్లి వంద పడకల ఆస్పత్రికి తరలించారు. పరీక్షించిన వైద్యులు.. అప్పటికే అతను మృతి చెందినట్లు వెల్లడించారు. మృతుడికి భార్య లత, కుమారులు హర్ష, వివాన్ ఉన్నారు. కాగా విద్యుత్ తీగలను అమర్చిన వేటగాళ్లలో ఒకరిని పోలీసులు పట్టుకొని విచారిస్తున్నట్లు సమాచారం.

పాడె మోసిన ఉన్నతాధికారులు: ప్రవీణ్ మృతదేహం సోమవారం మధ్యాహ్నం 3 గంటలకు స్వగ్రామమైన ఆదిలాబాద్ జిల్లా నార్నూర్ మండలం రాజులగూడకు చేరుకుంది. మిత్రులు, బంధువులు, గ్రామస్తులు భారీగా తరలివచ్చారు. పోలీసు అధికార లాంఛనాలతో అంత్యక్రియలు నిర్వహించారు. మంత్రి సీతక్క, ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు, కలెక్టర్ రాహుల్‌రాజ్, ఐటీడీఏ పీవో ఖుష్బూ తదితరులు మృతదేహం వద్ద నివాళులర్పించారు. ఎస్పీ గౌస్ ఆలం, 15వ బెటాలియన్ పోలీసు ఉన్నతాధికారులు పాడె మోశారు. మాన్కాపూర్ శ్మశానవాటికలో దహన సంస్కారాలు పూర్తి చేశారు.

వేటగాళ్ల విద్యుత్ వైర్లకు ఓ యువకుడు బలి



రమేష్

గోవిందరావుపేట: అడవి జంతువుల కోసం వేటగాళ్లు అమర్చిన విద్యుత్ వైరు తగిలి ఓ యువకుడు మృత్యువాత పడిన ఘటన ములుగు జిల్లా గోవిందరావుపేట మండలం దుంపెల్లిగూడెంలో చోటుచేసుకుంది. పస్రా పోలీసుల కథనం ప్రకారం... దుంపెల్లిగూడెంకి చెందిన పిండి రమేష్ (28) తన స్నేహితుడు అనిల్‌తో కలిసి తన గొర్రెల మందలోని ఓ గొర్రె తప్పిపోవడంతో గొర్రెను వెతికేందుకు ఆదివారం రాత్రి అడవికి వెళ్లారు. ఈ క్రమంలో గుర్తు తెలియని వ్యక్తులు వన్యప్రాణుల వేటకు అమర్చిన విద్యుత్ వైరు తగిలి ఘటనా స్థలంలోనే మృత్యువాత పడ్డాడు. మృతుని తండ్రి సాంబయ్య ఫిర్యాదు మేరకు దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు. కాగా కొద్దిరోజుల క్రితం ఇదే గ్రామానికి చెందిన దాసరి వెంకట్ రెడ్డి కూడా వన్య ప్రాణుల కోసం ఏర్పాటు చేసిన విద్యుత్ తీగ తగిలి ప్రాణాలు విడిచాడు.

ఆదివాసీ విజ్ఞప్తులను పరిష్కరిస్తాం

- నాగోబా దర్బార్‌లో మంత్రి సీతక్క



నాగోబాకు పూజలు చేస్తున్న మంత్రి సీతక్క, ఖానాపూర్ ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు, ఎంపీ సోయం బాపూరావు

సాక్షి,ఆదిలాబాద్: నాగోబా దర్బార్‌లో ఆదివాసీలు సమర్పించే విజ్ఞప్తులను పరిష్కరిస్తామని జిల్లా ఇన్‌చార్జ్ మంత్రి సీతక్క తెలిపారు. ఆదిలాబాద్ జిల్లా ఇంద్రవెల్లి మండలం కేస్లాపూర్ లోని నాగోబా ఆలయ ప్రాంగణంలో సోమవారం దర్బార్ నిర్వహించారు. మంత్రి ముందుగా ఆలయంలో నాగోబాకు ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం దర్బార్‌లో ఆదివాసీలను ఉద్దేశించి సీతక్క మాట్లాడారు. విజ్ఞప్తులను శాఖలు, గ్రామాల వారీగా పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు.పరిష్కారం కాకపోతే ఎందుకు చేయలేకపోతున్నామనేది కూడా వారికి వివరించాలన్నారు. ఆదివాసీల సమస్యల కోసం పోరాడిన వీరుడు కుమురంభీం, ఈ ప్రాంత ప్రజల అభ్యున్నతికి పాటుపడ్డ హేమన్‌డార్ఫ్‌ల చరిత్రను గుర్తుంచుకోవాల్సిన అవసరం ఉందని చెప్పారు. మహనీయుల ఫొటోలు ప్రదర్శనగా పెట్టాలని, చరిత్రపై శిలాఫలకాలు రూపొందించాలని జిల్లా కలెక్టర్‌ను ఆదేశించారు. ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా అభివృద్ధికి సీఎం రేవంత్‌రెడ్డి కట్టుబడి ఉన్నారని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఆదిలాబాద్ ఎంపీ సోయం బాపూరావు, ఖానాపూర్ ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు పటేల్, మాజీ ఎంపీ గొడం నగేష్, ఆదిలాబాద్ కలెక్టర్ రాహుల్‌రాజ్, ఎస్పీ గౌస్ ఆలం, ఐటీడీఏ పీఓ ఖుష్బూ గుప్తా మెస్రం వంశీయులు, ఆదివాసీలు పాల్గొన్నారు.

చిన్న ఆదిలింగయ్యకు కలెక్టర్ బాసట



చిన్న ఆది లింగయ్య, రష్మమ్మ, ధైర్యేశ్వరిని ప్రభుత్వ ఆస్పత్రిలోని నిరాశ్రయుల షెల్టర్ హోమ్‌లో చేర్పించిన అధికారులు

నల్లగొండ పట్టణంలోని గొల్లగూడకు చెందిన సుతారి మేస్త్రి చిన్న ఆదిలింగయ్య డ్రైనేజీలో పడటంతో కాలు విరిగింది. అతని భార్య రాష్మమ్మ మానసిక దివ్యాంగురాలు. వీరి కూతురు ధైర్యేశ్వరి స్థానిక గాంధీ ప్రభుత్వ పాఠశాలలో ఒకటో తరగతి చదువుతోంది. అయితే భార్యాభర్త కలిసి స్థానిక కనకదుర్గమ్మ ఆలయం వద్ద భిక్షాటన చేస్తుండగా వారి వద్దకు స్కూల్ నుంచి వచ్చిన కూతురు హోంవర్క్ చేస్తూ కన్పించిన ఫొటోను ‘భిక్షాటన చేస్తూ బిడ్డను చదివిస్తూ’అనే శీర్షికన సాక్షి మెయిన్‌లో సోమవారం ప్రచురితమైంది. దీనికి కలెక్టర్ స్పందించినట్లు బాలల సంరక్షణ అధికారి గణేశ్ తెలిపారు. బాధితుల వద్దకు వెళ్లి వివరాలు సేకరించాలని ఆదేశించారని, దీంతో వారిని బాలల సంరక్షణ అధికారి కార్యాలయానికి తీసుకొచ్చి విచారించి సమస్యను కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లామని వెల్లడించారు. వారికి ప్రభుత్వ ఆస్పత్రిలోని అర్బన్ షెల్టర్ హోమ్‌లో వసతి కల్పించాలని, చిన్నారి ధైర్యేశ్వరి చదువుకోవడానికి ప్రతినెలా స్కాలర్‌షిప్ ఇచ్చేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించినట్లు తెలిపారు. భిక్షాటన చేస్తున్న ఆ దంపతులకు డీఆర్‌డీఏ ద్వారా స్వయం ఉపాధి కల్పించాలని సూచించినట్లు గణేశ్ చెప్పారు. కార్యక్రమంలో ఐసీడీఎస్ సూపర్‌వైజర్ లక్ష్మి, అంగన్‌వాడీ టీచర్ శ్రీలక్ష్మి, డీసీపీఓ సిబ్బంది రేవతి, రమణి పాల్గొన్నారు. మరి కొంతమంది దాతలు వారి ఉపాధికి సహాయం చేస్తామని సాక్షికి తెలిపారు. – సాక్షి స్టాఫ్ ఫొటోగ్రాఫర్, నల్లగొండ

సాక్షి ఎఫెక్ట్

డాక్టర్లపై సస్పెన్షన్ ఎత్తివేస్తామని మంత్రి హామీ

తెలంగాణ ప్రభుత్వ వైద్యుల సంఘం హర్షం

సుల్తాన్‌బజార్ (హైదరాబాద్): కామారెడ్డి మెడికల్ కాలేజీలో డాక్టర్ల సస్పెన్షన్‌ను రద్దు చేస్తామని హామీ ఇవ్వడంపై తెలంగాణ ప్రభుత్వ వైద్యుల సంఘం ప్రతినిధులు బొంగు రమేశ్, అజ్మీరా రంగ, శ్రీనివాస్, రఘు, అబ్బాయి స్వాగతించారు. ఈ సందర్భంగా కోఠి డీఎంఈ ఆవరణలో వారు మాట్లాడుతూ కామారెడ్డి మెడికల్ కాలేజీలో జరిగిన ఘటనను కొంత మంది కావాలనే వైరల్ చేశారన్నారు. గత ప్రభుత్వం రాజకీయ లబ్ధి కోసం సరైన మౌలిక సదుపాయాలు లేకుండా మెడికల్ కాలేజీలను ప్రారంభించిందని తెలిపారు. ఇప్పటికీ కామారెడ్డి మెడికల్ కాలేజీలో నిర్మాణ పనులు జరుగుతున్నాయన్నారు. ఎలుకలు, పిల్లులను చూసుకోవాల్సిన బాధ్యత హౌస్ కీపింగ్ వాళ్లదని తెలిపారు. ఈ విషయాన్ని ఆరోగ్యశాఖ మంత్రి దామోదర రాజనర్సింహను కలిసి విన్నవించగా.. మంత్రి సానుకూలంగా స్పందించారని చెప్పారు. ఎంక్వైరీ రిపోర్ట్ రాగానే డాక్టర్లు, సిబ్బందిపై వేసిన సస్పెన్షన్‌ను ఎత్తివేస్తామని హామీ ఇచ్చారన్నారు. గత కొంత కాలంగా పెండింగ్‌లో ఉన్న తమ సమస్యలను మంత్రి దృష్టికి తీసుకెళ్లామని తెలిపారు. వసంత్‌కుమార్ మాట్లాడుతూ తన సస్పెన్షన్ ఎత్తివేస్తామని మంత్రి హామీ ఇవ్వడం పట్ల మంత్రికి, తెలంగాణ ప్రభుత్వ వైద్యుల సంఘం నాయకులకు ఆయన కృతజ్ఞతలు తెలిపారు.

డాక్టర్ కేర్ ఉచిత మందుల పంపిణీ

సాక్షి, హైదరాబాద్: మేడారం సమ్మక్క–సారలమ్మ మహాజాతర నేపథ్యంలో తెలంగాణ వ్యాప్తంగా డాక్టర్ కేర్ హోమియోపతి ఉచిత మందుల పంపిణీ కార్యక్రమాన్ని చేపట్టినట్లు డాక్టర్ కేర్ హోమియోపతి వ్యవస్థాపకుడు, చైర్మన్ ఎ.ఎం.రెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు. ఇందులో భాగంగా యాంటీ ఇన్ఫెక్షన్ మందులు పంపిణీ చేస్తున్నట్లు చెప్పారు. ఏ వయసు మహిళలు, పురుషులైనా ఈ మాత్రలను వేసుకోవచ్చన్నారు. ఇవి జలుబు, దగ్గు, జ్వరాలు, యూరిన్ ఇన్ఫెక్షన్, చర్మ వ్యాధులు వంటి వాటి నుంచి రక్షిస్తాయని తెలిపారు. అలాగే రోగనిరోధక శక్తిని పెంచడంలోనూ దోహదపడతాయన్నారు. ‘తెలంగాణ సంస్కృతి చాలా గొప్పది. ప్రఖ్యాత సమ్మక్క–సారలమ్మ జాతర సందర్భంగా ఈ కార్యక్రమాన్ని నిర్వహించడం సంతోషంగా ఉంది. ఈ ఉచిత మందుల పంపిణీని ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలి. మందులు మా తెలంగాణ బ్రాంచ్‌లలో, ఆన్‌లైన్‌లో అందుబాటులో ఉంటాయి. కొరియర్ ద్వారా మందులు పొందేందుకు 7337557853 నంబర్‌కు ఫోన్‌లో సంప్రదించాలి’అని సూచించారు.

(...5వ పేజీ తరువాయి)

119	394	పట్టా/మెట్ట	ఎ.0.19 గుం.	0.19	ఎర్కల లక్ష్మమ్మ భర్త. నర్సింహ	-
120	397	పట్టా/మెట్ట	ఎ.2.12 గుం.	2.12	అడపాల శశాంక్ రెడ్డి తం.నర్సింహా రెడ్డి	-
121	399	పట్టా/మెట్ట	ఎ.2.11 గుం.	0.15	నట్వ రామ్‌మోహన్‌రావు తం.సత్యనారాయణ	-
				0.15	నట్వ గిరిధర్ తం.సత్యనారాయణ	-
				0.05	నట్వ యాదగిరి తం.వెంకటయ్య	-
				0.05	నట్వ చైతన్య కుమార్ తం.వెంకటయ్య	-
				0.06	నట్వ నాగమణి భర్త.వెంకటయ్య	-
				0.15	నట్వ మురళి తం.యాదగిరి	-
				0.30	కంచర్ల అనసూర్యమ్మ భర్త	-
122	400	పట్టా/మెట్ట	ఎ.0.39 గుం.	0.01	కొమ్ము యాదయ్య తం.నర్సింహ	-
				0.02	మద్ది రామయ్య తం.శాయన్న	-
				0.02	జక్కుల నర్సయ్య తం.శాయన్న	-
				0.02	కందుకూరు మల్లయ్య తం.బాలయ్య	-
				0.02	కొమ్ము సరోజ భర్త. రామచంద్రం	-
				0.02	కొమ్ము వెంకటమ్మ భర్త. పెద్దయ్య	-
				0.02	మాసాని యల్లయ్య తం.సాయన్న	-
				0.07	నల్ల వెంకటయ్య తం.కట్టయ్య	-
				0.02	మద్ది పిచ్చయ్య తం.సాయన్న	-
				0.02	మాసాని లక్ష్మమ్మ భర్త. రామయ్య	-
				0.02	పోలె రాములమ్మ భర్త. లక్ష్మయ్య	-
				0.02	పోలె లక్ష్మయ్య భర్త. రామయ్య	-
				0.02	పోలె భారతమ్మ భర్త. సాలయ్య	-
				0.02	యర్ర చంద్రయ్య భర్త. మల్లయ్య	-
				0.01	మాసాని లింగయ్య భర్త. లాలయ్య	-
				0.03	పోలె కతమ్మ భర్త. పోచయ్య	-
				0.01	మద్ది లచ్చయ్య తం.సాయన్న	-
				0.02	మాసాని ముత్తమ్మ భర్త. నర్సింహ	-
123	401	పట్టా/మెట్ట	ఎ.0.36 గుం.	0.02	మాసాని ముత్తమ్మ భర్త నర్సింహ	-
				0.02	మద్ది రామయ్య తం.శాయన్న	-
				0.02	జక్కుల నర్సయ్య తం.శాయన్న	-
				0.02	కందుకూరు మల్లయ్య తం.బాలయ్య	-
				0.02	మాసాని వెంకటయ్య తం.సాయన్న	-
				0.02	కొమ్ము సరోజ భర్త. రామచంద్రం	-
				0.02	కొమ్ము వెంకటమ్మ భర్త పెద్దయ్య	-
				0.06	నల్ల రామయ్య తం.ముత్తయ్య	-
				0.04	మద్ది పిచ్చయ్య తం.సాయన్న	-
				0.02	మాసాని లక్ష్మయ్య భర్త. రామయ్య	-
				0.02	పోలె లక్ష్మమ్మ భర్త రామయ్య	-
				0.02	పోలె భారతమ్మ భర్త. సాలయ్య	
				0.01	ఎర్ర చంద్రయ్య తం.మల్లయ్య	-
				0.01	మాసాని లింగమ్మ భర్త. లాలయ్య	-
				0.01	పోలె కతమ్మ భర్త. పోచమ్మ	-
				0.01	మద్ది లచ్చయ్య తం.సాయన్న	-
				0.02	కొమ్ము యాదయ్య తం.నర్సింహ	-
124	402	పట్టా/మెట్ట	ఎ.1.22 గుం.	0.32	బైకాని వెంకటమ్మ భర్త పర్వతాలు	1 బావి
				0.30	పోతురాజు భారతమ్మ భర్త వెంకటయ్య	-
125	405	పట్టా/మెట్ట	ఎ.2.06 గుం.	1.03	పుచ్చల నర్సింహా రెడ్డి తం.కిష్టా రెడ్డి	3 తుమ్మ, 2 బోర్స్
				1.03	పుచ్చల కృష్ణయ్య తం.వెంకట్రామయ్య	-
126	406	పట్టా/మెట్ట	ఎ.1.06 గుం.	0.23	పుచ్చల నర్సింహా రెడ్డి తం.కిష్టా రెడ్డి	-
				0.23	పుచ్చల రాంరెడ్డి తం.మల్లారెడ్డి	-
127	410	పట్టా/మెట్ట	ఎ.1.15 గుం.	0.28	ఉలుపాల శ్రీనివాస్ రెడ్డి తం.జంగారెడ్డి	2 తుమ్మ, 1 గోడ
				0.27	ఉలుపాల రామకృష్ణ రెడ్డి తం.జంగారెడ్డి	-
128	412	పట్టా/మెట్ట	ఎ.1.21 గుం.	0.31	ఉలుపాల శ్రీనివాస్ రెడ్డి తం.జంగారెడ్డి	-
				0.30	ఉలుపాల రామకృష్ణ రెడ్డి తం.జంగారెడ్డి	1 బోర్, పైప్ లైన్
129	414	పట్టా/మెట్ట	ఎ.3.10 గుం.	1.25	వంగూరి శశికళ భర్త. వెంకటేశ్వర్ రెడ్డి	-
				1.25	ఉలుపాల నర్సింహా రెడ్డి తం.మల్లారెడ్డి	-
130	415	పట్టా/మెట్ట	ఎ.1.36 గుం.	0.38	ఉలుపాలు శేఖర్ రెడ్డి తం.నర్సింహారెడ్డి	-
				0.38	ఉలుపాల నర్సింహా రెడ్డి తం.మల్లారెడ్డి	-
131	416	పట్టా/మెట్ట	ఎ.2.13 గుం.	1.06	ఉలుపాలు బుచ్చి రెడ్డి తం.మాల్లా రెడ్డి	6 వెమలి నారా, 3 తుమ్మ1 రాతి గోడతో కట్టబడినది.
				1.07	వంగూరి శశికళ భర్త. వెంకటేశ్వర్ రెడ్డి	1 పైప్ లైన్
132	514	పట్టా/మెట్ట	ఎ.0.03 గుం.	0.03	నట్వ పవన్ కుమార్ తం.హన్మంతు	-
133	515	పట్టా/మెట్ట	ఎ.0.10 గుం.	0.10	పాల్వాయి శ్రీకాంత్ రెడ్డి తం.రామ్ రెడ్డి	-
134	520	పట్టా/మెట్ట	ఎ.0.08 గుం.	0.08	కదారి జంగయ్య తం.అంతయ్య	-
135	521	పట్టా/మెట్ట	ఎ.0.07 గుం.	0.07	బిస్మిల్లా బీ భర్త. పెద్ద జహంగీర్	-
		మొత్తం		ఎ.428.16 1/2 గు.		

ప్రతిపాదిత భూమి భూసేకరణ చట్టము, 2013 (నెం.30/2013),లోని సెక్షన్-15 ప్రకారము సంబంధిత యజమానుల నుండి ముసాయిదా నోటిఫికేషన్పై ప్రతిపాదిత భూసేకరణ విషయంలో వచ్చిన అభ్యంతరములు పరిశీలించిన పిదప సెక్షన్ 19(1) ప్రకారం డిక్లరేషన్ జారీచేయనైనది. ఇట్టి భూసేకరణ వలన ఎవ్వరు ప్రభావితము కాలేదు. నిర్వాసితులు కాలేదు. కావున సెక్షన్ 31 (కేంద్ర చట్టము 30/2013) క్రింద విడిగా ఆర్ అండ్ ఆర్ అవార్డు జారీచేయవలసిన అవసరము లేదు.

ప్రతిపాదిత భూసేకరణ భూమిలో ఎటువంటి భూగర్భ గనులు, బొగ్గు, ఇనుము, స్లేట్ మరియు ఇతర ఖనిజములు ఇట్టి భూములలో లేదా కొంత భాగంలో లభ్యమైనచో, అట్టివి భూసేకరణ ఉద్దేశమునకు స్వీకరించబడును. లేనిచో స్వీకరించబడవు.

పై విషయములో తెలుపబడిన భూసేకరణ చేయబడు భూమి యొక్క ప్లాను ఏదేని పనిదినములలో మరియు కార్యాలయము పని వేళలలో భూములు యొక్క నమూనా భూసేకరణ అధికారి మరియు ప్రత్యేక కలెక్టర్ (భూ.సే)/ప్రత్యేక ఉప కలెక్టర్(భూ.సే), ఎ.ఎం.ఆర్.ప్రాజెక్ట్, నల్లగొండ మరియు కార్యనిర్వాహక ఇంజనీరు విభాగము -X, చింతపల్లి, నల్లగొండ నందు చూసుకోవచ్చును.

సం/-పి.ఓ.టు ప్రత్యేక కలెక్టరు ప్ర.ఉ.క., సి.బి. ఆర్. & డి.యం.సి. నల్గొండ | సం/- ప్రత్యేక కలెక్టర్ (భూ.సే), ఏ.యం.ఆర్. ప్రాజెక్ట్ నల్గొండ | సం/- అదనపు కలెక్టర్ నల్గొండ | సం/- జిల్లా కలెక్టర్ నల్గొండ

DIPR RO No.897/LA-PP/ADVT/PUB/2023-24

అర్థం చేసుకోవడం ముఖ్యం



ముంబై నగర మురికివాడల్లో నివసించే పిల్లల భవిష్యత్తును రూపొందించడంలో 32 ఏళ్లుగా నిమగ్నమైన ఉపాధ్యాయిని, సామాజిక కార్యకర్త డాక్టర్ ఆనంది సింగ్ రావత్. సుదీర్ఘ బోధనా అనుభవంలో పిల్లల మనస్తత్వాన్ని దగ్గరుండి అర్థం చేసుకున్న మానసిక నిపుణురాలు. పిల్లలు రోల్ మోడల్‌గా భావించే ఈ టీచర్ ఇన్నేళ్లుగా చేసిన ప్రయత్నం ఎంతోమందిలో స్ఫూర్తిని నింపుతుంది.

‘‘మూడు దశాబ్దాలకు పైగా పిల్లలతో కలిసి ఉండటం వల్ల వారి మనస్తత్వాన్ని సులువుగా అర్థం చేసుకునే స్థితి నాకు అలవడింది. ఆ ఆలోచనతో ‘మేము, పిల్లలు, వారి మనస్తత్వ శాస్త్రం’ పేరుతో పుస్తకం తీసుకువచ్చాను. టీచర్‌గా పిల్లల మనస్తత్వంపై, వారి వికాసంపై అనేక రకాల పరిశోధనల కథనాలు నేను రాసిన పుస్తంలో ఉన్నాయి. ఇవన్నీ టీచర్లకు, తల్లిదండ్రులకు మార్గదర్శకం అవుతాయి. ఇది పిల్లల మనస్తత్వాన్ని అర్థం చేసుకోవడంలో సహాయపడుతుంది.

పిల్లల మనసులను చదవాలి

హైపర్ యాక్టివ్, కోపం, పిరికితనం... ఇలా పిల్లలు భిన్నమైన వ్యక్తిత్వాలు కలిగి ఉంటారు. అటువంటి పరిస్థితిలో పిల్లల వ్యక్తిత్వాన్ని పరిగణనలోకి తీసుకొని వారితో మాట్లాడాలి. పిల్లల ప్రవర్తన వెనక ఉన్న మనస్తత్వాన్ని అర్థం చేసుకుంటే తప్ప వారి సమస్యలను పరిష్కరించలేరు.

బాల్యంలో పిల్లల మనసులో నిలిచిపోయే విషయాలు లేదా సంఘటనలు వారి భవిష్యత్తుపై తీవ్ర ప్రభావం చూపుతాయి. రోజూ తల్లిదండ్రుల పోట్లాడుకుంటుంటే పిల్లవాడికి భవిష్యత్తులో పెళ్లి పట్ల విముఖత ఏర్పడుతుంది. లేదా తన జీవిత భాగస్వామితో ఎలా ప్రవర్తించాలో అర్థం కాకపోవచ్చు. చదువుకోవడానికి వచ్చే మురికివాడల పిల్లల జీవితం సంపన్నుల పిల్లల కంటే భిన్నంగా ఉంటుంది. వారి సమస్యలు, అవసరాలు లెక్కలేనన్ని ఉంటాయి. ప్రేమ, ఆప్యాయత వారికి లభించడం లేదు. ఈ పిల్లలకు కనీస అవసరాలు కూడా తీరడం లేదు. ఇంట్లో వాతావరణం బాగుండదు. దీని ప్రభావం కొన్నిసార్లు వారి హృదయాన్ని, మనస్సును గాయపరుస్తుంది. అప్పుడు వారు క్లాసులో మౌనంగా ఉంటారు. ఎవరితోనూ మాట్లాడరు. అలాంటి పిల్లలను పక్కకు తీసుకెళ్లి వారితో మాట్లాడతాను. వారి మనస్సులను చదువుతాను. వారి సమస్యలను అర్థం చేసుకోవడానికి ప్రయత్నిస్తాను. క్లాసులో పిల్లలెవరూ విచారంగా, మౌనంగా ఉండకుండా చూసేందుకు ప్రయత్నిస్తున్నాను.

తల్లిదండ్రులూ అర్థం చేసుకోలేరు

పిల్లల తల్లిదండ్రులతో మాట్లాడతాను. వారి ఇంటి, మానసిక పరిస్థితిని అర్థం చేసుకుంటాను. వారి పొరపాట్లను ప్రేమగా వారికి తెలియజెబుతాను. పిల్లల ముందు ఎలా ఉండాలి, వారితో ఎలా మాట్లాడాలో వివరిస్తాను. ఇంట్లో తల్లిదండ్రులు పోట్లాడుకోవడం చూసిన పిల్లలు స్కూల్లో ఇతర పిల్లలతో ఇలాగే ప్రవర్తిస్తారు. ఈ పిల్లల ఇంటి వాతావరణం వారి బాల్యాన్ని నాశనం చేసే సామాజిక సమస్య. వారి జీవన స్థితిగతులను అర్థం చేసుకోవడానికి నాకు సంవత్సరాలు పట్టింది. చిన్న పిల్లల మనసు అర్థం చేసుకోవాలంటే వాళ్ల మనసు లోతుల్లోకి వెళ్లాలి. వాళ్లతో కలిసిపోవాలి. అప్పుడే వాళ్ల కష్టాలు అర్థం చేసుకోవడం తేలికైంది. అప్పుడు పిల్లలు కూడా నేను చెప్పేది వినడం, అర్థం చేసుకోవడం ప్రారంభించారు.

హృదయ విదారక కథలు

కుటుంబంలో తగాదాలు, ఇల్లు కూలిపోవడం, అమ్మ లేదా నాన్న కొట్టడం, కొన్నిసార్లు సవతి తండ్రి, కొన్నిసార్లు



● మురికి వాడల పిల్లలతో ఆనంది సింగ్ రావత్

సవతి తల్లితో బాధలు... దీంతో ఈ పిల్లల బాల్యాన్ని తుంగలో తొక్కేసినట్టవుతుంది. ఈ పిల్లలను తిరిగి స్కూల్‌కు తీసుకురావడానికి చాలా కష్టపడాల్సిన పరిస్థితులు ఎదురయ్యేవి.

భయపెట్టే సంఘటనలు

రోహన్ (పేరుమార్చాం) తన మనసులో ఏదో దాచుకుంటున్నట్టు, భయం భయంగా ఉండేవాడు. నేను అతనితో మాట్లాడినప్పుడు అతను విపరీతంగా ఏడవడం ప్రారంభించాడు. వారి ఇల్లు చాలా చిన్నది కాబట్టి కుటుంబ సభ్యులందరూ ఒకే గదిలో పడుకునేవారు. తన తల్లిదండ్రులు రాత్రి పూట వ్యక్తిగతంగా గడపడం చూశాడు రోహన్. తన తండ్రి అమ్మను హింసిస్తున్నాడని మనసులో భయం పెట్టుకుని ఎవరితో మాట్లాడకుండా మదనపడుతుండేవాడు. తల్లిదండ్రులకు, ఆ పిల్లవాడికి కౌన్సెలింగ్ ఇచ్చాక సంతోషంగా ఉండటం మొదలుపెట్టాడు.

ఆరవ తరగతి చదువుతున్న సోఫియా (పేరు మార్చాం) తన డైరీలో ఏదో రాసుకోవడం గమనించాను. అడిగితే, ఎవరూ చూడకుండా చూపిస్తానంది. క్లాస్ రూమ్ నుంచి మరో గదికి తీసుకెళ్లి అడిగితే, డైరీ చూపించింది. ఆ డైరీ చదివినప్పుడు నా కన్నీళ్లు ఆపుకోలేకపోయాను. సోఫియా తల్లి మళ్లీ పెళ్లి చేసుకుంది. తన తల్లితో కలిసి కొత్త తండ్రి దగ్గరకు వెళ్లాల్సి వచ్చింది. అక్కడ కొత్త తండ్రి, అతని తమ్ముడు సోఫియాను బాధపెడుతున్నారు. ఆ అమ్మాయి ఎవరికీ ఏమీ చెప్పలేక తన తండ్రికి డైరీలో ఉత్తరాలు రాసుకుంది. ఆ తర్వాత వాళ్ల అమ్మను కలిసి మాట్లాడాను. ఆమె సోఫియా పట్ల జాగ్రత్తలు తీసుకుంది. ఇలాంటి ఎన్నో సంఘటనలు, మరెన్నో గాథలు పిల్లల నుంచి తెలుసుకున్నవి, పరిష్కరించినవి ఉన్నాయి.

టీచర్‌ని కావాలనుకున్నాను..

ముంబైలోని సాధారణ కుటుంబంలో పుట్టి, పెరిగాను. చిన్నప్పటి నుంచి టీచర్ కావాలనుకున్నాను. కుటుంబ ఆర్థిక పరిస్థితి బాగా లేకపోవడంతో ఇంటర్మీడియెట్ తర్వాత ఫీజు కట్టడానికి డబ్బుల్లేక ట్యూషన్లు చెప్పడం మొదలుపెట్టాను. మాంటిస్సోరి కోర్సు చేశాను. ఇదే పిల్లలకు నన్ను దగ్గర చేసింది.

ప్రిన్సిపల్ ప్రోత్సాహంతో

నేను పనిచేసే చోట ప్రిన్సిపల్ బీఎడ్ కాలేజీలో చేర్పించారు. ఆ తర్వాత రెండేళ్లకు ప్రైవేట్ స్కూల్లో ఉద్యోగం వచ్చింది. ఆ తర్వాత పెళ్లి అయింది. అత్తింటి ప్రోత్సాహంతో ఎం.ఏ. డిగ్రీ పొందాను. నాకు ఇద్దరు పిల్లలు. వారిని పెంచడంతో పాటు ఇంటి పనులు, స్కూల్ పనుల వల్ల సమయం అస్సలు ఉండేది కాదు. పిల్లలు పెద్దవాళ్లయ్యాక పీహెచ్‌డీ పూర్తిచేశాను. నాకూతురు మెడిసిన్ చదువుతుండగా నేను పీహెచ్‌డీ చేస్తున్నాను. అలాగని నా జీవితం వడ్డించిన విస్తరి ఏమీ కాదు. కుటుంబంలో ఎన్నో ప్రమాదాలు జరిగినా, కష్టాలు ఎదురైనా పూర్తి నిజాయితీతో నా పని చేస్తూ వచ్చాను. నేను చదువు చెప్పే పిల్లలు బాగా రాణిస్తున్నారని అర్థమయ్యాక నాకు చాలా ఆనందం కలుగుతుంది.

వినూత్నం

సూఫీ కథక్ 25



ఈ అందెల రవళి ‘ఆహా’ ‘ఓహో’లకు పరిమితమైనది కాదు. అద్భుతమైన రెండు కళారూపాల సంగమం. చరిత్రలోని కళను వర్తమానంలో వెలిగించే అఖండ దీపం. విస్మరణకు గురైన కళాకారులకు ఇచ్చే అరుదైన నీరాజనం...

పాతికేళ్ల క్రితం సూఫీ కథక్ కళతో ప్రస్థానం ప్రారంభించింది మంజరి చతుర్వేది.

‘సూఫీ, పంజాబీ జానపద సంగీత ప్రదర్శనలు ఇవ్వడం, నలుపు రంగు దుస్తులు ధరించడం, ఖవ్వాలితో కథక్ చేయడం లాంటివి చూసి శాస్త్రీయ కళను వక్రీకరిస్తుంది అని కొందరు నాపై విమర్శ చేశారు. అయితే అవేమీ నా ప్రయాణాన్ని ఆపలేదు’ అంటుంది లక్నోకు చెందిన మంజరి.

చిత్ర నిర్మాత ముజఫర్ అలీ, గురువు ప్రోతిమా బేడీతో కలిసి ఈ నృత్య రూపంపై పనిచేసింది. మొదట్లో స్పందన ఎలా ఉన్నప్పటికీ సంగీత ప్రియులు సూఫీ కథక్‌ను ప్రశంసిస్తున్నారు.

‘ఇది నా గురువుల ఆశీర్వాదంగా భావిస్తున్నాను’ అంటుంది మంజరి.

పండిట్ అర్జున్ మిశ్రా వద్ద కథక్, కళానిధి నారాయణ్ వద్ద అభినయ్, ఫాహిమ్- ఉద్- దిన్ దాగర్ వద్ద సూఫీ సంగీతం నేర్చుకుంది. సూఫీ సాధువులు, ఆధ్యాత్మికవేత్తలందరినీ తన గురువుగా భావిస్తుంది. ‘సూఫీ కథక్’ తొలి ప్రదర్శన దిల్లీలో ఇచ్చింది. ఇప్పటి వరకు 26 దేశాల్లో ప్రదర్శనలు ఇచ్చింది. కైలాష్ ఖేర్, ఉస్తాద్ శౌకత్ అలీ ఖాన్, సబ్రీ బ్రదర్స్‌లాంటి ఎంతోమంది కళాకారులతో కలిసి పనిచేసింది.

పాతికేళ్ల ప్రయాణంలో...

పాతికేళ్ల ప్రయాణంలో ఎన్నో నేర్చుకున్నాను. విమర్శలు, ప్రశంసలను ఒకే రకంగా స్వీకరించాను. విస్మరణకు గురైన కళాకారులను రంగస్థలంపై తీసుకువచ్చాను. నేను తెలుసుకున్నది ఏమిటంటే... ప్రయాణం ఎప్పుడూ సంతోషకరమైనదే. కాలంతో పాటు ఎన్నో విషయాలు నేర్చుకుంటూ, విశ్లేషిస్తూ వెళతాం.

– మంజరీ చతుర్వేది



ఇరాన్, టర్కీ, మొరాకోకు చెందిన కళాకారులతో గొంతు కలిపింది. సూఫీ తత్వంలోని సంగీత, నృత్యరూపాలను లోతుగా అధ్యయనం చేసింది. ‘రాజనర్తకీమణుల నృత్యాలలో అద్భుత ప్రతిభ దాగి ఉన్నప్పటికీ ప్రశంసించడానికి మాత్రం మనకు మనసు రాదు’ అంటున్న మంజరి విస్మరణకు గురైన కళాకారుల ప్రతిభను వెలుగులోకి తెస్తుంది. రకరకాల ప్రాజెక్ట్‌లు చేపట్టింది. వాటిలోని ఖ్వాజా ప్రాజెక్ట్ మన దేశంలో సూఫీ ప్రతిధ్వనులను వినిపిస్తుంది. సూఫీ కవులను తెర పైకి తెస్తుంది. గొప్ప కవుల జీవితాన్ని, సాహిత్యాన్ని కళ్ల ముందు ఆవిష్కరిస్తుంది. 18వ శతాబ్దానికి చెందిన సూఫీ ఆధ్యాత్మికవేత్త, పంజాబ్‌కు చెందిన కవి బాబా బుల్లేహ్ షా. ఆయన ఆధ్యాత్మిక కవిత్వాన్ని తన నృత్యప్రదర్శనల ద్వారా ఈ తరానికి చేరువ చేస్తుంది మంజరి.

‘స్వీయ అన్వేషణ, ఆధ్యాత్మిక జ్ఞానోదయం కోసమే షా తన జీవితాన్ని అంకితం చేశాడు. కళాత్మక రూపాలు అణచి వేయబడుతున్న కాలంలో ఆయన మౌనంగా కూర్చోలేదు. నియమాలను ధిక్కరించి పంజాబ్ వీధుల్లో తిరుగుతూ పాటలు పాడేవాడు. నృత్యాలు చేసేవాడు. ధిక్కార స్వరాన్ని వినిపించేవాడు’ అంటుంది మంజరి.

మంజరి చతుర్వేదికి ప్రపంచవ్యాప్తంగా శిష్యులు ఉన్నారు. శిక్షణలో భాగంగా ‘నాద్ ధ్యాన్’ చేయిస్తుంది.

‘ప్రదర్శన ఇవ్వడానికి పండిట్ జస్రాజ్ నన్ను ఆహ్వానించడం నా అదృష్టంగా భావిస్తున్నాను. ఇలాంటి సంఘటనలు నేను సరియైన దారిలోనే ప్రయాణిస్తున్నాను అనే ధైర్యాన్ని ఇస్తాయి’ అంటుంది మంజరి చతుర్వేది.

సాగుబడి

ధనిష్ట కార్తె: ఫిబ్రవరి 19 వరకు
శతభిష కార్తె: 20 నుంచి

ఎక్కడి నుంచైనా...
మోటర్ ఆన్, ఆఫ్!

- రైతులు ఊరికి వెళితే పంటలకు నీళ్లు పెట్టాలంటే ఇబ్బంది
- ఓ స్టార్టప్ కంపెనీ రూపొందించిన ఈ పరికరం ద్వారా ఫోన్‌తో బోర్ మోటర్‌ను ఎక్కడి నుంచైనా ఆపరేట్ చేయొచ్చు
- ఇంటర్నెట్ ఆఫ్ థింగ్స్ (ఐ.ఓ.టి.)తో పాటు క్లౌడ్ బేస్‌డ్ టెక్నాలజీతో తయారైన ఎంబెడెడ్ స్టార్టర్ ఇది
- దొంగల భయం లేని ఈ పరికరం ఎంతో ఉపయోగకరంగా ఉందంటున్న రైతులు



● మోటర్‌ను ఫోన్‌తో ఆన్ చేస్తున్న తిరుపతిరెడ్డి



● మొబైల్‌తోనే స్ప్రింక్లర్లను ఆన్ చేస్తున్న సత్తయ్య

వరి, మొక్కజొన్న, మిర్చి.. ఇలా పంట ఏదైనా సమయానికి సాగు నీటిని అందించటం ముఖ్య విషయం. స్వయంగా పొలానికెళ్లి మోటారు స్విచ్ ఆన్, ఆఫ్ చేయటం సాధారణంగా రైతు చేసే పని. అయితే, ఏదైనా పని మీద రైతు ఊరికి వెళ్లాల్సి వస్తే.. పక్క పొలంలో రైతును బతిమాలుకొని పంటలకు నీళ్ల పెట్టేందుకు మోటర్ ఆన్, ఆఫ్ చేయించే వారు. ఇప్పుడు అలా ఎవర్నీ ఇబ్బంది పెట్టక్కర్లేదు, రైతు ఇబ్బంది పడక్కర్లేదు. ఎందుకంటే, రైతు ఎంత దూర ప్రాంతం వెళ్లినా సరే ఫోన్ నెట్‌వర్క్ ఉంటే చాలు.. మొబైల్ ఫోన్ ద్వారా ఎప్పుడు అంటే అప్పుడు బోర్ మోటర్‌ను ఆన్ చేసుకోవచ్చు, పని పూర్తయ్యాక ఆఫ్ చేసుకోవచ్చు. న్యాస్త అనే స్టార్టప్ కంపెనీ వారు అత్యాధునిక సాంకేతికతతో విలక్షణ స్టార్టర్‌ను అందుబాటులోకి తెచ్చారు.

సిద్ధిపేట జిల్లాలో చిన్నకోడూరు మండలంలో పలువురు రైతులు దీన్ని వినియోగిస్తున్నారు. ఈ పరికరాన్ని మోటారు వద్ద అమర్చుకోవడం వలన ఎక్కడి నుంచైనా, ఎప్పుడైనా మోటర్‌ను ఆన్ చేసుకునే వెసులుబాటు ఏర్పడటంతో తమకు చాలా ఇబ్బందులు తప్పాయంటున్నారు రైతులు. నలుగురు యువ విద్యావంతులు స్థాపించిన ‘న్యాస్త’ స్టార్టప్ కంపెనీ రాజేంద్రనగర్‌లోని జాతీయ వ్యవసాయ పరిశోధనా యాజమాన్య సంస్థ (నార్మ్) ఎ-ఐడియాలో ఇంక్యుబేషన్ సేవలు పొంది రూపొందించిన ఈ పరికరంలో మొబైల్‌లో మాదిరిగానే ఒక సిమ్ కార్డు ఉంటుంది. దాని ద్వారా మెసేజ్ రూపంలో పొలంలో నీటి మోటర్‌కు సంబంధించిన సమాచారం.. అంటే మోటర్‌కు నీరు సరిగ్గా అందుతోందా? విద్యుత్తు ఓల్టేజి ఎంత ఉంది? మోటర్ నీటిని సరిగ్గా ఎత్తిపోస్తోందా లేదా? వంటి సమాచారం ఎప్పటికప్పుడు రైతు మొబైల్‌కు మెసేజ్‌లు వస్తాయి. సంవత్సరానికి ఒక్కసారి ఈ సిమ్‌కు రీచార్జి చేయిస్తే సరిపోతుంది. ఫోన్ సిగ్నల్స్ ఉండే ఎక్కడి నుంచైనా మోటర్‌ను ఆఫ్, ఆన్ చేసుకునే అవకాశం ఉంటుంది. నీరు లేకపోయినా, విద్యుత్తు హెచ్చుతగ్గులు వచ్చినా మోటర్ స్విచ్ ఆఫ్ అయిపోయి.. రైతుకు మొబైల్‌లో సందేశం వస్తుంది.

ఉపయోగాలెన్నో... ఎప్పుడు కావాలంటే అప్పుడు (అడ్‌హాక్ మోడ్) న్యాస్త మొబైల్ యాప్ ద్వారా ఆన్ చేసుకోవచ్చు, ఆఫ్ చేసుకోవచ్చు.

ఏయే వేళల్లో మోటర్ నడవాలి (ఇంట్రవెల్స్ మోడ్)?: భూగర్భంలో నీరు తక్కువగా ఉన్న చోట నిరంతరంగా బోర్లు నడిపితే కాలిపోతాయి. విద్యుత్తు ప్రసారం ఉండే సమయాలకు అనుగుణంగా మోటర్‌ను ఏ సమయానికి ఆన్ చెయ్యాలి? ఏ సమయానికి ఆఫ్ చేయాలి? అని టైమ్ సెట్ చేస్తే చాలు. ఆ ప్రకారంగా అదే ఆన్ అవుతుంది, అదే ఆఫ్ అవుతుంది.

షెడ్యులర్ మోడ్: ప్రతి రోజు ఒకే సమయంలో ఆన్ అయ్యేలా షెడ్యూల్ ఫిక్స్ చేసుకోవచ్చు. ఇలా టైం ఫిక్స్ చేసుకోవడం వలన ప్రతి రోజు పంటలకు సాగు నీళ్లు తగిన మోతాదులో అందించే అవకాశం ఉంటుంది.

దొంగల భయం లేదు... వరి, కూరగాయలు, పామాయిల్, మొక్కజొన్న తదితర పంటలు పండిస్తున్న 117 మంది రైతులు ఈ స్టార్టర్ ద్వారా లబ్ధి పొందుతున్నారని న్యాస్త స్టార్టప్ సహ వ్యవస్థాపకులు భార్గవి (83673 69514) తెలిపారు. ఇంటర్నెట్ ఆఫ్ థింగ్స్ (ఐ.ఓ.టి.)తో పాటు క్లౌడ్ బేస్‌డ్ టెక్నాలజీతో ఈ ఎంబెడెడ్ స్టార్టర్ పనిచేస్తుంది. అందువల్ల పొలంలో నుంచి ఎవరైనా ఇతరులు దీన్ని దొంగతనంగా తీసుకెళ్లినా వారు వినియోగించలేరని, దాన్ని ఆన్ చేయగానే మొబైల్ నెట్‌వర్క్ ద్వారా దాని లొకేషన్ ఇట్టే తెలిసిపోతుందని ఆమె ‘సాక్షి’కి తెలిపారు. ఓవర్ ద ఎయిర్ (ఒ.టి.ఎ.) సర్వర్ ద్వారా ఈ స్టార్టర్లను తాము నిరంతరం పర్యవేక్షిస్తూ ఉంటామని, సాంకేతికంగా అప్‌డేట్ చేయటం చాలా సులభమన్నారు. రైతు ఒక్క సిమ్ ద్వారా అనేక మోటర్లను వాడుకోవటం ఇందులో ప్రత్యేకత అని ఆమె వివరించారు.

– గజవెల్లి షణ్ముఖ రాజు, సాక్షి, సిద్ధిపేట

ఈ పరికరం లేకపోతే వ్యవసాయమే చేయకపోదును!

8 ఎకరాలలో వ్యవసాయం చేస్తున్నా. పొలానికి సుమారుగా 600 మీటర్ల దూరం నుంచి సాగు నీరు సరఫరా చేస్తున్నా. దూరంలో బోర్ ఉండటంతో పైపులు చాలాసార్లు ఊడిపోతుండేవి. అప్పుడు మోటర్‌ను బంద్ చేసేందుకు అంత దూరం నడచుకుంటూ వెళ్లాల్సి వచ్చేది. ఇప్పుడు ఎక్కడ ఉన్నా ఫోన్ ద్వారానే మోటర్‌ను ఆన్, ఆఫ్ చేస్తున్నా. సెల్‌ఫోన్‌తో బోర్ మోటర్ ఆఫ్, ఆన్ చేయడం అందుబాటులోకి రావడంతో చాలా ఇబ్బందులు తప్పాయి. ఈ పరికరం లేకపోతే నేను వ్యసాయం కూడా చేయకపోదును.

– నాగర్తి తిరుపతి రెడ్డి (94415 44819), మాచాపూర్, చిన్నకోడూరు మండలం, సిద్ధిపేట జిల్లా

ఊరికి వెళ్లినా ఇబ్బంది లేదు..

ఊరికి వెళితే పంటలకు నీళ్లు పెట్టాలంటే ఇబ్బందులు ఉండేవి. పక్కన రైతును బతిమిలాడుకునే వాళ్లం. అదే ఇప్పుడు న్యాస్త స్టార్టర్‌తో ఎక్కడికైనా ఫంక్షన్‌కు, ఊరికి సంతోషంగా వెళ్లి వస్తున్నా. అక్కడి నుంచే మోటర్‌ను సెల్‌ఫోన్‌లో నుంచే ఆన్, ఆఫ్ చేస్తున్నా. ఇది ఎంతో ఉపయోకరంగా ఉంది.

– పంపరి సత్తయ్య (9989385961), చిన్నకోడూరు, చిన్నకోడూరు మండలం, సిద్ధిపేట జిల్లా

నిర్వహణ: **పంతంగి రాంబాబు**, సాగుబడి డెస్క్


చౌడు సాగుకు చేదోడు కొత్త బ్యాక్టీరియా!

- కేరళలోని తీరప్రాంత ‘పొక్కలి’ వరి సాగయ్యే సేంద్రియ మాగాణుల్లో గుర్తింపు
- దాని పేరు సూడోమోనాస్ తైవానెన్సిస్ (పికె7)
- ఈ బ్యాక్టీరియాతో ఉప్పు నీటిలోనూ సజావుగా సాధారణ వరి సాగు



సాధారణ వరి వంగడాల పంటకు ఉప్పు నీరు తగిలితే ఆకులు పసుపు రంగులోకి మారిపోయి, ఎదుగుదల లోపించి, దిగుబడి తగ్గిపోతుంది. అయితే, కేరళ తీరప్రాంతంలో లోతట్టు మాగాణుల్లో ఉప్పు నీటిలోనూ పొక్కలి వరి వంగడం చక్కగా పెరిగి మంచి దిగుబడినిస్తుంది. ఇందుకు దోహదపడుతున్న మట్టి మర్మమేమిటి? అని అల్లాపురులోని సనాతన ధర్మ కాలేజీకి చెందిన పరిశోధకులు అధ్యయనం చేసి ఓ సరికొత్త బ్యాక్టీరియాను కనుగొన్నారు. పొక్కలి రకం వరి సాగయ్యే సేంద్రియ పొలాల్లోని మట్టిలో ఉండే సూడోమోనాస్ తైవానెన్సిస్ (పికె7) వల్లనే ఉప్పు నీటిని ఆ పంట తట్టుకోగలుగుతోందని వారు తేల్చారు.

కుట్టనాడ్ ప్రాంతంలో విస్తారంగా సాగయ్యే యుఎంఎ అనే రకం వరికి ఉప్పునీటి బెడద ఎక్కువైన నేపథ్యంలో ఈ అధ్యయనం జరిగింది. పికె7తో పాటు పంట పెరుగుదలకు దోహదం చేసే రైజోబ్యాక్టీరియా (ఎస్.టి.-పిజిపిఆర్‌లు) కూడా వాడి యుఎంఎ రకం వరిని ప్రయోగాత్మకంగా సాగు చేసి చూశారు. ఈ బ్యాక్టీరియాలు వాడి సాగు చేస్తే హెక్టారుకు 7,595 కిలోల ధాన్యం దిగుబడి వస్తే.. వాడకుండా సాగు చేస్తే హెక్టారుకు 7,344 కిలోల దిగుబడి మాత్రమే వచ్చింది. అంటే.. పికె7 బ్యాక్టీరియా ఉప్పు వల్ల కలిగే ప్రతికూలతను తట్టుకొని వరి పంట నిలబడే వ్యవస్థను సృష్టిస్తోందని అర్థమవుతోందని పరిశోధకులు నిర్ధారణకు వచ్చారు. 2022 డిసెంబర్ – ఏప్రిల్ 2023 మధ్య కాలంలో జరిగిన ఈ అధ్యయన వివరాలతో కూడిన వ్యాసం జర్నల్ ఆఫ్ అగ్రానమీ అండ్ క్రాప్ సైన్స్‌లో ప్రచురితమైంది. మన చౌడు భూముల్లోనూ వరి, తదితర పంటల సాగుకు ఈ బ్యాక్టీరియా ఉపయోగపడుతుందేమో మన శాస్త్రవేత్తలు పరిశోధించాలి.



● ‘పొక్కలి’ పొలంలో మట్టి సేకరణ

67.3 లక్షల హెక్టార్లలో చౌడు సమస్య

మన దేశంలో చౌడు బారుతున్న నేలల (సాల్ట్-ఎఫెక్టెడ్ సాయిల్స్) విస్తీర్ణం ఇటీవల కాలంలో వేగంగా పెరుగుతోంది. భారతీయ వ్యవసాయ పరిశోధనా మండలి (ఐసిఎఆర్)కు చెందిన కేంద్రీయ చౌడు నేలల పరిశోధనా సంస్థ (సిఎస్ఎస్ఆర్ఐ) ఇటీవల నిర్వహించిన అధ్యయనం ప్రకారం మన దేశంలో 67 లక్షల 30 వేల హెక్టార్ల సాగు భూమి చౌడుబారింది. 2050 నాటికి ఇది రెట్టింపవుతుందని ఆ సంస్థ హెచ్చరిస్తోంది. భూములు చౌడుబారటం వల్ల మన దేశంలో ఏటా 1.68 కోట్ల టన్నుల పంట దిగుబడిని నష్టపోతున్నాం. ఈ పంట విలువ రూ. 23 వేల కోట్లు (2015 నాటి ధరల ప్రకారం). చౌడు భూముల్లో పంటలు బతకవు. బతికినా పెద్దగా పెరిగి దిగుబడినివ్వవు. వ్యవసాయోత్పత్తిని దెబ్బతీయటమే కాదు సాంఘిక-ఆర్థిక స్థితిగతులను సైతం చౌడు సమస్య అతలాకుతలం చేస్తుంది.

మురుగునీటి పారుదల సదుపాయం సమర్థవంతంగా లేకపోవటం, భూముల్లో అతిగా నీరు నిల్వ ఉండిపోవటం ఇందుకు ప్రధాన కారణాలు. రసాయనిక ఎరువులు విచ్చలవిడిగా వాడటం వంటి అస్థిర వ్యవసాయ పద్ధతులు, పంటలకు అందించే భూగర్భ జలాల నాణ్యత నాసికరంగా ఉండటం కూడా తోడవుతున్నాయి. చౌడు సమస్య మన దేశానికే పరిమితం కాదు. ప్రపంచవ్యాప్తంగా 260 కోట్ల చిన్న, సన్నకారు రైతుల జీవనోపాధి దెబ్బతింటోంది. ఏటా వీరికి కలుగుతున్న నష్టం 630 కోట్ల డాలర్లని అంచనా. వంద దేశాల్లో 83.5 కోట్ల హెక్టార్ల భూమి చౌడుబారిన పడింది. ఇందులో మనుషుల పనుల వల్ల చౌడువారిన భూములు 7.6 కోట్ల హెక్టార్లు ఈ నేపథ్యంలో కేరళలో కనుగొన్న కొత్త సూక్ష్మజీవి చౌడు భూముల సాగులో కొత్త శకానికి నాంది పలుకుతుందని ఆశిద్దాం.

13న బయోచార్ సొసైటీ ఆవిర్భావం

కట్టె పుల్లల నుంచి పర్యావరణ హితమైన బయోచార్ (బొగ్గు పొడి) ఉత్పత్తిని, వాడకాన్ని పెంపొందించే సదుద్దేశంతో భారతీయ బయోచార్ సొసైటీ ఆవిర్భవిస్తోంది. బొగ్గు పొడి సుస్థిర వ్యవసాయానికి దోహదపడుతుంది. దీంతో పాటు నీటి శుద్ధి, పారిశుద్ధ్యం తదితర అనేక రంగాల్లో వినియోగిస్తున్నారు. ప్రపంచవ్యాప్తంగా బయోచార్‌కు కార్బన్ క్రెడిట్స్ చేకూర్చే పరిస్థితులు ఉండటంతో జీవనోపాధులను పెంపొందించడానికి కూడా ఇది దోహదపడనుంది. ఈ నెల 13వ తేదీన సాయంత్రం 5-7 గంటల మధ్య హైదరాబాద్ యూసఫ్‌గూడలోని ఎన్.ఐ.-ఎం.ఎస్.ఎం.ఇ. కార్యాలయ ఆవరణలో బయోచార్ సొసైటీ ఆవిర్భావ సభ జరగనుంది. ఆర్.కె. మెహతా చైర్మన్‌గా, డా. నక్కా సాయిభాస్కర్‌రెడ్డి ప్రెసిడెంట్‌గా, ఎస్.కె. గుప్తా కార్యదర్శిగా భారతీయ బయోచార్ సొసైటీ ఆవిర్భవిస్తోంది. వివరాలకు.. 6305 171 362.

1 నుంచి పల్లెసృజన శోధా యాత్ర

గ్రామీణుల్లో నిగూఢంగా దాగి ఉన్న తరతరాల జ్ఞానాన్ని శోధించడానికి, ప్రకృతితో మమేకమైన వారి జీవన విధానం గురించి తెలుసుకోవడానికి కామారెడ్డి జిల్లాలోని మాచారెడ్డి గ్రామం నుంచి గన్నారం గ్రామం వరకు చిన్న శోధాయాత్ర నిర్వహించనున్నట్లు పల్లెసృజన సంస్థ అధ్యక్షులు బ్రిగేడియర్ పోగుల గణేశం తెలిపారు. మార్చి 1 నుంచి 3 వరకు జరిగే ఈ యాత్రలో రూ.500 రుసుము చెల్లించి ఆసక్తిగల వారెవరైనా ముందుగా తమ పేర్లను రిజిస్టర్ చేసుకోవచ్చు. ఇతర వివరాలకు.. 98660 01678, 99666 46276.



స్విమ్మింగ్ 100 మీటర్ల ఫ్రీస్టయిల్‌లో కొత్త ప్రపంచ రికార్డు

ప్రపంచ అక్వాటిక్స్ చాంపియన్‌షిప్‌లో పురుషుల 100 మీటర్ల ఫ్రీస్టయిల్ విభాగంలో కొత్త ప్రపంచ రికార్డు నమోదైంది. దోహాలో జరుగుతున్న ఈ టోర్నీలో పురుషుల 4x100 మీటర్ల రిలే ఫైనల్లో చైనా స్విమ్మర్ పాన్ జాన్లె తన అంచెను 46.80 సెకన్లలో పూర్తి చేశాడు. ఈ క్రమంలో డేవిడ్ పొపొవిచి (రొమేనియా : 46.86 సెకన్లు) పేరిట ఉన్న ప్రపంచ రికార్డును పాన్ జాన్లె బద్దలు కొట్టాడు. చైనా బృందం రిలే రేసును 3ని:11.08 సెకన్లలో ముగించి స్వర్ణ పతకాన్ని సొంతం చేసుకుంది. ఇటలీ జట్టుకు రజతం, అమెరికా జట్టుకు కాంస్య పతకం లభించాయి.

రన్నరప్ సిక్కి రెడ్డి జోడీ

అజర్‌బైజాన్ ఓపెన్ ఇంటర్నేషనల్ చాలెంజ్ బ్యాడ్మింటన్ టోర్నీ మిక్స్‌డ్ డబుల్స్ విభాగంలో తెలంగాణకు చెందిన సిక్కి రెడ్డి–సుమిత్ రెడ్డి జోడీ రన్నరప్‌గా నిలిచింది. బాకులో జరిగిన ఫైనల్లో సిక్కి–సుమిత్ ద్వయం 21–13, 20–22, 10–21తో భారత్‌కే చెందిన సతీశ్–ఆద్యా వరియత్ జోడీ చేతిలో ఓడిపోయింది. 53 నిమిషాలపాటు జరిగిన ఈ మ్యాచ్‌లో రెండో గేమ్‌లో సిక్కి జోడీ ఒక మ్యాచ్ పాయింట్‌ను చేజార్చుకోవడం గమనార్హం.



ఉమామహేశ్‌కు స్వర్ణం



గ్రనాడా (స్పెయిన్): ప్రపంచకప్ జూనియర్ షూటింగ్ టోర్నమెంట్‌లో భారత్‌కు ప్రాతినిధ్యం వహిస్తున్న ఆంధ్రప్రదేశ్ షూటర్ మద్దినేని ఉమా మహేశ్ స్వర్ణ పతకంతో మెరిశాడు. సోమవారం జరిగిన జూనియర్ పురుషుల 10 మీటర్ల ఎయిర్ రైఫిల్ ఈవెంట్‌లో భారత షూటర్లు స్వర్ణ, రజత, కాంస్య పతకాలను నెగ్గి క్లీన్‌స్వీప్ చేశారు. ఎనిమిది మంది షూటర్ల మధ్య ఎలిమినేషన్ పద్ధతిలో జరిగిన ఫైనల్లో 19 ఏళ్ల ఉమామహేశ్ 252.1 పాయింట్లు స్కోరు చేసి విజేతగా నిలిచాడు. పార్థ్ రాకేశ్ మానే 250.6 పాయింట్లతో రజతం, అజయ్ మలిక్ 229 పాయింట్లతో కాంస్యం గెలిచారు. జూనియర్ మహిళల 10 మీటర్ల ఎయిర్ రైఫిల్ ఈవెంట్‌లో భారత క్రీడాకారిణులు ఇషా తక్సాలే (251.8 పాయింట్లు) స్వర్ణం, శాంభవి క్షీరసాగర్ (227.6 పాయింట్లు) కాంస్యం నెగ్గారు.

రామ్‌కుమార్ శుభారంభం



బెంగళూరు: భారత ప్లేయర్ రామ్‌కుమార్ రామనాథన్ బెంగళూరు ఓపెన్ ఏటీపీ చాలెంజర్-100 టెన్నిస్ టోర్నీలో శుభారంభం చేశాడు. సోమవారం జరిగిన పురుషుల సింగిల్స్ తొలి రౌండ్‌లో ప్రపంచ 462వ ర్యాంకర్ రామ్‌కుమార్ 6–7 (4/7), 7–5, 6–4తో మాక్సిమి జాన్వీర్ (ఫ్రాన్స్)పై గెలుపొందాడు. 2 గంటల 26 నిమిషాలపాటు జరిగిన ఈ మ్యాచ్‌లో రామ్‌కుమార్ ఏడు ఏస్‌లు సంధించి, ఐదు డబుల్ ఫాల్ట్‌లు చేశాడు. తన సర్వీస్‌ను ఒకసారి కోల్పోయి, ప్రత్యర్థి సర్వీస్‌ను మూడుసార్లు బ్రేక్ చేశాడు.

రాహుల్ అవుట్

- గాయం నుంచి ఇంకా కోలుకోని భారత బ్యాటర్
- దేవదత్ పడిక్కల్‌కు అవకాశం



రాజ్‌కోట్: భారత సీనియర్ బ్యాటర్ కేఎల్ రాహుల్ మూడో టెస్టుకూ దూరమయ్యాడు. గాయంతో అతన్ని రెండో టెస్టు నుంచి తప్పించి... ఇటీవలే మూడో టెస్టుకు ఎంపిక చేశారు. ఫిట్‌నెస్ సంతరించుకుంటేనే తుది జట్టుకు ఆడతాడని సెలక్షన్ సమయంలోనే స్పష్టం చేశారు. తాజాగా అతను పూర్తిగా కోలుకునేందుకు మరికొంత సమయం పట్టనుండటంతో మూడో టెస్టు నుంచి తప్పించారు. అతని స్థానంలో కర్ణాటక ఎడంచేతి వాటం బ్యాటర్ దేవదత్ పడిక్కల్‌ను ఎంపిక చేశారు. 'రాహుల్ వందశాతం ఫిట్‌నెస్‌తో ఉంటేనే తుది జట్టుకు పరిగణిస్తామని ఇదివరకే చెప్పాం. అతను 90 శాతం కోలుకున్నట్లు తెలియడంతో రాజ్‌కోట్ టెస్టుకూ పక్కన బెట్టాం. అతని పరిస్థితిని బోర్డు మెడికల్ టీమ్ ఎప్పటికప్పుడు సమీక్షిస్తుంది' అని బీసీసీఐ అధికారి ఒకరు చెప్పారు. బెంగళూరులోని జాతీయ క్రికెట్ అకాడమీ (ఎన్‌సీఏ)లో పునరావాస శిబిరంలో ఉన్న రాహుల్ నాలుగో టెస్టుకల్లా కోలుకుంటాడని ఆశాభావంతో ఉన్నట్లు ఆయన చెప్పారు. భారత్, ఇంగ్లండ్ జట్ల మధ్య మూడో టెస్టు 15 నుంచి రాజ్‌కోట్‌లో జరుగుతుంది.

రాజ్‌కోట్‌కు ఇంగ్లండ్

స్వల్ప విరామం కోసం అబుదాబి వెళ్లిన ఇంగ్లండ్ క్రికెట్ జట్టు సోమవారం తిరిగి భారత్ చేరుకుంది. వారంపాటు అక్కడ సేదతీరిన పర్యాటక జట్టు మూడో టెస్టు కోసం రాజ్‌కోట్ వేదికకు వచ్చింది. మంగళవారం సౌరాష్ట్ర క్రికెట్ అసోసియేషన్ (ఎస్‌సీఏ) గ్రౌండ్‌లో ఇంగ్లండ్ ఆటగాళ్లు నెట్ ప్రాక్టీస్ చేస్తారని స్థానిక వర్గాలు తెలిపాయి. స్పిన్నర్ జాక్ లీచ్ మోకాలి గాయంతో మిగతా టెస్టు సిరీస్‌కు దూరమయ్యాడు. అతను అబుదాబి నుంచే స్వదేశానికి పయనమయ్యాడు. స్పిన్ త్రయం హార్ట్‌లీ, రేహాన్ అహ్మద్, బషీర్‌లతో పాటు పార్ట్‌టైమ్ స్పిన్ పాత్ర పోషించే జో రూట్ అందుబాటులో ఉండటంతో లీచ్ స్థానంలో ఇంగ్లండ్ క్రికెట్ బోర్డు (ఈసీబీ) ఇంకెవరినీ ఎంపిక చేయలేదు. నిజానికి అతను తొలిటెస్టు మాత్రమే ఆడాడు. లీచ్ రెండు ఇన్నింగ్స్‌ల్లో కలిపి 2 వికెట్లే తీశాడు. తర్వాతి రెండో టెస్టుకు దూరమయ్యాడు.

భారత జట్టుకు నాలుగో పరాజయం



రూర్కెలా: మహిళల ప్రొ లీగ్ హాకీ టోర్నీలో భారత జట్టుకు నాలుగో పరాజయం ఎదురైంది. చైనా జట్టుతో సోమవారం జరిగిన మ్యాచ్‌లో టీమిండియా 1–2 గోల్స్ తేడాతో ఓడిపోయింది. ఆట 7వ నిమిషంలో సంగీత కుమారి చేసిన గోల్‌తో భారత్ ఖాతా తెరిచి 1–0తో ఆధిక్యంలోకి వెళ్లింది. అయితే 14వ నిమిషంలో గు బింగ్‌ఫెంగ్ గోల్‌తో చైనా స్కోరును 1–1తో సమం చేసింది. అనంతరం 53వ నిమిషంలో గు బింగ్‌ఫెంగ్ చైనా జట్టుకు రెండో గోల్ అందించి విజయాన్ని ఖాయం చేసింది. ఈ మ్యాచ్‌లో భారత జట్టు తమకు లభించిన ఐదు పెనాల్టీ కార్నర్‌లనూ వృథా చేసింది. తొమ్మిది జట్లు పోటీపడుతున్న ప్రొ లీగ్‌లో ఐదు మ్యాచ్‌లు పూర్తి చేసుకున్న భారత్ ఒకే ఒక విజయంతో మూడు పాయింట్లు సంపాదించి ఐదో స్థానంలో ఉంది.

సెమీస్‌లో పింక్ పాంథర్స్

కోల్‌కతా: ప్రొ కబడ్డీ లీగ్ పదో సీజన్‌లో డిఫెండింగ్ చాంపియన్ జైపూర్ పింక్ పాంథర్స్ జట్టు సెమీఫైనల్లోకి ప్రవేశించింది. యూపీ యోధాస్‌తో జరిగిన మ్యాచ్‌లో పింక్ పాంథర్స్ 67–30తో గెలిచింది. జైపూర్ ప్లేయర్ అర్జున్ 20 పాయింట్లతో టాప్ స్కోరర్‌గా నిలిచాడు. ఈ గెలుపుతో పింక్ పాంథర్స్ 82 పాయింట్లతో టాప్ ర్యాంక్‌లోకి రాగా... పుణేరి పల్టన్ 81 పాయింట్లతో రెండో స్థానంలో ఉంది. మిగతా మ్యాచ్‌ల ఫలితాలతో సంబంధం లేకుండా ఈ రెండు జట్లు టాప్–2లో నిలవనున్నాయి. దాంతో ఈ రెండు జట్లకు సెమీఫైనల్ బెర్త్‌లు ఖరారయ్యాయి. మరో మ్యాచ్‌లో బెంగాల్ వారియర్స్ 46–34తో యు ముంబాను ఓడించింది.

ఐదేళ్ల తర్వాత...

- ఏటీపీ సింగిల్స్ ర్యాంకింగ్స్ టాప్-100లో భారత ప్లేయర్
- కెరీర్ బెస్ట్ 98వ ర్యాంక్‌కు సుమిత్ నగాల్



న్యూఢిల్లీ: నిరీక్షణ ముగిసింది. ఐదేళ్ల తర్వాత అసోసియేషన్ ఆఫ్ టెన్నిస్ ప్రొఫెషనల్స్ (ఏటీపీ) పురుషుల సింగిల్స్ ర్యాంకింగ్స్ టాప్-100లో మళ్లీ భారత ప్లేయర్ పేరు కనిపించింది. ఆదివారం ముగిసిన చెన్నై ఓపెన్ ఏటీపీ చాలెంజర్-100 టోర్నీలో విజేతగా నిలిచిన సుమిత్ నగాల్ ఏకంగా 23 స్థానాలు ఎగబాకి తొలిసారి టాప్-100లోకి దూసుకొచ్చాడు. సోమవారం విడుదల చేసిన తాజా ర్యాంకింగ్స్‌లో 26 ఏళ్ల సుమిత్ 630 పాయింట్లతో కెరీర్ బెస్ట్ 98వ ర్యాంక్‌లో నిలిచాడు. 2019లో ప్రజ్నేశ్ గుణేశ్వరన్ తర్వాత ఓ భారత టెన్నిస్ ప్లేయర్ ఏటీపీ సింగిల్స్ ర్యాంకింగ్స్‌లో టాప్-100లోకి రావడం విశేషం. 1973లో ఏటీపీ ర్యాంకింగ్స్ ప్రవేశపెట్టాక భారత్ నుంచి టాప్-100లో నిలిచిన పదో ప్లేయర్‌గా సుమిత్ నగాల్ గుర్తింపు పొందాడు. ఏటీపీ డబుల్స్ ర్యాంకింగ్స్‌లో ప్రస్తుతం భారత్‌కే చెందిన రోహన్ బోపన్న వరల్డ్ నంబర్‌వన్ ర్యాంక్‌లో కొనసాగుతుండగా... గతంలో లియాండర్ పేస్, మహేశ్ భూపతి నంబర్‌వన్ ర్యాంక్‌లో నిలిచారు. మహిళల టెన్నిస్ సంఘం (డబ్ల్యూటీఏ) సింగిల్స్ విభాగంలో సానియా మీర్జా కెరీర్ బెస్ట్ 27వ ర్యాంక్‌లో, డబుల్స్ విభాగంలో నంబర్‌వన్ ర్యాంక్‌లో నిలిచింది.

ఏటీపీ ర్యాంకింగ్స్‌లో టాప్-100లో నిలిచిన భారత ప్లేయర్లు

ప్లేయర్	బెస్ట్ ర్యాంక్	ఎప్పుడు
విజయ్ అమృత్‌రాజ్	18	1980
రమేశ్ కృష్ణన్	23	1985
సోమ్‌దేవ్ వర్మన్	62	2011
శశి మీనన్	71	1975
లియాండర్ పేస్	73	1998
ఆనంద్ అమృత్‌రాజ్	74	1974
ప్రజ్నేశ్ గుణేశ్వరన్	75	2019
యూకీ బాంబ్రీ	83	2018
జస్జీత్ సింగ్	89	1974
సుమిత్ నగాల్	98	2024

రంజీ ట్రోఫీ క్వార్టర్ ఫైనల్లో ఆంధ్ర

ఉత్తరప్రదేశ్‌తో మ్యాచ్ 'డ్రా'


శశికాంత్


నితీశ్

సాక్షి, విజయనగరం: రంజీ ట్రోఫీ క్రికెట్ టోర్నీలో మరో మ్యాచ్ మిగిలి ఉండగానే గ్రూప్ 'బి' నుంచి ముంబై, ఆంధ్ర జట్లు క్వార్టర్ ఫైనల్ బెర్త్‌లు ఖరారు చేసుకున్నాయి. ఎనిమిది జట్లున్న గ్రూప్ 'బి'లో ఆరు మ్యాచ్‌లు పూర్తి చేసుకున్నాక ముంబై 30 పాయింట్లతో తొలి స్థానంలో, ఆంధ్ర 25 పాయింట్లతో రెండో స్థానంలో ఉన్నాయి. కేరళ 14 పాయింట్లతో మూడో స్థానంలో, ఛత్తీస్‌గఢ్ 13 పాయింట్లతో నాలుగో స్థానంలో ఉన్నాయి. ఈనెల 16 నుంచి జరిగే చివరిదైన ఏడో రౌండ్ మ్యాచ్‌ల్లో కేరళతో ఆంధ్ర; అస్సాంతో ముంబై తలపడతాయి. తమ చివరి మ్యాచ్‌లో ఆంధ్ర జట్టుపై ఇన్నింగ్స్ తేడాతో నెగ్గినా కేరళ జట్టు 21 పాయింట్లతో మూడో స్థానం వద్దే ఆగిపోతుంది కాబట్టి ముంబై, ఆంధ్ర జట్లకు క్వార్టర్ ఫైనల్ బెర్త్‌లు ఖాయమయ్యాయి. ఉత్తరప్రదేశ్‌తో సోమవారం ముగిసిన లీగ్ మ్యాచ్‌ను ఆంధ్ర జట్టు 'డ్రా'గా ముగించింది. ఓవర్‌నైట్ స్కోరు 271/5తో ఆట చివరిరోజు రెండో ఇన్నింగ్స్ కొనసాగించిన ఆంధ్ర 145 ఓవర్లలో 9 వికెట్లకు 429 పరుగులు చేసింది. కెప్టెన్ రికీ భుయ్ (129; 11 ఫోర్లు, 3 సిక్స్‌లు) తన ఓవర్‌నైట్ స్కోరుకు మరో 29 పరుగులు జోడించి అవుటయ్యాడు. షేక్ రషీద్ (85; 10 ఫోర్లు), నితీశ్ కుమార్ రెడ్డి (53 నాటౌట్; 5 ఫోర్లు, 2 సిక్స్‌లు) అర్ధ సెంచరీలు సాధించారు. మ్యాచ్‌లో 72 పరుగులు చేయడంతో పాటు 5 వికెట్లు పడగొట్టిన ఆల్‌రౌండర్ శశికాంత్‌కు 'ప్లేయర్ ఆఫ్ ద మ్యాచ్' అవార్డు లభించింది.

కెన్యా స్టార్ అథ్లెట్ దుర్మరణం

మారథాన్‌లో గతేడాది ప్రపంచ రికార్డు నెలకొల్పిన కెల్విన్ కిప్టమ్



నైరోబి: కెన్యా స్టార్ అథ్లెట్, పురుషుల మారథాన్‌లో ప్రపంచ రికార్డు నెలకొల్పిన కెల్విన్ కిప్టమ్ కారు ప్రమాదంలో దుర్మరణం చెందాడు. కిప్టమ్ స్వయంగా నడుపుతున్న కారు అదుపుతప్పి పల్టీ కొడుతూ బలంగా చెట్టును ఢీకొంది. దుర్ఘటన సమయంలో కోచ్ హకిజిమానా, ఓ మహిళ కారులో ప్రయాణించగా... కిప్టమ్, కోచ్ ఇద్దరు అక్కడికక్కడే మృతి చెందారు. తీవ్ర గాయాల పాలైన మహిళను హాస్పిటల్‌లో చేర్పించినట్లు పోలీసులు తెలిపారు. ఆమె పరిస్థితి కూడా విషమంగానే ఉంది. 24 ఏళ్ల కిప్టమ్ త్వరలో జరిగే పారిస్ ఒలింపిక్స్‌లో స్వర్ణం సాధించేందుకు శ్రమిస్తున్నాడు. గత ఏడాది అక్టోబర్‌లో జరిగిన షికాగో మారథాన్ రేసులో (42.195 కిలోమీటర్లు; 2గం.00:35 సెకన్లు) కెల్విన్ కొత్త ప్రపంచ రికార్డు సృష్టించాడు. అంతకుముందు ఏప్రిల్‌లో జరిగిన లండన్ మారథాన్‌లోనూ కిప్టమ్ స్వర్ణ పతకం సాధించాడు.

బ్రెజిల్‌కు షాక్... 'పారిస్'కు అర్జెంటీనా



కరకస్ (వెనిజులా): బ్రెజిల్ ఫుట్‌బాల్ జట్టుకు అర్జెంటీనా షాక్ ఇచ్చింది. రియో, టోక్యో ఒలింపిక్స్ చాంపియన్ అయిన బ్రెజిల్... ఈసారి పారిస్ ఒలింపిక్స్‌లో 'హ్యాట్రిక్' టైటిల్ సాధించాలనే ఆశల్ని క్వాలిఫయింగ్ దశలోనే అర్జెంటీనా ఆవిరి చేసింది. దక్షిణ అమెరికా ఒలింపిక్ ఫుట్‌బాల్ క్వాలిఫయర్స్ మ్యాచ్‌లో ప్రపంచ చాంపియన్ అర్జెంటీనా 1–0తో బ్రెజిల్‌ను కంగుతినిపించింది. హోరాహోరీగా సాగిన ఈ పోరులో 78వ నిమిషంలో లూసినో గొండో చేసిన గోల్‌తో అర్జెంటీనా విజయం సాధించింది. తద్వారా దక్షిణ అమెరికా క్వాలిఫయర్స్ నుంచి పారిస్ ఒలింపిక్స్‌కు రెండో జట్టుగా అర్జెంటీనా అర్హత సంపాదించింది. ఈ గ్రూప్‌లో ఇదివరకే పరాగ్వే 7 పాయింట్లతో అగ్రస్థానంలో నిలిచి అర్హత పొందింది. బ్రెజిల్ చివరిసారిగా 20 ఏళ్ల క్రితం 2004–ఏథెన్స్ ఒలింపిక్స్‌కు అర్హత సంపాదించలేదు. మరోవైపు అర్జెంటీనా 2004, 2008 బీజింగ్ ఒలింపిక్స్‌లో విజేతగా నిలిచింది.

సినిమా




● సపోరో లొకేషన్‌లో...

మంచు పండగలో...

మంచు పండగలో బిజీగా గడుపుతున్నారు సాయి పల్లవి. మంచు పండగ ఏంటీ అంటే.. జపాన్‌లోని సపోరో ప్రాంతంలో ఈ పండగ జరుగుతుంటుంది. ఇప్పుడు అక్కడే ఉన్నారు సాయి పల్లవి. ఆమెతో పాటు బాలీవుడ్ స్టార్ ఆమిర్ ఖాన్ తనయుడు జునైద్ ఖాన్ కూడా వెళ్లారు. ఈ ఇద్దరూ జంటగా ఓ హిందీ చిత్రం రూపొందుతున్న సంగతి తెలిసిందే. ప్రస్తుతం ఈ చిత్రం షూటింగ్ సపోరోలో జరుగుతోంది. అక్కడ జరుగుతున్న మంచు పండగలో షూట్ చేస్తున్నారు. ఈ సెట్స్‌లోని వర్కింగ్ స్టిల్స్ కొన్ని వైరల్‌గా మారాయి. కాగా, ఇప్పటివరకూ సపోరోలో ఏ సినిమా చిత్రీకరణ జరగలేదు. తొలిసారి ఈ చిత్రానికి అనుమతి తెచ్చుకున్నారు. సునీల్ పాండే దర్శకత్వంలో సొంత ప్రొడక్షన్‌లో ఆమిర్ ఖాన్ ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నారు. ఇదిలా ఉంటే... 'మహరాజ్' అనే చిత్రం ద్వారా జునైద్ ఖాన్ హీరోగా పరిచయం కానున్నారు. ఈ ఏడాదే ఈ చిత్రం రిలీజ్ కానుంది. ప్రస్తుతం సాయి పల్లవి కాంబినేషన్‌లో చేస్తున్నది జునైద్‌కి రెండో సినిమా. ఇక సాయి పల్లవికి హిందీలో ఇది తొలి చిత్రం.

● సాయి పల్లవి

ఆ స్ఫూర్తితోనే ఈ కథ రాశాను

- డైరెక్టర్ వీఐ ఆనంద్

''సూపర్ నేచురల్ ఫ్యాంటసీ జోనర్‌లో 'ఊరు పేరు భైరవకోన' సినిమా రూపొందింది. మనిషి చనిపోయిన తర్వాత 11 రోజులు ఆత్మ తాలూకు ప్రయాణం ఎలా ఉంటుందన్నది గరుడ పురాణంలో చదివాను. ఆ స్ఫూర్తితో ఈ చిత్రకథ రాశాను. యువతరంతో పాటు కుటుంబ ప్రేక్షకులు కూడా చాలా ఎంజాయ్ చేస్తారు'' అని డైరెక్టర్ వీఐ ఆనంద్ అన్నారు. సందీప్ కిషన్ హీరోగా నటించిన చిత్రం 'ఊరు పేరు భైరవకోన'. అనిల్ సుంకర సమర్పణలో రాజేశ్ దండా నిర్మించిన ఈ సినిమా ఈ 16న రిలీజవుతోంది. ఈ సందర్భంగా చిత్ర దర్శకుడు వీఐ ఆనంద్ పంచుకున్న విశేషాలు.



● సందీప్ కిషన్‌కి రెండు ఐడియాలు చెబితే 'ఊరు పేరు భైరవకోన' కథకు ఎగ్జయిట్ అయ్యాడు. నాకు కూడా ఈ కథ చేస్తే చాలా కొత్తగా ఉంటుంది, ఒక ట్రెండ్ సెట్ చేసేలా ఉంటుందని ఫిక్స్ అయ్యాం. రాజేశ్ దండా ఈ కథ వినగానే ఎగ్జయిట్ అయ్యారు. సందీప్, నా మంచి కోరే అనిల్ సుంకరగారు కూడా ఈ ప్రాజెక్ట్‌లోకి రావడంతో ఈ సినిమా ప్రారంభమైంది. బిగ్ స్క్రీన్‌పై విజువల్, సౌండ్ పరంగా ఆడియన్స్‌కి గొప్ప అనుభవాన్ని ఇచ్చే సినిమా ఇది. ● ఈ చిత్రకథలో కర్మ సిద్ధాంతం, గరుడపురాణం, శివదండం.. వంటి నేపథ్యాలు ఉన్నాయి కాబట్టి 'ఊరు పేరు భైరవకోన' యాప్ట్ అనిపించి ఆ టైటిల్ ఫిక్స్ చేశాం. 'టైగర్' టైమ్‌లో ఉన్న ఫైర్, ప్యాషన్ సందీప్‌లో ఇప్పుడూ ఉన్నాయి. ప్రతి సినిమాని తొలి సినిమాలానే చేస్తున్నాడు. నా కెరీర్‌లోనే బిగ్గెస్ట్ ఓపెనింగ్స్‌తో వస్తున్న సినిమా ఇది. ● నేను గతంలో అల్లు అర్జున్‌తో ఓ సినిమాతో పాటు, గీతా ఆర్ట్స్‌లో ఓ మూవీ చేయాల్సింది. కొన్ని కారణాల వల్ల పట్టాలెక్కలేదు. ప్రస్తుతం హీరో నిఖిల్‌తో ఓ సినిమా చర్చల్లో ఉంది. అలాగే ఓ పెద్ద హీరోకి యాక్షన్ కథ రాస్తున్నాను.

ప్రభాస్‌కు జోడీగా?



'యానిమల్' సినిమాలో గీతాంజలి పాత్రలో నటించి, ప్రేక్షకులను మరింత మెప్పించారు రష్మికా మందన్నా. 'అర్జున్ రెడ్డి', 'కబీర్‌సింగ్' వంటి హిట్ ఫిల్మ్స్ తర్వాత సందీప్ రెడ్డి వంగా దర్శకత్వం వహించిన చిత్రం ఇది. కాగా సందీప్‌రెడ్డి నెక్ట్స్ ఫిల్మ్ 'స్పిరిట్'. ఈ చిత్రంలో ప్రభాస్ హీరో. ఆయన ఓ పవర్‌ఫుల్ పోలీసాఫీసర్ పాత్రలో కనిపిస్తారు. ప్రస్తుతం ఈ సినిమా ప్రీ ప్రొడక్షన్ వర్క్స్ జరుగుతున్నాయి. కాగా ఈ సినిమాలో హీరోయిన్‌గా రష్మికా మందన్నా నటించనున్నారని, రష్మికకు సందీప్ రెడ్డి వంగా ఇటీవలే 'స్పిరిట్' కథను కూడా నరేట్ చేశారని ఫిల్మ్‌నగర్ భోగట్టా. మరి.. 'స్పిరిట్' సినిమాలో ప్రభాస్‌కు జోడీగా రష్మికా మందన్నా కనిపిస్తారా? లెట్స్ వెయిట్ అండ్ సీ.

● రష్మిక

త్వరలో సైరన్


● కీర్తి సురేష్, 'జయం' రవి, అనుపమ

సైరన్ మోగించడానికి రెడీ అయ్యారు 'జయం' రవి, కీర్తి సురేష్, అనుపమా పరమేశ్వరన్. ఆంథోని భాగ్యరాజ్ దర్శకత్వంలో 'జయం' రవి, కీర్తి సురేష్, అనుపమా పరమేశ్వరన్ హీరో హీరోయిన్లుగా నటించిన తమిళ చిత్రం 'సైరన్'. ఈ నెల 23న ఈ చిత్రం విడుదల కానుంది. తెలుగులో గంగ ఎంటర్‌టైన్‌మెంట్స్‌పై మహేశ్వర్ రెడ్డి మూలి విడుదల చేస్తున్నారు. ''దర్శకుడిగా నా ఫస్ట్ మూవీనే పెద్ద హీరోతో చేయడం కలలా ఉంది. ఈ చిత్రం అద్భుతంగా వచ్చింది'' అని ఆంథోని భాగ్యరాజ్ అన్నారు. ''ఈ చిత్రంలో రెండు విభిన్నమైన పాత్రలు చేశాను. ఆంథోని భాగ్యరాజ్ బాగా తెరకెక్కించారు. ఎమోషన్స్ ప్రధానంగా సాగే ఈ చిత్రానికి జీవీ ప్రకాశ్ కుమార్ తన సంగీతంతో ప్రాణం పోసాడు. తమిళ, తెలుగు ప్రేక్షకులను మా 'సైరన్' ఆకట్టుకుంటుందనే నమ్మకం ఉంది'' అన్నారు 'జయం' రవి.

తండ్రిని ప్రేమించండి


● ఎస్పీ చరణ్, శ్రీ హర్ష

శ్రీ హర్ష, కషికా కపూర్ జంటగా ప్రముఖ గాయకుడు ఎస్పీ చరణ్ ఓ కీలక పాత్రలో పవన్ కేతరాజు దర్శకత్వంలో 'లవ్ యువర్ ఫాదర్' చిత్రం ఆరంభమైంది. కిశోర్ రాఠీ, మహేశ్ రాఠీ, అన్నపురెడ్డి సామ్రాజ్య లక్ష్మి నిర్మిస్తున్నారు. తొలి సన్నివేశానికి మల్లారెడ్డి గ్రూప్ ఆఫ్ ఇన్‌స్టిట్యూషన్స్‌కి చెందిన చామకూర శాలిని కెమెరా స్విచ్చాన్ చేయగా, సీఎంఆర్ గ్రూప్ చైర్మన్ గోపాల్ రెడ్డి క్లాప్ కొట్టారు. మహేశ్ రాఠీ మాట్లాడుతూ– ''తండ్రీ కొడుకుల అనుబంధం, భావోద్వేగాలను చూపించేలా 'లవ్ యువర్ ఫాదర్' ఉంటుంది'' అన్నారు. ''కిశోర్ రాఠీగారి జీవితంలోని ఓ చిన్న ఘటన తీసుకుని ఈ చిత్రకథ రాశాను'' అన్నారు పవన్ కేతరాజు. ''ఇది నా మొదటి సినిమా'' అన్నారు శ్రీహర్ష. కెమెరామేన్ మణీంద్ర కుమార్, నటి రియా మాట్లాడారు. ఈ చిత్రానికి సంగీతం: మణిశర్మ.

రజాకార్ తీసినందుకు ధన్యవాదాలు

- కె. రాఘవేంద్ర రావు



● యాటా సత్యనారాయణ, రాఘవేంద్ర రావు, రాధా మనోహర్ దాస్, గూడూరు నారాయణ రెడ్డి, అనసూయ

''రజాకార్' ట్రైలర్ చూశాక రోమాలు నిక్కబొడుచుకున్నాయి. ఎంతో మంది త్యాగాల వల్లే ఈ రోజు మనం ప్రశాంతంగా ఉన్నాం. చరిత్ర గురించి నేటి తరానికి చెప్పాలని 'రజాకార్' చిత్రాన్ని తీసిన గూడూరు నారాయణ రెడ్డి, నా శిష్యుడు యాటా సత్యనారాయణకి థ్యాంక్స్. ఇలాంటి సినిమాని ప్రపంచవ్యాప్తంగా విడుదల చేయాలి'' అని దర్శకుడు కె. రాఘవేంద్రరావు అన్నారు. బాబీ సింహా, వేదిక, అనుష్యా త్రిపాఠి, ప్రేమ, ఇంద్రజ, మకరంద్ దేశ్ పాండే, అనసూయ ప్రధాన పాత్రల్లో యాటా సత్యనారాయణ దర్శకత్వం వహించిన చిత్రం 'రజాకార్'. గూడూరు నారాయణ రెడ్డి నిర్మించిన ఈ సినిమా మార్చి 1న తెలుగు, తమిళ, కన్నడ, మలయాళం, మరాఠీ, హిందీ భాషల్లో విడుదలవుతోంది. ఈ చిత్రం తెలుగు ట్రైలర్ విడుదల వేడుకకి కె. రాఘవేంద్రరావు ముఖ్య అతిథిగా హాజరయ్యారు. యాటా సత్యనారాయణ మాట్లాడుతూ– ''రజాకార్లు చేసిన అన్యాయాలను నేటి తరానికి చెప్పేందుకే ఈ సినిమా తీశాం'' అన్నారు. గూడూరు నారాయణ రెడ్డి మాట్లాడుతూ– ''మన హైదరాబాద్ చరిత్ర గురించి, సెప్టెంబర్ 17 ప్రాముఖ్యత గురించి చాలా మందికి తెలియదు. అందుకే నా ఆస్తులు అమ్మి, ఈ చరిత్రను సినిమాగా తీశా'' అన్నారు. ''ఈ సినిమాలో రెండు అద్భుతమైన పాటలు రాశాను'' అన్నారు సుద్దాల అశోక్ తేజ. ఈ వేడుకలో జేకే భారవి, రాధా మనోహర్ దాస్, అనసూయ తదితరులు మాట్లాడారు.

సందేశం ఉండేలా చూసుకుంటాను


● హరనాథ్ పొలిచెర్ల

''నా ప్రతి సినిమాలో ఓ సందేశం ఉండేలా చూసుకుంటాను. అయితే గొప్ప గొప్ప సందేశాలు ఇచ్చే స్థాయి కాదు నాది. కానీ, సమాజం పట్ల కళాకారుడిగా నాకు బాధ్యత ఉంటుంది. దాన్ని ప్రతి క్షణం గుర్తు పెట్టుకుంటాను. 'డ్రిల్' కోసం చాలా కష్టపడ్డాం.. ఫైనల్ ఔట్‌పుట్ చూసుకున్నాక ఆ కష్టాలన్నీ మర్చిపోయా'' అని హరనాథ్ పొలిచెర్ల అన్నారు. ఆయన లీడ్ రోల్‌లో నటించి, స్వీయ దర్శకత్వంలో నిర్మించిన చిత్రం 'డ్రిల్'. ఈ నెల 16న ఈ సినిమా రిలీజవుతున్న సందర్భంగా హరనాథ్ పొలిచెర్ల మాట్లాడుతూ– ''అమెరికాలో డాక్టర్‌గా బిజీగా ఉన్నా నా లక్ష్యం కోసం మళ్లీ నటన వైపు వచ్చాను. నేను చేసిన 'హోప్' సినిమాకు జాతీయ అవార్డు వచ్చింది. 'డ్రిల్' క్రైమ్ బేస్డ్ మూవీ. ఇందులో పోలీస్ ఆఫీసర్ పాత్ర చేశాను. ఈ సినిమాలో హంతకుడు డ్రిల్లింగ్ మిషన్ వాడి హత్యలు చేస్తుంటాడు.. అందుకే 'డ్రిల్' టైటిల్ పెట్టాం'' అన్నారు.

పైలెట్ తాన్యా శర్మ


● రుహానీ శర్మ

వరుణ్ తేజ్ హీరోగా నటించిన చిత్రం 'ఆపరేషన్ వాలెంటైన్'. శక్తీ ప్రతాప్ సింగ్ హడా దర్శకత్వంలో సోనీ పిక్చర్స్ ఇంటర్నేషనల్ ప్రొడక్షన్స్, సందీప్ ముద్దా రినైసన్స్ పిక్చర్స్‌పై రూపొందిన ఈ సినిమా మార్చి 1న తెలుగు, హిందీ భాషల్లో రిలీజ్ కానుంది. ఈ మూవీలో వరుణ్ తేజ్ ఐఏఎఫ్ ఆఫీసర్‌గా, మానుషీ చిల్లర్ రాడార్ ఆఫీసర్‌గా కనిపించనున్నారు. రుహానీ శర్మ ఎయిర్ ఫోర్స్ పైలెట్ తాన్యా శర్మ పాత్ర చేశారు. ఆమె ఫస్ట్ లుక్‌ను రిలీజ్ చేశారు.

స్టాక్ మార్కెట్లు

దేశీ సూచీలు

సెన్సెక్స్ ▽	నిఫ్టీ ▽
523	166
71,072	21,616

మరిన్ని బిజినెస్ వార్తల కోసం 'సాక్షి ఫ్లస్' చూడండి

విదేశీ సూచీలు (సోమ రెండు రాత్రి 11.30 గంటలకు)

నాస్‌డాక్	16,044	△	53
డోజోన్స్	38,845	△	174
ఎఫ్‌టీఎస్‌ఈ 100	7,574	△	1
డాక్స్	17,037	△	111
షాంఘై	2,866	△	36
నికాయ్	36,897	△	34

అమెరికా • బ్రిటన్ • జర్మనీ • చైనా • జపాన్

బులియన్ రూ.లలో

ముంబై	
బంగారం (99.9 స్వచ్ఛత)	62,301
బంగారం (99.5 స్వచ్ఛత)	62,052
వెండి (కేజీ)	71,140

ఫారెక్స్ రేట్లు రూ.లలో

			కొనుగోలు	అమ్మకం
$	యూఎస్ డాలర్	ఒకటి	82.63	83.65
£	బ్రిటన్ పౌండ్	ఒకటి	103.73	106.30
€	యూరో	ఒకటి	88.57	90.92
¥	జపాన్ ఎన్ (100)	[illegible]	55.39	56.64
AUS	ఆస్ట్రేలియా డాలర్	ఒకటి	53.24	55.16
S$	సింగపూర్ డాలర్	[illegible]	59.28	64.01
SAR	సౌదీ రియాల్	[illegible]	21.18	22.80
UAE D	యూఏఈ దిర్హామ్	[illegible]	21.70	23.50
¥	చైనా యువాన్	[illegible]	10.42	12.49

కోల్ ఇండియా లాభం అప్

క్యూ3లో రూ. 9,094 కోట్లు



న్యూఢిల్లీ: ప్రభుత్వ రంగ ఇంధన దిగ్గజం కోల్ ఇండియా ప్రస్తుత ఆర్థిక సంవత్సరం (2023–24) మూడో త్రైమాసికంలో ప్రోత్సాహకర ఫలితాలు సాధించింది. అక్టోబర్–డిసెంబర్ (క్యూ3)లో కన్సాలిడేటెడ్ నికర లాభం 18 శాతం ఎగసి రూ. 9,094 కోట్లను అధిగమించింది. ఇది కంపెనీ చరిత్రలోనే మూడో త్రైమాసికానికి అత్యధికంకాగా.. గతేడాది (2022–23) ఇదే కాలంలో రూ. 7,756 కోట్లు ఆర్జించింది. వాటాదారులకు కంపెనీ బోర్డు షేరుకి రూ. 5.25 చొప్పున రెండో మధ్యంతర డివిడెండ్ ప్రకటించింది. దీంతో ఈ ఏడాదికి మొత్తం మధ్యంతర డివిడెండ్ రూ. 20.50కు చేరింది. ఈ క్యూ3లో ఆదాయం రూ. 35,169 కోట్ల నుంచి 36,154 కోట్లకు బలపడింది. బొగ్గు ఉత్పత్తి 11 శాతం పుంజుకుని 199 మిలియన్ టన్నులకు చేరింది. సరఫరాలు 9% వృద్ధి తో 191.3 ఎంటీని తాకాయి.

కోల్ ఇండియా షేరు బీఎస్ఈలో 5% పతనమై రూ. 433 వద్ద ముగిసింది.


తగ్గిన పరిశ్రమల జోరు..

- డిసెంబర్‌లో ఉత్పత్తి వృద్ధి 3.8 శాతానికి పరిమితం
- మైనింగ్, విద్యుత్, క్యాపిటల్ గూడ్స్ పేలవం
- ఆహార ధరల ఊరట

న్యూఢిల్లీ: భారత్ మొత్తం స్థూల దేశీయోత్పత్తిలో (జీడీపీ) 25 శాతంపైగా వెయిటేజ్ ఉన్న పారిశ్రామిక ఉత్పత్తి వృద్ధి రేటు 2023 డిసెంబర్‌లో మందగించింది. పారిశ్రామిక ఉత్పత్తి సూచీ (ఐఐపీ) 3.8 శాతంగా నమోదయ్యింది. 2022 ఇదే నెలలో ఈ రంగం వృద్ధి స్పీడ్ 5.1 శాతం. సమీక్షా కాలంలో మైనింగ్, విద్యుత్ ఉత్పత్తి విభాగాలు పేలవ పనితీరును ప్రదర్శించాయి. అయితే 2023 నవంబర్‌తో (2.4 శాతం) డిసెంబర్‌లో సూచీ పెరగడం (3.8 శాతానికి) కొంత ఊరటనిచ్చే అంశం. ఇక జనవరి వినియోగ ధరల సూచీ (సీపీఐ) ఆధారిత రిటైల్ ద్రవ్యోల్బణం 5.1%గా నమోదైంది. ఇది మూడు నెలల కనిష్ట స్థాయి.

కీలక రంగాలు ఇలా...

- జాతీయ గణాంకాల కార్యాలయం గణాంకాల



ప్రకారం మొత్తం పారిశ్రామిక ఉత్పత్తిలో 70 శాతం వెయిటేజ్ ఉన్న తయారీ రంగం వృద్ధి రేటు 3.6 శాతం (2022 డిసెంబర్) నుంచి 3.9 శాతానికి (2023 డిసెంబర్) పెరిగింది.
- విద్యుత్ ఉత్పత్తి వృద్ధి 10.4 శాతం నుంచి 1.2 శాతానికి పడిపోయింది.
- మైనింగ్ క్షీణతలోనే ఉంది. అయితే క్షీణ రేటు 10.1 శాతం నుంచి 5.1 శాతానికి తగ్గింది.

తొమ్మిది నెలల కాలంలో అప్

ఇక ప్రస్తుత ఆర్థిక సంవత్సరం తొమ్మిది నెలల (ఏప్రిల్–డిసెంబర్) కాలాన్ని చూస్తే.. మాత్రం ఐఐపీ వృద్ధి రేటు 5.5% నుంచి 6.1%కి పెరిగింది.

ఆహార ధరలు తగ్గుముఖం..

ఆర్‌బీఐ ద్రవ్య పరపతి విధాన కమిటీ కీలక నిర్ణయాలకు ప్రాతిపదిక అయిన ఆహార ద్రవ్యోల్బణం జనవరిలో 3 నెలల కనిష్ట స్థాయిలో 5.1 శాతానికి తగ్గింది. కూరగాయలు, పండ్లు, ఇతర ఆహార ఉత్పత్తుల ధరలు తగ్గడం దీనికి కారణమని అధికారిక గణాంకాలు పేర్కొన్నాయి. ఆహార ఉత్పత్తుల బాస్కెట్‌ను చూస్తే, డిసెంబర్‌లో ధరల భారం 9.53 శాతం పెరగ్గా, ఈ భారం జనవరిలో 8.3 శాతానికి తగ్గింది. ఆహారం, పానీయాల విభాగంలో 7.58%, హౌసింగ్ రంగంలో 3.20% ద్రవ్యోల్బణం నమోదైంది.



వైజాగ్ కొత్త ప్లాంటులో ఉత్పత్తి ఈ ఏడాదే!

అరబిందో ఫార్మా వెల్లడి



హైదరాబాద్, బిజినెస్ బ్యూరో: అరబిందో ఫార్మా ఆంధ్రప్రదేశ్‌లోని వైజాగ్ వద్ద ఏర్పాటు చేస్తున్న ఇంజెక్టేబుల్స్ ప్లాంటులో వాణిజ్య కార్యకలాపాలు 2024–25 ఆర్థిక సంవత్సరం తొలి/రెండవ త్రైమాసికంలో ప్రారంభం కానున్నాయి. లేదా 2025–26 ప్రారంభంలో మొదలయ్యే అవకాశం ఉందని ఇన్వెస్టర్లతో కాన్ఫరెన్స్ కాల్ సందర్భంగా కంపెనీ సోమవారం వెల్లడించింది. చైనా ప్లాంటును పూర్తి స్థాయిలో స్థాపించామని, ఈయూ గుడ్ మాన్యుఫ్యాక్చరింగ్ ప్రాక్టీస్ ఆమోదం పొందినట్టు తెలిపింది. ఈ కేంద్రం వచ్చే ఆర్థిక సంవత్సరం తొలి లేదా రెండవ త్రైమాసికం నుంచి ఆదాయాలను అందిస్తుందని వివరించింది. నాల్గవ త్రైమాసికంలో మార్జిన్ పరంగా కంపెనీ ఆశాజనకంగా ఉంది. ఓరల్ సాలిడ్స్ వృద్ధి బలంగా ఉంటుందని భావిస్తోంది. 20 శాతం ఎబిటా మార్జిన్ లక్ష్యాన్ని సాధించగలమని కంపెనీ ధీమాగా ఉంది. రెవ్లిమిడ్ ఔషధం ద్వారా రాబోయే త్రైమాసికాల్లో సగటున 150 మిలియన్ డాలర్లకుపైగా ఆదాయం వచ్చే అవకాశం ఉందని అరబిందో పేర్కొంది. 2025–26లో బయోసిమిలర్ల విక్రయాల నుంచి పెద్ద ఎత్తున ఆదాయం ఉంటుందని తెలిపింది.

నికరలాభం 91 శాతం జంప్..

డిసెంబర్ త్రైమాసికంలో అరబిందో ఫార్మా నికర లాభం అంతక్రితం ఏడాది ఇదే కాలంతో పోలిస్తే 91 శాతం ఎగసి రూ.940 కోట్లు సాధించింది. ఎబిటా రూ.1,601 కోట్లు, ఎబిటా మార్జిన్ 21.8 శాతంగా ఉంది. టర్నోవర్ 14.7 శాతం అధికమై రూ.7,352 కోట్లు నమోదు చేసింది. 2023–24 ఆర్థిక సంవత్సరానికిగాను రూ.1 ముఖ విలువ కలిగిన ఒక్కో షేరుపై రూ.1.50 పైసలు మధ్యంతర డివిడెండ్ ప్రకటించింది.

ఫలితాల నేపథ్యంలో అరబిందో ఫార్మా షేరు ధర బీఎస్ఈలో సోమవారం 1.59 శాతం ఎగసి రూ.1,018 వద్ద స్థిరపడింది.

హోండా ఎలివేట్ 'లవ్ డ్రైవ్' ఈవెంట్



హైదరాబాద్: హోండా కార్స్ ఇండియా తమ డీలర్లతో కలిసి వాలంటైన్స్ వీక్‌ను పురస్కరించుకొని డ్రీమ్ వ్యాలీ రిసార్ట్స్‌లో 'లవ్ డ్రైవ్' పేరుతో కార్యక్రమాన్ని నిర్వహించింది. దాదాపు 300 మందికి పైగా హోండా కస్టమర్లు ఈ వేడుకలో పాల్గొని విజయవంతం చేశారు. ఈ సందర్భంగా వినియోగదారులు 'హోండా కార్స్'తో తమ అనుబంధాన్ని గుర్తు చేసుకున్నారు. గతేడాది సెప్టెంబర్ విడుదలైన హోండా ఎలివేటర్ ఎస్‌యూవీ మోడళ్లు హైదరాబాద్‌లోనే 1000కి పైగా అమ్ముడయ్యాయి.

'పేటీఎం' మీద చర్యలపై తగ్గేది లేదు..

- బాగా ఆలోచించే నిర్ణయాలు తీసుకుంటాం
- ఆర్‌బీఐ గవర్నర్ దాస్ స్పష్టీకరణ

న్యూఢిల్లీ: పేటీఎం పేమెంట్స్ బ్యాంక్ (పీపీబీఎల్)పై ప్రకటించిన చర్యలను పునఃసమీక్షించే ప్రసక్తే లేదని రిజర్వ్ బ్యాంక్ గవర్నర్ శక్తికాంత దాస్ స్పష్టం చేశారు. అన్నీ ఆలోచించిన తర్వాతే తాము నిర్ణయాలు తీసుకుంటామని తెలిపారు. తమ ప్రధాన లక్ష్యం కస్టమర్లు, డిపాజిటర్ల ప్రయోజనాలను కాపాడటమే తప్ప.. తాము పేటీఎంకి వ్యతిరేకమేమీ కాదని ఆయన పేర్కొన్నారు. ఫిన్‌టెక్ రంగానికి ఆర్‌బీఐ ఎల్లప్పుడూ తోడ్పాటు అందిస్తూనే ఉందని, పరిశ్రమ మరింత వేగంగా వృద్ధి చెందాలన్నదే తమ ఆకాంక్ష అని దాస్ తెలిపారు.'అన్ని అంశాలను పరిగణనలోకి తీసుకున్న తర్వాతే పీపీబీఎల్‌పై చర్యలు తీసుకున్నాం. కస్టమర్ల సందేహాల నివృత్తి కోసం ఈ వారంలోనే ఎఫ్ఏక్యూలను జారీ చేస్తాం' అని ఆర్‌బీఐ సెంట్రల్ బోర్డ్ ఆఫ్ డైరెక్టర్ల 606వ భేటీలో పాల్గొన్న సందర్భంగా దాస్ తెలి



పారు. పదే పదే నిబంధనలను ఉల్లంఘిస్తోందన్న ఆరోపణల వల్ల దాదాపు అన్ని కార్యకలాపాలను నిలిపివేయాలంటూ పీపీబీఎల్ మీద ఆర్‌బీఐ ఆంక్షలు విధించడం తెలిసిందే. ఇవి ఫిబ్రవరి 29 తర్వాత నుంచి అమల్లోకి వస్తాయి. ఈ నేపథ్యంలోనే దాస్ స్పందన ప్రాధాన్యం సంతరించుకుంది.

ఆర్థిక పరిస్థితులపై సమీక్ష..

ఆర్‌బీఐ సెంట్రల్ బోర్డ్ ఆఫ్ డైరెక్టర్ల సమావేశంలో ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ ప్రసంగించారు. 2024–25 మధ్యంతర బడ్జెట్‌లో ప్రధానంగా దృష్టి పెడుతున్న అంశాలను వివరించారు. ఆర్థిక రంగం నుంచి ప్రభుత్వం ఏం ఆశిస్తోందనేది పేర్కొన్నారు.

సెయిల్ లాభం నేలచూపు

క్యూ3లో రూ. 423 కోట్లు



న్యూఢిల్లీ: ప్రభుత్వ రంగ స్టీల్ తయారీ దిగ్గజం సెయిల్ ప్రస్తుత ఆర్థిక సంవత్సరం(2023–24) మూడో త్రైమాసికంలో నిరుత్సాహకర ఫలితాలు ప్రకటించింది. అక్టోబర్–డిసెంబర్ (క్యూ3)లో కన్సాలిడేటెడ్ నికర లాభం 22 శాతం క్షీణించి రూ. 423 కోట్లకు పరిమితమైంది. గతేడాది (2022–23) ఇదే కాలంలో రూ. 542 కోట్లు ఆర్జించింది. ఆదాయం తగ్గడం లాభాలను దెబ్బతీసింది. వాటాదారులకు కంపెనీ బోర్డు షేరుకి రూ. 1 చొప్పున మధ్యంతర డివిడెండును ప్రకటించింది. ఇందుకు ఈ నెల 20 రికార్డ్ డేట్‌గా ప్రకటించింది. కాగా.. మొత్తం ఆదాయం రూ. 25,140 కోట్ల నుంచి 23,492 కోట్లకు బలహీనపడింది. మొత్తం వ్యయాలు సైతం రూ. 24,825 కోట్ల నుంచి రూ. 23,141 కోట్లకు తగ్గాయి.

ఫలితాల నేపథ్యంలో సెయిల్ షేరు బీఎస్ఈలో 8 శాతం పతనమై రూ. 123 వద్ద ముగిసింది.

బ్యాంకింగ్, మెటల్ షేర్లలో లాభాల స్వీకరణ

ప్రపంచ ఈక్విటీ మార్కెట్ల నుంచి ప్రతికూలతల ప్రభావం

ముంబై: రిటైల్ ద్రవ్యోల్బణం, పారిశ్రామికోత్పత్తి గణాంకాల వెల్లడికి ముందు స్టాక్ మార్కెట్లో అప్రమత్తత చోటుచేసుకుంది. ప్రపంచ ఈక్విటీ మార్కెట్ల నుంచీ ప్రతికూల సంకేతాలు అందాయి. ఫలితంగా సోమవారం 523 పాయింట్లు నష్టపోయి 71,072 వద్ద ముగిసింది. నిఫ్టీ 166 పాయింట్లు పతనమై 21,616 వద్ద నిలిచింది. ప్రారంభంలోనే సెన్సెక్స్ 127 పాయింట్లు పెరిగి 71,722 వద్ద, నిఫ్టీ 49 పాయింట్లు బలపడి 21,832 వద్ద ఇంట్రాడే గరిష్టాలను నమోదు చేశాయి. కీలక స్థూల ఆర్థిక గణాంకాల ప్రకటన నేపథ్యంలో ఇన్వెస్టర్లు బ్యాంకింగ్, మెటల్, క్యాపిటల్ గూడ్స్, ఫైనాన్స్ సర్వీసెస్, వినిమయ, విద్యుత్, ఆయిల్ అండ్ గ్యాస్, మౌలిక రంగాలకు చిన్న, మధ్య తరహా షేర్లలో లాభాల స్వీకరణకు పాల్పడ్డారు. దీంతో బీఎస్ఈ స్మాల్, మిడ్ క్యాప్ సూచీలు వరుసగా 3.16%, 2.62%, చొప్పున నష్టపోయాయి. ఐటీ, ఫార్మా షేర్లకు మాత్రమే కొనుగోళ్ల మద్దతు లభించింది. విదేశీ ఇన్వెస్టర్లు రూ.127 కోట్ల షేర్లు, సంస్థాగత ఇన్వెస్టర్లు రూ.1,712 షేర్లు కొన్నారు. పలు దేశాల ఆర్థిక స్థితి



గతులను ప్రతిబింబి పజేసే స్థూల ఆర్థిక డేటా వెల్లడి ముందు ఇన్వెస్టర్లు అప్రమత్తత వహిస్తుండటంతో అంతర్జాతీయ ఈక్విటీ మార్కెట్లు బలహీనంగా ట్రేడవుతున్నాయి.

పార్క్ హోటల్స్ లిస్టింగ్ భేష్...

ఏపీజే సురేంద్ర పార్క్ హోటల్స్ లిస్టింగ్ రోజే భారీ లాభాలు పంచింది. ఇష్యూ ధర (రూ.155)తో పోలిస్తే బీఎస్ఈలో 21% ప్రీమియంతో రూ.187 వద్ద లిస్టయింది. ట్రేడింగ్‌లో 44% ఎగసి రూ.224 వద్ద ఇంట్రాడే గరిష్టాన్ని తాకింది. చివర్లో స్వల్ప లాభాల స్వీకరణ జరగడంతో 31% లాభపడి రూ.203 వద్ద ముగిసింది. కంపెనీ మార్కెట్ విలువ రూ.4,341 కోట్లుగా నమోదైంది.

భవిత

- గ్రూప్1, గ్రూప్2 ప్రత్యేకం- కరెంట్ అఫైర్స్ కోసం

ఈ క్యూఆర్ కోడ్ స్కాన్ చేయండి

కెరీర్ కౌన్సెలింగ్
మీ సందేహాలు, సలహాలు పంపించాల్సిన ఈ- మెయిల్ sakshieducation@gmail.com

విద్య, ఉద్యోగ సమాచారం

ఐడీబీఐ బ్యాంక్‌లో 500 జూనియర్ అసిస్టెంట్ మేనేజర్ పోస్టులు

దేశవ్యాప్తంగా వివిధ జోన్లలో ఐడీబీఐ జూనియర్ అసిస్టెంట్ మేనేజర్ పోస్టుల భర్తీకి దరఖాస్తులు కోరుతోంది. మణిపాల్(బెంగళూరు),నిట్టే(గ్రేటర్ నోయిడా) విద్యా సంస్థలతో కలిసి పోస్ట్ గ్రాడ్యుయేట్ డిప్లొమా ఇన్ బ్యాంకింగ్ అండ్ ఫైనాన్స్(పీజీడీబీఎఫ్) కోర్సు ద్వారా పోస్టులను భర్తీ చేయనుంది.

- **మొత్తం పోస్టుల సంఖ్య:** 500.
- **పోస్టుల వివరాలు:** జూనియర్ అసిస్టెంట్ మేనేజర్(గ్రేడ్–ఓ)–500(యూఆర్–203, ఎస్సీ–75,ఎస్టీ–37, ఈడబ్ల్యూఎస్–50, ఓబీసీ–135)
- **జోన్‌లు:** అహ్మదాబాద్, భోపాల్, బెంగళూరు, చెన్నై, హైదరాబాద్, ముంబై, నాగ్‌పూర్, పుణె, భువనేశ్వర్, పాట్నా, చండీగఢ్, ఢిల్లీ, కోల్‌కతా, లక్నో.
- **అర్హత:** ఏదైనా గుర్తింపు పొందిన విశ్వవిద్యాలయం నుంచి డిగ్రీ ఉత్తీర్ణులవ్వాలి.
- **వయసు:** 31.01.2024 నాటికి 21 నుంచి 25 ఏళ్ల మధ్య ఉండాలి. ఎస్సీ/ఎస్టీలకు ఐదేళ్లు, ఓబీసీలకు మూడేళ్లు, దివ్యాంగులకు పదేళ్లు గరిష్ట వయసులో సడలింపు ఉంటుంది.
- **ఎంపిక విధానం:** ఆన్‌లైన్ పరీక్ష నిర్వహిస్తారు. ఇందులో ప్రతిభ కనబర్చిన వారు పర్సనల్ ఇంటర్వ్యూలకు అర్హత సాధిస్తారు. ప్రతిభ, ధ్రువపత్రాల పరిశీలన, వైద్య పరీక్షల ఆధారంగా అభ్యర్థులను ఎంపికచేస్తారు.
- **వేతనం:** ఎంపికైన అభ్యర్థులకు శిక్షణ కాలం(6 నెలలు)లో నెలకు రూ.5000 ఇస్తారు. ఇంటర్న్‌షిప్(రెండు నెలలు) సమయంలో నెలకు రూ.15,000 చెల్లిస్తారు. విజయవంతంగా శిక్షణ పూర్తిచేసుకుని ఉద్యోగంలో చేరిన వారికి రూ.6.14 లక్షల నుంచి రూ.6.50 లక్షల వరకు వార్షిక వేతనం అందుతుంది.
- **దరఖాస్తు విధానం:** ఆన్‌లైన్ ద్వారా.
- **ఆన్‌లైన్ రిజిస్ట్రేషన్/ఆన్‌లైన్ దరఖాస్తు ప్రారంభం:** 12.02.2024.
- **ఆన్‌లైన్ దరఖాస్తులకు చివరితేది:** 26.02.2024
- **ఆన్‌లైన్ పరీక్ష తేది:** 17.03.2024.
- **వెబ్‌సైట్:** www.idbibank.in

ఐఐఎస్సీ బెంగళూరులో పీజీ, పీహెచ్‌డీ ప్రవేశాలు

బెంగళూరులోని ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ సైన్స్(ఐఐఎస్సీ).. 2024–25 విద్యా సంవత్సరానికి సంబంధించి పీజీ, పీహెచ్‌డీ కోర్సుల్లో ప్రవేశానికి దరఖాస్తులు కోరుతోంది.

కోర్సుల వివరాలు

- రీసెర్చ్ ప్రోగ్రామ్(పీహెచ్‌డీ/ఎంటెక్(రీసెర్చ్))
- **పీహెచ్‌డీ(సైన్స్):** విభాగాలు.. ఆస్ట్రానమీ అండ్ ఆస్ట్రోఫిజిక్స్, బయోకెమిస్ట్రీ, ఎకోలాజికల్ సైన్సెస్, హై ఎనర్జీ ఫిజిక్స్, ఇనార్గానిక్ అండ్ ఫిజికల్ కెమిస్ట్రీ, మెటీరియల్స్ రీసెర్చ్, మ్యాథమేటిక్స్ తదితరాలు.
- **ఎంటెక్(రీసెర్చ్), పీహెచ్‌డీ(ఇంజనీరింగ్):** విభాగాలు.. ఏరోస్పేస్ ఇంజనీరింగ్, అట్మాస్ఫియరిక్ అండ్ ఓషియానిక్ సైన్సెస్, కెమికల్ ఇంజనీరింగ్, సివిల్ ఇంజనీరింగ్, కంప్యూటర్ సైన్స్ అండ్ ఆటోమేషన్,ఎర్త్ సైన్సెస్ తదితరాలు.
- **పీహెచ్‌డీ(ఇంటర్ డిసిప్లినరీ):** విభాగాలు.. బయో ఇంజనీరింగ్, ఎనర్జీ, మ్యాథమేటికల్ సైన్సెస్, వాటర్ రీసెర్చ్, సైబర్ ఫిజికల్ సిస్టమ్స్, క్లైమేట్ చేంజ్ బ్రెయిన్, కంప్యూటేషన్ అండ్ డేటా సైన్స్.
- **ఇంజనీరింగ్ ప్రోగ్రామ్(ఎంటెక్/ఎం.డీఈఎస్/ఎం.ఎంజీటీ):** ఎంటెక్ ప్రోగ్రామ్, మాస్టర్ ఆఫ్ డిజైన్(ఎం.డీఈఎస్), మాస్టర్ ఆఫ్ మేనేజ్‌మెంట్(ఎం.ఎంజీటీ). **విభాగాలు:** ఏరోస్పేస్ ఇంజనీరింగ్, కంప్యూటర్ సైన్స్ అండ్ ఇంజనీరింగ్, సివిల్ ఇంజనీరింగ్, మెటీరియల్స్ ఇంజనీరింగ్, సస్టైనబుల్ టెక్నాలజీస్ తదితరాలు.
- **సైన్స్ ప్రోగ్రామ్(ఎంఎస్సీ):** **విభాగాలు:** లైఫ్ సైన్సెస్/కెమికల్ సైన్సెస్.
- **ఇంటిగ్రేటెడ్ పీహెచ్‌డీ ప్రోగ్రామ్: విభాగాలు:** బయోలాజికల్ సైన్సెస్, కెమికల్ సైన్సెస్, మ్యాథమేటికల్ సైన్సెస్, ఫిజికల్ సైన్సెస్.
- **ఎక్స్‌టర్నల్ రిజిస్ట్రేషన్ ప్రోగ్రామ్(ఈఆర్‌పీ) (పీహెచ్‌డీ/ఎంటెక్(రీసెర్చ్)):**
- **అర్హత:** కోర్సును అనుసరించి బ్యాచిలర్ డిగ్రీ, మాస్టర్స్ డిగ్రీ ఉత్తీర్ణతతో పాటు వ్యాలిడ్ గేట్ స్కోరు/జీప్యాట్ స్కోరు, నెట్ జేఆర్ఎఫ్, సీడ్, క్యాట్/జీమ్యాట్,జామ్ స్కోరు సాధించి ఉండాలి.
- **దరఖాస్తు విధానం:** ఆన్‌లైన్ ద్వారా.
- **ఆన్‌లైన్ దరఖాస్తులకు చివరితేది:** 22.03.2024
- **వెబ్‌సైట్:** https://iisc.ac.in

నార్మ్‌లో పీజీడీఎం కోర్సులో ప్రవేశాలు

హైదరాబాద్‌లోని నేషనల్ అకాడమీ ఆఫ్ అగ్రికల్చరల్ రీసెర్చ్ మేనేజ్‌మెంట్(నార్మ్) .. 2024–26 విద్యా సంవత్సరానికి సంబంధించి పీజీడీఎం(అగ్రి బిజినెస్ మేనేజ్‌మెంట్) కోర్సులో ప్రవేశాలకు దరఖాస్తులు కోరుతోంది.

- **మొత్తం సీట్ల సంఖ్య:** 66
- **అర్హత:** అగ్రికల్చర్ లేదా అనుబంధ విభాగాల్లో బ్యాచిలర్ డిగ్రీతోపాటు క్యాట్ 2023/సీమ్యాట్ 2024 స్కోరు సాధించి ఉండాలి.
- **ఎంపిక విధానం:** క్యాట్/సీమ్యాట్ స్కోరు, పర్సనల్ ఇంటర్వ్యూ, అనలిటికల్ రైటింగ్ స్కిల్ టెస్ట్, షార్ట్ ప్రెజెంటేషన్, ఎక్స్‌పీరియన్స్, అకడమిక్ స్కోర్, డైవర్సిటీ ఫ్యాక్టర్ ఆధారంగా సీటు కేటాయిస్తారు.
- **దరఖాస్తు విధానం:** ఆన్‌లైన్ ద్వారా దరఖాస్తు చేసుకోవాలి.
- **ఆన్‌లైన్ దరఖాస్తులకు చివరితేది:** 29.02.2024
- **వెబ్‌సైట్:** https://naarm.org.in

రైల్వేలో.. అసిస్టెంట్ లోకో పైలట్

రైల్వే రిక్రూట్‌మెంట్ బోర్డ్ (ఆర్ఆర్‌బీ).. భారతీయ రైల్వేకు సంబంధించి ట్రాక్‌మెన్ నుంచి గెజిటెడ్ పోస్టుల వరకూ.. టెక్నికల్, నాన్-టెక్నికల్ ఉద్యోగాల భర్తీకి ఎంపిక ప్రక్రియ చేపడుతుంది. ఆర్ఆర్‌బీ తాజాగా టెక్నికల్ విభాగంలో.. మొత్తం 5,696 అసిస్టెంట్ లోకో పైలట్ పోస్ట్‌లకు నోటిఫికేషన్ విడుదల చేసింది. ఐటీఐ నుంచి బీటెక్ వరకు.. పలు టెక్నికల్ అర్హతలతో పోటీ పడే అవకాశం ఉంది! ఈ నేపథ్యంలో.. ఆర్ఆర్‌బీ అసిస్టెంట్ లోకో పైలట్ పోస్టులు, దరఖాస్తుకు అర్హతలు, ఎంపిక ప్రక్రియ, పరీక్ష విధానం, సిలబస్ అంశాలు, ప్రిపరేషన్ తదితర వివరాలు..

- దేశ వ్యాప్తంగా 21 ఆర్ఆర్‌బీల ద్వారా 5,696 పోస్ట్‌ల భర్తీ
- ఆర్ఆర్‌బీ-సికింద్రాబాద్ పరిధిలో 758 ఉద్యోగాలు
- రాత పరీక్ష, ఆప్టిట్యూడ్ టెస్ట్‌లో ప్రతిభ ఆధారంగా ఎంపిక
- పే లెవల్-2తో ప్రారంభ వేతనం ; మరెన్నో సదుపాయాలు



మొత్తం 5,696 పోస్టులు

భారత రైల్వే శాఖ ప్రకటించిన నోటిఫికేషన్ ప్రకారం–21 ఆర్ఆర్‌బీల పరిధిలో మొత్తం 5,696 అసిస్టెంట్ లోకో పైలట్ పోస్ట్‌లను భర్తీ చేయనున్నారు. ఆర్ఆర్‌బీ– సికింద్రాబాద్ పరిధిలో 758 ఖాళీలున్నాయి. వీటిలో దక్షిణ మధ్య రైల్వేలో 559 పోస్ట్‌లు, ఈస్ట్ కోస్ట్ రైల్వే పరిధిలో 199 పోస్ట్‌లు ఉన్నాయి. అదే విధంగా దక్షిణ మధ్య రైల్వేకు సంబంధించి ఆర్ఆర్‌బీ–ముంబై పరిధిలోనూ 26 పోస్ట్‌లను; ఈస్ కోస్ట్ రైల్వే జోన్‌కు సంబంధించి ఆర్ఆర్‌బీ–భువనేశ్వర్ పరిధిలో 280 పోస్ట్‌లను పేర్కొన్నారు. అభ్యర్థులు ఏదో ఒక ఆర్ఆర్‌బీకి మాత్రమే దరఖాస్తు చేసుకోవాలనే నిబంధన విధించారు. సదరు ఆర్ఆర్‌బీ పరిధిలోని జోన్లను ప్రాధాన్యత క్రమంలో ఎంచుకోవాలి.

విద్యార్హత

- ఫిట్టర్, ఎలక్ట్రీషియన్, ఇన్‌స్ట్రుమెంట్ మెకానిక్, మిల్‌రైట్/మెయింటనెన్స్ మెకానిక్, మెకానిక్ (రేడియో అండ్ టీవీ), మెకానిక్ (మోటార్ వెహికిల్), వైర్‌మ్యాన్, ట్రాక్టర్ మెకానిక్, ఆర్మేచర్ అండ్ కాయిల్ వైండర్, మెకానిక్ (డీజిల్), హీట్ ఇంజన్, టర్నర్, మెకనిస్ట్, రిఫ్రిజిరేషన్ అండ్ ఎయిర్ కండిషనింగ్ మెకానిక్ ట్రేడ్‌లలో ఏదో ఒక ట్రేడ్‌లో ఐటీఐ ఉత్తీర్ణులవ్వాలి (లేదా)–మెకానికల్/ఎలక్ట్రికల్/ఎలక్ట్రానిక్స్/ ఆటోమొబైల్ ఇంజనీరింగ్ బ్రాంచ్‌లతో డిప్లొమా లేదా బీటెక్ ఉత్తీర్ణత ఉండాలి.
- **వయసు:** జూలై 1, 2024 నాటికి 18–30 ఏళ్లు ఉండాలి. ఎస్సీ, ఎస్టీ వర్గాలకు అయిదేళ్లు, ఓబీసీ(నాన్–క్రీమీ లేయర్) వర్గాలకు మూడేళ్లు చొప్పున గరిష్ట వయో పరిమితిలో సడలింపు లభిస్తుంది.

పే లెవల్-2తో ప్రారంభ వేతనం

అసిస్టెంట్ లోకో పైలట్‌గా ఎంపికైన వారికి పే లెవల్–2తో ప్రారంభ వేతనం లభిస్తుంది. రూ.19,900–రూ.34,500 వేతన శ్రేణి అందుతుంది. ప్రారంభంలో నెలకు వేతనం రూ.35వేలు అందుకోవచ్చు. లోకో పైలట్‌గా ఎంపికైన వారికి వేతనంతోపాటు ఇతర సదుపాయాలను కూడా రైల్వే శాఖ కల్పిస్తోంది. నివాసానికి క్వార్టర్స్, రవాణా, విద్య, వైద్యం, సబ్సిడీ క్యాంటీన్ వంటి అనేక సౌకర్యాలు పొందే వీలుంటుంది. అసిస్టెంట్ లోకో పైలట్‌గా నియమితులైన వారు..భవిష్యత్తులో లోకో పైలట్ (హైస్పీడ్) స్థాయికి చేరుకునే అవకాశం ఉంది.

మూడు దశల ఎంపిక ప్రక్రియ

అసిస్టెంట్ లోకో పైలట్ పోస్ట్‌ల భర్తీకి మూడు దశల ఎంపిక ప్రక్రియ నిర్వహిస్తారు. అవి.. కంప్యూటర్ బేస్డ్ టెస్ట్–1, కంప్యూటర్ బేస్డ్ టెస్ట్–2, కంప్యూటర్ బేస్డ్ ఆప్టిట్యూడ్ టెస్ట్.

కంప్యూటర్ బేస్డ్ టెస్ట్-1

ఎంపిక ప్రక్రియలో తొలి దశగా కంప్యూటర్ బేస్డ్ టెస్ట్–1ను నిర్వహిస్తారు. ఈ పరీక్షలో.. మ్యాథమెటిక్స్, మెంటల్ ఎబిలిటీ, జనరల్ సైన్స్, జనరల్ అవేర్‌నెస్ విభాగాల నుంచి 75 ప్రశ్నలు అడుగుతారు. పరీక్ష వ్యవధి ఒక గంట.

కంప్యూటర్ బేస్డ్ టెస్ట్-2

తొలిదశ సీబీటీ–1లో ప్రతిభ ఆధారంగా ఒక్కో పోస్ట్‌కు 15 మందిని చొప్పున ఎంపిక చేసి.. రెండో దశలో కంప్యూటర్ బేస్డ్ టెస్ట్–2ను నిర్వహిస్తారు. సీబీటీ–2 పరీక్షలో పార్ట్–ఎ, పార్ట్–బి ఉంటాయి. పార్ట్–ఎలో మ్యాథమెటిక్స్; జనరల్ ఇంటెలిజెన్స్ అండ్ రీజనింగ్; బేసిక్ సైన్స్ అండ్ ఇంజనీరింగ్ విభాగాల నుంచి ప్రశ్నలు అడుగుతారు. మొత్తం 100 ప్రశ్నలతో 90 నిమిషాల వ్యవధిలో పార్ట్–ఎ ఉంటుంది. పార్ట్–బిలో సంబంధిత ట్రేడ్ నుంచి ప్రశ్నలు ఇస్తారు. మొత్తం 75 ప్రశ్నలకు 60 నిమిషాల్లో సమాధానం ఇవ్వాల్సి ఉంటుంది. పార్ట్–బి పూర్తిగా అర్హత పరీక్ష మాత్రమే. రెండు పేపర్లలోనూ నెగెటివ్ మార్కింగ్ నిబంధన ఉంది. ప్రతి తప్పు సమాధానానికి 1/3వ వంతు మార్కును తగ్గిస్తారు.

ప్రాంతీయ భాషల్లో పరీక్ష

అసిస్టెంట్ లోకో పైలట్ ఎంపిక ప్రక్రియలో.. సీబీటీ–1, 2లను 13 ప్రాంతీయ భాషల్లోనూ నిర్వహించనున్నారు. తెలుగు రాష్ట్రాల అభ్యర్థులు తెలుగు లేదా ఉర్దూలో పరీక్షకు హాజరయ్యే అవకాశం ఉంది. మూడో దశ పరీక్ష సీబీఏటీని మాత్రం ఇంగ్లిష్ లేదా హిందీ మాధ్యమంలోనే నిర్వహిస్తారు.

మూడో దశ.. కంప్యూటర్ బేస్డ్ ఆప్టిట్యూడ్ టెస్ట్

కంప్యూటర్ బేస్డ్ టెస్ట్–2లో చూపిన ప్రతిభ ఆధారంగా.. ఒక్కో పోస్ట్‌కు ఎనిమిది మంది చొప్పున (1:8 నిష్పత్తిలో) మూడో దశ కంప్యూటర్ బేస్డ్ ఆప్టిట్యూడ్ టెస్ట్‌కు ఎంపిక చేస్తారు. ఇందులో భాగంగా.. సైకో మాటిక్ టెస్ట్, రీజనింగ్ టెస్ట్, అదే విధంగా పరిశీలన, తులనాత్మక పరిశీలనను పరీక్షించే విధంగా ప్రశ్నలు అడుగుతారు. అదే విధంగా రియాక్షన్ టైమ్ టెస్ట్, ఫామ్ పర్సెప్షన్ టెస్ట్, గ్రూప్ బోర్డన్ టెస్ట్, స్పీడ్ పర్సెప్షన్ టెస్ట్, విజువల్ డిఫరెన్షియేటింగ్ టెస్ట్‌లు ఉంటాయి.

తుది జాబితా ఇలా

తుది జాబితా రూపకల్పనలో వెయిటేజీ విధానం ఉంటుంది. కంప్యూటర్ బేస్డ్ టెస్ట్–2లోని పార్ట్–ఎలో పొందిన మార్కులకు 70 శాతం వెయిటేజీ; కంప్యూటర్ బేస్డ్ ఆప్టిట్యూడ్ టెస్ట్ మార్కులకు 30 శాతం వెయిటేజీ కల్పించి.. దానికి అనుగుణంగా తుది జాబితా రూపొందిస్తారు. ఈ జాబితాలో నిలిచిన వారికి చివరగా డాక్యుమెంట్ వెరిఫికేషన్ పేరుతో సర్టిఫికెట్లను పరిశీలిస్తారు. ఈ దశను కూడా విజయవంతంగా పూర్తి చేసుకుంటే అసిస్టెంట్ లోకో పైలట్‌గా కొలువు సొంతమైనట్లే.

పరీక్షలో విజయానికి ఇలా

లోకో పైలట్ నియామకాలకు కీలకంగా నిలుస్తున్న కంప్యూటర్ బేస్డ్ టెస్ట్–1, టెస్ట్–2లలో విజయానికి సబ్జెక్ట్ వారీగా దృష్టి సారించాల్సిన అంశాలు..

మ్యాథమెటిక్స్

మ్యాథమెటిక్స్ సిలబస్‌లో నంబర్ సిస్టమ్, బాడ్‌మాస్, డెసిమల్స్, ఫ్రాక్షన్స్, ఎల్‌సీఎం, హెచ్‌సీఎఫ్; రేషియో అండ్ ప్రపోర్షన్; పర్సంటేజెస్, మెన్సురేషన్; టైం అండ్ వర్క్; టైం అండ్ డిస్టెన్స్; ఇంట్రస్ట్; ప్రాఫిట్ అండ్ లాస్, ఆల్జీబ్రా, ట్రిగనోమెట్రీ, జామెట్రీ, కేలండర్ అండ్ క్లాక్. వీటికోసం తొలుత పాఠశాల స్థాయి పాఠ్యపుస్తకాల్లోని ప్రాథమిక భావనలపై అవగాహన పెంపొందించుకోవాలి. దీంతో పాటు బ్యాంకు, ఎస్ఎస్‌సీ, రైల్వే పరీక్షలకు సంబంధించిన పాత ప్రశ్నపత్రాలను ప్రాక్టీస్ చేయడం లాభిస్తుంది.

జనరల్ ఇంటెలిజెన్స్, రీజనింగ్

సిలబస్‌లో అనాలజీస్, ఆల్ఫాబెటికల్, నంబర్ సిరీస్, కోడింగ్–డీకోడింగ్, మ్యాథమెటికల్ ఆపరేషన్స్, రిలేషన్‌షిప్స్, జంబ్లింగ్, వెన్‌డయాగ్రమ్, డేటా ఇంటర్‌ప్రెటేషన్, సఫిషియెన్సీ; కన్‌క్లూజన్ అండ్ డెసిషన్ మేకింగ్; సిమిలారిటీస్ అండ్ డిఫరెన్సెస్; అనలిటికల్ రీజనింగ్; క్లాసిఫికేషన్; డైరెక్షన్ తదితర అంశాలపై దృష్టి సారించాలి.

జనరల్ అవేర్‌నెస్

జనరల్ అవేర్‌నెస్‌లో..జాతీయ, అంతర్జాతీయ పరిణామాలు, క్రీడలు, చరిత్ర, భారత, ప్రపంచ జాగ్రఫీ, పాలిటీ, సైన్స్ అండ్ టెక్నాలజీ, జనరల్ సైన్స్, ఐక్యరాజ్యసమితి, ఇతర ముఖ్యమైన అంతర్జాతీయ సంస్థలు, పర్యావరణ అంశాలు, కంప్యూటర్ ప్రాథమిక అంశాలు, దేశంలో రవాణా వ్యవస్థ, భారత ఆర్థిక వ్యవస్థ, ప్రభుత్వ పథకాలు వంటి వాటిపై దృష్టి పెట్టాలి.

మెంటల్ ఎబిలిటీ

ఇందులో అనాలజీస్, నంబర్ సిరీస్, కోడింగ్, డీ కోడింగ్, రిలేషన్‌షిప్స్, సిలాజిజమ్, జంబ్లింగ్, వెన్ డయాగ్రమ్, డేటా ఇంటర్‌ప్రిటేషన్, క్లాసిఫికేషన్, డైరెక్షన్స్, స్టేట్‌మెంట్స్–ఆర్గ్యుమెంట్స్‌పై దృష్టి సారించాలి.

బేసిక్ సైన్స్, ఇంజనీరింగ్

ఇంజనీరింగ్ డ్రాయింగ్ (ప్రొజెక్షన్స్, వ్యూస్, డ్రాయింగ్ ఇన్‌స్ట్రుమెంట్స్, లైన్స్, జామెట్రిక్ ఫిగర్స్, సింబాలిక్ రిప్రెజెంటేషన్స్), యూనిట్స్, మెజర్‌మెంట్స్; మాస్ వెయిట్ అండ్ డెన్సిటీ; వర్క్ పవర్ అండ్ ఎనర్జీ; స్పీడ్ అండ్ వెలాసిటీ; హీట్ అండ్ టెంపరేచర్; బేసిక్ ఎలక్ట్రిసిటీ తదితర అంశాల నుంచి ప్రశ్నలు వస్తాయి.

పార్ట్-బికు ఇలా

నిర్దేశిత ట్రేడ్‌లో ప్రశ్నలు అడిగే సీబీటీ–2లోని పార్ట్–బిలో రాణించడానికి అభ్యర్థులు సంబంధిత ట్రేడ్ అకడమిక్ పుస్తకాలను చదవాలి. ఇందులో పొందిన మార్కులను తుది జాబితా రూపకల్పనలో పరిగణనలోకి తీసుకోరు. కానీ.. అభ్యర్థులు కనీస అర్హత మార్కులు సాధించాల్సి ఉంటుంది. కచ్చితంగా 35 శాతం మార్కులు పొందాలి.

ముఖ్య సమాచారం

- దరఖాస్తు విధానం: ఆన్‌లైన్ ద్వారా.
- ఆన్‌లైన్ దరఖాస్తు చివరి తేదీ:ఫిబ్రవరి 19, 2024
- ఆన్‌లైన్ దరఖాస్తు సవరణ: ఫిబ్రవరి 20–29
- సీబీటీ–1 పరీక్ష: జూన్–ఆగస్ట్‌లో నిర్వహించే అవకాశం.
- సీబీటీ–2 పరీక్ష: సెప్టెంబర్‌లో నిర్వహించే అవకాశం
- సీబీఏటీ పరీక్ష తేదీ: నవంబర్‌లో నిర్వహించే అవకాశం
- పూర్తి వివరాలకు వెబ్‌సైట్: www.rrbsecunderabad.gov.in,
- ఆన్‌లైన్ దరఖాస్తు వెబ్‌సైట్: www.recruitmentrrb.in/#/auth/landing

క్లుప్తంగా...

వేసవికి సన్నద్ధం కావాలి

అగ్నిమాపకశాఖ డీజీ వై.నాగిరెడ్డి

సాక్షి, హైదరాబాద్: వేసవి కాలంలో అగ్ని ప్రమాదాలు పెరిగేందుకు ఆస్కారం ఉన్నందున సకాలంలో స్పందించేలా అగ్నిమాపకశాఖ సిబ్బంది సన్నద్ధం కావాలని అగ్నిమాపకశాఖ డీజీ వై.నాగిరెడ్డి సూచించారు. ఈ మేరకు సోమవారం లక్డీకాపూల్‌లోని అగ్నిమాపకశాఖ డీజీ కార్యాలయంలో అన్ని జిల్లాల డీఎఫ్ఓ (డిస్ట్రిక్ట్ ఫైర్ ఆఫీసర్స్)లతో సమీక్ష నిర్వహించారు. త్వరలోనే అగ్నిమాపకశాఖలో భర్తీ కానున్న కానిస్టేబుళ్లకు శిక్షణ ప్రారంభం కానున్న నేపథ్యంలో అందుకు సంబంధించిన అంశాలు, ఇతర పరిపాలనాపరమైన అంశాలపైన నాగిరెడ్డి అధికారులకు సూచనలిచ్చారు. అలాగే ప్రకృతి విపత్తులు సంభవిస్తే ఎదుర్కొనేలా 72 మంది అగ్నిమాపక సిబ్బందికి వరద ముప్పు సమయంలో బాధితులను కాపాడటం, రోప్ రెస్క్యూ టెక్నిక్‌లు నేర్పారు. ఈ ప్రత్యేక శిక్షణ విజయవంతంగా పూర్తి చేయడంపైన డీజీ సంతృప్తి వ్యక్తంచేశారు. అవసరం మేరకు ఈ ప్రత్యేక బృందాన్ని వినియోగించుకోవాలని జిల్లా ఫైర్ అధికారులకు సూచించారు.

గురుకుల ఉపాధ్యాయులకు పదోన్నతులు కల్పించాలి

భట్టికి పీఆర్టీయూటీఎస్ వినతి



సాక్షి, హైదరాబాద్: తెలంగాణ గురుకులాల్లో కొత్తగా నియామకాలు చేపట్టే ముందు ప్రస్తుతం పని చేస్తున్న టీచర్లకు పదోన్నతులు కల్పించాలని పీఆర్టీయూటీఎస్ అనుబంధ సంస్థ పీఆర్‌జీటీఏ డిమాండ్ చేసింది. ఈమేరకు పీఆర్టీయూటీఎస్ అధ్యక్షుడు పింగిలి శ్రీపాల్‌రెడ్డి, ప్రధాన కార్యదర్శి బీరెల్లి కమలాకర్‌రావు, మాజీ ఎమ్మెల్సీ పూల రవీందర్ సోమవారం ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్కను కలిసి విజ్ఞప్తి చేశారు.

గురుకుల టీచర్ల ఈమెయిల్ ఉద్యమం

టీఎస్‌డబ్ల్యూటీఈఏ

సాక్షి, హైదరాబాద్: గురుకుల విద్యాసంస్థల్లోని ఉద్యోగులు, ఉపాధ్యాయుల బదిలీలు, పదోన్నతుల కోసం తెలంగాణ సాంఘిక, సంక్షేమ టీచర్ ఎంప్లాయీస్ అసోసియేషన్ (టీఎస్‌డబ్ల్యూటీఈఏ) ఈమెయిల్ ఉద్యమాన్ని ప్రారంభించింది. ఈనెల 13, 14 తేదీల్లో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతికుమారి, ఎస్సీ గురుకుల సొసైటీ కార్యదర్శికి ఈమెయిల్ ద్వారా సమస్యలను వెల్లడించే ప్రయత్నం చేయనున్నట్లు తెలంగాణ సాంఘిక సంక్షేమ గురుకుల ఉపాధ్యాయ, ఉద్యోగుల సంఘం అధ్యక్ష, కార్యదర్శులు సీహెచ్ బాలరాజు, ఎస్.దయాకర్ తెలిపారు. ఉద్యోగులంతా ఈమెయిల్ ద్వారా వినతులు సమర్పించాలని సూచించారు.

ఐదుగురు నాన్‌కేడర్ ఎస్పీల బదిలీ

సాక్షి, హైదరాబాద్: రాష్ట్రవ్యాప్తంగా ఐదుగురు నాన్‌కేడర్ ఎస్పీలను బదిలీ చేస్తూ హోంశాఖ ముఖ్యకార్యదర్శి జితేందర్ సోమవారం ఉత్తర్వులు జారీ చేశారు.

- హైదరాబాద్ సిటీ ఈస్ట్‌జోన్ డీసీపీగా పనిచేస్తున్న సాయిశ్రీని సైబరాబాద్ ఎస్‌బీ డీసీపీగా బదిలీ చేశారు. సైబరాబాద్‌లో ఎస్‌బీ డీసీపీగా పనిచేస్తున్న అశోక్‌కుమార్‌ను సీఐడీ ఎస్పీగా, హైదరాబాద్ సిటీ టాస్క్‌ఫోర్స్ డీసీపీగా పనిచేస్తున్న శ్రీబాలదేవిని మాదాపూర్ ఎస్ఓటీ, డీసీపీగా బదిలీ చేశారు. మాదాపూర్ ఎస్ఓటీ, డీసీపీగా పనిచేస్తున్న ఎం.ఏ.రషీద్‌ను ఇంటెలిజెన్స్ ఎస్పీగా, సీఐడీ ఎస్పీగా పనిచేస్తున్న జగదీశ్వర్‌రెడ్డిని ట్రాన్స్‌కో ఎస్పీగా బదిలీ చేస్తూ ఉత్తర్వులు జారీ అయ్యాయి.
- అదేవిధంగా రాష్ట్రవ్యాప్తంగా 39 మంది నాన్‌కేడర్ అడిషనల్ ఎస్పీలను బదిలీ చేశారు.

110 మంది సివిల్ డీఎస్పీలు కూడా..

రాష్ట్రవ్యాప్తంగా 110 మంది సివిల్ డీఎస్పీలను బదిలీ చేస్తూ డీజీపీ రవిగుప్తా సోమవారం ఉత్తర్వులు జారీ చేశారు. బదిలీ అయిన అధికారులు తమకు కేటాయించిన నూతన పోస్టింగ్‌లలో రిపోర్ట్ చేయాలని ఆ ఉత్తర్వుల్లో డీజీపీ ఆదేశించారు.

జీఓ 46 రద్దు ఇప్పటికి లేదు

కొత్త నోటిఫికేషన్లపై అసెంబ్లీలో చర్చించాలని సీఎం నిర్ణయం

- ఇప్పటికే నియామక ప్రక్రియ పూర్తయినందున జీఓ నం.46 రద్దు అసాధ్యమన్న అధికారులు
- అధికారుల సూచన మేరకే ముందుకెళ్లాలని రేవంత్ నిర్ణయం

సాక్షి, హైదరాబాద్: అసెంబ్లీలో చర్చించి కేబినెట్ సబ్ కమిటీ ద్వారా జీవో46 రద్దుపై నిర్ణయం తీసుకోవాలని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి నిర్ణయించారు. కొత్త నోటిఫికేషన్లకు సంబంధించి జీవో 46 రద్దు సాధ్యాసాధ్యాలను పరిశీలించాలని సీఎంకు అధికారులు సూచించడంతో రేవంత్‌రెడ్డి ఈ మేరకు నిర్ణయం తీసుకున్నారు. పోలీస్ నియామకాల్లో జీవో నెం.46 రద్దు సాధ్యాసాధ్యాలపై చర్చించేందుకు జూబ్లీహిల్స్ లోని తన నివాసంలో హైపవర్ కమిటీతో రేవంత్ రెడ్డి సోమవారం రాత్రి సమావేశమయ్యారు. మంత్రి శ్రీధర్ బాబు, అడ్వకేట్ జనరల్ సుదర్శన్ రెడ్డి, అదనపు అడ్వకేట్ జనరల్ రంజిత్ రెడ్డి, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి, డీజీపీ రవిగుప్తా తదితరులు ఈ సమావేశంలో పాల్గొన్నారు. త్వరలో కొన్ని ఉద్యోగాలకు నియామక పత్రాలు జారీ చేయనున్న నేపథ్యంలో తీసుకోవాల్సిన చర్యలపై ఎలా ముందుకు వెళ్లాలన్న అంశంపై అడ్వకేట్ జనరల్ సలహా సూచనలను సీఎం రేవంత్‌రెడ్డి కోరారు.



సమీక్షలో సీఎం రేవంత్, శ్రీధర్ తదితరులు

15,750 పోస్టులకు నియామక పత్రాలు అందించడమే..: పోలీస్ నియామక ప్రక్రియ పూర్తయిన 15,750 పోస్టులకు నియామక పత్రాలు అందించడం తప్ప వేరే మార్గం లేదని అడ్వకేట్ జనరల్ అధికారులు తేల్చి చెప్పారు. ''మార్చి 2022లో పోలీసు నియామకాలకు గత ప్రభుత్వం నోటిఫికేషన్ జారీ చేసింది. అక్టోబర్ 4, 2023 నాటికి 15,750 పోస్టులకు నియామక ప్రక్రియ పూర్తయినా.. కోర్టు కేసుతో ప్రక్రియ పెండింగ్ లో పడింది''అని అధికారులు తెలిపారు. అయితే సెలక్షన్ ప్రాసెస్ పూర్తయిన పోస్టులకు నియామక పత్రాలు అందించాలని ఇటీవల హైకోర్టు తీర్పునిచ్చిన విషయాన్ని సీఎం దృష్టికి అధికారులు తెచ్చారు. సెలక్షన్ ప్రాసెస్ పూర్తయిన 15,750 పోస్టులకు నియామక పత్రాలు అందించడం తప్ప వేరే మార్గం లేదని అడ్వకేట్ జనరల్, అధికారులు స్పష్టం చేశారు. కొత్త నోటిఫికేషన్లకు సంబంధించి జీవో 46 రద్దు సాధ్యాసాధ్యాలను పరిశీలించాలని సీఎంకు అధికారులు సూచించారు.

> జీఓ 46 ప్రకారం జనాభా ప్రాతిపదికన పోస్టుల కేటాయింపు ఉండడంతో హైదరాబాద్, సైబరాబాద్, రాచకొండ పోలీస్ కమిషనరేట్ల పరిధిలోనే ఎక్కువ కానిస్టేబుల్ పోస్టులు స్థానికులకు దక్కుతున్నాయనే వాదనను కొందరు వినిపిస్తున్నారు. ఫలితంగా జిల్లాల్లోని గ్రామీణ ప్రాంత నిరుద్యోగ యువతకు అన్యాయం జరుగుతోందని పోటీలో ఉన్న అభ్యర్థులు ప్రభుత్వానికి విన్నవిస్తున్నారు. అయితే నియామక ప్రక్రియ చివరి దశలో ఉన్నందున ఇప్పుడు జీఓ 46 ర ద్దు అసాధ్యం అన్న నిర్ణయానికి ప్రభుత్వం వచ్చింది.


గరిష్ట వయోపరిమితి 46 ఏళ్లకు పొడిగింపు



కొలువుల భర్తీకి మరో రెండేళ్లు పెంచుతూ ఉత్తర్వులు

సాక్షి, హైదరాబాద్: నిరుద్యోగ అభ్యర్థులకు శుభవార్త. ప్రత్యక్ష నియామకాల పద్ధతిలో ప్రభుత్వ కొలువుల భర్తీకి గరిష్ట వయోపరిమితిని 44 ఏళ్ల నుంచి 46 ఏళ్లకు పెంచుతూ రాష్ట్ర ప్రభుత్వ ప్రధానకార్యదర్శి శాంతికుమారి సోమవారం ఉత్తర్వులు జారీ చేశారు. ఇందుకోసం తెలంగాణ స్టేట్ అండ్ సబార్డినేట్ సర్వీస్ రూల్స్–1996కి అనుబంధంగా ఓ తాత్కాలిక నిబంధన(అడ్‌హాక్ రూల్)ను అమల్లోకి తీసుకొచ్చారు. రెండేళ్లపాటు వయోపరిమితి పొడిగింపు అమల్లో ఉండనుంది. పోలీసు, ఎక్సైజ్, ఆబ్కారీ, అగ్నిమాపక, అటవీ, జైళ్ల శాఖ వంటి యూనిఫార్మ్ సర్వీసు పోస్టులకు ఈ వయోపరిమితి పొడిగింపు వర్తించదు. వాస్తవానికి ఉద్యోగ నియామకాలకు గరిష్ట వయోపరిమితి 34 ఏళ్లు మాత్రమే. నిరుద్యోగుల నుంచి వచ్చిన విజ్ఞప్తుల మేరకు గత బీఆర్ఎస్ ప్రభుత్వం గరిష్ట వయోపరిమితిని 44 ఏళ్లకు పెంచుతూ 2022 మార్చి 19న ఉత్తర్వులు జారీచేసింది. వచ్చే నెల 18తో ఈ ఉత్తర్వుల అమలు గడువు ముగిసిపోనుంది. నిరుద్యోగుల నుంచి మళ్లీ వచ్చిన విజ్ఞప్తుల మేరకు కొత్తగా ఏర్పడిన కాంగ్రెస్ ప్రభుత్వం గరిష్ట వయోపరిమితిని ఈసారి మరో 2 ఏళ్లకు పెంచాలని నిర్ణయించింది. అసెంబ్లీ ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు రాష్ట్రంలో 2 లక్షల ప్రభుత్వ ఉద్యోగాలను భర్తీ చేస్తామని ప్రభుత్వం పేర్కొంటున్న నేపథ్యంలో గరిష్ట వయోపరిమితి పెంపునకు ప్రాధాన్యత సంతరించుకుంది.

టుడేస్ గ్రాఫిక్




జాతికి సంస్కృతి ఆయువు పట్టు

మాదాపూర్: భారతీయ వారసత్వం, సంస్కృతి, సాంప్రదాయాలు, సంస్కృతిని విశ్వవ్యాప్తం చేసేందుకు ప్రతి ఒక్కరూ తమవంతు కృషి చేయాలని మాజీ ఉపరాష్ట్రపతి ఎం వెంకయ్యనాయుడు పిలుపునిచ్చారు. మాదాపూర్‌లోని సీసీఆర్‌టీ ప్రాంగణంలో భారత కళా మంటపం భవన నిర్మాణానికి ఆయన కేంద్ర పర్యాటక శాఖా మంత్రి జి కిషన్‌రెడ్డితో కలిసి సోమవారం శంకుస్థాపన చేశారు. అనంతరం మాదాపూర్‌లోని శిల్పకళావేదికలో వెంకయ్యను ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భాషలు, కళారూపాలు, వారసత్వ సంపదను తిరిగి శక్తివంతం చేయడంపై మరింతగా దృష్టిపెట్టాలన్నారు. ప్రతి ఒక్కరూ మన అమ్మ భాష, మాతృభాషకు అత్యంత ప్రాధాన్యత ఇవ్వాలని సూచించారు. అమరగాయకుడు ఘంటశాల 100వ జయంతి సందర్భంగా ఆయనను స్మరించుకోవడం ఆనందంగా ఉందన్నారు. కిషన్‌రెడ్డి మాట్లాడుతూ ఘంటసాల వెంకటేశ్వరరావు పేరిట 700 మంది సామర్థ్యం కలిగిన ఆడిటోరియంను నిర్మిస్తున్నామని చెప్పారు. అన్ని సంగీత కళాకారూపాలను ప్రోత్సహించేందుకు సంగీత నాటక అకాడమిని ఏర్పాటు చేయనున్నట్టు తెలిపారు. ట్రైబల్ మ్యూజియం నిర్మాణానికి ఈనెల 14న హైదరాబాద్‌లో భూమిపూజ చేస్తున్నామని చెప్పారు.

సీసీఆర్‌టీలో భారత కళా మంటపానికి శంకుస్థాపన కార్యక్రమంలో మాజీ ఉపరాష్ట్రపతి వెంకయ్యనాయుడు



జ్యోతి ప్రజ్వలన చేస్తున్న వెంకయ్య, కిషన్‌రెడ్డి, సుశీల



అడ్డగోలు వాడకంతో అనర్థమే

డాక్టర్ ప్రిస్క్రిప్షన్‌తోనే యాంటీబయాటిక్స్ కొనుగోలు చేయాలి: డీసీఏ

సాక్షి, హైదరాబాద్: యాంటీబయాటిక్స్ అవసరం లేకుండా వాడినా, అదేపనిగా వాడినా అనర్థాలు తప్పవని డ్రగ్ కంట్రోల్ అడ్మినిస్ట్రేషన్ హెచ్చరించింది. ప్రపంచ ఆరోగ్య సంస్థ (డబ్ల్యూహెచ్ఓ) లెక్కల ప్రకారం ప్రపంచ పది ఆరోగ్య సంక్షోభ అంశాల్లో యాంటీ మైక్రోబయల్ రెసిస్టెన్స్ (ఏఎంఆర్) మొదటి పదిలో ఒకటిగా ఉన్నట్టు పేర్కొంది. ఏఎంఆర్ అంటే యాంటీ బయోటిక్స్‌ను అతిగా వాడడం వల్ల ఆ మందు వైరస్‌పై పనిచేయకుండా పోయే పరిస్థితి అని తెలిపింది. యాంటీ బయోటిక్స్‌ను ప్రజలు అవగాహన లేకుండా వాడటంతో వారి ఆరోగ్యం ప్రమాదంలో పడుతోందని డీసీఏ డైరెక్టర్ జనరల్ వీబీ కమలాసన్‌రెడ్డి తెలిపారు. యాంటీబయోటిక్స్ వాడకం అనర్థాలపై అవగాహన పెంచాలని సోమవారం ఆయన ఒక ప్రకటన విడుదల చేశారు. డబ్ల్యూహెచ్ఓ లెక్కల ప్రకారం 2019లో ప్రపంచ వ్యాప్తంగా 12.7 లక్షల మంది బ్యాక్టీరియల్ యాంటీ మైక్రోబయల్ రెసిస్టెన్స్ కారణంగా మృతి చెందినట్టు తెలిపారు. యాంటీబయాటిక్స్ అతిగా వాడడం వల్ల బ్యాక్టీరియా రెసిస్టెంట్‌గా మారుతుందని, ఇది సూపర్‌బగ్ మాదిరిగా ఒకరి నుంచి మరొకరికి వ్యాప్తి చెందుతుందని పేర్కొన్నారు. డాక్టర్ సూచన మేరకు మాత్రమే యాంటీబయాటిక్స్ వినియోగించాలన్నారు. డాక్టర్ ప్రిస్క్రిప్షన్ లేకుండా యాంటీబయాటిక్స్ విక్రయిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

గురుకుల టీచర్లకు స్థానచలనం కల్పించాలి

సాక్షి, హైదరాబాద్: గురుకుల విద్యాసంస్థల్లో పదేళ్లుగా ఒకే చోట పనిచేస్తున్న టీచర్లకు వెంటనే స్థానచలనం కల్పించాలని ఆల్ తెలంగాణ గవర్నమెంట్ రెసిడెన్షియల్ ఎడ్యుకేషనల్ ఇన్‌స్టిట్యూషన్స్ ఎంప్లాయీస్ వెల్ఫేర్ అసోసియేషన్ (ఏటీజీఆర్ఈఐఈడబ్ల్యూఏ) అధ్యక్షుడు కూకుట్ల యాదయ్య, వై.పాపిరెడ్డి, ఎస్సీ, ఎస్టీ, మైనార్టీ గురుకుల సొసైటీల కార్యదర్శులను కోరారు. ఈమేరకు సోమవారం గురుకుల సొసైటీ కార్యదర్శులను విడివిడిగా కలిసి వినతిపత్రం అందించారు.

దేశంలోనే నెం. 1 బి–స్కూల్‌గా 'ఐఎస్‌బీ'

- గ్లోబల్ ర్యాంకింగ్‌లో 31వ స్థానం
- 2024 ఫైనాన్షియల్ టైమ్స్(ఎఫ్‌టీ) గ్లోబల్ ఎంబీఏ ర్యాంకింగ్ విడుదల

రాయదుర్గం: దేశంలోనే అగ్రశ్రేణి బిజినెస్‌స్కూల్‌గా గచ్చిబౌలిలోని ఇండియన్ స్కూల్ ఆఫ్ బిజినెస్(ఐఎస్‌బీ) మరోసారి తన గుర్తింపును పదిలం చేసుకుంది. పూర్వ విద్యార్థుల నెట్‌వర్క్ సర్వేలో దేశంలో అత్యుత్తమ ర్యాంకింగ్(నెం 1) పొందగా ప్రపంచ వ్యాప్తంగా 8వ ర్యాంకింగ్ సాధించింది. ఇక సోమవారం విడుదల చేసిన 2024 ఫైనాన్షియల్ టైమ్స్(ఎఫ్‌టీ) గ్లోబల్ ఎంబీఏ ర్యాంకింగ్స్ లో 31వ స్థానంలో నిలిచింది. ప్రతియేటా బిజినెస్ స్కూల్ ర్యాంకింగ్స్‌ను ఫైనాన్షియల్ టైమ్స్ విడుదల చేస్తున్న విషయం తెలిసిందే. గత ఏడాది గ్లోబల్ ర్యాంకింగ్‌లో 39వ స్థానం పొందగా ఈ ఏడాది 31వ స్థానం పొందింది. ఆసియా ఖండంలో ఐఎస్‌బీ ర్యాంకింగ్ గత ఏడాది 6వ స్థానంలో ఉండగా ప్రస్తుతం 5వ స్థానానికి చేరుకోవడం మరో విశేషం. ఇక గ్లోబల్ ర్యాంకింగ్‌లో గత ఏడాది 61వ స్థానంలో ఉండగా ప్రస్తుతం 52వ ర్యాంకింగ్ సాధించడం ఐఎస్‌బీ పనితీరుకు నిదర్శనంగా చెప్పవచ్చు. ఐఎస్‌బీలో సమిష్టి కృషికి ఈ ర్యాంకింగ్ నిదర్శనమని ఐఎస్‌బీ డిప్యూటీ డీన్ రామభద్రన్ తిరుమలే ఈ సందర్భంగా వ్యాఖ్యానించారు.

ఐఏఎస్, ఐపీఎస్‌ల బదిలీ

సాక్షి, హైదరాబాద్: రాష్ట్రంలో నలుగురు ఐఏఎస్, 12 మంది ఐపీఎస్ అధికారులను బదిలీ చేస్తూ రాష్ట్ర ప్రభుత్వ ప్రధానకార్యదర్శి శాంతికుమారి సోమవారం ఉత్తర్వులు జారీ చేశారు.

- నిజామాబాద్ అదనపు కలెక్టర్ చిత్రమిశ్రాను ఐటీడీఏ ఏటునాగారం ప్రాజెక్టు అధికారిగా బదిలీ చేశారు. ఐటీడీఏ ఏటునాగారం ప్రాజెక్టు అధికారి అంకిత్‌ను నిజామాబాద్ జిల్లా అదనపు కలెక్టర్‌గా బదిలీ చేశారు.
- ఆదిలాబాద్ జిల్లా అదనపు కలెక్టర్ ఖుష్బూ గుప్తాను ఉట్నూరు ప్రాజెక్టు అధికారిగా బదిలీ చేశారు. ఉట్నూరు ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి చేతన్ బాజ్‌పాయ్‌ను తదుపరి పోస్టింగ్‌కు సాధారణ పరిపాలన శాఖను రిపోర్ట్ చేయాలని ఆదేశించారు.

రాచకొండ సీపీగా తరుణ్‌జోషీ

రాచకొండ పోలీస్ కమిషనరేట్ సీపీగా మల్టీజోన్–2 ఐజీగా ఉన్న డా.తరుణ్‌జోషి నియమితులయ్యారు. రాచకొండ సీపీగా బాధ్యతలు నిర్వర్తిస్తున్న సుధీర్‌బాబును మల్టీజోన్ –2 ఐజీగా నియమించారు. మల్టీజోన్–1 ఐజీగా పూర్తిస్థాయి అదనపు బాధ్యతలు కూడా అప్పగించారు.

బదిలీ అయిన అధికారుల వివరాలు..

అధికారి పేరు	ప్రస్తుతం	బదిలీస్థానం
జి సుధీర్‌బాబు	సీపీ, రాచకొండ	ఐజీ, మల్టీజోన్-2
డా.తరుణ్‌జోషి	ఐజీ, మల్టీజోన్-2	సీపీ, రాచకొండ
ఎం శ్రీనివాసులు	వెయిటింగ్	సీపీ,రామగుండం
ఎల్‌ఎస్ చౌహాన్	సీపీ రామగుండం ఉత్తర్వులు రద్దు	డీఐజీ జోగులాంబ జోన్ కొనసాగింపు
జోయల్ డేవిస్	జోగులాంబ జోన్ డీఐజీ ఉత్తర్వులు రద్దు	జాయింట్ సీపీ సైబరాబాద్ ట్రాఫిక్
నారాయణనాయక్	జాయింట్ సీపీ సైబరాబాద్ ట్రాఫిక్	ఎస్‌సీఆర్‌బీ, సీఐడీ
కే.అపూర్వరావు	ఎస్పీ, ఉమెన్‌సేఫ్టీ వింగ్	ఎస్పీ విజిలెన్స్, టీఎస్‌ఆర్టీసీ
డి ఉదయ్‌కుమార్‌రెడ్డి	ఎస్పీ ట్రాన్స్‌కో	డీసీపీ, సౌత్‌వెస్ట్‌జోన్
ఆర్.గిరిధర్	డీసీపీ, ఎస్ఓటీ మల్కాజిగిరి	డీసీపీ ఈస్ట్‌జోన్ హైదరాబాద్ సిటీ
డి మురళీధర్	వెయిటింగ్	డిప్యూటీ డైరెక్టర్ పోలీస్ అకాడమీ
బి.నవీన్‌కుమార్	డిప్యూటీ డైరెక్టర్ పోలీస్ అకాడమీ	రిపోర్ట్ టు డీజీపీ
సాధన రష్మి పెరుమాల్	డీసీపీ రాజేందర్‌నగర్	డీసీపీ టాస్క్‌ఫోర్స్, హైదరాబాద్ సిటీ

స్టూడియో కోసం వందెకరాలు అడగలేదు

- నేను కోరింది కేవలం రెండెకరాలే
- నా ప్రాంత అభివృద్ధి కోసమే మినీ స్టూడియో
- మా ప్రాంతం వాళ్లకు మేలు జరిగేలా చూస్తుంటే దుష్ప్రచారం చేస్తారా?
- దర్శక నిర్మాత మహి వి.రాఘవ్ ఆవేదన

సాక్షి, అమరావతి: రాయలసీమ అభివృద్ధి కోసమే మదనపల్లి సమీపంలోని హార్సిలీ హిల్స్‌లో మినీ స్టూడియో నిర్మించేందుకు స్థలం కోసం ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వానికి దరఖాస్తు చేశాను. నిజంగా నా ప్రాంతానికి మంచి చేయాలనే సంకల్పం నాకు లేకపోతే హార్సిలీ హిల్స్‌లో ఎందుకు స్టూడియో నిర్మించాలనుకుంటాను? వైజాగ్‌లోనో, హైదరాబాద్‌లోనో స్టూడియో కోసం స్థలం కావాలని అడిగేవాణ్ణి కదా!'అని దర్శక నిర్మాత మహి వి.రాఘవ్ అన్నారు. మమ్ముట్టి, జీవా ప్రధాన పాత్రల్లో రాఘవ్ దర్శకత్వంలో తెరకెక్కిన 'యాత్ర 2'చిత్రం ఈ నెల 8వ తేదీన విడుదలైన విషయం తెలిసిందే. ఈ సినిమా చేసినందుకుగాను హార్సిలీ హిల్స్‌లో ఏపీ ప్రభుత్వం రాఘవ్‌కు స్టూడియో నిర్మాణం కోసం రెండెకరాల భూమి ఇచ్చిందంటూ ఓ వర్గం మీడియాలో వార్తలొచ్చాయి. వాటిపై స్పందిస్తూ సోమవారం ఆయన ఒక ప్రకటన విడుదల చేశారు. అందులో వివరాలు ఇలా ఉన్నాయి.

పుట్టి పెరిగిన ప్రాంతం మేలు కోరి..

'నేను 2008లో సినీ పరిశ్రమలోకి అడుగు పెట్టాను. రచయిత, నిర్మాత, దర్శకుడిగా 16 ఏళ్లుగా ఇండస్ట్రీలో ఉంటున్నా. మూన్‌వాటర్ పిక్చర్స్, 3 ఆటమ్ లీవ్స్ అనే రెండు నిర్మాణ సంస్థలను స్థాపించా. నిర్మాత, దర్శకుడిగా అందరికీ సుపరిచితుడినే. 'విలేజ్‌లో వినాయకుడు, కుదిరితే కప్పు కాఫీ, పాఠశాల, ఆనందో బ్రహ్మ, యాత్ర, సిద్ధా లోకం ఎలా ఉంది, యాత్ర 2'వంటి సినిమాలు, 'సేవ్ ది టైగర్స్, సైతాన్'అనే వెబ్ సిరీస్‌లను రూపొందించా.



నేను మదనపల్లిలో పుట్టి, పెరిగాను. సినీ పరిశ్రమలో రాయలసీమ ప్రాంతానికి పెద్దగా ప్రాధాన్యం ఉండదు. ఈ ప్రాంతంలో షూటింగ్స్ చేయటానికి ఎవరూ ఆసక్తి చూపించరు. 'పాఠశాల, యాత్ర 2, సిద్ధా లోకమెలా ఉంది'సినిమాలతో పాటు 'సైతాన్'వెబ్ సిరీస్ రాయలసీమలోనే చిత్రీకరించా. మదనపల్లి, కడప ప్రాంతాల్లో రూపొందించా. ఈ ప్రాజెక్ట్స్‌కు దాదాపు రూ.20 నుంచి రూ.25 కోట్లు ఖర్చు చేశాను. ఇందుకు కారణం నేను పుట్టి పెరిగిన ప్రాంతానికి నా వంతుగా ఏదో చేయాలనే ఉద్దేశమే. నేను నా ప్రాంతంలో కేవలం రెండెకరాల్లో, అక్కడి ప్రజలకు ఉపయోగపడాలని మినీ స్టూడియో కట్టాలనుకుంటే మాత్రం రాద్ధాంతం చేస్తున్నారు'అని మహి.వి.రాఘవ్ ఆవేదన వ్యక్తం చేశారు.



Published and Printed by V. Murali, on behalf of Jagati Publications Limited, Published at Jagati Publications Limited, Survey No 300/E, Timmapur Village&Mandal, Karimnagar Dist–505527, T.G., and Printed at Jagati Publications Limited Survey No 300/E, Timmapur Village&Mandal, Karimnagar Dist–505527 T.G.,
Editor: V. Murali(Responsible for selection of News under the PRB Act), Phone No. 0878 - 2223017, Fax No. 0878 – 2223019. RNI Regn No. TELTEL/2008/23800. Reproduction in whole or in part without written permission of the publisher is prohibited.